మొదటికూర్పు (స్త్రీహితబోధినీ పత్రికలో)	1917	[illegible]	1000
రెండోకూర్పు	[illegible]	[illegible]	1000
మూడోకూర్పు	[illegible]	[illegible]	1000

రాజమహేంద్రవరం గద్దపల్లి నాగేశ్వరరావు గారిచే

సరస్వతీ పవర్ ప్రెస్సున ముద్రింపబడినది.

మహారాజపోషకులు

కళాప్రపూర్ణ, సాహిత్యసామ్రాట్టు

శ్రీ శ్రీ శ్రీ శ్రీ విక్రమదేవవర్మ మహారాజులుంగారు డి.లిట్

ప్రధానపోషకులు

శ్రీ అడ్డేపల్లి నాగేశ్వరరావుగారు

ప్రొప్రయిటరు :— సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి

[illegible] రావు పంతులుగారు, కాకినాడ

పోషకులు

శ్రీ తూములూరి శివరామయ్య పంతులుగారు
బి. ఏ., బి. ఎల్. అడ్వొకేటు, నెల్లూరు

శ్రీ వావిళ్ళ వెంకటేశ్వరశాస్త్రిగారు
ప్రొప్రయిటరు: వావిళ్ళ రామస్వామిశాస్త్రులు అండ్ సన్సు, మద్రాసు

శ్రీ పడిద వెంకటరావు పంతులుగారు
భూస్వాములు, మహేంద్రవాడ

శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు
బి. ఏ., ఓ. బి. యి., ఎమ్. పి. బుచ్చిరెడ్డిపాలెం

శ్రీ ద్వారంపూడి వెంకటరెడ్డిగారు భూస్వాములు, అనపర్తి

శ్రీ వుప్పల శ్రీరామమూర్తిగారు మిల్లు ఓనరు, అంకంపల్లి

శ్రీ ఎం. వి. ఆర్. అణహరాచార్యులుగారు
అగ్రహారం బాడు మద్రాసు

శ్రీ వి. నాగయ్యగారు రేణుకా ఫిలిమ్సు డైరక్టరు, మద్రాసు

శ్రీ కెప్టెన్ తోలేటి కనకరాజుగారు
M. B. B. S., F. R. C. P. (E) రాజమండ్రి

శ్రీ వింజమూరి సూర్యనారాయణమూర్తిగారు
ప్రొప్రయిటరు: వినాయక ఖాదీకంపెనీ, రాజమండ్రి

కీ. శే. సబ్బెళ్ళ పద్దయ్యగారు — కొంకుదురు
,, కర్రి చినవెంకటరెడ్డిగారు — మారుటేరు
,, చిట్టి నారాయణమూర్తిగారు — తణుకు
,, ద్విభాష్యం వెంకటేశ్వర్లుగారు — చింతలూరు
,, ద్వారంపూడి రామారెడ్డిగారు — అనపర్తి

హెచ్చరిక

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి నవలలు

వి ష భు జం గ ము

విషభుజంగము



ఉపక్రమణిక

ఇన్నూటయేఁబది సంవత్సరములకుఁ బూర్వము తుల్యా నదీతీరమున "పులిబూగి" అను నొకగ్రామ ముండెడిది. ఇప్పుడా గ్రామ మాపేరితో నచ్చట లేకపోయినను, బూర్వ మొకప్పు డిచట నొక గ్రామ ముండెడి దని చెప్పుటకుఁ దగిన కొన్ని గుఱుతులు మాత్రము మిగిలించి పోయెను. రామచంద్రపురసంస్థానపుఁ బ్రారంభదినములలో నది యొక ముఖ్యగ్రామమై యున్నట్లు ప్రఖ్యాత వీరులకు నివేశమై యుండెడిది; గాని యిప్పుడా సంగతి నెఱిఁగినవారు లేరనియే చెప్పవచ్చును.

తుల్యభాగ యను నామాంతరము గల తుల్యానది మహాగౌతమీ సప్తశాఖలలో నొకటి. ప్రతిసంవత్సరము జ్యేష్ఠబహుళామావాస్యనాఁడు కాకినాడ చెంత నున్న "చొల్లంగి" యను గ్రామమునకుఁ దుల్యాసాగరసంగమ స్థలమున నవగాహనము సేయవచ్చు వేలకొలఁది యాత్రికులు తుల్యానదీప్రభావమును వినియే యుందురు. ఇప్పు

డానది ఖండఖండములై, కొన్నిస్థలములయందుగల సుస్థాం
తనమును బొందినను, బహుగ్రామములను నిరర్గళప్రవా
హమై వారాశిగోష్ఠీవిహారము సలుపుచుండెను. సముద్రగాములను
నాంగ్లేయప్రభువులవలనఁ బ్రవిష్టములైన నౌకలు ప్రజ
లకు మహోపకారకములైన సరకుల కొన్నిచోట్ల
కేవలము మురుఁగుగా నున్నను బ్రవహింపఁబడుచున్నను,
బ్రజలకుఁ గానియెడలఁ గల గౌరవభావము నశించిపో
లేదు. వైశాల్యమునఁ గూర్చి పోల్పఁదగినదిగా
నైనను జీవనదిగానే యుండును. సంగతి యేమనఁగ నుండు
టచే నౌకల స్వచ్ఛందవిహారమునకు గనువుగ లేకున్నను
అది చాల లోతుగలది. ఇప్పటికిఁ గూడఁ బర్వదినములం
దనేకులు క్షుద్రస్వార్థపూర్ణులైపోయిన యూనదియం
దవగాహన మొనరించి విముక్తపాపు లగుచుందురు.

పులిబూరు ఆ నదీతీరమునకంటి యున్న దన్నంత
మాత్రమునఁ దృప్తి కాదు. ప్రాక్పశ్చిమములుగ నాగ్రా
మవీధు లానది తూరుపు టొడ్డుమీఁదికి వ్యాపించి యుం
డెను. కొన్ని యిండ్లు కానఁగ గంభీరసౌధములై విరాజిల్లు
చుండెను. ఆవరుస నున్న యిండ్లన్నిటియందును గోవింద
భట్టాచార్యుని గృహము పెద్దది. గ్రామమునం దంతటను
గూడ నంతటి పెద్ద భవనము లేదు; గాని యది ప్రాసా
దము మాత్రము గాదు. మనోహరమై రాజమందిరము

ననుసరించు శోభనసదనము చుట్టును విశాలమగు ప్రాకారము
నందు సిసినపములగు పుష్పలతాతరువిశేషములచే నా
రామము వ్యాసవనమును, దాని చుట్టును సముస్నతప్రాకా
రము నుండెను.

ఇరుసుబట్టి భట్టాచార్యుడు కేవలశాస్త్రపండితుఁడు
మాత్రమే యని తలంచుటకు వీలులేదు. ఆతఁడు వ్యావ
హారిక జ్ఞానమునందు గూడ ప్రవీణుఁడయ్యెను.
ఆతఁడు కాశీనగరమున నభ్యసించిన న్యాయవేదాంత
శాస్త్రములయందే గాక, బలశాస్త్రములయందును,
రాజనీతియందునుగూడఁ జాల విఖ్యాతి నంపాదించెను.
ఈకారణములచే నంతవాని నున్నతోద్యోగము నొసంగి
గౌరవించుకున్న గురుపుల కాలమున దండయాత్రలవలన
దేశము మిగుల సల్లకల్లోలమగుచున్న యీ సమయమున
ననేక కష్టములు సంభవించునన్న భీతివలనను, సహజ
ముగ నతని పాండిత్యాతిశయమునంగల గౌరవము వల
నను, మంత్రిపదవిని స్వీకరింపుఁడని రామచంద్రపుర
సంస్థానాధీశ్వరుఁ డెంతప్రార్థించినను, భట్టాచార్యుఁడు
"నేనీ తులాతీరమును విడిచి రాఁజాల" నని ఖండిత
ముగఁ జెప్పి యా మహోద్యోగమును దిరస్కరించెను.
దానికేమి చేయునదిలేక జమీందారుఁడు చాల
బాధించి "అట్లయిన మీ యర్హతకుఁ దగకున్నను

బలిమిగాని [illegible] మీరు నిర్వహింపనక్కరలేదు తప్పగా.
సామంతులు రాజనీతివిధులు చేయవలెను. నాయనగారున్నచో
మేము సరి [illegible] ప్రతీకారము వహింపజాలము.
మీ సామ్రాజ్యము సంరక్షింపుడు, [illegible] రమాకాంతు
లక్ష్మీ [illegible] నొసంగు, మీరు [illegible]
గానవినోదము గావింపు" మనుచెప్పి తానును భట్టాచార్యు
నిచే సెలవు పుచ్చుకొనియెను. భట్టాచార్యుడు [illegible]
[illegible] గారి [illegible], [illegible] చంద్ర
పుర సంస్థానమునకు ప్రధానామాత్యుఁడై యుండెను.
అనవరతము [illegible] రాజు స్వయముగ [illegible] మంత్రి
వర్గముతో [illegible] రాజకార్యములు [illegible] భట్టా
చార్యుని యభిప్రాయమును తెలిసికొనకుండఁ [illegible]
యెఱుఁగఁడు. సత్యముగ రాజు భట్టాచార్యుని సాహా
య్యము వలన సకల లాభములను బడసెను.

కాని యీ యాఖ్యాయిక మొదలు ప్రారంభ
మయ్యెనప్పటికి భట్టాచార్యుఁడు స్థవిరవయస్సునఁ
బ్రవేశించి యుండెను. అయినను రాజకార్య నిర్వహణ
మున కసమర్థుఁడై యుండలేదు. తన [illegible]
గడచుట వలనను, జ్యేష్ఠకుమారుఁడగు ప్రసాగరాయఁడు
విద్యావివేకములయందును, బలపరాక్రమములయందును,
దనతోఁ దుల్యుఁడై యుక్తవయస్కుఁడై యుండుట

పాలనను, అధికారభారమును బుత్రునిపై నుంచెను. యౌవ
నను, రాజున కప్పుడప్పుడు నాలోచనలు సెప్పుటయును,
రాజకార్య సంబంధముగ దన ప్రవర్తనయందలి గాని
చేష్టలను దెలిసికొనుటకై ప్రసాదరాయఁడు విన్నవించు
సంగతులు వినుటయును మాత్ర మాతనికిఁ దప్పినది
గాదు.

రాజునకు భట్టాచార్యునియం దెంత గౌరవము
గలదో ప్రసాదరాయనియందు నంత గౌరవముగలదు.
అతఁడు, భట్టాచార్యుని వలనఁ దనకును, దన జమీందా
రీకి నెంత యున్నతి గలిగినదో ప్రసాదరాయుని వలనఁ
గూడ నంతటి యున్నతి గలుగఁ గలదని నమ్మియుండెను.
మఱియుఁ బ్రసాదరాయఁ డిప్పటినుండియు రాజకార్య
ములయందుఁ బ్రసక్తి గలిగించుకొనినచోఁ దన కుమా
రుఁడు పట్టభద్రుఁడగు నప్పటికిఁ బ్రధానామాత్యుఁడుగా
స్వీకరింపఁ దగినంత యనుభవజ్ఞానము సంపాదింపఁ గలఁ
డనియు, నట్లుచే భావికాలమునఁ దన కుమారునకుఁ
జాల నున్నతి గలుగుట కవకాశము గలుగు ననియుఁ
గూడ భావించెను. అక్కతన నాతఁ డప్పుడప్పుడు యువ
రాజుతో “ప్రసాదరాయనిఁ గేవలము తాబేదారుగా
నూహింపఁబోకుము. మన సంస్థానమునకుఁ బ్రధాన
మంత్రి యాతఁడే యని భావించెదవేనిఁ జాలమంచి” దని

బోధించుచుండెను. కుమారాగ్ని మహీపతియు నితని మహిమం
డగుట వలనఁ బ్రసాదరాయని లోకోత్తర ప్రభావము
నెఱింగి యాతని యెడల నత్యంత గౌరవమునే చూపు
చుండెను.

కుమారమహీపతికిఁ బ్రసాదరాయని యెడలఁ గల
గౌరవమునకు మఱియొక హేతువుగూడఁ గలదు. రాజ
నీతియందుఁ జక్కని పాండిత్యము సంపాదించుటకై భట్టాచా
ర్యుని పదసేవ చేసి రమ్మని రాజు యువరాజును [illegible]
బూని పంపించెను. అప్పు డాతఁడు ప్రసాదరాయని శక్తి
సామర్థ్యములను ప్రత్యక్షముగఁ దెలిసికొనియెను. యువ
రాజునకు మల్లవిద్యయందు దా నసామాన్యుఁడను
గర్వముగలదు. ఈగర్వమువలన నేదో సందర్భమున
నొకదినమున యువరాజు ప్రసాదరాయనితో వినోదము
కొఱకు మల్లయుద్ధము గావించి యంం దోడిపోయెను.
అప్పటినుండియు నాతఁడు ప్రసాదరాయనియెడల మిక్కిలి
విధేయభావముతో మెలగుచుండెను.

ప్రసాదరాయని వయస్సిప్పు డిరువదియైదు సంవత్స
రములు. అతని కిరువదియేండ్ల యీడుగల మహేంద్ర
భట్టారకుఁడను సోదరుఁడు గలడు. అతఁడును విద్యాబల
సంపన్నుఁడు; గాని యనుభవజ్ఞానము మాత్రము పూర్తిగ
లేదు. తండ్రి మంత్రాంగ సాహాయ్యమువలనను, సన్నతో

ముఖమునను సోదరుని సౌశిష్టమువలనను ప్రసాదరాయఁ
డలౌకిక ప్రభావసంపన్నుఁడై తన యుద్యోగవిధులను
చక్కఁగ నెరవేర్చుచు నుండెను.

రాజసభయందును, జమీందారీ గ్రామములయంద
మును గూడ భట్టాచార్యునికిఁ బోలెఁ ప్రసాదరాయనికి
గూడ సమంతసన్మానములు జరుగుచుండెను. అతనిమాట
కెందు నెదురాడువారెవరు కాన్పింపరైరి. అతని యధికార
మునకు లోఁబడిన గ్రామములయందలి వారెల్లరును
చోరాదులవలన బాధలేమియు లేక సుఖముగనుండిరి.
ప్రసాదరాయఁ డనిన దుర్మార్గులకు సింహస్వప్నముగ
నుండెను.

1

రాత్రి ప్రథమయామం బతీతంబై, ద్వితీయయా
మము ప్రారంభమయ్యెను. జగమందంతటను గాంభీర్యము
విరాజమాన మగుచుండెను. వాయు సంచాలనంబునఁ
దుల్యానదియందుఁ జెలరేఁగు చిఱుతరగల మర్మరధ్వను
లును, పండువెన్నెలంగాంచి ప్రభాతభ్రాంతిచే నాహార
సంగ్రహణార్థము కులాయములనుండి వృత్తాంతరముల
కరుగు పక్షుల రెక్కల రెపరెప ధ్వనులును, మాత్రమా
గాంభీర్యమున కొంకెంత భంగకరములై యుండెను. తీర

చ్చంద్రుఁడు తులాంతరంగ డోలికలపై నొయ్యారముగ నుయ్యేల లూఁగుచుండెను.

ఆ సమయమునఁ బులిబూరు గ్రామమునందలి భట్టాచార్యుని సువిశాలగృహావరణమున నొక మహాకుంజము నికటమునఁ బదుగురు మనుష్యులు పొంచి కూర్చుండి యేమో గుసగుస లాడుకొనుచుండిరి. అందఱి చేతులయందును గత్తులు కటారులు బల్లెములు, మున్నగు నిశితాయుధములు ధగధగ మెఱయుచుండెను. ఆయునంత కౌముదీసాహాయ్యమున వారిలోఁ దొమ్మండ్రుగురు యవను లనియు, నొక్కఁడుమాత్రము భారతీయుఁ డనియు, విస్పష్టముగఁ దెలియుచుండెను. వారి చేష్టలను బట్టి భారతీయుఁడే యీ గుంపునకు మొనగాఁడై యున్నట్లు గూడఁ దెలియుచుండెను. అప్పు డాతఁ డొక యవనునిఁబట్టి "ఖానుఁడా! ఆ ద్వారపాలకుఁడు పహారా చేయుచుండుటవలన నీ యూహ తప్పిపోవచ్చును. విధి వశంబునఁ దిన్నగ నది కంఠమునం దేఁగుచ్చుకొనక, నుతి యెచ్చటనైనఁ దగిలినచో వాఁడు గొంతెత్తి రోదనము చేయుటయు, నదివిని యెల్లరును లేచివచ్చుటయుఁ, దనమూలమున మనకార్యము భగ్నమగుటయుఁ గూడఁ బటస్థింపవచ్చును. కావున నట్లు చేయవలదు. నీవీ కరీముని వెంటఁబెట్టుకొని పూలచెట్లమాటున నుండి మెల్లమెల్లఁగ

బోయి యూగస్బ్రీగముగ వాని నెట్లో కెక్కుకుముంగానుశే
బంధింపఁగలవా ? ” యని యడిగెను.

ఖానుఁడందులకు సిద్ధపడియెను. నేను నేనని యెల్లరును
గూడ సిద్ధపడిరి; గాని నాయకుఁడు వారి నందఱను
వారించెను. తుదకుఁ నమయమునకు నటనుంచి రెండు జనప
నార పగ్గములఁ గొని కరీముని వెంటఁబెట్టుకొని, చెట్ల
చాటునుండి పోవుచుండ, ఖానుఁడు కోటద్వారమునకతి
సమీపమున వాని కెలఁకులనుండి నొక వృక్షమూలంబునఁ
గూర్చుండెను. ద్వారపాలకుని చేతి యందొక భల్ల
మును, అవలగ్న బంధమునఁ దీక్ష్ణతరం బగు కటారియు
నుండెను. వాని సాహాయ్యమునఁ బిమ్మ నత్యంత గర్వితుఁడై
వాఁడు తనకు రానున్న యాపద నెఱుంగక సిద్ధముగ
ద్వారరక్షణము గావించుచుండెను.

ఇంతలో దైవదుర్విపాకమువలన నాద్వారపాలకునకు
రెండుచేతులతోడ నొక్కమాఱుగఁ గాళ్లు గోకికొన
వలసిన కారణ మేదియో తటస్థించెను. వెంటనే యామందభాగ్యుఁడు బల్లెమును గోడకుఁజేర్చి నిలిపి వంగి గోకికొనఁ
దొడఁగెను. ఈయవకాశమున ఖానుఁడు కరీమునిఁ బ్రబో
ధించి, తటాలున ద్వారపాలునిపై నుఱికి కంతము గట్టిగ
నొక్కిపట్టెను. తోడనే యామిరి తిరుగఁబోవుటచే బల
హీనుఁడై వాఁడు క్రిందఁ బడిపోయెను. ఈసందర్భమునఁ

గంతము నొక్కి వేయుటచే నిద్రాక్రాంతులైయున్న నాలు
నోరు గుడ్డలు క్రుక్కి కరీము వెంటనే కాలుసేతులు
బంధించి వేసెను. ఇదంతయు దొంగతొంగి చూచుచు
నిశ్చలముచెంతే కూర్చుండియున్న తక్కిన విగ్రహములు
చాల నానందముకలిగి నచ్చుటనే మెచ్చి కామునగీసుల
నెంతయు మెచ్చుకొనిరి. పిదప "సిపాయి గొంపోయి
మొదట బంధింపబడిన వారిచెంత కాపువేసి చాల జాగ్ర
త్తగ నుండు" మని కామునగీమునకు ఆజ్ఞాపించి తక్కిన
వారిని వెంటబెట్టుకొని నాయకుడ డటనుండి కదలెను.

ఆస్థానమున కుత్తరమున సాంద్రముగ బెరిగియున్న
పూలచెట్లమాటున భట్టాచార్యుని వాసగృహముండెను.
అది ప్రాక్పశ్చిమములును, దక్షిణోత్తరమునగు రెండు వెను
బద్దలు కలిపి కట్టబడిన సువిశాల మగు సుందరమందిరము.
ఇప్పుడా గృహమున బడమటిదెస నున్న యొక గది పశ్చిమ
మార్గమున వచ్చి దీపపుగాంతి కుసుమపు తోటదుగుల్మములు
క్రాంబసించు నిగ్గులను జెంగిలింపజేయుచుండెను; గాని
తక్కిన గదు లన్నియు గవాటసహితములై యుండెను.
దీపముగలయాగది కూడ నిశ్శబ్దముగనుండెను. భట్టా
చార్యుడు డింకను ద్వారమున కెదురుగ, నా స్వచ్ఛ దీపికా
నికటమున గూర్చుండి గీతాభాష్యమును జూచుకొను
చుండెను. అప్పుడు యువనులనెల్లరను జాటున నిలబెట్టి

యీనిద్రోహుల నాయకుఁడు భట్టాచార్యునకెదురుగ నాసీనము వెలుఁగున గంభీరముగ నిలువఁబడియెను.

అప్పుడాకస్మికముగను, అప్రయత్నముగను భట్టాచార్యుని చూపక్కెదుట నున్న పద్రోహుని మొనగానిపైఁ బడెను. తోడనే యాతఁడు వానిం జూచి "ఏమిరా!" అని పలుకరించెను; గాని వాఁడుమాట్లాడలేదు.

భట్టాచార్యుఁడు చదువుచున్న పుస్తకమును ముడిచి వేసి తీవ్రముగఁ జూచుచు "జగ్గయ్యా!" యని బిగ్గరగఁ బిలిచెను. జగ్గయ్య కూడఁ బలుకలేదు.

నిద్రోహులనాయకుని వయస్సు ముప్పది సంవత్సరముల కించుక దాఁటి యుండును. వాని శరీరము బక్కపలుచనై, సమున్నతమై, శ్యామలవర్ణమై యుండెను. వాని మొలలో నొక్కకైజారుమాత్రముండెను. భట్టాచార్యుఁడు "జగ్గయ్యా!" యని మరలఁ బిలిచెను; గాని యిప్పుడుకూడఁ బ్రత్యుత్తరము రాలేదు. అప్పుడు నాయకుఁడు భట్టాచార్యునితో "నిప్పుడు జగ్గయ్యకుఁ బని కల్పింపవలసినంత యవసర మేమి వచ్చినది? జగ్గయ్య యొక్కఁడే కాదు. మీనౌకరు లందఱు నిప్పు డెంతపిల్చినను రాఁజాలని స్థితిలో నున్నారు. ప్రకృతము నా సేవకులే మీ యాదేశమును నిర్వర్తింపఁగల" రని చెప్పి ప్రక్కకుఁ జూచెను. తోడనే యాప్రక్క రహస్య

ముగ నిలచియున్న సమయమున. తనసందుగుర నొక్క-మాఱుగ గదిలోఁ జొచ్చి భట్టాచార్యుని చుట్టుకొను మూఁగిరి. అది యంతయుఁ జూచి భట్టాచార్యునకు తెగా లున లేచిపోయెను; కాని నాయకుఁ డనుచుండెను: "కదల వలదు. చూచితివా!" యని తన చేతులు చూపుచు భట్టాచార్యునిఁ జేయిపట్టుకొని కూర్చుండఁబెట్టెను. భట్టాచార్యుఁడు తప్పించుకొనుటకు కొంతప్రయత్నించినను ప్రయోజనము లేకపోయెను. అప్పుడు నాయకుఁడు వికారముగ నవ్వి "భట్టాచార్యులవారూ! మీకు ప్రేమసుధ నక్కఱలేదు. మీరు నాకుఁ గావించిన యపకారమున కిది ప్రత్యుపకారము" అని చెప్పి "ముగింపఁ జూడుఁడు" అని యనుచరులను హెచ్చరించెను.

వెంటనే తురుష్క సేనాసంఘమును దమ కత్తు-లం దూసి సురుల మార్పాటికొండ భట్టాచార్యునిపై బడి చిత్రవధఁ గావించివేసిరి. భట్టాచార్యుల యాత్మ సూర్య మండలమును భేదించుకొనిపోయెను. ఈవిధముగా నాతఁడు యవనుల చేతులలోఁ బడి, తన భవనమునందే, తన పఠనమందిరమునందే జ్ఞానబోధకమును శాంతిప్రద మును, భవతారకము నగు శాంకరగీతాభాష్యమును మననము గావించుచు నిముసములో స్వర్గమునకుఁ బ్రాణములు విడిచెను.

పిదప దురంతకకులనాయకుఁడు చాల సంతసించి యను
చరులలోఁ గొందఱ కిల్లు దోఁచుకొన నాజ్ఞయిచ్చెను.
మిగిలిన వారినిఁ జూచి "భట్టాచార్యుఁ డిప్పు డింట నే గా
కిర్తమై యున్నాఁడు. ఈతని కిపుడు కొంచెము ఉన్నాని;
గాని ప్రకృతము వానవ్యత్రమై నుండుటచే నీశవము దిగ్గ్భ-
మాలిన దెవోయినది. దీని నిక్లే విడిచిపోవుట మనకు
ధర్మముగాదు. ఇప్పు డాకోడుకు లిరువురు నిచ్చట నుం
డినచో నేమిచేసెదరో యూవని మనమే చేయుద" మని
చెప్పి, తిన్నగ నంటయింటి వెనకు బయలు దేఱెను.
అచ్చట వంటచెఱుకు గుట్టలుపడియుండెను. అందునుండి
శవదహనసంస్కారమునకుఁ గావలసినన్ని తీసికొనిరండని
యనుచరుల నియమించి నాయకుఁడు యథాస్థానమునకు
వచ్చి కూర్చుండెను.

శేషునాయకుని యాజ్ఞాప్రకారం మాయవనులు కట్టెలం
గొనివచ్చి సువిశాలమును, మనోహరమును, బుస్తక
పూర్ణము నగు నాగదియందే యొక చితిఁ బేర్చఁ దొడఁ
గిరి. అట భట్టాచార్యుని యాసనమునకుఁ బ్రక్క మషీ
జలమును, లేఖినియుఁ, గాగితములును సిద్ధముగ నుండెను.
వానిం గొని నాయకుఁ డేమో వ్రాయఁ దొడఁగెను.

ఒకింత తడవునకుఁ జితినిర్మాణము పూర్తియయ్యెను.
అప్పటి కప్పుడే నాయకుని వ్రాఁతగూడ సంపూర్తి

యయ్యెను. ఇంటిదొంగలు ముగించుకొని తక్కిన యవ
నులు సైత మచ్చటకు వచ్చిరి. ఇది యంతయు నిశ్శబ్దము
గనుఁ గడు శీఘ్రముగను జరిగిపోయెను. పిదప నాయకుఁ
డిరువురు తురుష్కుల సాయంబున భట్టాచార్యుని కంధర
మును జితి నధిరోహింపఁజేసి చిచ్చు ముట్టించెను. యవ
నుల ప్రమత్తనమువలన నగ్నిహోత్రుఁడు క్షణములో
విజృంభించెను. తోడనే యింక రండని చెప్పి నాయకుఁ
డనుచరసహితముగ నివ్వలికి వచ్చెను. భట్టాచార్యుఁడు
ఈతీరునఁ దన యింటియందుఁ జంపఁబడుటయే గాక,
యచ్చటనే దహనసంస్కారముగూడఁ గావింపఁబడియెను.

పిదప విద్రోహులును, నాయకుఁడును బాటనొక
నడుమ నిలిచి యొకరినొకరు చూచుకొని మందహాసము
గావించుకొనిరి. కొందఱి మందహాసము కలువ చంద్రి
కాలహరిని ప్రవృద్ధము గావించును; గాని యిది యట్టిది
గాదు. సహస్రమయూఖుని యపాలిన కాంతిపుంజము
నెదుటఁ దాటాకులమంట యెట్లు కళావిహీనమై యుండునో
సానలుదీఱిన జాతిరత్నము నెదుటఁ క్షుద్రకాచశకల
మెట్లు తేజోవిహీనమై యుండునో యయఃఖండశకలమ్ము
ముదీలహారియం దాదురంతకుల దరహాసము అశ్లే విక
టమై, తేజోహీనమై, హృదయభేదకమై యుండెను.

పిదప నెల్లరును ద్వారరక్షకులచెంత కరిగిరి. అట

నాయింద్రసేనుగారికోఁయున్న యువకులు పోయినారని, సంభ్ర
మముతో దిగ్గున లేచి "యేమైన"దని యడిగితి. "సామి
కావలెనో యడిగినదే మైనది. ఇఁక నీయుంటభాగ్యుల ప్రాణ
ములతో మనకుఁ బ్రయోజనము లేదు. మానము నడఁగిపోయిన
పిదప నిప్పటికైన వాంఛకు చైతన్యము గానున్నను.
ప్రసాదరాయఁడు వచ్చి నా యింద్రసేవను మానలం గొనిపోయి
యేమైనదఁ దెలిసికొనవలెఁ గలంచెని దెలిసికొనవలెను. చైత
న్యము వచ్చిన తరువాత నా యింద్రసేనకు జరిగిన కృత్యములను
జూచి తను యజమానునికోటకు మనసార విచారింపనిండు.
వాంఛలో జగ్గయ్య యను వాఁడు కాగేదారునకు వచ్చియుండు
బంటు. నా యెడసామాన్యుఁడు. అయినను వానిని పదిలేసే
శిక్ష" యని చెప్పి నాయకుఁడు తాను వ్రాసిన కాగితము
నొక పావురాని చొక్కాజేబులో నుంచి యిఁక రండని
ముందు బయలుదేరెను. యువను లాతని ననుసరించిరి.
క్షణములో నా పండు వెన్నెలలో నా దురంతేక్షణ నిరపా
యముగ నా యూరు విడిచి పోయిరి.

2

ద్వితీయ యామము గూడ నతీతంబయ్యెను. ఆకాశమున
నల్లాంకలను ధవళవసనములంబోలు శరన్మేఘశకలములు

అటనటఁ గౌముదీ ప్రసారము కలిమిఁ దళతళ మెఱయు చుండెను. ఘనవలయమునెడల శీతమయూఖునకుం గల దయామృతసారము వర్షించుచున్నదో యనునట్లు దట్టముగ నీహారము వర్షించుచుండెను. నిర్ఘాంగని గోనదించు చక్కిలిగింతలవలనఁ బరవశలై తొంగిసన్నెల సుఖసాగరమునఁ దేలియాడుచుండిరి.

అట్టి సమయమునఁ దుల్యానదిలోఁ దెప్పతోఁగిదుల వలనఁ గలిగిన దబదబధ్వనులును, నావికులపాటలును, వాయువశమునఁ జల్లఁగ వినవచ్చుచుండెను. మృదంగధ్వనులను భేదించుకొని గీతారావము లెట్లు విస్తృతములగునో యట్లీ యాపాటలు తెడ్లశబ్దములను భేదించుకొని వినవచ్చుచుండెను. అనంతకౌముదీ కలనము వలననో, సుకుమార వాయు ప్రసారమువలననో, గంభీరంబగు నిశీథినీసమయం బగుటనో, నీహారప్రవర్షణముచే వాతావరణము శీతలం బగుటనో, మనోమోహినియగు ప్రకృతికామిని హృదయమునకు నైర్మల్యమును బ్రసాదించుచుండుట వలననో, జన్మమధ్యమున గానశాస్త్రశిక్ష యనునట్టిదో యెఱుంగని యాశూద్రనావికులు పాడు పాటలు గూడ నెంతో శ్రావ్యములై యుండెను. వానిభావ మిట్లుండెను.

—: గీతము :—

అధికదుర్దమనీయ తుల్యప్రసారు
ముంచుచు బాడబాగ్నిసంచయంబు యంతమునకు
మరల మొదటికి రాఁగల్గు సాగరము గాదఁ
ప్రబలసంఖ్యాకములు వీచులు పలుఁ జేసి. 1

అనయరావర్తములఁ ద్రిప్పి యంతఁ బోక
క్రమ్మఱం దేలనీక యగాధవిలయ
మను జలధి ముంచ శక్తి యున్నంతమాత్రఁ
గాలమా! నీకు నంతటి గర్వ మేల. 2

అరసిచూచుము నీదు నిరంకుశాధి
పత్యమును గింతుచేసియు పరులు గాక
ఉత్సవముతోడ నీ శాసనోక్తి సలిపి
తివిరి నీ వేగ మెల్ల మందీకరించి. 3

వసుధకోత్తుంగ వీచులఁ జక్కఁజేసి
యిమ్ముగా నీదు పంగర త్రెళ్ళఁ దీర్చి
నరగ సరళప్రచారగతి సంఘటింపఁ
గల మహాత్ము లనేకులు కలరు సుమ్ము. 4

అనమునిర్వ్యక్తశక్తులు మహాంగసంగతోడ
భీకరంబుగ నీవు గాన్పించి యంత

హృదయవీథి భయంబు సడలించుకొనక
పట్టువిడువక సుస్థిరంబుగాను నిలిచి ౫

సతితర మ్రోఁగు నీవు నాహ్లాద మ్రపించి
పరమసుకుమారమైన సోయగము గూర్చు
నీవయి నిజాధికారంబు నెఱపు నేర్పు
గల మహాత్ముల నేతలు గాంచ సంతసిల్లు. ౬

అంతకంతకు గానము దగ్గరగా వినవచ్చుచుండెను. చిరుతరగలపై జ్యోత్స్న ప్రతిఫలించుటచే చిత్రదర్పణ ప్రతిమానం బగుచున్న జలప్రవాహమును భేదించుకొని వచ్చుచున్న నౌక దృక్పథమును జేరెను. చూచుచుండగనే యా చిన్ని నౌక క్షణములోఁ బల్లెవాని ఘట్టమునకువచ్చి చేరికొనియెను. నావికులు తెడ్లువేయుట మాని నౌకను మెల్లగఁ దీరమునకుఁ జేర్చి కట్టివేసిరి. మాలిమికాఁడు లేచివచ్చి లోనికిజూచి "బాబూ! వచ్చితిమి. ఇఁక దిగవచ్చు" నని చెప్పెను.

వెంటనే సుదృఢదీర్ఘకాయుఁ డగు నౌక పురుషుఁడు నౌకాగర్భమునుండి పైకవచ్చి, నలుదెసలు దిలకించి రెండలు విఱిచికొని యావులించి, "దిగుదుమబ్బ సముద్రు" మని మాలిమికానితోఁ జెప్పెను. అతని కంఠస్వరము మధురమై, శ్రావ్యమై, గంభీరమై యుండెను. ముఖమం

...ల మహాయతమై, మనోహరమై, పట్టుపచ్చలంచులవోలు మీసములచే గంభీరమై, సర్వశోభయమై యనంతోజ్జ్వలతేజః ప్రసారమువలన మెఱయుచుండెను. సమున్నతము లగు వక్షఃస్థలమును, మాంసలము లగు భుజాగ్రములను, గోపనము గావించు కాశ్మీరశాలువయు, ...ల నోఱయు పట్టించుచుల కట్టుపంచెయు, ఎడమచేతి కనిష్ఠాం గుళినలంకరించు స్వర్ణాంగుళీయమున పొదిగించబడి యున్న చిన్న రత్నము, నతనిసంపన్నతను చాటి చెప్పుచుండెను.

ఆజ్ఞయైన క్షణములో నావికులు మెల్లమెల్లగ నడిపించిరి. అప్పుడా పురుషుడు నౌకాగర్భమునందు జూచి "జానకీ" యని పిలిచెను. తోడనే యవుడే నిద్రనుండి మేల్కొన్న బడలికవలన సుందరమైనస్వరముతో నొక స్త్రీ సమాధాన మిచ్చి యడిగెను. "నౌక ఘట్టమునకు వచ్చినది. ఇక దిగవలెను. రా" మ్మని యాతడు సమాధానమిచ్చిన వెంటనే యించుమించుగ నిరువదిమూడేండ్ల వయసుగల యువతి పడవమీఁది కెక్కివచ్చెను.

శ్వేతవస్త్రధారణమువలనను, భూషణములను ధరింప కుండుటను, ముఖమునఁ దిలకము లేకపోవుటవలనను, ఆమె విగతభర్తృక యనిస్పష్టముగఁ దెలియవచ్చుచుండెను. అయిన నామెసౌక్ష్య మింతవఱకే కారణము సాధనసో ముంచితము కాకయుండెను. తుమ్మెదరెక్కలవంటి

సింగిణీకాని నిశ్చింతమువుం [illegible] ముక్క [illegible]
మెడపై [illegible] చుచుండెను. ఆకాశము [illegible] నుండి
నను [illegible] లూప [illegible],
భ [illegible] భ్రమాలతి [illegible]. [illegible]
[illegible] సుమవనము, సుమిత్రా [illegible],
ప్రవాళాధరమువలెను ముఖము [illegible]
నమ్మె, [illegible]
యన్నె పూజ్యభావజనకమై యుండెను. [illegible]
మా [illegible] సౌడవును [illegible]
జాల [illegible] సంచ్చనుమ్మ [illegible]
యలరారుచుండెను; గాని [illegible] నా
యపారసౌందర్యలహరి [illegible] ప్రవహించుచు నిర్ఝ
రిణివోలె నిరర్థకమై పోవుచుండెను.

అప్పు డా పురుషుండు కొక్కవచ్చి జానకి [illegible]
యించుచు జూచ్చుచు [illegible] బలికి "[illegible]!
నవీనవనములందే [illegible]
చున్న [illegible] యుండెనో" యని ప్రశ్నిం
చెను. అప్పు డా పురుషుండు దద్గ్రహించి "నేను గ్రహింపం
జాలక పోయితిని. ఇక్కడకు శ్మశానవాటిక చాలసమీప
మున నున్నది. ఈకము [illegible] నంతదూరము వచ్చుట సంగార
ణము కాన్పింప" దని జానకి నం దేహామును బాపలెను.

తన కేగినని సంశీపావము తీఱలేదు. "ఈనాడు నా [illegible] జాతకము [illegible] సుల్ల్పి [illegible] నింపుకొట్టినవున్న చేసావా?" అని మాలిమి కాంతను చెప్పెను; ఈ సందేహమునకు సమా-ధానము [illegible] బిచిన జానకియు నా [illegible] కాపాడి యమారిదారిం బట్టెను. మాలిమికాంత [illegible] లోనున్న పెట్టెను బరపులను బట్టించుకొని సనుక బలుకులు దేలెను.

3

జానకి గోవిందభట్టాచార్యుని జ్యేష్ఠపుత్రిక. పృథుమ్నుఁ జాతని స్యాలకుఁ డగు మాధవశర్మ. ప్రసాదరాయుని సతి యగు రాధాదేవి రాజమహేంద్రవరమునఁ బుట్టినింట నుండెను. మకరసంక్రమణమున కని చెప్పి యామె జనకుఁడు వచ్చి యల్లునాహ్వానించి కొమార్తను ముందుగఁ దీసికొని వెళ్లెను. జానకికి నామెకు నొకటే ప్రాణము. రాధ పుట్టింటికి కరిగి యొక నెలయైనఁ గాకపోయినను, జానకి యీ స్వల్పకాలపు వియోగమునకే మూర్ఛాంజాలక తన యనుంగువదినె నొకమాఱు చూచి వచ్చుటకు వారముదినముల క్రిందట రాజమహేంద్రవరమున కరిగి యుండెను.

నా నేను ఉగ్రభట్టారకుని భార్యకుఁ దల్లిదండ్రులుగా నుంటిని
నేను నేను పెట్టియుండి ; కాని యామెని నగ నుసస్క-
రింపలేను. అక్కడనున్న నాతఁడు తన భార్యను శచీదేవి
యని పిలుచుచున్నట్లు చేయవలసిన గని తన శ్రోత్రము కెక్కించు-
చెను. ఆ కోడలినే నానికి యామెను సర్వత్ర పిలువవలసిన దని
యెవ్వరును శాసించెను. ఫ్రెంటింట దక్కఁ దక్కిన సంవో
నాఁటనుండియు నామె యస్ని పిలువఁబడుచుండెను. ఆమె
నా మానమునకుఁ క్రింది ప్రథమరజస్వల యయ్యెను-
ఆమె యప్పుడు పుట్టినింట ధవళేశ్వరమున నుండెను. దానికి
కీర్తి ప్రయాణమున శచీదేవినిఁ జూచినప్పుట కూడఁ గలిసి
వచ్చెను. ఆమె నేను ధవళేశ్వరమునుండియే బయలుదేఱి
వచ్చెను. మాధవశర్మ భట్టాచార్యునిచే నాజ్ఞాపించి మేన
గోడలినిఁ దీసికొనివచ్చుటకుఁ బోయి యుండెను. ఆతఁ
డును బులిబూరాని నాసియే.

నిముసములో నేను భట్టాచార్యుని యింటికి వచ్చి
చేరితి. చూడఁగా వారి కాని శీఘ్రసమయమునఁ గూడ నంపా
ద్వారము తెఱువఁబడియే యుండుట తెలియవచ్చెను.
సాధారణముగా నా ద్వార మట్టి సమయములయందుఁ
దెఱువఁబడి యుండు నలవాటు లేదు. ఈ కారణముచే
వా రాశ్చర్యచకితులై "యేమిది!" యని యచ్చటనే
నిలువఁబడిపోయిరి. అప్పుడు వారికా దుర్వ్యాసన గూడ

మంటకింత యధికస్థా నాక్రమింపఁ దొడఁగెను. వాయుస్పర్శయు ములుసుం దేర్పరింపరాని యాందోళన మీఁదయిపోయి నూపి కాఁచివేయసాగెను. అంతలో నావికులువచ్చి "బాబూ! నిలిచితిరేల? తలుపు తెఱవఁబడియే యున్నది గాదా!" యని హెచ్చరింపఁ జొచ్చిరి. మాధవశర్మ నాని కేకలచేఁ బ్రత్యుత్తరము రాకయే "జగ్గయ్యా!" యని గొంతుమూరఁ బుత్తుకలు పిలిచెను. ఎంతకును బ్రత్యుత్తరము రాకపోవుటఁ జూచి జానకిని రమ్మని చెప్పి యాతఁడు సోపానారోహణము సాగింపఁ జొచ్చెను.

నావికులు గుమ్మముదాఁటి లోపలఁ బ్రవేశించి బల్లెము గోడకుఁ జేర్పఁబడి యుండుటఁ గాంచి "జగ్గయ్య గారూ!" అని పిలిచిరి; కాని జవాబు రాదయ్యెను. అప్పటికి మాధవశర్మయు, జానకియు లోపలకువచ్చిరి. మాధవ శర్మ యెవరును బలుకరేదా? యని యడుగుచు నాకస్మికముగ మోమెత్తి యెదుటఁ జూచెను. అప్పు డాతనికి భట్టాచార్యుని గదినుండి చుట్టలుచుట్టుకొని వచ్చు ననంత ధూమరాశియు, నా సాంద్రధూమపటలమును భేదించుకొనివచ్చు మంటవెలుఁగును దృగ్గోచరము లయ్యెను. వెంటనే యాతఁ డాశ్చర్యచకితుఁడై తటాలున నాగది చెంతకరిగెను. నావికు లాతనిని వెంబడించిరి. జానకి నిశ్చేష్టయై తుద కచ్చటఁ జేరుకొనియెను.

అప్పటికి వారి [illegible] [illegible]
దహనసంస్కారము [illegible] [illegible].
అనంతదుర్గంధము [illegible] [illegible].
కదలి యుంగరము చేసి [illegible] [illegible]
మునఁ గల దీపము లన్నియుఁ [illegible] [illegible]
వలన గదు లన్నియుఁ వెలుపలఁబడి యుండుటయు, [illegible]
యందలి సామానంతయుఁ జెదరిపడి యుండుటయు
నామెకుఁ దెలియవచ్చెను. అంత జానకి హృదయ
మొక్కమారుగ వేయిశకలములుగ బ్రద్దలై పోయెను.
తోడనే యామె నిలువలేక "మామా! ఇంత నీకో
ఘోరకృత్యము జరిగిపోయినది" యని యేడ్చుచుఁ
గూలఁబడియెను.

ఈ విపరీత మేమో తెలిసికొనవలయు నని మాధవ
శర్మ యక్కడి కక్కడి రొదవించు నా ఘూనురాశిని
ఆదుర్గంధమును లెక్కసేయక గదిలోని కరిగెను. తోడనే
యాతని కంతయుఁ దెలిసిపోయెను. అప్పటికప్పుడే కపాల
మోక్షం బైపోయియుండుటవలనను, మిగిలిన కళేబర
మంతయుఁ దీవ్రానలజ్వాలలచే నావృతమై కనులిపోయి
యుండుటవలనను, నిదర్శనమును నిర్ణయించుట కవకాశము
లేకపోయినను, భట్టాచార్యుని సంపుటాలమీఁద విప్పఁబడి
యున్న గ్రంథము, కూజాచెంబు వణువు, నొలుగుదిండి

ధూమము, రక్తసిక్తములై యుండుటవలనను, శిరస్సంబంధము లగు
మును బట్టియు, ఇంక నొకటి రెండు వృత్తాంతములవల
నను, దహనసంస్కారము జరుగుచున్న శవము తన తండ్రి
యగు గోపాలకృష్ణ భట్టాచార్యునిదే యని నిశ్చయించు
కొని వెలుపలకు వచ్చి నిర్ఘాతము తగిలినటుల పడి
పోయెను. ఒకటి రెండు నిముసములలో తెలివి నొందెను.
పిదప విచారమును గొంచె ముపశమింపఁజేసికొని స్వస్థ
చిత్తతో "జానకీ! కొంప మునిఁగిపోయినది. బాబాగారి
నెవరో పొడిచి చంపి యింటి యందే దహనసంస్కారము
గావించివేసి"రని చెప్పి మరల మాట్లాడఁజాలక పోయెను.

ఈ వాక్యము వజ్రాయుధమై జానకి హృదయ ఫలకము
నకుఁ దీవ్రముగ నాటెను. ఇంతవఱకును జానకి యిట్టి
వజ్రాఘాతములను రెంటి ననుభవించి యుండెను. ఇది
మూఁడవది. దుర్భరము లగు భర్తృమరణమువలనను,
దల్లి మరణమువలనను, బీటలువాఱి యున్న యామంద
భాగ్యురాలి హృదయఫలకము తండ్రి మరణసంబంధ మగు
నీవార్తాశ్రవణ ప్రఘాతమువలన సహస్రధా విచ్ఛిన్నమై
పోయెను. అవి రెండును దీనికంటె గురుతరతీవ్రాఘాత
ములే యైనను, వానివలనఁ గలిగిన మనోదౌర్బల్యముచే
నిదియే గురుతర మైనదిగఁ దోఁచెను. జానకి యావిషా
దమును సహింపలేక ఘోరముగ విలపింపసాగెను.

ఇంతలో నాసికులు వచ్చి యెవరో గుఱ్ఱపుతోయుం గూడ వచ్చుచున్నారని చెప్పిరి. [illegible] బ్రాహ్మణు [illegible] తనయు [illegible] మనుష్యు [illegible]యున్నారనియు, వచ్చుటను జేసి [illegible] నానుడు లేనియు, [illegible] వారిగాను, [illegible] గాను గూడ నెంచును [illegible] జెప్పిరి. [illegible] మాటలు గూడ వినియెను. ఆ యామె విచార మెక్కుడై యుయ్యెను. మరల [illegible] నాలుగుసదులువచ్చి తిరిగినప్పుడు వని యెంతకూలంకషముగ ప్రసంగించున ట్టి యామాటలు వినుటవలన జానకి కిన్నుల నుండి యశ్రులధార యుంతే [illegible] బ్రవహింపం జొచ్చెను.

ఇదంతయుం జూచి వంకుచిత్తుపోయి యున్న హృదయమున యోచనము గావించి మాధవశర్మ "పిల్ల బంగపోటుగాంద్ర గుంపాకటి వచ్చి యూరంతయుం గొల్ల కొట్టి యుండవలెను. అట్లుగాకున్న విప్రవర్యులగు విన్నూల్గు శాస్త్రి పెసలకు నిలయమై యున్న ఆయూరి సర్వాధికారులగు కానేదారుగారి యిల్లు దోచుకొనిపో బడుటయు, యోధానుయోధులగు కానేదారుగారును మహేంద్ర భట్టారకుడును గాన్పింపకపోవుటయు భట్టా చార్యులవారింటియందే చంపబడుటయుం దటస్థించి యుండదు. వంగతి సందర్భము లన్నియుం జూడ నూరు

కేవలము నిస్త్రీ క్రౌర్యక్రూరుగాడి శవమువలె తోచును ఘాతుక
చేయను వ్యాఘ్రము నిర్మానుష్యమై యున్నట్లు తోచుచు
చున్నది. బందిపోటుగాండ్రు ఊరియందు గంటను దయదాక్షి
ణ్యము లేనివారై యుండగా చో నిరంతరము చూచిన జరిగిన
మారణహోమయున్నట్లు నిశ్శబ్దముగ నుండుట పొంచియున్న సిద్ధాంతి
వీరు చూచిన వశ్యమ్యు కాల్పంవక పోస్పటుకు, నాతనిచేతి
నిశితఖడ్గము నొఱనుండి జేర్చుకొని యుండుటకు, గూఢ
గాంగణము స్ఫురించ లేదు. గ్రామస్థితి యెట్లున్నదో మారు
పోయి చూచి రమ్మని నావికులను నియమించెను.

అచ్చటిపరిస్థితిగతులు వరయుట వలనను, మాధవశర్మ
యాజ్ఞను వినుటవలనను, నావికుల యుల్లమును జల్లుమని
డిల్లపోయెను. ధైర్యము చెదరిపోయెను. పాండవసేనయు ద్దండ
ముగు బందిపోటుగాండ్రగుం పొకటి వారుశ్రీయాంతరంగిక
చక్షువుల యెదుట సాక్షాత్కరించెను. ఇంక నేమిచేయ
వచ్చును? మాధవశర్మ యాజ్ఞ యనిలంఘ్యము. ప్రాణ
ములపైన నాశవదలుకొని యూరంతయు తిరిగి చూచి
రావలసినదే. ఏమి చేయువది లేక తువగా నావికులు మొగ
ములు త్రేలవైచుకొని కాళ్లు కంపించు గానయూరిలోని
గ్రామములోనికి బయలుదేరిరి.

మాధవశర్మ జానకిచెంతనే కూర్చుండి యామెను ననేక
విధముల నూరడింపసాగెను; గాని యా ప్రయత్నమంతయు

స్వర్గస్థుడై పోయెను. మనఃనిర్వాణానంతరమే, [illegible]
వము ననుభవించు జగజ్జ[illegible]
[illegible]క ఘోర సంతయు [illegible], గ్రంథ[illegible]
[illegible] జరుగుచు, [illegible]
[illegible] ప్రీయు [illegible]
[illegible] ఛట్ట [illegible]
కాని జానకి యేడుచుకుంచు [illegible] పోయెను. ఆప్ర
యత్నము [illegible] ప్రవహింపదొడగెను. [illegible]
యొంత ప్రయత్నించినను నిగ్రహము కాక పోవుటయే గాక
యంతకంత కధిక మగుటయు, దానితో గొంతు గోడన
ధ్వని హెచ్చయిపోవుటయు గూడ దటస్థించెను. జగ
మంతయు నిశ్శబ్దముగ నుండుటవలన నా రోదనధ్వనులు
చాలవరకు వ్యాపింపసాగెను. అదివిని గుర్తించి నాప
మీది తక్కిన నాపిరిలు గూడ జనుదెంచి, వృత్తాంత
మంతయు విని, చాల నొచ్చి, మాధవశర్మచే [illegible]
గ్రామమున కుక్క [illegible] నున్న మాత్రనే నా నివే
శము స్థితిగతుల నరయుటకును, నక్కడ నేమియు గత్యం
లము లేక కాతులు నిడుగించుచున్నచో లేచి తీసికొని
వచ్చుటకును బయలుదేరి పోయిరి.

గ్రామస్థితిగతుల నరయుటకై తొలుత నియుక్తులై
పోయిన నాయకులిరువురును, దక్కిన గృహము లన్నియు

గౌనా నుపిహితముల్లై యుండుటఁ జూచి యూ ఘోరావస్థ
తను యజమానుని కొఱకుఁ గసికే తటస్థించెనని యూహిం
చెను. ఆయూహానలన భయప్రభంజనహతిచే గడగడలాడి
పోవుచున్న వారొకింత కోలుకొనిరి. ఆరాట మొకింత
శాంతించెను. కాళ్లయందలి కంపమును, గంతమునందలి
గాద్గద్యమును గూడ నొకింత యుపశమిల్లెను. ఆలుబిడ్డ
లేమైపోయిరో, ఘటేనము లెంత విధ్వస్తము లైపోయి
నవో యను విచారము మొదలంట నశించిపోయెను. కేవ
లము తమ యేలిక దుర్మరణమును గుఱించియు, నాతని
యింటిదోపుడును గుఱించియు నొదవిన విచారముమాత్ర
మప్పుడు వారిని వేధింపసాగెను; గాని యది సామాన్య
మైనది కాదు: స్వకుటుంబవిషయికము లగు నపాయశంకల
వలనను, తమ బ్రతుకునందలి నిరాశవలనను, ఇట్టి యనేక
విధము లగు విచారములవలనను హృదయము కలఁగి
పోయి యుండుటచే నింతవఱకును వారావిచారపరిమితినిఁ
దెలిసికొనఁజాలక పోయిరి. ప్రకృత మాశంకయు నానిరా
శయు, నావిచారము నంతర్హితంబు లగుడు, మహైశ్వర్య
సంపన్నుఁడును, భోగదేవేంద్రుఁడును, వీరాధివీరుఁడును,
కరుణామయుఁడును, అనాథులను సేవకులను బ్రేమించి
యాదరించు దీనబాంధవుఁడును, దమకుఁ బోషకుఁడు
నైన భట్టాచార్యుని ఘోరమరణమును గుఱించిన విచా

రము మేఘప్రతిసీరనుండి వెలువడిన గ్రీష్మభానుప్రచం
డాతపమువలె వారి దుర్నిరీక్ష్యాననము నానిశ ప్రకా
శించెను.

ఈ దుస్సహాపహారములను చంద్రుడు కొన్ని క్షణముల ప్రశాంతిక్షణమును కూడ సహింపలేకపోయెను. తనకు సహనాదానస్థితి స్తంభించెను. శరీరావయవము లన్నియు తేజము నుండి తప్పిపోయెను. అందనే చంద్రుని కెన్నడును లేని బలము వచ్చెను. దానినే ప్రాజ్ఞులు వైద్యశక్తి యందురు. వెంటనే చంద్రుడు తలుపులు గబగబ తోసుకొని తప్పించుకొని, గొంతెత్తి గృహాయజమానులను పేరు పెట్టి పిలుచుచు దను పిలుచునప్పుడు గృహానిర్మాణ ప్రక్క వీధులను వినిపించుకొనకయే పిలిచి పిలిచి పిలుచుచుండ క్షణములో గ్రామ మంతయు గగ్గోలుపడ జేసెను. తన రాకకు సర్వభృత్యులను వెంబడి తెచ్చివచ్చి యజమానుని స్థితిగతులను తెలిసికొనగోరెడి ప్రజలకు చెప్పుచున్న చంద్రుడు "ఇంక నేమియు దరువాయిలేదు. ఉప్పలపాటి పోటుగాండ్ర గుంపు వచ్చి తానేదారుగారి ముల్లంతయు గొల్లగొట్టి భట్టాచార్యుల వారిని హత్య గావించి వారి శరీరము నింకయుండే దహనము గావించివేసి తెచ్చిపోయెను" నని చెప్పందొడంగిరి.

అట గుప్తపురోహితులను ప్రబోధింపవలసిన నాయకులు

కూడ నిట్లే [illegible]లైరి. చంద్రుడుగూడ నిట్టి కృత్యములనే గావించి యిట్టి సంగతులనే తెలిపెను. వెంటనే భట్టాచార్యుని యింటికి వచ్చి "నేటిరాత్రి బందిపోటును హత్యయు నిచ్చట మాత్రమే జరిగినవి. నేనాని వేళ యంతయు నిశ్చలమై యున్నది. గ్రామస్థులు నిర్మలహృదయులై గుఱ్ఱుపెట్టి నిద్రించుచున్నా" రని మాధవశర్మ కెఱింగించిరి. గ్రామవాసులను లేపుటకుఁ బోయినవారును గూడ నిట్లే చెప్పిరి.

ఇదంతయువిని మాధవశర్మ తన పూర్వాభిప్రాయము లను మార్చుకొనియెను. "ఈ ఘోరకృత్యములు బందిపోటు గాండ్రచేఁ గావింపఁబడినవిగావు. తీవ్రచిత్తులును దుష్ప్రవర్తకులును నగు బాహ్యులుగాని శత్రువు లెవరో యీపని గావించియుందు"రని యాతఁ డూహింపఁ దొడఁగెను. ఆతఁ డీరీతి నూహించుకొనుచు భట్టాచార్యుని చితినుండి యఖండముగ వెలువడివచ్చు ధూమరాశి పై భాసురిహిత ములగు చూపుల్లు పఱపుచు జానకీ నికటమున నిలిచి పోయెను. నావికులునుబిక్క మొగములతో నట్లేయుండిరి.

4

ఇట్లొక గడియ గడచిపోయెను. జానకి యట్లే విలపించు చుండెను. మాధవశర్మయుఁ గళాసులు నాను విచార

మునుపఁ ప్రయత్నించితిఁ; గాని లాభము లేకపోయెను. అప్పుడింటియుండి శిష్యులలో నొకఁడు మాధవశాస్త్రితో "చదివినంత లాభమంత కలిగియున్నది. ఇంటికిఁ బోయినను వచ్చునట్లు తోఁచుచున్నది. మిగిలిన విద్యయు పూర్తి చేయుట కర్తవ్యము గాదా" యని పలికెను. అందులకుఁ జాల విచారముతో మాధవశాస్త్రి యిట్లు చెప్పెను. "ఇంటి శాస్త్రులుగా నుండుట వలన సభకే దేనిఁగూ నటస్థింపఁ గూడదు. భట్టాచార్యుల వారంతటివారికే యపయశము వచ్చినప్పుడు డీక నింటి కపాయము, వచ్చునఁ జింతయేమి ? జాగ్రత్త సేయుటకు సొంత లేమిపస్తు వులను మిగిల్చిపోయిరి? కాని మానవుల్ని కాంక్షించుట వలనఁ బ్రయోజనమేమి? ఇఁక యేమీ తెలిసినఁ బ్రయత్నము సేయవలదా?"

ఈప్రశ్నములకుఁ జెప్ప కోలాహల మేను సమయికటి ప్రత్యుత్తర మయ్యెను. సముద్రఘోషమునకు తలవాంపని మగు వాజనఘోషము నాలకించి మాధవశాస్త్రియు గు సులు నులికిపడిరి. వెంటనే మాధవశాస్త్రి శిష్యులను దెనకుఁ జూచెను. అతని యింగితము నెఱింగి యొకఁ కుండు పీఠ దెసకుఁ బ్రయాణైను. అంత నా కోలాహలము భేదించుకొని యొక యంబరోదసద్ధనులు వినవచ్చెను. తోడనే యంతవఱకు నొకింత గర్వముతో నుండిన

మాధవశర్మ హృదయ మొకింత చలించెను. కన్నులం బాష్పోదకముచేఁ జిప్పిలెను. అయినను అతిప్రయత్నమున విచారమును దిగమ్రింగికొని యాతఁడు నావికుని బిగ్గఱగఁ బిలిచెను. కనుమూసి తెఱచుసంతలో వాఁడు వచ్చి "ఊరివారందఱును వచ్చుచున్నారు. అందఱకు ముందుఁ గుమారస్వామిగారును వారివెంట విలపించుచు రుక్మిణీదేవిగారును వచ్చుచున్నా" రని చెప్పెను. ఇంతలో రుక్మిణి ద్వారముదాఁటి లోపలకు వచ్చెను; గాని జానకియు రుక్మిణియుఁగూడ బిగ్గరగ నేడ్చుచుండుటవలన నింతవఱకొకరియేడుపొకరికి వినఁబడలేదు. రుక్మిణి జానకిని గనులారఁ జూచుటయు ఆమె రోదనమును వినుటయు నొక్కమారే జరిగెను. పరుగిడి రుక్మిణివచ్చి జానకి యొడిలోఁబడి యేడువసాగెను. అప్పటి కప్పుడే కుమారస్వామి యక్కడకు వచ్చెను.

రుక్మిణీదేవి గోవిందభట్టాచార్యుని ద్వితీయపుత్రిక. ఆమె భట్టాచార్యుని కడగొట్టు సంతానము. కుమారస్వామి యామె భర్త. అతఁడు గూడ ఆగ్రామనివాసియే.

జానకిని, మాధవశర్మను జూచి కుమారస్వామి తెల్లవోయెను. అంతవఱకును కుమారస్వామికిఁగాని మఱియెవరికిగాని మాధవశర్మ యొక్కయు జానకియొక్కయు ఆగమనము తెలియదు. మాధవశర్మయుఁ గుమారస్వామి సరసి

నిర్విణ్ణుఁడై "అతిదారుణ మైన వ్యాపారము జరిగిపోయి నది. దాని యాద్యంతము లేమియుఁ దెలియుట లేదు. దహనసంస్కృతి నందుచున్న భట్టాచార్యులవారి శవ ముక్క-టియో కాన్పించుచున్నది. ప్రసాగరాయఁడును మహేంద్రభట్టారకుఁడునుగూడఁ గాన్పించుటలేదు. గ్రామ రక్షణముగావించు జగ్గయ్యగూడఁ గాన్పించుటలేదు. ఆతని ఇల్లుమాత్రము నాతని స్థానమున గోచరించు చున్నది. ఇల్లంతయుఁ గొల్లగొట్టఁబడినది" యని చెప్పెను. అప్పుడు కుమారస్వామి యిట్లు చెప్పెను. "రామాపురము నివాసికిరణమునకు సన్నిహితదాయాదుఁడగు భుజంగ రాయని నెఱుంగుదువుగదా! వాఁడు రామవర్మ సహా యులుచేసిన యవమానమునకు బదులుగా మొన్న నూరం తయుఁ దురకలను దీసికొనివచ్చి కొల్లగొట్టింపఁ బ్రారం భించెను. ఈసంగతి వెంటనే ఇక్కడఁ దెలిసిపోయెను. క్షణములో మన గుఱ్ఱపుబలము పోయి యాదండును చెల్లాచెదరు గావించివేసెను. హతశేషులగు దురంతకులు పారిపోయిరి. నష్టమేమియు రాకుండఁగనే విద్రోహులను దళితమువేయుటచే సంతోషించి రాజావారు ఇక్కడనుండియే బావల నిరువురను నిజస్థానానికి రప్పించుకొనిరి. ఇఁక నిక్కడి ఘోరమును గురించియే మనమాలోచన సేయవలసియున్నది."

ఇది విని మాధవశర్మ యంతయు గ్రహించుకొనెను. "పలాయనము గావించిన విద్రోహులే యీదారుణ వ్యాపారమునకుఁ గర్త" లని యాతఁడు నిశ్చయించుకొని యెను. మాధవశర్మయుఁ గుమారస్వామియుఁ గలిసి నలుగు జానకీ రుక్మిణుల నూరడింపఁ జూచిరి; గాని దైవ స్వరూపుఁడు, ప్రేమైకనిలయుఁడు, కరుణామయుఁడు, సుంగళాకాంక్షి తల్లియుఁ దండ్రియునైనవాఁడు నగు భట్టాచార్యునిఁ దలంచుకొని విలపించుచున్న వారికా మాటలు వినఁబడనే లేదు. మాధవశర్మయుఁ గుమార స్వామియుఁ దుద కా ప్రయత్నము మానుకొనిరి.

ఇంతలో నూరివా రందఱు నొక్కరొక్కరే వచ్చి చేరిరి. క్షణములో నాస్థల మంతయు జనసంకీర్ణ మైపో యెను. వృద్ధులు, తరుణ వయస్కులు, బాలురు, స్త్రీలు నెల్లరును భట్టాచార్యుని గుఱించి వగవ సాగిరి. జానకీ రుక్మిణుల విచారము మఱింత వృద్ధి యయ్యెను.

అందఱు నీఘోరమును గుఱించి యనేక విధములఁ జర్చ ప్రారంభించిరి. కొంద "ఱిది భట్టాచార్యుని ప్రాఁత శత్రువులెవరో చేసియుందు" రనిరి. మరికొంద "ఱిది దొంగల పనిగాని వేఱుగాదు. భట్టాచార్యులవారు దొం గల నదలింపఁబోయి యుందురు. అప్పుడానీచులమ్మహా శయుని బైఁబడి సంహరించి యుందు" రనిరి. ఇంకొక

కొంప "ఆతని సాహసాన్య చేష్టలు చేయుచుండెను. [illegible]
పరము కొన్ని గొప్ప పద్ధ్య, [illegible] [illegible]
కోపంగాలుక చెల్లాచెదరై [illegible] బంధిపోటునకు
సామ్రాజ్యమును గాలించి యుండు" నని. [illegible]
"ఆకింకి సంచిరి కాలమును నేనో గొప్ప [illegible] [illegible]
యున్నట్లు తోచుచున్నది. ఏమైనను కారణము [illegible]
తెలిసికొనుటకు ప్రస్తుత సమయకాశములు లేకపోయినను
అవి ప్రబలములై రాజ్యాంగ సంబంధములై యుండ
వలెను. అఖండ రాజనీతి విశారదులై దుర్జన భయం
కరులై వెలయు భట్టారార్య సనాతేయుల ప్రభుహిత
తత్పరతకు విపరీతార్థములు గాంచుకొనిన తీవ్రవాదు
లెవరో సమయమును తెలిసికొని యీపని జేసియుందురు.
తాత్కాలిక వీరులచే దక్షిణమున గొట్టబడిన బండిపోటుగాం
డ్రింతలో నింతటి పని చేయగల రని యూహింప సాధ్య
కములు తోచవని. ఇంక ననేక లనేకవిధములుగ తర్కిం
చిరి తుదకు "యీయూహాలవలన ప్రయోజనములేదు.
ప్రస్తుత కర్తవ్య మేమో నిర్ణయింపవలె" నని యెల్లరు
తలకుండిరి. మాధవశర్మ యుక్తి నిలువబడి పోయెను.
కుమారస్వామి హృదయమున యోచనలు గలతపెట్టు
చుండెను. ఆగుట నాతనికూడ వస్తు యధార్థ క్షేత్రముగా
లువబడి పోయెను.

ఇంతలో "నేమి నాయనా! యేమినాయనా!" యని వగచుచు నలువదియేండ్ల వితంతుస్త్రీ యొకతె యాజన సంఘమునుండి ముందునకుఁ ద్రోసికొనివచ్చి జానకి నక్కు నకుఁ జెంతఁ గూలఁబడియెను. ఆమెను జూచి ప్రసాదరాయఁడు మహేంద్రుఁడు మతిపోయి యేడువఁదొడఁగిరి. రుక్మిణి యామె యొడియుండే పడి యేడ్వఁజొచ్చెను. ఆమె భట్టాచార్యుని యింటివంటలక్క. తల్లి చనిపోవునప్పటికి రుక్మిణి మూడేండ్ల పసిపాప. ఆమె వంటలక్కనే అమ్మా యని పిలుచుచుండెను. ఆమె వలె అమ్మా యని పిలువక పోయినను జానకి, మహేంద్రుఁడు, ప్రసాదరాయఁడు నామెను మాతృభావముతోఁ జూచుచు వెంకమ్మ పిన్ని యనుచు పిలుచుచుండెడివారు. వారందఱు నట్లు విచారించుచుండఁగా నొక వృద్ధస్త్రీ వచ్చి మాధవశర్మను జూచి 'నాయనా! మీరు వచ్చి యెంతసేపైన' దని యడిగెను. "పడవవచ్చి రెండుమూఁడు గడియలైనది. ఈదారుణ కృత్యమును దాలుదొర్త మేమేచూచితి"మని యాతఁడు ప్రత్యుత్తర మిచ్చెను. ఇంతవఱకును జానకి రాక యెవరు నెఱుఁగరు.

అప్పుడు కుమారస్వామి "వెంకమ్మగారూ! మీరిక్కడ నెంత రాత్రివఱకు నుంటిరి" రని యడిగెను. తోడనే వెంకమ్మ "నాయనా! నేను భోజనముచేసి వాకిటిలోనికి

వచ్చినప్పటికి భట్టాచార్యమహాశయుఁడు గదిలోఁ నుం
నుండి గ్రంథకాలక్షేపము చేసికొనుచుండెను. నేను నాఁ
డు [illegible] సంస్కృతశ్లోకాని నా కూఁతురికిని బోధించుచున్నా
ను. అప్పటికి [illegible] సమాధానపడక [illegible]
[illegible] వెంటనే [illegible] [illegible]

సావిత్రి [illegible] అనియును తాను [illegible]
చినవన్నియు [illegible] పూర్వము [illegible] చెప్పి[illegible]
టచే సహోదరి తలయూది కుమారస్వామి [illegible]
గ్రహించింది సాంధకార్యములో రహస్యముగ "[illegible]
మీ మేనగోడం[illegible] కనిపెట్టి[illegible]యుండవలెను. ఆయాబా
లను జతిచేంతకుఁ బోసియున్నాను. [illegible]
ఆయబలలకు హృదయము బ్రద్దలై పోవచ్చు" అని చెప్పి
యొక నావికుని వెంటఁ బెట్టుకొని తిన్నఁగ వీధిలోనికిఁ
బోయెను.

ఆతఁడు గుమ్మముదాఁటునప్పటికి [illegible]సముదా
జను దేలించుచున్న గుఱ్ఱపు రౌతులు ద్వారపథమునఁ బడిరి.
వెంటనే రామేశుఁడు నడివీధిలోనికిఁ బోయి నిలిచెను.
రౌతులు తమ చేతులయందలి బల్లెములు తళతళ మెఱసి
పోవుచుండఁగ కుమారస్వామి యెదుటకు వచ్చి నిలిచిరి.
వారికందఱకును మొనగాఁడగు భీమారెడ్డి దండుకు
ముందుండెను. అతఁడు కుమారస్వామిని గుర్తుపట్టి చాల

నా(త్రేము లో, స్వామీ! కళానులు చెప్పినసంశయము నిజమేనా?" యని ప్రశ్నించెను.

"కళానులు లేమి చెప్పిరో నాకుఁ దెలియదు. ఇరువురు నావికులు "బందిపోటుగాండ్రు వచ్చి సూమగారి యుల్లు దోఁచుకొని వారిని సంహరించి యింటియందే దహానసం స్కారము చేసి నేసి" రని చెప్పిరి. వచ్చిచూచునప్పటి కిండ్లు యథార్థమే యైనది. సూమగారి శవమింకను దహనముగుచునే యున్నది. ఎవరీ ఘోరకృత్యముగావిం చిరో స్పష్టముగఁ దెలిసికొనుట కాధారము లేమియుఁ గాన్పింపవు. జగ్గయ్య, కుమారవీరయ్య, సోమయ్యయుఁ గూడ నైపులేరు. జగ్గయ్య బల్లెము మాత్రము గోడకుఁ జేర్పఁబడి యున్నది. యోచింపఁగా నీకంతకును భుజంగ రాయఁడే కర్తయని తోఁచుచున్నది. నిజముగ నీపనిఁ జేసినవాఁడు వాఁడేయైనచోఁ గొలఁదికాలమునందే మఱికొన్ని సత్తులు మనకు వానివలనఁ గలుగవచ్చునని తలంపు గలుగుచున్నది; గాని నిన్నగాక మొన్న మీ వలన నుగ్గింపఁబడియు, నేఁడు మీాకనులలో దుమ్ము గొట్టి వాఁడింతపని సేయుట చూడఁ జాల వింతగా నున్నది. దీనికి తాణేదారుగారి కేమి ప్రత్యుత్తరము చెప్ప వలయునో తోఁచుట లేదు. అయినను దానిని గుఱించి మనము తరువాత యోచించుకొన వచ్చును. ఈదారుణ

వ్యాపారము నడపినవాండ్రెవ్వరైనను, [illegible]
సేయరాదు నగరి చాలదూరము పోరు. సాధ్యమైనచో
వాండ్రను వెదకి పట్టుకొనుటకు దిక్కుల [illegible]
గుఱ్ఱపు రౌతులను [illegible] సైనికులను
వెంటనే పంపు" మని కుమారస్వామి చెప్పెను. భీమా
రెడ్డి యట్లే గావించెను.

మఱియు నిచ్చటి సమాచార మంతయుం దెలిసి
నిలిచియున్నట్లుగాఁ బ్రసాదరాయని మహేంద్రభట్టారి
కునిం గొనివచ్చుటకు రాజధానికిం బోవ నట్లు [illegible]
లకును, ఊరంతయుం గాపాడుట [illegible] గురు
రౌతులకును, దక్షిణవారికి సెలవున్నగ వేదియుండుట
కును ఆజ్ఞాపించి కుమారస్వామి భీమారెడ్డినిం దీసికొని
తోటనికిం బోయెను. అంతకు ముందే మాధవశర్మ తన
తల్లిని గృహిణినిం దీసికొనివచ్చుట కొఱకు నొకనిం బం
పెను. మఱలం గుమారస్వామి యింటికొకమారు నవా
శ్వాసించుటచేం గొంచెము మారడిల్లిరి; గాని యంతలో
మాధవశర్మ తల్లియు గృహిణియు వచ్చుటచే జానకీరుక్మి
ణులు రోదనము మఱలం బ్రారంభించిరి. ఆవిచారమును
శాంతింపఁజేయుట చాలఁ గష్టమయ్యెను.

అప్పుడు కుమారస్వామి మాధవశర్మ యనుమతినిం
బడసి జానకీ రుక్మిణులను మాధవశర్మ యింటికిం బంపి

వేసెను. వారితోఁ గూడ స్త్రీ లెల్లరు నడచిపోయిరి.
తక్కినవారికి మాధవశర్మ సెలవిచ్చివేసెను. కుమార
స్వామి మాధవశర్మ యింటికిఁ గాపాడుట కసిపాయిండ్రు
నౌతులకు ముదల యిచ్చెను.

పిదప మాధవశర్మ "బత్తెము గోడకుఁ జేర్చఁబడి
యుండుటఁ జూడ జగ్గయ్యయు మున్నగు స్వామిరక్షకులు
వధింపఁబడిరో, బంధింపఁబడిరో యీ యనుమానము
నందే యుందురని తోఁచుచున్నది. వెదకించుట లగ్గు
గాదా!" యని చెప్పెను. కుమారస్వామి వెంటనే యట్లు
చేయఁగా జైతన్యరహితులై పడియున్న పారాజవానులు
దొరికిరి. కొంతసేపటివఱకు నుపచారములు చేసినపిదపఁ
దేర్కొని వారంద్రు "యెవరో దురంతకులు వచ్చి మీఁదఁ
బడి కట్టివేయుట తక్క మాకేమియుఁ దెలియ" దని
చెప్పిరి. పిదప వారంద్రు జరిగిన సమాచార మంతయు విని
చాల నగచిరి. కుమారస్వామి మాధవశర్మ నింటికిఁ
బంపివేసి భీమారెడ్డితోఁ దాను అచ్చటనే పరుండెను.

5

మొత్తముమీఁద నారాత్రి శేషమున, ఎవరో కొందఱు
సాంసారికము లగు బాధ్యతల నెఱుఁగని పిల్లకాయలును,
దుర్గమనీయ మగు జరాభారమువలనఁ గ్రుంగి పోయిన

వయోభేదములను, బ్రాహ్మణాబ్రాహ్మణ భేదములనైనన్, గోత్రాంత్రి ధర్మేతరము [illegible] గౌరవము చేయుటనైనన్, మరి యే యితర కారణమునైనన్ [illegible] బోయినవారిని దే[illegible] [illegible] ప్రతిఘటించిన వారిని. [illegible] మగ [illegible] ప్రయత్నించలేదు. ఆ మ యాత్రికులేయున్న [illegible] నారసి భయాతిరేకమువలన సమీపించుటకు గూడ సాహసింపజాలక పోయెను. గ్రామస్థు [illegible] గృహములయందు [illegible] [illegible] [illegible] కలిసి యుండిరి.

ఇట్టి భట్టువాన్యాని యింటకు కుమారస్వామి, భీమారెడ్డి, జగ్గయ్య, కుమారవీరయ్యయు గూడ సాక్షి యుండిరి. కుమారస్వామియు భీమారెడ్డియు జరిగిపోయిన దానిని గురించి వగచుచు, సిక్కు జరుగఁ బోవుదానిని గురించిన యోచనమునఁ బ్రవృత్తులై యుండిరి. సర్వ స్వప్రక్షకు భట్టువాన్యాని గురించిన వగపును, వరసు యజమానిని గురించి రాజసభయందును, వీరలోకమునందును, జనసామాన్యమునందును అనంత కీర్తిరూపకముగ శాస్త్రసూనులు నెలుకొను నను చింతయు, ప్రసాదరాయని క్షేమని ప్రత్యుత్తర మిచ్చుట యను నాందోళన

గాను, నేఁడిట్టి దారుణవ్యాపారమును జరిగించిన దుర్గంధ
శీలను బట్టి శిక్షించుట యెట్లను తీవ్రవిచారము నేఁడపై
వారిని చాల గగ్గోలు పెట్టసాగెను.

ఈతీరున ననంతవిచారమగ్నచిత్తు లగు పురి
జనుల గ్రామవాసుల కేమియుఁ దెలియకుండఁగనే రాత్రి
గడచిపోయెను. కలువలు ముకుళించెను. తన యధికారమును
సీపార్శ్వమునం దంతటను జరిగిన యీ వృత్తాంతములను
విమర్శించి తన మొదల నెట్టి నిందారోపణము గావిం
చునో యను భయమునన యనునట్లు శశాంకుఁ డపర
దిగ్భాగమునఁ దెల తెల వోవుచుండెను.

ఈసమయమున నిజస్వరూపములను దెలిసికొనుటకు
వీలులేనంత వేగముగ నాలుగు గుఱ్ఱములు వగర్చుకొనుచు
వచ్చి తటాలున భట్టాచార్యుని యింటిముందు నిలిచి
పోయెను. తోడనే గుఱ్ఱములను దిగి యిరువురు పురు
షులు మెట్లు ఎక్కసాగిరి. నలుగు రచ్చటనే యుండి
గుఱ్ఱములను నీడఁ దేర్పఁ బ్రారంభించిరి. లోని కరుగువారు
ధరించిన యమూల్య వస్త్రములను బట్టియు, నడికట్టుల
యందలి రత్నఖచితములు గల కటారులను బట్టియు,
ఉంగరులతలచే, మనోహరములగు నొసటలయందు
విశ్రమించియున్న ప్రచండకరవాలములను బట్టియు,
చెమ్కీపని చేసిన ముఖమలుగుడ్డల టోపీలుగల

ముకుందగిరిశాస్త్రులను చూచెను, నిరసన నిక్కేమనుకొని యనంతసౌభాగ్య విలాసమందిరమ్మున నెలకొని సక్షీర ముఖ మండలములను చూచుచు వారు పరాయపరులని తెలుపకతో తెలియుచుండెను. నా యనుష్ఠానము భట్టా చార్యుని కుమారులు. ప్రసాదరాయుడు, మహేంద్ర భట్టారకుడు నను సన్నదమ్ములు.

నాలుగ్గితి వేగముగ ద్వారము దాటి లోనికి ప్రవే శించు నప్పటికి కుమారస్వామి పథిదేనకు వచ్చుచుం డెను. వెంటనే యాతడు భావమరదుల నిలువును జూచి నిర్ఘాంతపడి నిలుచుండిపోయెను. ఆతని స్థితి చూచి ఛాయ నీయుం జూచి గ్రహించి ప్రసాదరాయుడు కనులానాడి తెలుచునంతలో నాతని కౌగిట బొదివిపట్టి గంభీర ముగ "బావా! విచారింపకుము. దైవ్యము చిక్కుకొన్నది" యని బుజ్జగించెను. అంతట జాల బ్రయత్నించి మీదట కుమారస్వామి విచారమును దిగమ్రింగికొనుచున్న యెడ మహేంద్రుడు కూడ "బావా! గతమునకు వగచిన ప్రయోజనము లేదు. మనము విచారమునకు చోటీ యకు" మని చెప్పెను. తరువాత కుమారస్వామి బావ మఱదులను బరామర్శించుట మానిపోయెను.

ఆ యన్నదమ్ముల మాటలు విని యులికిపడి చిన్న ముఖులై భీమారెడ్డియు, జగ్గయ్యయు, కుమారస్వామి

రయ్యయు నెట్లో యచ్చోటికి వచ్చిరి. ప్రసాదరాయఁడు
నాఁడు సూర్యోదయ పూర్వమే “విచారగుంపల” యని
పూర్వము చెప్పెను. భీమారెడ్డి తన విచారము నెట్లో దిగ
మ్రింగికొనియెను; గాని కుమారవీరయ్యయు జగ్గయ్యయు
వారట్లు చేయఁజాలకపోయిరి. చూచుచుండఁగనే
వారి కపోలములపై నశ్రువులవాఁగి ప్రవహింపఁదొడఁ
గెను. ఎట్టకేలకు వారినిఁ గూడ నూరడించి ప్రసాదరా
యఁడు “నాయనగారి చితి యెచ్చట నున్న” దని బావ
మఱఁది నడిగెను. అప్పుడు విచారభరితములగు “రంగు”
అను రెండక్షరములు మెల్లఁగ వినవచ్చెను. అందఱును
భట్టాచార్యుని పఠన మందిరమున కరిగిరి.

అప్పటికి కప్పుడే భట్టాచార్యుని భౌతికశరీర మస్థిమా
త్రావశిష్టమైపోయెను. ఆచితినిఁ బవిత్రము గావించిన
యగ్నిహోత్రుఁడును శాంతమూర్తియై భట్టాచార్యుని
మాహాత్మ్యమును జాటిచెప్పుచుండెను. అట్టిసమయమునఁ
బ్రసాదరాయఁడును మహేంద్రుఁడును శాంభవదృష్టితో
నగ్నిహోత్రునితో నైక్యమైయున్న తమ జనకుని భౌతిక
శరీరమును వీక్షించిరి. మఱియు విజ్ఞానశేఖరు లగుటంజేసి
వారప్పుడే దివ్యదృష్టితో భట్టాచార్యుని యాత్మకు
సాయుజ్యమొనగూర్చిన పరంజ్యోతినిగూడఁ జూచిరి.
అక్కడ తన వారికప్పుడు విచారమునకు మాఱుగ నానం

నమే కలిగెను; నా[illegible] యొక క్షణములో నొక [illegible]
సంతర్హిత తత్త్వమైపోయెను. [illegible] సంస్థలమును [illegible]
మునస్థింపబడ్యెను.

అంతమాత్రమున నాటి సాలస్వానను [illegible]రసి గాని శాస్త్ర ప్రపూర్ణ నేత్రము లైగసి గాని మేము చెప్పజాలము. మేఘచ్ఛన్నుండగు సూర్యభగవానుఁడు డాగన్నసముగ క్షణకాలము మానవులకుఁ గనుల పండువు గానిపించి మబ్బుల సంతలో మఱియొక సునీలమేఘమాలికలనే పరో హితులు పైనపడ దాగన మొగ్గించునో వారి హృదయ సీమ లుప్పొంగిపోయెను. తత్ఫలముగ నాగప్ప యచ్చటి గొంతెత్తడ వట్లు చేష్టలు దక్కి నిలువఁబడిపోయిరి. వారు ప్రాగభిముఖులై యూర్ధ్వబాహులై యనిమిష లోచనులై గాఢసమాధినిష్ఠాగరిష్ఠులై తన్మూలమున నిర్మల హృదయులై, యెట్టయెదుట సాక్షాత్కరించిన పరమేశ్వరుని దివ్యమంగళవిగ్రహమును దర్శించి, దరహాస భాసురం బగు తన్ముఖమునందే చూపులు నిలిపి యమందానందసాగరమునఁ దేలియాడుచు బాహ్యజ్ఞాన శూన్యులై యుండు మునికులతిలకులవలె నుండిరి.

ఇట్లొక నిముసము గడచిపోవునప్పటికి వారికి బాహ్యస్మృతి గలిగెను. వెంటనే యెల్లరును బైటకు వచ్చిరి. ప్రసాదరాయఁ డొక్కసారి సల్వాంకలకుఁ దిరిగి

చూచెను. దొంగ లింటినిఁ గొల్లకొట్టిన లక్షణము లన్నియు నాతనికిఁ గాన్పించెను. తోడనే యిండ్లన్నియు నొక్కమాఱు పరీక్షించివచ్చి "భీమాగౌడ్డీ! శత్రువులు నిర్జనప్రదేశమునఁబోలె మన యింట నిర్భయముగ సంచరించినారు. విలాసమాత్రమున నీవ్యాపారమంతయు ముగించుకొని పోయినారు. చాలఁ దెలివితేటలను బ్రకటించినా" రని పలికి ప్రసాదరాయఁ డొక్క దీర్ఘనిశ్శ్వాసము విడిచెను.

అంతలో మాధవశర్మ యచ్చటకు వచ్చెను. ఆతఁడు మేనల్లుండ్ర నిరువురఁజూచి "ప్రచండభాస్కరుఁడు క్షుద్రకేతువుచేఁ గబళింపఁబడియెను. ప్రపంచము తలక్రిందులై పోయినది. ఇంతకంటె దారుణ మేమి యుండును" అని పలికి వారినోదార్చెను. పిదప నెల్లరు నచ్చటి తిన్నెపై నాసీనులైరి. కుమారవీరయ్య జగ్గయ్యయు నెదుట నిలువఁబడిరి.

6

ప్రసాదరాయఁడు మఱల నొక్క వేఁడినిట్టూర్పు విడిచి "యీ దారుణకృత్యమును గుఱించి నీకెంతవఱకుఁ దెలియును?" నని యడుగఁ గుమారవీరయ్య యిట్లు చెప్పెను:

"వెంకమ్మగారు తన కూతురింటికి బయలుదేరిపోవు నప్పటికి జాముగాత్రి యయ్యెను. అప్పటికి నేనును జగ్గయ్యయును సింహద్వారమునొద్దఁ గూర్చుండి సిగరెట్లు కాల్చుకొనుచుంటిమి. సోముడప్పు డంతకుముందే గాఢనిద్రం జెందియుండెను. పిదప నేను నా శయనమునకుం బోయి నిద్రాభిముఖుండనై కూరుచుండి నా సాంసారిక స్థితిని గురించి యోచించుకొనుచుంటిని. అట్టి పర్యాలోచనమున నామనస్సు లగ్నమై పోయిన సమయము చెప్పవచ్చును. నాకు బాహ్యస్మృతి యంతగా లేని యాసమయమున హఠాత్తుగ నెవఁడో వెనుకనుండివచ్చి యుక్కిరిబిక్కిరి యగునట్లు నాకంఠము నొక్కిపట్టెను. మఱియొకఁడు నాచేతులను గాళ్ళను జనపనారపగ్గములతోఁ గట్టివేసెను. పిదప నోటి గుడ్డలు కుక్కి యొక పొదరింటఁ బడవేసిరి. ఒకటిరెండు నిముసములకు నాకు స్మృతి తప్పిపోయెను. కాని యంతకుఁ బూర్వమే సోమయ్యనుగూడ బంధించి నాచెంతఁ బడవైచిరి. వారంతకు లెందఱుండిరో నేను చెప్పఁజాలను. నాకు నలుగురుమాత్రము కాన్పించిరి. వాండ్ర చేష్టలనుబట్టి యింకను గొందఱున్నట్లు గ్రహించితిని. నాకుఁ గాన్పించిన నలుగురును గూడ యువకులు. పిదప నొక్కఁడు ద్వారమొద్ద గాపుండెను. నాకుఁ జైతన్యము లోపించిపోవుచుండఁగా వాఁడిట్లు చెప్పెను;

గాని నేనది గ్రహింపలేకపోయితిని. ఇంతకంటె నేనే మియు నెఱుంగను. అప్పటికి రెండవజాము కావచ్చినది."

సినప జగ్గయ్య తాను పల్లెము గోడకుఁ జేర్చిపెట్టి కాళ్లుగోఁకు కొనఁదొడఁగినది మొదలు తనకుఁ దెలిసిన దంతయుఁ జెప్పెను. ప్రసాదరాయఁ డప్పుడు మరలనొక నిట్టూర్పు విడిచి "యోచించిచూడఁగా విద్రోహులు భుజంగరాయని పరివారములోని వారే యని తోఁచు చున్నది. అయినను వారంద్రు గ్రామమంతయుఁ గొల్ల కొట్టుటకు పోవుటఁ జూడ సంఖ్యయందుఁ జాల స్వల్పముగ నుండవలెను. ఒక్క భుజంగరాయఁడు తక్క నీప్రాంతము లందు యువనులతోఁ గలిసి యిట్టి పనులు చేయువాఁడు మఱియొకఁడు కాన్పింపఁడు. వాఁడు బ్రతికియున్నంత కాలము నిచ్చుటవిట్టి దౌర్జన్యములకుఁ గొదువ యుం డదు. ఎట్టి ప్రయత్నములు చేసినయైనను మనము భుజంగ రాయని సాధింపఁగలమని మంగళం బగును. ఇతరుల కొఱకు మనము భీతిల్లవలసిన పనిలేదు" అని చెప్పెను. తక్కినవారెల్లరునట్లే భావించిరి. . అప్పటి కింకను సోమ య్యకు మెలఁకువ గలుగలేదు. జగ్గయ్య యాతనిం బ్రబో ధింపఁబోయెను; గాని ప్రసాదరాయఁడు వల దని నిషేధించెను.

అప్పుడు గ్రామమునందలి పిన్నలు, పెద్దలు, నెంబరో-
కాణీదారు వచ్చెనని పని చూచుటకు వచ్చిరి; గాని వారి
నందఱను వీధిగుమ్మములో నుండఁగనే చూచి ప్రసాద
రాయఁడు "ఒక్క క్షణకాలము మాత్రము మాకు
విశ్రాంతి దయచేయవలెను. తరువాత నందఱును
రావచ్చు" నని జగ్గయ్యచే వారికిఁ దెలియఁజేసెను. అం
దుల కెల్లరును సమ్మతించి వీధిలో నిలిచిపోయిరి. జగ్గయ్య
గ్రామవాసులను నిలిపివేయుటకై ఉన్న చోటనుండి తటా
లున వెనుదిరిగినప్పుడు వాని చొక్కా జేబులోని జాబు
ప్రసాదరాయనికిఁ గానిపించెను. అంతవఱకు జగ్గయ్య
గూడ దానిని జూడలేదు. తోడనే వాఁడు దానిని దీసి
చూచి పైని మీ పేరేయున్నదని యిచ్చివేసెను. ప్రసాద
రాయని యనుజ్ఞను బడసి కుమారస్వామి జాబు నిట్లు
చదివెను.

"ప్రసాదరాయఁడా!"

"నీప్రియమాత చనిపోయి చాల దినములైనది;
గాని తల్లియుఁ దండ్రియుఁ దానయై నిన్ననేకవిధముల
నీతండ్రి కాపాడుచుండుట వలనఁ బ్రకృతము నీవా
విచారమును మఱచిపోయి యుంటివి. ఇప్పుడు నీకావిచా
రమును జ్ఞప్తికిఁ దెచ్చుట నాసంకల్పము గాదు. మఱి
యేమి అనఁగా? నీతండ్రిగూడ నేఁడీ లోకమును విడిచి

పోయినాఁడు. ఇది నీకుఁ జాల విచారకారణమే. అయి
నను నీ విప్పుడు విచారింపవలదు. విచారించితివేని నీవీ లేఖ
యందలి మర్మార్థమును గ్రహింపఁజాలవు. అనఁగా
నీ కింక నే సంభవింపనున్న యాపద లేవో తెలిసికొనఁజాల
వనుట. అవి తెలిసికొనఁ గలుగుటకే నిన్ను విచారింప
వలదని చెప్పుచున్నాను; గాని సర్వజ్ఞుం డగు నీతండ్రినిఁ
దలంచికొని నీవు విచారింపకుండ నుండలేవను సంగతి
నే నెఱుంగనిదిగాదు. నీవు తప్పక విచారించెదవు. నీ కుడి
చేయి పడిపోయినది. నీ వింక విచారింపకుండ నెట్లుండఁ
గలవు? నాయీ యూహ నీవసత్యము గావింపఁగలవేని
నీవు పురుషసింహుఁడవే. శత్రుంజయుఁడవే. కాదేని
నీపౌరుషము కేవలము హేయమైనది. కొలఁది దినముల
యందే నీ వధఃపతితుడవై పోదువు."

"నేను నిన్ను విచారింపవలదని చెప్పుటకు మఱియొక
హేతువుగూడఁ గలదు. అదేమందువా? నీవు నా విరో
ధివి. నీకీ సంగతి మొన్నటివఱకును దెలియకపోయి
యుండవచ్చును. నాతో శత్రుత్వమును నెఱపుటకు నీవు
బుద్ధిపూర్వకముగఁ బ్రయత్నించి యుండకపోవచ్చును.
ఇఁక నీకు నాకును శత్రుత్వ మెట్లుకలిగెనని యడుగ
కుము. నీవు నివురు గప్పిన నిప్పు ద్రొక్కితివి. ఇఁక
"నాకిది యజ్ఞానకృతం" బని వగచిన యెడల నాయగ్ని

నిన్ను బాధింపకుండునా? ఎట్లుఁగక ప్రోత్కృతి న.ని సంగ
మాత్రమున స్వాతంత్ర్యము కలుగవలె నెరుఁగుదునా? నీవు నాకు
విరోధి వగుట దేనినో యథార్థము. ఇప్పుడు నీవు
ధైర్యమునకు వగచితివేని బుద్ధిమాంద్యముగూడఁ బోదువు.
అట్టి నీతోఁ గత్తి గట్టుటవలన నాకు గూడఁ గలంక
మొదవును. కావున నే నిన్ను విచారింపవల దనుచున్నాఁ
డను. ధైర్యమును జిక్కఁబట్టుము. కర్తవ్యమును గురించి
యోచన గావింపుము.”

“అసూయనీతోఁ గత్తి గట్టుటవలన నాకుఁ గలంకి
మొదవు” అను మాట నీకు హాస్యాస్పదముగఁ గాన్పింప
వచ్చును; గాని యెంత మాత్రమున నాకేమి లోటు
గలుగును? అది నీ యవివేకమునే వెల్లడించును. అధికార
మత్తున కనధికారి యగు విజ్ఞానిశేఖరుఁ డప్రయోజకుఁడు
వోలెఁ గాన్పింపవచ్చును. అయిన నంతమాత్రమున
ఆ యనధికారి యప్రయోజకుఁ డైపోఁడు. సయింబయిగ
నా యధికారికంటెఁ బ్రయోజకుఁడే యగును. ఈసంగతి
నిష్పాక్షికుఁడైన నీవు గ్రహింపఁగలిగితివేని నీకును నాకును గల
తారతమ్యము గ్రహింపఁగలుగుదువు. అనఁగా నేవృత్తిలో
నే పాము న్నదో తెలిసికొనఁగల వన్నమాట. పురాకృత
పుణ్యంబున నీవు నా బాహుబంధమునుండి తప్పించుకొనిపోఁ
గలుగుటయే తటస్థించునేని నీవంటి రాజకార్యధురంధరున

క్షత్రి జ్ఞాన మత్యావశ్యకము. నీ! అట్టిజ్ఞానములేని రాజ కుమారుడవు కనిపెదవు సుమా"

"ఇంక నా పేరు దాచుకొనననె దనియు, నేనేమి చేసె దనో తెలియుటయుగూడ జేయవలయు ననియుఁ దలం చుట లేదు. భయమునను మాటయో నేనెఱుంగను. శాంత ముగఁ గాలము గడుపుచున్న నే నకారణముగ నీభయం కరగృహమునకు లాగికొనిరాఁబడితిని. ఇట్టి స్థితిలో భయ పడుటవలన నేమి ప్రయోజనము? ఇంతవఱకు జరిగిన దేమో జరిగినది. నీజాగ్రతను గనుగొనుటకే నేను రహ స్యముగఁ బని ప్రారంభించితిని. ఇఁక నే నేమి చేసినను శంకానివారణ దెబ్బగొట్టి మఱియుఁ జేసెదను. "దొంగ" "మాననష్టుఁడు" నను నిందనుఁ బొల్పదుట నాకిష్టము లేదు. నీవును బుద్ధిమంతుఁడవు. నా పేరు నీ వింతవఱకే యూహించుకొని యుందువు. అయిన నీమనసుఁగులో గ్రుడ్డులాటలేల? నేను భుజంగరాయఁడను. ఉన్న సామ ర్థ్యమును మాత్రము చెప్పుకొనుట యాత్మస్తుతి కానే రను; కావున నిజము చెప్పవలసివచ్చు నపుడు సిస్సందే హముగ నే నహితమారుతకశోరములను గబళించు భుజం గుఁడనే. సాధారణముగ నామార్గము సరికట్టు బుద్ధి హీనులగు పరవీరులను భస్మపటలము గావించు భుజంగ భూషణుఁడనే. ఆసంగతి ముందుముందు నీవే తెలిసికొనఁ గలవు"

"ఇఁక ముఖ్యవిషయమును చెప్పవలెను. బూబమ్మ సీతంబ్రాణి గురించి యొంతో చెప్పవలసి యున్నది. సీతంబ్రాణి సహవాసిద్యాంగన యనియు, నిరాధార యనియు నీ వెఱుఁగుదువు. దాసీచంద్రపుర సంస్థాన సంబంధియు సీతంబ్రాణి యొంతో ... యున్నదని నీకు తెలియును. అయినను ... జంఝాటు నాకు అను వార్త తెలిసినది. సీతంబ్రాణి నాసీఁటుబమీఁది పెంచ్చు ... సీతంబ్రాణి, నాకు సంరక్షణము చేయు నాత్రియు లేవగను నాయింట లేకపోవుటచే సుఖముగా గలుగదను కారణమున నామీఁదఁ జాల నమ్మకము గలిగి యున్న కన్యను మెత్తయొకని కప్పించుట నీ వెఱుఁగుదువు. బలవంతపు పెండ్లియైన వెంటనే యాబాల నామీఁది ప్రేమను మఱలించుకొనఁజాలక యాత్మహత్య గావించుకొనుటయు నీ వెఱుఁగుదువు. ఆమె పోవునప్పుడు నాయాశను, నా సుఖమును, నా యానందమును, నా చైతన్యమును గూడ దీసికొనిపోయినది. అనఁగా నేనిప్పుడు జీవన్మృతుఁడనై యున్నాఁడను. నాప్రేమహీన జీవితము నిట్లు కుంభీపాకనరకమునఁ గూలఁద్రోసివేసిన సీతంబ్రాణిని జూచి నేను కోపము నడఁచుకొనఁ జాలక పోయితిని. ఇప్పుడు నాశరీర మాపాదమస్తకము కోపముతో నిండి యున్నది. నాయనుజ్ఞను బడసి నాయనుచరులు సీతంబ్రాణిని

బ్రహ్మవధచేసి వేసిరి. అట్టి మహాత్ముని శవము నీవు వచ్చు నంతవరకును దిక్కులేక పడియుండుటకు నేనంగీకరింపఁ జాలకపోయితిని. ఆ కారణముచే దహనసంస్కారము చేసి తిని. అయినప్పటికి శవమును గ్రామమునకుఁ జాల దూర మునం దున్న స్మశానభూమికిఁ గొనిపోయినచో మారహ స్యముగా బట్టబయలై పోవునను భయమున నింటియందే చితి పేర్చి కాల్చితిని. నీయిల్లు అపవిత్రమైపోయినదని నీవు విచారింపకుము. నీతండ్రి నీయింటియందే దహనము చేయఁబడుటకు విచారించుటకుమారుగ సంతసించెద వేని నీవా పండితసార్వభౌమునకుఁ దగిన కుమారుఁడ వయ్యెదవు. మంచిగంధపుఁ జెక్కలతో నిర్మింపఁదగిన నీ తండ్రి చితి కేవలము తదితరములగు కట్టెలతోడనే నిర్మింప వలసి వచ్చినందులకు మాత్రము విచారించుచున్నాను”

“గ్రామదేవతను గూర్చిన భిన్నాభిప్రాయమును బురస్కరించుకొని గ్రామస్థు లెల్లరును గలిసి నన్నతినీచ ముగ నవమానించుటవలన నేను రామవరమును గొల్ల గొట్టఁ దలఁచితిని. రంగువేయుటవలన భయంకరమై యున్న పేడబొమ్మ వారి నీయాపదనుండి యెట్లు తప్పింపఁ గలదో చూతమని నేనాపని చేయఁదలఁచితిని; గాని యింతలో నీవు వచ్చి నాపోఁజును విచ్ఛిన్నము చేసి వేసితివి. ముసల్మానులు భారతీయులును గలిసి నాయను

చరులు ఎనుబదిమందిమాత్రమే మిగిలిరి. శక్కసవారెల్లరు
ననగా నూటయేంబండ్రు నీయాశ్రితసేనల ఖడ్గములకు
బలియైపోయిరి. అదంతయు నీకు తెలిసినదియే. మా
యూరి పెద్దలు గ్రామదేవతయే తమహావిపత్తునుండి
తప్పించెనని సంతసించుచున్నారట. భయంకరమగు
ఆదోమ్మిలో నీభటులవలన సంహరింపఁబడిన నాయను
చరులెల్లరును గూడ గ్రామదేవతకే బలిపెట్టఁబడిరని
సంతసించుచున్నారట. కానిమ్ము, ఆ దేవత యేమిచేయు
కలదో నేనింకను పరీక్షించి చూచెదను. నాకంఠములోఁ
బ్రాణము లున్నంతవఱకు నేను ఆగ్రామదేవతను విచ్ఛి
న్నము సేయు ప్రయత్నమునుండి విముఖుఁడను గాఁజా
లను."

"ఇంతటితో నాయెడల శత్రుత్వమును వదలుకొనవల
సిన దని నేను నీకు నలహా చెప్పుచున్నాఁడను. మఱియు
నట్లు చేయవలసిన దని ప్రార్థించుచున్నాను. ఏమన ?
నీవు వర్ధమానచంద్రుఁడవు. నినుబోలు సేనలు నాయ
పడకున్నచో రామచంద్రపురసంస్థానము నిరపాయముగ
నుండఁజాలదు. అదియుఁగాక ; ఇప్పుడిప్పుడే నీయెడల
సాంసారిక సౌఖ్యములు ప్రసన్నము లగుచున్నవి. నిన్న
గాక మొన్ననే నీకీయధికారము ప్రత్యక్షముగ హస్తగత
మైనది. నీది ఇప్పుడు నూత్నాశ ; నూత్నసుఖము ;

నూతనానందము. ఇక నాతో విరోధించి వాని నన్నిటిని
నగ్నము గావించివేయుదుము. నీతండ్రి వెంటనే నీవుగూడ
స్వర్గయాత్రోన్ముఖుడవై యీప్రాంత గ్రామములయం
దెల్ల బలిబారికిం గల ఘనతను విధ్వంసముచేయుదుము.
నానాసంప్రదాయ సంస్థానపు సింహలోకము నాయకమణిని
గోల్కొస్రైమె నను నపనందమును గలుగనీయకుము. నా
నలవాలను సున్నింపుము. నా ప్రార్థనమును బరిపా
లింపుము"

"నేను స్వల్పవయస్సునందే శతవృద్ధుడనై పోయితిని.
మృత్యుకాముని నాయెడల నింకను ప్రసన్నకాకపోయి
నను విలయసాగరమున నీదులాడవలయునని నేను నాలు
ముచ్చటపడుచున్నాను. నాకిదియే సుఖకరము. నా
హృదయక్షేత్రమున మంగళ ప్రణయము నేకొట్టునని నా
కాశలేదు. నా కైహికసుఖ ప్రత్యాశ గూడ లేదు.
కొలది దినములయందే నేను జీవయాత్ర ముగింపవలయు
నని నిశ్చయించుకొంటిని. పోవుచుఁ బోవుచు ఘనకార్య
ములు చేసి పోవలెనని తలంచితి. స్వర్గసౌఖ్యము ననుభ
వింపవలయునని నాకుఁ జాల నాశగలదు. అది సిద్ధించు
టకే నేను వీరవిహారమును బ్రారంభించితిని"

"నాదాడితో నీవింకను బ్రసక్తి గలిగించుకొందువేని
దెలిసియుండియు బుద్ధిపూర్వకముగ నీవీ జూదమును

ప్రారంభించితి వన్నమాట. అదియే నిజమగునేని నేను నా ప్రాణాధికసఖుని నష్టయే యుంటిని. నీవుగూడ నీ ప్రాణము నష్టపడియుందువు. నీ ప్రాణసమానులైనట్టి బావలు నీ తమ్ముండును నీ భాగినేయులు మున్నగు నెల్లరి ప్రాణములు నష్టములై యును నీ సర్వస్వము నష్టమాయెను. ఈ వాదమున గెలుపు నీకే లభించునని నాకు సంతోషము; గాని నా కంఠములో ప్రాణము లున్నంతవరకును నీవు విజేతవు కాజాలవు. నేనుగూడ నట్లే నీవు బ్రతికియున్నంతవరకును జయింపజాలను. ఈ వాదమునకు మనలో నొకని మరణమే యవధి. ఇరువురమును జచ్చిపోయినచో విచారమే లేదు; గాని నీవు మాత్రము బ్రతికియుండుట నా యభీష్టము ”

“ కాని సంక్రాంతి దినములవఱకును నీ వీ ప్రయత్నమున ప్రవేశింపవలదు. నీవు నీతండ్రి కుత్తరక్రియలు గావింపవలసి యున్నది. ఈ సంక్రాంతి దినములయందే నీవిందులో దిగితి వేని నీవు చేసిన కర్మయంతయు వ్యర్థమగుటయు, నీతండ్రి యాత్మకు శాంతి గొలుపక పోవుటయుఁ దటస్థించును. నీకీ యడ్డంకులు దీఱునంతదనుక నేనుగూడ విశ్రమించియే యుండెదను. తరువాత మన బలాబలములను జూచుకొందము. అనఁగా మఱల వాదము ప్రారంభింతము ”

"నాస్థితిని నాకు మెచ్చుటనే నేనెప్పుడెచ్చుటనుందునో, యెప్పుడేమి చేసెదనో. యోగులు తెలిసికొనజాలరు. నీవెప్పుడు నన్నుద్దేశించి ప్రశ్నించుచున్నావు. నేనట్టిస్థితిలో లేను; అప్పుడే నా రహస్యస్థితి. "అట్టి ప్రవర్తనము నీకేమి ప్రయోజనము? ఆస్థానమును విడుచుట?" యని నీవడుగవచ్చును. నీవును రాజ్యతంత్రపు పనిగా తలంచెదవు. ఎట్టి ప్రవర్తనమైనను, నాశనమైనను, పరివినాశమును గలుగునా యట్టి ప్రవర్తించుటయే రాజనీతిలోని ధర్మము. తప్పి నచ్చినప్పుడు కూట యుద్ధము గూడ శాస్త్రసమ్మతమే. తెలుదొలి సంతాపాగ్ని హృదయమున రహస్యముగఁ బ్రజ్వరిల్లించి ప్రత్యక్షముగ నెట్లు దగ్ధముగావించునో యట్లే నా వ్యూహములు కుటుంబములను, సంఘములను, రాజ్యములను, దేశములను ఎట్లు విచ్ఛిన్నముగావించునో యట్లే నేను నిమ్ముళ్ళ నుప్పుతిప్పలు పెట్టి మూడుచేరల నీళ్లు త్రాగించెదను. కాలు మెట్టి వింతలను బ్రదర్శించుచుండునో చూచుచుండుము"

"పండ్రెండు దినములవఱకును నేను నీప్రవర్తనమును పరీక్షించుచుందును. తరువాత నాకొఱకు నీవెదురుచూడ నక్కఱలేదు. నాకు నేనే వచ్చి మన జూదమునఁ బ్రవేశింతును. అప్పుడు నా రాకను నీకు విధిగా నెఱింగించెదను. ఎట్లెఱింగించెదనో యప్పుడే తెలిసికొనఁగలవు. నీవు

ప్రవేశించినట్లు మాత్రము నాకుఁ దెలుప నిష్టము లేదు. నీవు ప్రవేశించక పూర్వమే నీ సంకల్పమును గ్రహింపఁ గలను. గోడలకుఁ జెవులుండునని నీవు వినియేయుందువు. ఇప్పు డింతకంటె నీకుఁ దెలుపవలసిన సంగతులు లేవు. ఎప్పు డే యవసరము తటస్థించినను నీకుఁ దెలుపుచునే యుందును; గావున నిప్పు డింతటితో విరమించుచున్నాను.

ఇట్లు
భుజంగరాయఁడు.

ఈజాబు తుదవఱకును విని మానసవర్మాదులు నిర్విణ్ణులైరి. అపుడు ప్రసాదరాయఁడు సదర్పముగ లేచి నిలువఁబడి చుట్టుచుట్టుఁ జూచుచు :- "నేను ప్రథమమున నందే యిది భుజంగరాయని పనియని తలంచితిని. అది నిశ్చయమే యయ్యెను. భుజంగరాయనికిఁ బ్రతిఘటించి పనిచేయుటకు మనము పూనుకొంటిమేని రామవర గ్రామవాసులకు విపత్తు తప్పనిదగును. తన నియమమునుచ్చు నని ప్రజల యాపదల కన్నుపడని రాజపురుషుఁ డధమాధముఁడు. ప్రజలు చెమటయోడ్చి సంపాదించుకొనిన ధనమును బన్నులను పేరితో వసూలుచేసి వారి మంగళము కొఱకు పనిచేయకపోవుట రాక్షసకృత్యము. రామవరము వారు భుజంగరాయని యెడల సక్రమముగనే ప్రవర్తిం

చిరి. అయినను భుజంగరాయఁడు సర్వదాహాని సేయఁ బూనినాఁడు. వాఁడు మూర్ఖశిరోమణి. వాని దంభపు బ్రాఁతఁజూచి మనము స్వాతంత్ర్యమును గోలుపోవుట పొరపాటుగాను. వానికిల నాడినంత చాతుర్యముతోఁ గరమును ఖిన్నులను నాడినప్పుడు చూతము" అని పలికెను. అది విని యెల్లరు నౌ ననిరి. అప్పుడు ప్రసాదరాయఁడు తమ్ముని, జానకునిని, భీమారెడ్డిని జూచి "సాహసాద్భుతములను జూపుటకు సమయము వచ్చినది. ఇప్పుడు మనము శత్రువులయెడల నవలంబింపవలసినవి మౌనము, దంభము, మాయ, రహస్యము, శోధనము, కలుకుఁదనము, నిర్దాక్షిణ్యము, రహస్యభేదనము మున్నగునవి. మీరిప్పుడు చాల మెలఁకువతోఁ బ్రవర్తింపవలయు" నని మరలఁ జెప్పెను. అందఱు నందులకు సమ్మతించిరి "ఈ యుగ్రముసంగతి యేరికిఁ దెలియనీయఁగూడ" దని గూడ వారు చెప్పుకొనిరి. భుజంగరాయని వివాహ ప్రస్తావము విని దుఃఖపూరితులై యున్న వారందరును ఫక్కున నవ్విరి.

7

అప్పటికి పేఠియు నరఁగులును గుమ్మములను గ్రామస్థులగు చిన్నలు, పెద్దలు, యువకులు మున్నగువారితో నిం

పోయెను. ఇంచుమించుగ నా గ్రామమునందలి నూటికిన్ని బ్రాహ్మణులును వచ్చిరి. ప్రముఖులగు శిష్యులు కొందఱును కూడ వచ్చిరి. అందఱును లోనికి వచ్చి ప్రసాదరాయనిఁ జూచుటకుఁ ద్వరపడుచు భట్టాచార్యుని పురాణమును గుఱించియు వాంతికుల సామర్థ్యమును గుఱించియు ముందు ముందు వానికిఁ గలుగఁబోవు నాపత్తును గుఱించియుఁ జర్చలు సలుపుచుఁ గ్రిందను మీఁదను బడుచుండిరి.

అప్పుడు జగ్గయ్య ప్రసాదరాయని కనుసన్న గ్రహించి లోనికి రావచ్చు నని ప్రజలకుఁ జెప్పెను. వెంటనే కట్ట తెగిన చెఱువు నీటివలె నొక్కక్షణములో నాజనసంఘ మంతయు లోనికి వచ్చి యంకణను గ్రమ్ముకొనెను. తొలుదొలుత వచ్చి ముందు మూఁగియున్న బాలురను కిశోరవయస్కులను కొందఱు యువకులను వెనుకకుఁ ద్రోసివేసి, పెద్దలును వెనుకఁ బడిపోయిన ప్రముఖులును ముందునకు వచ్చుటతో నొకటిరెండు నిముసములు కడచిపోయెను. వచ్చినవారెల్లరును బ్రసాదరాయనిఁ బరామర్శచేయుటకుఁ బ్రారంభించిరి.

కొంద “ఱిట్టి యవస్థ తటస్థించునని మేము కలనైనఁ దలఁచి యుండ” లేదనిరి. కొంద “ఱిట్లగు నని తలంచుట కవకాశమే లేకపోయె” ననిరి. కొందఱు చాల దూరు

నాసుకు జరిగిన దనిరి. కొంద “ఱిది యేరికినిఁ దెలియులేదు. చాల రహస్యముగ జరిగి పోయిన” దనిరి. మఱికొందఱు “తెలిసినచో నింతటి దుర్వ్యాపారము జరిగియుండునా ? హంతకులు ప్రాణములతోఁ బోవుచుందురా !” యను ప్రలాపములు పలుకసాగిరి. “చిరకాలము కాశిలో వసియించి విద్య సముపార్జించి, యచ్చటివారితో వాదమాడి గెలిచి, యత్యున్నతైశ్వర్యము నఖండవైభవము ననుభవించి, స్వాయముగ వీరుఁడై, వీరులమధ్య వసించియున్న వీరజనకునకే యిట్టి యవస్థ పట్టినప్పు డన్యుల పనియేమికావలసిన” దని కొందఱనిరి. రామచంద్రపురసంస్థానపు విజ్ఞానభానుఁ డస్తమించిపోయె నని యెల్లరు నంగలార్చిరి. పిదపఁ గొందఱు ‘హంతకు లెవ్వరో తెలియవచ్చినదా ?’ యని ప్రశ్నించిరి. “ఈపని భుజంగరాయఁడే గావించి యుండును. సందేహ మేల” యని కొందఱు ప్రశ్నరూపముగ సమాధానము చెప్పిరి.

అవుడు మాధవశర్మ తలయూఁచుచు “నానాను, ఈదౌర్జన్యమును గావించినవాఁడు భుజంగరాయఁడే యని తెలియవచ్చినది. అంతకంటె నిట్టిదుష్కృత్యమును గావించు నశక్తదుర్జనుఁ డెవ్వఁ డున్నా” డని పలికెను. అంతఁ బ్రసాదరాయఁడా జనసంఘమును జూచి యిట్లనియెను. “మీరనినట్లు చాలదారుణవ్యాపారమే జరిగినది. రామ

చంద్రఘరసంస్థానవిద్వల్లోకము నాయకమణిని గోలు పోయినదనియే చెప్పవచ్చును. హతశేషు లగు సముచరు లతో భుజంగరాయఁ డీనుట్టుపట్టను ఒక్కగడ దాఁగిపోయి యుండు నని భావించితిము; గాని యింక యనుమానింప నేమియు లేదు. మేమట్టియభిప్రాయముతో సంచరించుచుండుటను బట్టి వాఁడు నిగూఢముగ మీమధ్యమున నివసించి [illegible] పని చేయఁగలిగెను. ఇఁక వాఁడు ప్రాణములతో నుండునని మీరు తలంపకుఁడు. కొలఁది దినములలోనే మీరు వాని మరణవార్తను వినఁగలరు. ఇంతటి గ్రామమున నొక్క మాయిల్లుమాత్రమే దోఁచుకొనుటవలన వాని పరిజనుల సంఖ్యాల్పత్వము తేటపడుచున్నది. వాఁడిఁక మీఁద మిమ్ముఁగూడ బాధించు నని భయపడఁబోకుఁడి. మీరక్షణమునకు మేము తగిన ప్రయత్నములన్నియుఁ జేసినము. అయినను మీరు కేవలము నిస్సంగతో వలదు. అందఱును గనుగలిగి యుండుఁడు. ఎన్నఁ[illegible] భుజంగరాయని రహస్యములను మాకుఁ దెలుపఁగలిగినచో గొప్ప బహుమానము చేసెదము. ఇఁక మాతండ్రిగారినిగుఱించి విచారింపవలదు. దైవసంకల్ప మిట్లున్నదని మనస్సునకు సమాధానము చెప్పుకొనుఁడు. సజ్జనులను బాధించినఁగాని దుర్మార్గుల వినాశమునకుఁ గారణముగలుగదు. ఇఁక నెట్టులును భుజంగరాయఁడు జీవించి యుండఁడు"

ఇంతలో "మంత్రిపరివారసమేతముగా రాజావారు వచ్చినా" రని కోలాహలము చెలరేగెను. జనసంఘము మంతయుఁ గొంతిరిగడను కలగఁద్రోసుకొని దారి యిచ్చెను. వెంటనే రాజోచితవస్త్రములను గాక సామాన్యములగు వస్త్రములనుదాల్చి గుమ్మముదాఁటివచ్చుచున్న రాజు, యువరాజు, మంత్రిప్రభృతులును ప్రసాదరాయా దులకు గాన్పించిరి. వారందరిముఖములునుగూడ ప్లానములై యుండెను. ప్రసాదరాయనిఁ జూచినతోడనే రాజు కన్నుల నీరుగ్రమ్మెను. యువరాజు కపోలములపై నశ్రులహరియే ప్రవహింపఁజొచ్చెను. తక్కినవారి స్థితియు నట్లేయుండెను. వారినిఁజూచి ప్రసాదరాయాదు లెదు రేగిరి. రాజు ప్రసాదరాయనిఁ దటాలున కౌఁగిలించు కొని "విజ్ఞానభానుఁ డస్తమించెనా ? నాపాలిటి వేల్పు తేఁ డవతారమును జాలించెనా!" యని యాక్రోశింపసాగెను. అదిచూచి తక్కినవారెల్లరును వగచిరి. ప్రసాదరాయ నికిఁ గూడ విచారమాగినదికాదు. రాజు భుజముపై ముఖము నానుకొని యాతఁడు దుఃఖింపఁజొచ్చెను. అతని కనులనుండి దొరలు నవిరళబాష్పధారచే రాజుభుజము మీఁది కంచుకభాగము తడిసిపోయెను.

కొంతతడ వెవ్వరును మాట్లాడఁజాలక నిలువఁబడి పోయిరి. దుఃఖభరమ్మున నెల్లరకంఠస్వరములును రుద్ధము

నై పోయెను; అప్పుడు మంత్రి "నీనుల పాలిటి కల్ప
వృక్షము తీవ్ర వాయువిక్షేపములచే కూలిపోయినది.
చూచుచుండఁగనే సరస్వతి తపస్సునమూర్తి నుపసంహ
రించుకొనినది. రామచంద్రపుర సామ్రాజ్యలక్ష్మి తీసరస్థుకుని
గోల్పోయినది" యని యాగాంభీర్యమునకు భంగము
గలిగించెను. ఈవాక్యము నాధారపఱచుకొని రాజు
మనసు కుదుటఁబఱచుకొని "శిలామానుష విగ్రహుని
చితి యెచ్చటనున్న" దని యడిగి దానింజూచుట కాత్ర
పడసాగెను. మాధవశర్మ పురోగామియై రాజును చితి
యున్న గదికి గొనిపోయెను. అందఱును జితికి మ్రొక్కిరి.
రాజు నిటలతటఘటితాంజలియై గద్గదకంఠముతో "సుకృతీ!
ఇట్టు లైతివా?" యని యంగలార్చెను. ఎల్లరు నొక్క
క్షణ మచ్చట నిశ్చేష్టులై నిలువఁబడిపోయిరి.

పిదప నెల్లరును బైటకువచ్చి ప్రసాదరాయని యాలో
చనా మందిరమునకుఁ బోయిరి. పెనువాతఁ బుట్టిబూరు
గ్రామనివాసు లెల్లరును జితియున్న గదిలోనికిఁ బోయి
"మహాత్మా! మమ్ము విడిచిపోయితివా?" యని చితికి
మ్రొక్కి మ్రొక్కి వగచిరి. ఆజనసంఘమున నుఱులఁ
గల్లోలము ప్రారంభమయ్యెను. భీమారెడ్డి చాలఁ బ్రయ
త్నించి దానివేగమును గొంచె మడఁపఁగలిగెను.

గ్రామస్థు లెల్లను సింహాసరలో నున్న సమయమున లోపల రాజు ప్రసాదరాయని, మహేంద్రునిఁ జూచి చాల విచారముతో "ప్రవసంకల్ప మిట్లున్నది. దానికి మన మేమి చేయఁగలము? ఇఁక విచారించుట తగదు. ధైర్యము తెచ్చుకొనవలయును. మీ మీఁదఁ జాలఁ గార్యభార మున్నది. మీరు ధైర్యము వహించి మీ తండ్రిగారి యశస్సు నిలుపవలెను. ప్రకృతము చాల నపాయకర మగు స్థితి సంభవించినది. కనుగలిగి ప్రవర్తింప కున్న లెక్కలేని చిక్కులు కలుగఁగలవు. గతమును విస్మరింపవలెను. భావికాలమున నిర్విఘ్నముగ విజయము నందుటకుఁ బ్రయత్నింపవలెను. ఐహికజీవిత మావత్సరం పరాకలుషితము. ఇడుముల కడలుట పురుషలక్షణము గాదు" అని యనేకవిధముల సమాశ్వాసించెను. యువరాజు, మంత్రి మున్నగువారు గూడ నిట్లే యొకటిరెండు మాటలు చెప్పిరి.

అందులకుఁ బ్రత్యుత్తరముగాఁ బ్రసాదరాయఁ డిట్లు చెప్పెను. "ఏలినవారికి మాపైఁగల కటాక్షమునకుఁ గృతజ్ఞులము. సామాన్యులకుఁ బురాకృత పుణ్యపరిపాకమునఁ గాని మకుటధారుల యనుగ్రహపాత్రులగుట సంభవింపదు. తమ భక్తిగౌరవములకు భాజనులైన మాతండ్రిగారు ధన్యులు. వారి యంశ నాయం దెంతమాత్రమును

లేదు. అయిననూ చేసినవానిని మాయెడల నవ్యాజప్రేమను జూపితిరి. ఇది నావంటివానికి దుర్లభ్యము. తమ ప్రజలలో నొకఁడ నైనందులకును, శిక్షించిన తమ సేవకుఁడ నైనందులకును నేను గర్వించుచున్నాఁడను. ప్రాజ్ఞులు సంభావ్యులగు ప్రభువుల యోగాసనమునందు మాతండ్రి గారు ఈశ్వరసాయుజ్యమును బడసినారనుట యథార్థము. ఆస్తికులు వచ్చి మాతండ్రిగారి మరణవార్త చెప్పినప్పుడు దుఃఖాతిశయమువలన జ్ఞానశూన్యులమై తమయానతి గొనకయే వచ్చినందులకు లజ్జించుచున్నాము.”

“మీకట్టి సందేహము వలదు. మాచిరెడ్డి యెట్టి వాఁడో మీరు నట్టివారే యని మేము భావించు చున్నాము. మొదటినుండియు మీరును మాకు నట్టి యవ్యాజస్నేహబాంధవ మమరియున్నది. మేము కార్య ములను దీర్చుకొనునప్పటికి దారుణమగు నీవార్త విన వచ్చెను. ఇఁక నచ్చట నుండలేక పోయితిమి. మంత్రి మున్నగువా రంతకుఁ బూర్వమే మాకొఱకెదురుచూచు చుండిరి. మేమిక్కడ కెట్లు వచ్చితిమో యెఱుఁగము. అప్పుడు మాహృదయములు కేవలము నిబిడ దుఃఖాంధ కారచ్ఛాయలచే నావృతము లై పోయియుండెను. మీ ముఖేందుమండలమరీచులు ప్రసరించు నంతదనుక మాకుఁ జైతన్యము గలుఁగలేదు.” అని రాజేంద్రులకుఁ బ్రత్యు

త్తర మిచ్చెను. అప్పుడు మంత్రి వారికి దూరముగా యుగు రాశి మాటలుగా నిట్లు చెప్పెను. "నాయనగారి మరణము మీకంటె మాకు విచారకరమైనది. అయినను విచారించుటవలనం బ్రయోజనములేదు. తను పవిత్ర ప్రవర్తనవలన నీశ్వరసాయుజ్యము నందియున్న నాయన గారిని గురించి విచారించుట తగదు. వివేకసహితులగు మీకుం జెప్పవలసిన దేమున్నది? నేనివ్వాడే ఢిల్లీనుండి వచ్చితిని. వచ్చి నాయనగారి పవిత్రచరిత్రమైన నారసి ధన్యులరాల నయ్యెదను. అవసానసమయమున—బ్రతికి యుండంగా వారిని మఱియొకమాఱు దర్శింపంజాలకపోవుట యథార్థముగ నాదురదృష్టమే. నా రాకనుగుఱించి కొంతసంత తెలియంజేసి చెల్లెండ్ర నూరడించుచుండుడు."

అందులకుం గూడం బ్రసాదరాయం డిట్లు చెప్పెను. "అక్కగారికి మాయందుంగల సోదరవాత్సల్య మనిర్వ చనీయ మగుట యెఱుంగుదుము. ఆమెకూడ స్వయముగ వచ్చి యీవిపత్సమయమున మమ్మోదార్పం జూచుట నిజముగ మాభాగ్యమే. మావిచారమున నామెయుం బాలుగొనియుండుటవలన మానల్లనైన యపరాధము లన్నియుం జెల్లాచెదరై పోయినవన్నమాట."

ఇంక నిట్లు వారు కొంతతడవు మాట్లాడుకొనిన పిదప హంతకుల ప్రస్తావన వచ్చెను. అపుడు ప్రసాదరా

యని జరిగినదంతయు నెఱింగి కుమారస్వామి చనుదెంచి భుజంగరాయుని శిఖను నఱికి తెచ్చెను. అతనిని రాజును వెంటవచ్చినవారిని నిర్బంధించి "అన్నా ! దుర్మార్గుడింక పనిచేసెను" అని మంత్రిగారితో పలికెను. పిదప రాజు లేచి యిట్లు చెప్పెను. తన్నుజూచినవారెల్లరును లేచిరి. "ఇది భుజంగరాయని శిరస్సే యని మేమింతవఱకే భ్రమ పడితిమి. అది యథార్థమే యైనది. జరిగినయట్టి సంగతులను జూడ వారిని గూర్చి బహువిధముల నాలోచించుచున్నాను. అయినను రాజద్రోహులను సమ్మ టకు వీలులేదు. భయపెట్టుట కొఱకు ప్రాణభిక్ష పెట్టవచ్చును; గాని మన మేమఱి యుండరాదు. మన మెట్లయినను వానిని సంహరించి తీఱవలెను. మన మెంత దూరస్థలములందున్నను వాని మరణవార్తను వినునంతదనుక ప్రజలలో శాంతి యొనఁగూడదు."

అప్పటి కిన్యాలనున్న ప్రజల కలకలం బంతయు సడఁగెను. రాజ ప్రభృతులెల్లరు నివ్వాళులకు వచ్చిరి. వారిం జూచి ప్రజలు నిశ్శబ్దముగను గంభీరముగను నిలువఁబడిరి. రాజిట్లు చెప్పెను. "సంగతిసందర్భములన్నియుఁ జూడఁగా హంతకులు భుజంగుని యనుచరులని తోఁచుచున్నది. విద్రోహు లెవ్వరైనను దండనను పొందుట కర్త వ్యము. ఈవిషయమున మేము తగు ప్రయత్నములను

గావించెదము. నాకిట్టి కీరును జడియనక్కరలేదు. పాంత్రులు యునికిని, రహస్యమును మాకుగాని తానే వారుగారికిగాని తెలిపెను, నాంద్రను బట్టి యొప్పగించి సను మంత్రిసామంతాదులతో నిండియున్న మా సభాస్థానమున వారికి విశేషబహుమానము గావింతుము.''

ఇట్లని యొల్లరును రాజు నౌదార్యమును మెచ్చుకొనిరి. ప్రసాదరాయఁడు తమ్మునితోఁగూడఁ జెల్లెండ్రను జూచుటకై మాధవశర్మ యింటికి బయలు దేఱెను. రాజును, యువరాజునుగూడ వారితో నరిగిరి. తక్కిన వారు తావులకుఁ బోయిరి.

8

ప్రసాదరాయఁడును, మహేంద్రుఁడును దమ యింటి ముందు గుఱ్ఱములను దిగి లోనికరిగిన వెంటనే వారు రాజధానినుండి వచ్చిన వార్త మాధవశర్మ యింటనున్న జానకీరుక్మిణులకుఁ దెలియవచ్చెను. తరువాతఁ గొంచెము సేపటికే మంత్రిసామంతాదులతోఁ గూడి రాజు వచ్చిన వార్తగూడఁ దెలియవచ్చెను. రాజు వచ్చిన తరువాత నచ్చట జరిగిన పనులును, రాజు విచారపరిమితియు, సోదరులను సమాశ్వాసించుచు రాజు పలికిన పలుకులును, నాతఁడు ప్రజలతోఁ జెప్పిన మాటలును, మాధవశర్మ

యింటి కెల్లరును బయటివారికిఁ గూడఁ దెలియవచ్చెను. ఆకారణమువలన వారి కపోలస్థలములపైఁ బ్రవహించు నశ్రులహరి యవిచ్ఛిన్న మయ్యెను. దానిని నిరోధించు టకు మానవతులగు గృహిణులును, వంటలక్కయుఁ బ్రయ త్నించిరి. రుక్మిణి యత్తగారుగూడ నొకటిరెండు తడ వలు ప్రయత్నించియు మానివేసెను. అంతటి ప్రయ త్నములవలనను గలిగిన ప్రయోజనము తెల్లవారినది మొదలు గొంతెత్తి యేడ్చుటమాని, లోలో దుఃఖించుచుం డుటయొక్కటియే.

ఇంతలోఁ బ్రసాదరాయఁడు నచ్చటకు వచ్చెను. తోడనే యీ సంగతి లోపలఁ దెలిసిపోయెను. సుశీల జానకీ రుక్మిణుల హృదయములు కలఁగిపోయెను. అశ్రు బిందూద్గమంబున వారి తీక్ష్ణదృక్కులు మందములై పోయెను. మాటల సడి యొకింత తేరుకొనునప్పటికిఁ బ్రసాదరాయఁడును మహేంద్రుఁడును వచ్చి ప్రత్యక్షమైరి. రుక్మిణి ప్రసాదరాయనిపైఁబడి గొల్లుమనియెను. జానకి పైటచెఱఁగుతో ముఖము గప్పుకొని రోదనము ప్రారంభిం చెను. జానకీరుక్మిణుల పరిచారము సుశీల విన్నను స్తనుం రానేక విధముల వారిని సమాశ్వాసించుచుండఁగా రాణి వచ్చెనను వార్త వచ్చెను. ఆవార్త వెంటనే పల్లకి

దిగి రాణి లోనికి వచ్చెను. మాధవశర్మ గృహిణియుఁ,
కుమారస్వామి తల్లియు నామెను లోనికిఁ గొనివచ్చెఁ.

జానకియు రుక్మిణియు రాణిపైఁబడి యేడువసాగిరి.
అప్పుడు రాణి వారినిఁ గౌఁగిలిపట్టి యిట్లు చెప్పెను.
“ దారుణవ్యాపారము జరిగినది; గాని మన మిప్పుడు
విచారించుటవలనఁ బ్రయోజనమేమి? అమ్మగారు పరమ
పదించినప్పటినుండియుఁ దల్లియుఁ దండ్రియుఁ దామయై
మిగుల గారాబముతోఁ బెంచిన బాలయ్యగారికిఁ దట
స్థించిన దుర్మరణము తలఁపునకు వచ్చినప్పుడు మనస్సు
చెదరిపోవుటయు, భావయంత్రము చిక్కువడిపోవుటయు,
ధైర్యకంచుకము భ్రష్టమై పోవుటయు, విచారసాగర
ము తరంగితమై యుక్కిరిబిక్కిరి గావించుటయు యథా
ర్థమే అయినను నాయనగారి గిరిధైర్యమును దలంచు
కొనియు, వారి మంగళమును గోరియు మన మిపుడు
విచారమును దిగమ్రింగుకొనవలయును.”

ఆయక్కచెల్లెండ్రు మాటలఁ గొంచె మూరడిల్లిరి.
పిదప రాణి భట్టాచార్యుని చితి చూచుటకై బయలు
దేఱెను. ఆమెతోఁ గూడ జానకీరుక్మిణులును బయల్వె
డలిరి; గాని మాధవశర్మ యొకింత నిషేధించెను. అప్పుడు
రాణి మాధవశర్మను జూచి “ మీయభిప్రాయము గ్రహిం
చితి. ఆహేతువువలనఁ జెల్లెండ్ర మనఃఫలకములు మఱల

బ్రద్దలగుట నిజమే అయినను, గిన్నమూసి తెఱచునం తలో నాయనగారి భౌతికశరీరము సహాస్యముగ నదృశ్యమై పోయినది. ఇంక నీకంత్య కార్యములు నిర్వర్తింపవలసిన పనిలేదు గావింపుము. నాయన శిష్యులనుఁజేసిన సత్యసన్న్యా- సులు తిరుగాడఁ జూపవలెను. ఇంక నా మనవరాలిక ప్రత్యక్షముగ ప్రమోద- భాగ్యమున్నను లేదు; గావున నా పరమపూజ్యాని యష్టదిక్పాలకులకై నను గడసిన వంశ నము లభింపవలెను. దాని వలన నీకు శాంతి కలుగ వచ్చును" అని చెప్పెను. సుబ్బావధాని మాట్లాడలేకుండ సమ్మతించెను. అందఱును బయలుదేరిరి.

ఆయింటిని సమీపించుచున్నప్పటికి గాఢ హృదయమును, జానకి రుక్మిణుల మనస్సులును దడదడఁ గొట్టుకొనసా గెను. కాళ్లయందుఁ గంప ముదయించెను. కంఠముల గాద్గద్యము తోఁచెను. మాటలు చెదరిపోసాగెను. ఎట్టి ట్టులో వారు భట్టాచార్యుని చితియున్న గదిలోని కరిగిరి. అక్కడ కరుగునప్పటికి దుఃఖాక్రాంతులై వారిక చైతన్యము పూర్తిగ లోపించిపోయెను. అక్కడ తన గొంత తడవు వారా గదియందుఁ బుత్తడిబొమ్మలవలె నిలువఁబడి పోయిరి. రుక్మిణి రాణిభుజముపైఁ దన శిరము నానుకొని యుండెను.

మాధవశర్మ వారిస్థితి యంతయుఁ జూచి రుక్మిణీ యని

పిలిచెను; కాని యామె పలుకలేదు. అదిచూచి రాణి యామెమోమును పైకెత్తుచుఁ జెల్లాయీ యని పిలిచెను. అప్పుడామె దీర్ఘనిశ్వాసము విడుచుచుఁ గన్నులువిప్పి రాణిగారినటుల కౌఁగిలించుకొని శిరస్సునామె వక్షమున నానించి "అక్కా! నాయనగారేరీ? గాన్పింపరు నాఁబోలు" నని గొల్లుమనియెను. అదివిని జానకియు గొల్లుమనియెను. అప్పుడు రాణి స్థిరచిత్తయై వారి కన్నీరు తుడిచి యనేకవిధముల సమాశ్వాసించి వారితోఁగూడ మాధవశర్మయింటికి వచ్చెను.

జానకీరుక్మిణుల నూరడించుటలోఁ బ్రవృత్తయైయున్న యామె కంతవఱకు ప్రసాదరాయని, మహేంద్రుని బలుక రించి యూరడింపఁ బలుకులు పలుక నవకాశమే చిక్క దయ్యెను. అప్పుడు తెలివిచేసికొని యామె యాయన్న దమ్ముల నిరువురను అనేకవిధముల విచారముడిపి "నాయ నగారి దివ్యాంశము మీయందు నిక్షిప్తంబైనది. వారి దివ్యయశస్సుగూడ మిమ్మలంకరించును. వారరిమర్దనులై నెగడిరి. మీరును శత్రుంజయులై వెలయుఁడు. సత్కా ర్యములయందును, దుష్టశిక్షణమునందును వారు చూపిన పట్టుదలయు, సామర్థ్యంబును, చాతుర్యంబును, ధైర్యో త్సాహములును మిమ్ము భూషించుఁగాక" యని చెప్పెను.

అప్పటికే నాలుగు ఘడియల ప్రొద్దెక్కెను. భట్టాచా ర్యుని నిర్యాణవార్తను విని కుప్పలుతెప్పలుగా ప్రసాద రాయని పరామర్శచేయుటకై వచ్చిన సమీపగ్రామవా సులగు పెద్దమనుష్యులు వీథియందంతటను క్రిక్కిరిసి పోయియుండిరి. కుమారస్వామిచే నాశ్వాసింపబడి రాత్రి హంతకులను వెదకుటకై నల్దెసలకును బోయిన అశ్వ రౌతులు చనుదెంచి తమవ్యర్థప్రయాసను దెలిపి కర్త వ్యము నెఱుంగుటకు నిరీక్షించుచుండిరి. వారెల్లరును భట్టాచార్యుని మరణమునకు వగచుచు, రాజకుటుంబా గమనమున కెదురుచూచుచు సతతమును నిలుచుండిరి.

అప్పుడు రాజు, యువరాజు, రాణియు నంతఃపురమున కేగి పోయిరి. పోవునప్పుడు రాణి ప్రసాదరాయనిం బిలిచి “తా నొకటి తలంచిన దైవ మొకటి తలంచును. పెద్దపండువ తీసికొనునే సంక్రాంతిపండుగ నిమిత్తము పుట్టినింటికి వెళ్ళియున్నది. ఇట్లగునని యెవరి కెఱుక! మన కింకను కును గూడ నెట్టి మకరసంక్రాంతి దుఃఖసముద్రమున మునిఁగిపోవలసియున్నది. అయిన నేమి చేయఁగలము? నేఁటే మఱందండ్రి సామ్రాజ్యము నావనంపు” మని చెప్పెను.

పిదపఁ బ్రసాదరాయఁడు తననిమిత్తము వీథిలో నిలిచి యున్న పెద్దమనుష్యులతో మాట్లాడుటకుఁ బోయెను. రామవరగ్రామవాసులు గూడఁ జాలమంది వచ్చియుండిరి.

9

యథాకాలమున దహనసంస్కారముతరువాతఁ జేయవల సిన భట్టాచార్యుని యౌర్ధ్వదైహికక్రియలు యథా శాస్త్రముగాఁ బ్రారంభమయ్యెను. మఱునాఁడే పుట్టినిండ్ల నుండి రాధాదేవియు, శచీదేవియు వచ్చిరి. వారితోఁ గూడఁ బ్రసాదరాయాదులను బరామర్శించుటకు వారి తలిదండ్రులుగూడ వచ్చిరి. అప్పుడే ప్రసాదరాయని తండ్రివైపు చుట్టాలును వచ్చిరి. ఆశ్రితులు, స్నేహితులు మున్నగువారికి లెక్కయేలేదు. అందఱును వచ్చి తా మొకమాఱు దుఃఖించి ప్రసాదరాయాదుల నొకమాఱు దుఃఖింపఁజేసిరి. మనస్సులోనైనను భట్టాచార్యుని దూషించినవారొక్కరును లేరి. ఎల్లరు నాతని విజ్ఞానమును, వైభవమును, దీనదయాళుత్వమును, పరోపకారశీలతను, శక్తిసామర్థ్యములను, రాజసభలయం దాతనికిఁ గలిగిన పూజాగౌరవములను దలంచుకొని యంగలార్చెడివారే. ఎల్లరు నాకసమువిఱిగి మీఁదఁబడినట్లును, విలయము సమీపించుచున్నట్లును, ప్రళయాగ్ని చిటచిటధ్వానములును, పుష్కలావర్తమేఘముల గర్జారవమ్ములను వినుచున్న ట్లును, చదల నంతటను వ్యాపించిన ద్వాదశాదిత్యుల ప్రచండమయూఖముల వేఁడిమికి మాడిపోవుచున్నట్లును దుఃఖించెడివారే.

రామచంద్రపురసంస్థానమునందలి జనులెల్లరు నిట్లు విచారించిరి. మొత్తముమీఁద నెఱిఁగియున్నంతవఱకు భట్టాచార్యునిఁ దలంచికొని కన్నీరు నించనివారు లేరు. కోవిదులు విద్వత్పర్వతము క్రుంగిపోయినదని వగచిరి. వీరులు వీరతేజము మాసిపోయిన దని చింతించిరి. ఉత్కృష్ట భోగుల పని విట్టిపోఁగు కొందఱు తమ కగ్రస్థానము లభించెనని సంతోషించినను వారుగూడ నైహిక సౌఖ్యము పీల్చివేయఁబడిన పిప్పియైపోయినదని దుఃఖించిరి. దీనులు తమపాలిటి కల్పవృక్షము కూలిపోయినదని యును, సజ్జనులు ధర్మము నిరాలంబమైపోయిన దని యును, రమణీమణులు లోకబాంధవుఁ డస్తమించిపోయె ననియు వగచిరి.

మామగారికొఱకు శచియు, రాధయుఁగూడఁ జాల దుఃఖించిరి; గాని శచివిచారమును రాధవిచారముతోఁ బోల్చుటకు వీలులేదు. రాధ రెండుసంవత్సరములనుండి కాపురము చేయుచుండుటవలన భట్టాచార్యుని ప్రేమా దరములకుఁ బాత్రురాలయ్యెను. భట్టాచార్యుఁడు రాధకు వరుసకు మామయే; గాని యాదరమునఁ దండ్రియుఁ, బ్రేమమునఁ దల్లియుఁ, స్నేహమున అత్తయు, సౌహార్ద మునఁ దోఁబుట్టువు నై యుండెను. రాధ కిప్పుడా యాద రము, నాప్రేమ, ఆస్నేహము, నాసౌహార్దము నన్నియు

జ్ఞప్తికి వచ్చెను. ఆతఁడుచెప్పిన బుద్ధులుగూడ జ్ఞాపకము వచ్చెను. శచితండ్రి శచిని మహేంద్రున కీయవలయు నను తలంపుతో వచ్చి ప్రశంసించినప్పుడు భట్టాచార్యుఁడు రాధను నిర్దేశించి "ఆమెయే యిప్పుడీయింటికి సర్వాధికారిణి యైయున్నది. ఆమెయే మహేంద్రునకు తల్లి. ప్రసాదరాయఁడే యాతనితండ్రి. ఆతనికిఁ బెండ్లిచేయ వలసిన బాధ్యత వారియందే యున్నది. మీరావిషయమును వారితోడనే ప్రస్తావింపుఁడు. మీ ప్రయత్నము కొనసాగునేని ఆమెయే పెండ్లిపెద్ద. ఆమెకే మీసువియ్యపుటప్పనములు చెల్లింపవలెను. ఆమెయే మీ కోమార్త విషయమై పెండ్లికొడుకునకు నచ్చఁజెప్పఁగలదు" అని చెప్పెను. అట్లే శచితండ్రి రాధతోఁ జెప్పెను. "నాకు మీ రేకన్యను బెండ్లిచేసినను నిశ్చయముగా కపూర్వము నాకామె నొకమాఱు చూపవలె" నని మహేంద్రుఁడు జానకచేఁ దండ్రికిఁ జెప్పించుట దాను వినియుండుటవలన మామగారి యభిప్రాయమును గుర్తెఱిఁగి యిఁకనీప్రశ్నకు సమాధానముచెప్పుట యెట్లును దప్పదని విశ్చయించుకొని, చాల సంతోషముతోడను, జాల మొగమోటముతోడను, జాలసిగ్గుతోడను రాధ యప్పుడు "పెండ్లికొడుకు మిగులఁ బెంకివాఁడు. మున్ముందు వధువు నాతనికిఁ జూపకుండ. మేమేమియుఁ జెప్పుటకు వలనుపడదు. మాచెల్లాయి

నోక మాటు మేము చూడవలయు" నని చెప్పెను. ఆసంగతికూడ చెప్పడామెకు జ్ఞప్తికివచ్చెను. మఱియు నామె సంక్రాంతికిఁ బుట్టింటికి వెడలునప్పుడు భట్టాచార్యుఁడు ప్రేమతోఁ బిలిచి "తల్లీ! నీమాటలే యింటికి కధికారిణివై యున్నావు. గృహలక్ష్మి నీవిచటనుండకపోవుటను సహింపఁజాలదు. నీయాధిపత్యమును వదలియుండుటచే నా వెలఁబోవు నీగృహలక్ష్మిని నేను చూడఁజాలను. నీవు రావలయునుసుమా" యని చెప్పెను. అప్పుడామె ముసిముసినవ్వులతోడ నే ప్రత్యుత్తర మిచ్చెను. అదికూడ నామెకిప్పుడు జ్ఞాపకము వచ్చెను. హా! ఎంత కష్టము!

రాధకివియన్నియు జ్ఞప్తికివచ్చినప్పుడు హృదయము నీరైపోయెను. అవియన్నియు నామె తలఁచికొని తలఁచికొని విచారించెను. మఱియు నారమణీమణి తన నాథునికిఁ జైతన్యము లోపించిపోయెననియు, దన పెనిమిటి నేఁడు మనస్తాపమును జాలించెననియు నేఁటితోఁ దనయింటి పెద్దదిక్కు కడ తేఱిపోయెననియు వగచెను. ఈయసంతాపహేతువమునఁ నామె శచీదేవినిఁ జేరఁబిలిచి "చెల్లెలా! నీవేమియు నెఱుఁగవు. నేఁటితో మనసంసారము గహనమైపోయిన" దని చెప్పి శోకించెను. ఇది విని పాపము ముద్దరాలగు శచి, యిందలియర్థము తెలిసికొనలేక తెలిసికొనినట్లె వెక్కివెక్కి యేడ్చెను. ఈతీరున రాధ భట్టాచా

ట్యునికొఱకు జానకీరుక్మిణుల కంటె నెక్కుడు విచా
రించెను.

రాధాదేవియొక్కయు, శచీదేవియొక్కయు నాగమ
నమునిమిత్తము నిరీక్షించుచుఁ బులిబూరు గ్రామము
నందే యుండిన రాణి, రాధ వచ్చిన యొకగడియకాఁ వె
వచ్చినవార్తవిని పరామర్శించుటకు మాధవశర్మ యింటికి
వచ్చెను. రాధ, రాజు రాణి మున్నగువారు వచ్చియున్న
సమాచారమును నావికులవలన రాజమహేంద్రవరమునందే
వినియెను. రాజదంపతుల యాగమనమువలనను, వారి
విచారమువలనను రాధకు భట్టాచార్యునిఘనత మఱింత
విశదమయ్యెను. "భట్టాచార్యుఁడు చాణక్యుని తరువాత
మఱలనంతటివాఁ" డని తానప్పుడప్పుడు పుట్టినింట వినిన
జనవాక్యమునందలి యాథార్థ్యమిప్పుడామెకు మఱింత
విశదమయ్యెను. ఆ కారణముచే రాణి చూడవచ్చినప్పు
డామెహృదయమున విషాదసాగరము బ్బెత్తుగఁ బొంగి
పోయెను.

రాణి యనేకవిధముల రాధ నూరడించి "నిన్ను జూచి
యేమియనఁగలను మిత్రరాలు, శచి ఘోరాతిఘోర
ముగ విలపించుచున్నది. జానకీరుక్మిణులవలె మీరుగూడ
నిట్లు వగచుచుండినచోఁ దమ్ముల్కెట్లు ధైర్యము నిలువఁ
గలదు? ఈ యాపత్సమయమున వారిపైఁ జాల భార

మున్నది. నీవు ధైర్యముగొల్పుచున్నను నా విషాదము ప్రవాహము దరించుటెట్లు? నా సఖురాండ్రెల్ల లిప్పుడు విచార వివశలై యున్నారు. మా యింటి యాజమాన్య సంతతియు నిప్పుడు సంపూర్ణముగా నీమీఁదఁ బడిపోయినది. అనేకులు వచ్చుచుందురు. అనేకులు పోవుచుందురు. నిలిచియున్న వారిని పరచూచువా రెవ్వరు? ఈ విచార మనంతమైనదే; దుర్భరమైనదే; గాని మనస్సును దిటవుపఱుచుకొనవలెను. గతించిన దానికి వగచినఁ బ్రయోజనము లేదు. బ్రతికియున్న వారికొఱకు జాగ్రత్తపడవలెను. నేఁడు దుఃఖమును దెచ్చిపెట్టిన యీ కాలచక్రమే రేపు సంతోషమును దెచ్చిపెట్టును. ఇడుములను, విచారమును, విస్మృతి జలావర్తనమున ముంచివేయవలయును. నీవంటి రమణీమణికి ఇంతవిచారము తగునా?" యని బోధను సంక్షేపించెను.

"వదినే! నీవు చెప్పిన దంతయు సత్యము. స్నేహారసకూలంకషమై ప్రేమైకనిలయమై, సౌజన్యమందిరమై వెలయు మామగారి గంభీర ముఖమండల మింకను స్మృతిదర్పణమునఁ బ్రతిబింబితం బగుచునే యున్నది. "తల్లీ" "రాధా" యను వారి ప్రేమసంబోధనము లింకను వినుచున్నట్లేయున్నది. అపూర్వస్మృతి యంతయు హృదయమును గలచివేయుచున్నది. నడుమనడుమ నా

హృదయమునను ధైర్యప్రసారము చేయుచున్నది ; గాని
నీలనిబిడవిషాదజలదపంక్తి దానిం గప్పివేయుచున్నది.
జానకీ రుక్మిణుల విచారస్థితిని దిలకించుటవలన నది
సహజచింత విజృంభించుచున్నది ; గాని విడిపోవుటలేదు. అయి
నను నీవు చెప్పినట్లు మనస్సు రాయిచేసికొనక తీఱదు.
అట్లు చేసికొనియెదను. అత్తగారి నెఱుఁగనే నెఱుఁగను.
మామగారికైన సేవఁ జేయుభాగ్యము రెండు సంవత్సర
ములయందే తీఱిపోయినది. పాపము పసిబిడ్డ శచి మామ
గారి చాటు కాపురమైన నెఱుఁగదు. ఈదురదృష్ట మం
తయు మాదియే యగును. అత్తమామలు సంసారమును
జక్కబెట్టుచుండ సుఖించు భాగ్యము కొలఁదికాలమైనఁ
దక్కినదిగాదుగదా!" అని రాధ కొంచెమూరడిలి
పలికెను.

పిదప రాణి మఱికొంతతడ విట్లే రాధ నోదార్చెను.
ఆమె పూర్తిగ నూరడిల్లిన పిదప జానకీ రుక్మిణులను
శచీదేవినిఁ గూడ నింకొక మాఱూరడించెను; గాని రాణి
శచివిషయమున నంత శ్రమ పడవలసిన యవసరము
లేకపోయెను. తోడికోడలగు రాధయు నాఁడుబిడ్డలగు
జానకీరుక్మిణులు నూరడిల్లుటఁ జూచి శచీదేవియు నూర
డిల్లెను. కాని చుట్టాలు పరామర్శింప వచ్చినప్పుడెల్ల
రాణియు, నంతకంటె జానకీ రుక్మిణులును వగవకుండ

నుండఁ జాలకపోయిరి. ఏడుసునడుమ రాధ ... సుకి సుక్కి
ణులను, వారు రాసెను సమాశ్వాసించుకొనుచుండిరి; గాని
నుగ్గసర హృదయములును గూడ నిచారభాగానమునే.

10

అట్లానే కొంటి రెండు దినములు గడచిపోయెను. భట్టాచార్యుని
భౌతిక శరీరముతో చొప్పటు చితిగూడ స్మరణీయమైపో
యెను. అది యప్పుడే కాలప్రవాహమునఁబడి విస్మృతి
సాగరమునఁ జేరుకొనియెను. అది యడుగంట మునిగి
పోవుట కిఁక నెన్ని యోజనములు పట్టును. ఇఁక భట్టాచా
ర్యుని పేరుమాత్రమే నిలిచియుండును. అది యతఁడు
కష్టించి సంపాదించుకొనినది. గావున నిలిచిపోవును. భగ
వంతుఁ డిచ్చినవి భగవంతునియందే కలిసిపోవును. ఈ
ప్రపంచమున మానవుఁడు భగవంతుఁడిచ్చిన తెలివి
తేటలను వృద్ధిచేసికొని సంపాదించుకొనుకీర్తి, యపకీర్తి,
అను రెండు వస్తువులు మాత్రమే నిలిచిపోవునవి. తక్కిన
వన్నియు నస్థిరములే. పౌరుషములేని వాఁడీ రెండింట
నేదియును గూడ సమార్జించుకొనఁజాలక అనామకుఁడై
పోవును.

భట్టాచార్యుఁడు బాల్యమునఁ జాల శోచనీయమగు
స్థితి ననుభవించెను. అతని తండ్రి చాలబీదవాఁడై సంసార

భారమువలనఁ గ్రుంగిపోయియుండెను. అతని యనుగుపు సోదరులే సంసారమును నిర్వహించుచుండిరి. అతఁడు బాల్యమున గోవిందుఁ డని వ్యవహరింపఁబడుచుండెడి వాఁడు. పదునాల్గు పదునైదేండ్ల ప్రాయమున వ్రాలు మాత్రముచేయఁగల విద్వాంసుఁడు. అతఁడా కాలమున వ్యాయామమునఁ జాల శ్రద్ధచూపుచుండెను; గాని తండ్రికి పన్నులకు నది యెంతమాత్రమును గుఱించునది గాను ఎన్నివిధముల మందలించినను వారిమాటల నాతఁడు లెక్క-చేయుటలేదు. తుదకాతని పెద్దయన్న యొకనాఁడు చాలఁ దీక్ష్ణముగ నిందించెను. వెంటనే యాతఁ డెవరికిఁ జెప్పకుండఁ గాశీనగరమునకుఁ బాఱిపోయెను.

అదియే యాతని యభ్యుదయమునకుఁ బ్రారంభమని చెప్పవచ్చును. అప్పుడే యాతని దరిద్రదేవత కూడఁ బలాయనము గావించెను. ఆతని పలాయనమును గుఱించి యన్నలును, దల్లిదండ్రులును జాల విచారించిరి; గాని యప్పటినుండి వారికి జీవయాత్ర యొకింత సుఖకర మయ్యెను.

భట్టాచార్య బిరుదముతోడను, విద్వచ్చక్రవర్తి వేష ముతోడను గోవిందుఁడు తిరిగి పులిబూరు వచ్చునంత దనుక నెనిమిది తొమ్మిదియేండ్లు ఎవ్వరు నాతని జాడయే యెఱుఁగరు. అతఁడు వచ్చునప్పటి కాతని యిల్లింకను

బూరెల్లాగానే యుండెను. అపుడు దేశసార్వభౌములకు [illegible] శాస్త్రి
శానవడితో [illegible] దే స్వాతంత్ర్య [illegible] గాని [illegible]. [illegible]
[illegible] నాయకుడు [illegible]. ఇతని తెలివి [illegible]
[illegible] సామర్థ్యము [illegible]
గల పండితశిఖామణుల [illegible]
ప్రారంభించి యుండెనో [illegible]. [illegible]
దేశమునం దంతటను వ్యాపించెను. రామచంద్రపుర
సంస్థానాధీశుడు తన సంస్థానమునందలి పండితులకు కేవల
కును ప్రతిసంవత్సరము [illegible] [illegible] [illegible]
లిచ్చుట మర్యాదగా నుండెను. ఆ [illegible] బహుమానము
నిమిత్తము ప్రయత్నింపుమని భట్టాచార్యుని వంటి
ముఖ్యులగువారు చాలమంది బలవంతముచేసిరి; గాని
తన సంస్థానమునందలి పండితుల నాహ్వానించి రాజు
గౌరవింపవలయునే గాని పండితులే పోయి యాచనం
బొనర్చు రీతిధర్మము కాదని యాతఁ డందులకుఁ దిరస్క-
రించెను. ఇది చాలకాలముపిమ్మట రాజునకుఁ దెలియ
వచ్చెను. తన సంస్థానమునందలి పండితు లెల్లరు నిదివరకు
ఆతనితో వాదించి యోడిపోవుటకూడ నాతనికిఁ దెలియ
వచ్చెను. ఆతఁడు రాజనీతియందుఁగూడఁ జాల నేర్పరి
యనియు, దేహబలమున నసామాన్యుఁడనియుఁగూడఁ
గొలఁది దినములలో దేశమునం దంతటను ప్రఖ్యాతి

గలిగెను. తరువాత రాజు ఆతని శక్తి సామర్థ్యములను ప్రత్యక్షముగఁ దెలిసికొని పులిబూరు రాజాకు రాజోద్యోగుగాఁ జేసి గౌరవించెను. అప్పటివఱకు నాతనికి వివాహము కాలేదు. వెంటనే పులిబూరు నివాసియగు శివనాథశాస్త్రి యను నాతఁడు తన కొమార్తె నిచ్చి పెండ్లి చేసెను. ఇవన్నియును భట్టాచార్యులు కాశీనుండి వచ్చిన నాలుగు సంవత్సరములలో జరిగిపోయెను. ఆతని వైవాహిక సౌఖ్య మప్పటినుండియే ప్రారంభమయ్యెను. ఆతని బాల్యమున భయంకరరూపముతోఁ గాన్పించిన కాలము సుకుమార రూపముతోఁ బ్రత్యక్షమై సేవింపఁదొడఁగెను. ఆతఁడు బాల్యమున ననుభవించిన నికృష్టదశయు ననుపమానమే. ఆతని భావములును, గార్యములునుగూడ ననమానములే. ఆతని జీవితమంతయు ననమానమైనదే. తుదకాతని స్వర్గయాత్రగూడ ననమానమే యైనది.

ఆతని యెడలఁ గల గౌరవాతిశయమువలన రాజకుటుంబ మాతని యుత్తర క్రియలు ముగియునంతదనుక నచ్చటనే యుండుటకు నిశ్చయించుకొనియెను. రాజ్యపరిపాలనాభార మంతయు మంత్రిపై నుంచి రాజును యువరాజును గూడఁ బులిబూరునందేయుండి హంతకుల నన్వేషించుటలోఁ బ్రసక్తులైరి. రాజు భుజంగరాయని యుక్తగము ననుసరించి రామవర గ్రామవాసుల కెట్టి

విపత్తును గలుగకుండుటకై సంస్థానమునుండి గొప్పవంశముల కాల్బంటులను, వారిపై పరీక్షకులుగా నుండుటకు ముప్పది మంది రౌతులను దెచ్చి కాపాడ నియమించెను. వేగులగు నూర్గురు ఆశ్వికులను రప్పించి ప్రహరాగా నిలిపెను. తన గూఢచారులలో మిగుల మాయావులగు సిద్ధులు ముగ్గు అను భుజంగరాయని గుట్టుమట్టులను తెలిసికొనుటకు నియమించెను.

ఇదియంతయుఁ జూచి ప్రసాదరాయఁడుండఁ దాను కూడఁ గొంచెము ప్రసక్తి గలిగించుకొనఁ బ్రయత్నించెను. ఆతనివెంట మహేంద్రుఁడును కుమారస్వామియుఁగూడ సిద్ధపడిరి. మాధవశర్మ మాత్రము సాంసారిక వ్యవస్థాపకుఁడై యుండుటవలనఁ బ్రయత్నింపలేదు. ఆతఁడు వారిని భట్టాచార్యుని యుత్తరక్రియలు ముగియు నంతదనుక నిందుఁ బ్రవేశింపవలదని నిషేధించెను. వారా నిషేధమును లెక్కసేయకపోవుట వలన మాధవశర్మ యీ సంగతి రాజునకు నివేదించెను.

వెంటనే రాజు వారి నాప్రయత్నమునుండి మఱలించెను. వారిని నివారించుచు రాజిట్లు సమాధానము చెప్పెను: "ఇట్లు చేయుటవలనఁ బిఱికితన మనిపించుకొనుననియు లోకులు భావ్యపాయశంకచే మీరిందుఁ బ్రవేశింప మానినారని చెప్పుకొందురనియు భీరులని భావించి

భుజంగరాయఁడు మిమ్ము నుత్తింత లోఁకువ సేయుననియు భావింపవలదు. నీనిని గుఱించిన భుజంగరాయని సిఫే భము సహేతుకముగ నే యున్నది! ఇప్పుడు మేము చెప్పు ననిగూడ సవియే కారణములు. కావున నీ పంద్రెండు దినములు నెట్లయిన గడచిపోనిండు. తరువాత బూర్తి స్వాతంత్ర్యములను బ్రకాశము సేయువచ్చును. అందులకును మేము బ్రయత్నించెదము. ఈమధ్యకాలమునందే భుజంగరాయఁడు పట్టుబడినచో సద్భృష్టవంతులమే. లేకున్నఁ బిదప నెల్లరకు నీప్రయత్నము తప్పనిదే యగును"

ప్రసాదరాయఁడు దీనికిఁ బరిహారోక్తులను జెప్పి తన ప్రయత్నము నెట్లో కొనసాగింపఁబ్రయత్నించె; గాని రాజందుల కంగీకరింపలేదు. ప్రసాదరాయఁ డిక మర్యాద గాదని యాప్రయత్నమును విరమించెను. అతని ననుసరించు మహేంద్రుఁడు నూరకుండెను. నాకేల యభ్యంతర మని కుమారస్వామి యానిషేధమునుండి తప్పించుకొనఁ జూచెను; గాని లాభము లేకపోయెను.

ఆ పంద్రెండు దినములును గడచిపోయెను. భట్టాచార్యుని యుత్తరక్రియలు ముగిసెను. భట్టాచార్యుని యాత్మకు శాంతి గలుగుటకై తత్సమయమునఁ బ్రసాద రాయఁడు సమస్తదానములను జాల గొప్పగఁ జేసెను.

రాజు కూడ భట్టాచార్యులసి యుక్త[illegible] కనేక గానములను గానించెను.

[illegible] ప్రసాదమును [illegible] అంత రాజును [illegible] ప్రసాద [illegible] పుత్రయోగము [illegible] నైవేద్యముచెప్పి, ప్రసాద [illegible] రాజును ఋషిబాంధవులందరు [illegible] రాజధానికి జనిరి.

11

జాముమున్నర రాత్రి యయ్యెను. దుర్గాంతయుగ నంధకార పిశాచిని వెంటబెట్టుకొనివచ్చిన నిశాలలన జగత్తంతయు వశపఱుచుకొన్నట్లు భయంకరరూపమును దాల్చియుండెను. దుర్భరముగ చలిగాలి నిరంకుశాధికారమును నెఱపుచుండెను.

భుజంగరాయుని బారినుండి గ్రామమును రక్షించుటకై రాజధానినుండి కొనిరాఁబడిన రెండువందల కాల్బంటుల బలమును జూచుకొని రామవరవాసు లెల్లరును గాఢ నిద్రాముద్రితులై యుండిరి. కాల్బంటులు, ప్రధానస్థలములయందు, గ్రామదేవతచావడిచెంతను, గుంపులు గుంపులుగఁ జేరి నెగడుల సాహాయ్యంబునఁ జలినివారించుచు

నిష్టవినోదముల బ్రవృత్తులై రామవరమును రక్షించుచుం డిరి. నడుమనడుమ ఫారిజాగ్రత్తను బరీక్షించుట కేర్పడిన గుఱ్ఱపురౌతులు, కాగడాలనుగొని చాకలవాండ్రు ముందు నడచుచుండ నపర్పముగ నూరంతయుఁ దిరుగుచుండిరి.

ఆసమయమున నీశాన్యదిక్కున గ్రామమునకుఁ గుటికె యెత్తయిన మట్టిగోడలుగల పిశాచగృహము నొక పాడు గోడల నతిరహస్యముగ నిరువురు పురుషులు ప్రవేశించిరి. ఒకఁడు నేలయందొకగొయ్యి కలుపుబిగించెను. రెండవ వాఁడు దీపపువత్తి వెలిగించెను. ఇరువురును ముందునకు బయలు దేరిరి.

ఆయిరువురు నట్లు నాలుగైదు గజములదూరము ముందునకు నరిగి యెదుటనున్న వస్తువును బరీక్షింపసాగిరి. అట రెండుమూఁడు గజములు వైశాల్యముగల ప్రదేశము టపాకాయమందు పఱుపఁబడియుండెను. దాని చుట్టును పెద్దపెద్ద కప్పలవలె భయంకరములగు సురంగా పుఁగాయ లమర్పఁబడియుండెను. సురంగాపుఁగాయలనునవి నగమీఁదు నేసి పెడఁబ్బచేయఁబడిన తాటియాకులతోఁ గట్టఁబడిన పెద్ద టపాకాయలు. అవి యాకృతియందు వలెనే నిర్మాతలకుఁ జాలఁ గష్టము గలిగించుటయందును, దబ్బలముగ ఫిరంగులవలెఁ బెద్ద ధ్వని సేయుటయందును గూడ గొప్పవియే.

వారిరువురును దానిని జూచి ముందునకు సాగిరి. అచ్చట దానికిఁ జేరి చేసెడు వెడల్పున నాలుగైదు గజముల దూరమునందు సస్త్ర పొడవాటియగు సమానపుటెడి దాని సౌభాగ్యములయందును పరిమళమున నమర్పఁబడి యుండెను. ఇంకనిట్టి శాఖ లనేకము లుండెను. అన్నియు కెక్కు చెదరని యమర్పఁబడినట్లే యుండెను. ఆసనమును, మంగాఫుఁగాయలును జెన్నగిల్లిపోకుండునట్లు వాని మీఁద నిలుచగ గడ్డి కప్పఁ బడియెను. మొత్తము మీఁద నాపెనమూఁనుసు కేడెనిమిది శాఖలును, అన్ని శాఖలయందును గలిసి నూటయెనిమిదివందల మంగాఫుఁగాయలును ఉండెను. అయినప్పటికిని వాని నన్నిటిని గడు జాగ్రత్తగఁ బరిశీలించి ద్వారముచెంతకు వచ్చిరి. అచ్చట నుండి ముందువఱకు వదులుగాఁ జుట్టఁబడిన యొక గడ్డి చుట్ట యుండెను. దానికి నిప్పుముట్టించి "యాయగ్ని హోత్రుఁడు విజృంభించు గాక. దీనివలన నీగ్రామమున, లంకాదహన సమయమున లంకలోఁ బుట్టినంత కలవరము పుట్టుఁగాక. గ్రామపశ్చిమమున నియమింపఁబడిన శత్రుభట వర్గ మీమోసము నెఱుఁగక తన్నుకొనుఁగాక" యని యనుకొని వారిరువురును బైటకువచ్చి యథాప్రకారముగఁ దలుపులు బిగించివేసిరి.

ఆరహస్యపురుషులు పిదప నూరిలోనికిఁ బయలుదేఱి నిర్జనమగు నొకగుడిసెలోఁ జొచ్చి దీపము వెలిఁగించు

కొని పఱుపఁబడియున్న శయ్యలపైఁ బరుండి యాపాద
మస్తకమును దున్నట్లు ముసుఁగువెట్టుకొనిరి.

రెండుజాము లయ్యెను. నిశాలలన మఱింత గాంభీర్య
మును వహించెను. సాంద్రమగు నీహారప్రవర్షణమువలనఁ
దారాగణవిరాజమానమగు వినీలాకాశము మేలిముసుఁగు
వేసికొనినట్లుండెను. నిద్రాదేవి స్ఫూర్తిగఁ జెలరేగెను.
కాల్బంటు లామె యంకతలమున సుఖసంగోచుచుండిరి.
ఆశ్వికులు, గుఱ్ఱములను గాగజాలు వేయు చాకలవాండ్ర
కప్పగించి నాలుగైదుగడియ లైనతరువాత లేపుఁడని
గూడ నాజ్ఞాపించి, రచ్చకొట్టములమీఁదను, విశాలము
లగు సంపన్నుల వీథియరుఁగులమీఁదను హాయిగ నిద్రిం
పఁజొచ్చిరి. ప్రజారక్షణమున నియోగింపఁబడిన యాశ్విక
వీరు లీతీరునఁ జాకలివాండ్ర రక్షణము గోరిరి.

జగమంతయు నత్యంతగంభీరముగనున్న యీ సమ
యమున హఠాత్తుగ నొక్కమాఱు నూఱుతుపాకులు
ప్రేలిన ధ్వని యయ్యెను. అదివిని గ్రామరక్షకు లెల్లరు
నులికిపడిరి. వెంటనే రహస్యపురుషు లిరువురును లేచి,
వీథిలోఁబడి "హా! హా! బందిపోటు, బందిపోటు" అని
గోల పెట్టసాగిరి. వీరి కోలాహలమువిని యాప్రాంతమున
నున్న కాలిబంటులు పటాక్షేమముతో నచ్చటకు వచ్చిరి.

తుపాకులు మఱలఁ ప్రేలినట్లయ్యెను. రహస్యపురు

షులు మళ్లీ "బందిపోటు, బందిపోటు. కొంపమునిగి పోయిన" అని కాల్బలమును విడిచి ఉద్యానములోఁబడి మహాంతగోలపెట్టుచుఁ బరుగులెత్తసాగిరి. వారి మాటల వలనను, దూరపుఁ గేకలవలనను, గొల్లంటలుఁ దాచా పడినవానను ఊరివారలందఱు సరదావడి లేచి గగ్గోలుపడి తుదకు సంగతియిట్టిదని తెలిసికొని సహాయకారులు ప్రారంభించిరి. వారి సహాయప్రాణములు సగానికే ముగిసిపోయెను.

రహస్యపురుషులు గ్రామదేవత చావడినుండి నిష్క్ర మించునప్పటికిచ్చటఁ గావలున్న భటులు గుడినిఁ జుట్టుకొని యుండుటా, బందిపోటు గాండ్రపై నుఱుకుచూ వారి వాదోపవాదములు పెంచుకొనుచుండిరి. ఇంతలో రహస్య పురుషులు గోలచేసి భటులకు మతిభ్రమ కలిగించి బందిపోటుగాండ్రపైకి సాగనంపిరి. అదిగో సూత్రధారులు చూడుఁడని భటులు పోయినవెంటనే రహస్యపురుషులు చావడిలోని విగ్రహమును పెకలించుకొని, నగలలోఁ వెలుఁగుచున్న కొవ్వొత్తులను తీసి, గ్రామదేవత చావడిని నిప్పుముట్టించి, హరహరా యని యఱచుచు నూరికిఁ బడమటిదిక్కుగా బయలుదేరి మాయమైపోయిరి.

రాజభటులు ధ్వనిసవ్వడినిబట్టి పాడుదొడ్డివైపుకుం బోవునప్పటికి మరల రెండువందలతుపాకులు ప్రేలినట్లు

ధ్వనియయ్యెను. తొలుత వారిదివిని దిగ్భ్రమవహించిరి
గాని తుదకుఁ బరీక్ష వలనఁ నిజము తెలిసిపోయెను. అంతఁ
వారందరు మోసపోతిమని సిగ్గుపడుచు నెవరిస్థానము
లకు వారుపోయిరి. అప్పటికప్పుడే గ్రామదేవతచావడి
భస్మావశేషమయ్యెను. దానినిఁజూచి యెల్లకును దేఁ
వోయెను. అచ్చటఁ గాపుండుటకు నియమింపఁబడిన
రాజభటులకుఁ బ్రాణములమీఁది యాశ తొలఁగి
పోయెను.

12

తెలతెలవాఱుచుండెను. అంధకారము తొలఁగిపో
యెను; గాని సూర్యోదయము గాలేదు. ప్రభాతవాతము
చక్కఁగ వీవఁదొడఁగెను. గుజ్జుతేమావిగున్నలపైఁగూరు
చుండి యుషఃకీర్తనము సేయు గండుగోయిలల జిలిబిలి
పలుకులకుఁ దుల్యానది తరంగమర్మరధ్వనుల మేళ
మునఁ బ్రాణము వోయుచుండెను.

అప్పుడు తుల్యానది పడమటియొడ్డున, ఠాణేదారు
గారి యింటికిఁ గొంచెము దూరమున నున్న యొక సాంద్ర
గుల్మమున యోధవేషమును దాల్చియున్న యొక
యువకుఁడు మాటిమాటికి నటునిటు చూచుచు విచ్ఛిన్న
మైన వింటినారిని ముడివేసికొనుచుండెను. మఱియొక

యువకుఁ డంతకంటెను జాగ్రత్తగ మఱియొక తుప్పలో డాఁగి వానిచేష్టల నన్నిటినిఁ గనిపెట్టుచుండెను ; గాని యీ సంగతి యోధునకుఁ దెలియదు. తుదకెట్లో యానాదిని యెఱిఁగిపెట్టుకొని యోధుఁడు నిగ్గెక్కి నెట్టి బయటకువచ్చి శరసంధానము గావించి యానికర్ణాంతముగ లాగి విడిచెను. శరము రివ్వుగాని శబ్దించుచు దూసుకొని పోయెను. దానికేనో గుఱిక చీటి కట్టఁబడియుండెను.

ఇదియంతయుఁ జూచుచున్న యువకుఁడు తటాలున సింహకిశోరమువలె యోధునిమీఁద నుఱికి వదలకుండఁ బట్టుకొనియెను. యోధుఁడులికిపడిచూడఁగా నాయువకుఁడు కుమారస్వామిగనుండెను. తోడనే యోధుని ప్రాణములు కంఠగతము లయ్యెను. వాని శస్త్రమును గ్రహించి కుమారస్వామి తన పిడికిలిని వాని వక్షమునకు గుఱిచేసి "ఇప్పుడేమిచేసితివి చెప్పు" మని యదలించెను. అంతలో యోధుఁడు ధైర్యము తెచ్చుకొని యెదిరించెను ; గాని లాభములేకపోయెను. కుమారస్వామి వాని ప్రయత్న మంతయు గ్రహించి యుక్కిఱిబిక్కిఱి యగునట్లు వక్షమున రెండుపోట్లు పొడిచెను. దానితో యోధుని బలమంతయును నుడిగెను. ఇఁక వాఁడేమియుఁ జేయఁజాలక కన్నులు తేలవేయుచుఁ గ్రిందఁబడిపోయెను.

వెంటనే కుమారస్వామి వానిని మేఁకపిల్లవలె నెత్తు

కొని యూరిదెసకు బయలు దేఱెను. అప్పటికప్పుడే యాత్రార్థులైన జనులను దాఁటించుట కొఱకు యఱువది యేండ్ల వృద్ధుఁడు చలికొంకింత పడఁకుచు గడ చేతఁగొని దోనెను నడుపుటకు సిద్ధముగా నుండెను. అల్లంతదూర మునందే వానినిఁజూచి కుమారస్వామి "తాతా! పడవ నిద్దరికిఁ గొనిర"మ్మని కేకవేసెను. ఆ కేకవిని సాంసారిక చింతానిమగ్నుఁడై యున్న వృద్ధుఁ డదిరిపడి, పడవనుగొని వచ్చి చూచి "అదేమిబాబయ్యా" యని యడిగెను. "మాట్లాడవలదు. పడవను ద్రోయుము" అని చెప్పి కుమారస్వామి యోధుని దోనె మీఁదఁ బడవేసెను. ఆపాటున యోధుని అస్థిపంజరము గజగజవడఁకిపోయెను. ఇది యంతయుఁజూచి వృద్ధుఁడు కిక్కురుమనకుండ నిము సములోఁ బడవ నద్దరికి జేర్చివేసెను. అప్పుడు కుమార స్వామి వృద్ధునిచేతనున్న గడను గొని "నీవు తాణేదారు గారి యింటికిఁబోయి యిరువురు భటులను గొనిరమ్ము. అంతవఱకును బడవను నేను నిలిపెదను" అని చెప్పెను. వృద్ధుఁడు మాఱుపలుకకుండ నూరిలోనికిఁ బోయెను. ఈ సందర్భమున యోధుఁడు తప్పించుకొని పాఱిపోవుటకుఁ జూచెను; కుమారస్వామి అదిచూచి "కదలితివేని చచ్చె దవు. రాళ్లుకట్టి నిన్ను దుల్యానదిలో విడిచెదను." అని యదలించెను.

ఇంతలో నిరువురు భటులు వచ్చిరి. కుమారస్వామి యాజ్ఞప్రకారము వారిద్దరు యోధుని మోసికొనిపోయిరి. పగర్చుకొనుచు వచ్చుచున్న వృద్ధనాపికుని ద్వారగరస్థుని పిలిచి గడ వాని కిచ్చివేసి కుమారస్వామియును వెడలిపోయెను. మార్గమధ్యమున భటులు "ఏమి చేసితివో చెప్పు"మని యడిగిరి; గాని యోధుడు పలుకలేదు. భటులు యోధుని మాధవశర్మ యింటిముంగిట నిలుపునప్పటికి కుమారస్వామి వచ్చి కలిసికొనెను.

అప్పుడు ప్రసాదరాయుడు, మహేంద్రుడు, మాధవశర్మ యొకరిద్దరు బంధుగులు వీథితిన్నెపై గూరుచుండి దంతధావనము చేసికొనుచుండిరి. వారిదియంతయు జూచి వింతపడిరి. కుమారస్వామి "మీరుపోయిన మన తోటలో మాతిచింతనున్న కొబ్బరిచెట్టునకు నాటుకొనిన బాణమును గొనిరండు. దానికొక చీటి కట్టబడియున్నది. భద్రముగా గొనిరండ"ని భటుల కాజ్ఞాపించి యోధునిజూచి "నేమి చేసితివో యిప్పుడైన జెప్పెదవా లేదా?" యని గద్దించి పలికెను; గాని యిప్పుడును వాడు మాటలాడడయ్యెను. అందులకు మిక్కిలి యాగ్రహపడి కుమారస్వామి వానిని మరి రెండుపోట్లు పొడిచెను. అంతటితో శాంతించి ప్రసాదరాయుడు సంగతి యేమని యడుగగా కుమారస్వామి తాను జూచినదంతయు

జెప్పెను. పిమ్మటఁ బ్రసాదరాయఁడు యోధునితో "నిజమంతయుఁ జెప్పదవేని రక్షించెద" నని చెప్పెను; గాని వాఁడు శాశ్వతమౌనవ్రతమును వహించెను. మహేంద్రునకుఁ జాలఁ గోపమువచ్చెను. కుమారస్వామివలె నాతఁడును యోధునిఁ జూచుచుఁ బోయెను. అతనింగూడఁ బ్రసాదరాయఁడు వారించెను. ఇంతలో భటులు చీటితోఁ గూడ బాణమును దెచ్చిరి. అది గైకొని యోధునిఁ గాచి యుండుఁడని భటులకునియమించి ప్రసాదరాయఁడు చీటి తమ్మునకిచ్చెను. మహేంద్రుఁడు దానినిట్లు చదివెను.

"ప్రసాదరాయఁడా,

నా సవినయప్రార్థనమంతయు వ్యర్థమయ్యెను. నీవింత మంకుపట్టు వహించెదవనిగాని, అనాలోచితముగ నింత తెగింపు చేసెదవనిగాని నేను తలంచి యుండలేదు. నాకు జ్ఞానమువచ్చిన తరువాత సింహనఖకు నాతలంపు తప్పిపోయిన సందర్భ మింతవఱకొకటియే. అయినను విచారము లేదు. నీవు పగఁబూనితివని భయము లేదు. ఇంకేమన? నీవు దూరమాలోచింపక రక్తపాతము నభిలషించుచున్నావు. ఇందులకే నేను వగచుచున్నాను"

"భట్టాచార్యులవారు శాంతిధామము నలంకరించినది మొదలు ఈక్షణమువఱకును బులిబూరునందును, రాజధానియందును మానిమిత్తము జరుగుచున్న యోచ

రాజధానికిఁ గొనిపోండని భటులకు నియమించి, ప్రసాద రాయఁడు "ఇఁక మనము స్వయముగఁ బనిచేయవల యును" నని తమ్ముఁడైనిఁ గుమారస్వామిని హెచ్చరించెను.

13

ప్రసాదరాయఁడు సంగతి సందర్భము లన్నియు విపుల ముగఁ దెలుపుచు జాబుతోఁగూడ యోధుని రాజ ధానికిఁ బంపివేసెను. అంతకుముందే రామవరమున గ్రామదేవత చావడి భస్మపటలమగుటయు దుగంధకులు చేసిన వంచనమును రాజునకుఁ దెలిసిపోయెను. హంత కులు దొరకకుండుటయు, వాండ్ర జాడయైనఁ దెలియ కుండుటయు, వాండ్రవలనఁ దమవారు సులభముగ వంచితులై పోవుచుండుటయుఁ జూచి రాజు మిగుల నాశ్చర్యపడెను. యోధుని నిర్బంధపఱిచినచో వాండ్ర గుట్టంతయు బయల్పడునని తలఁచి యువరాజు వానికి నేక విధముల నాశ చూపెను. అనేకవిధముల దండించెను. ఎంత నిర్బంధించినను వాని నోటినుండి మాటయే వెలు వడదయ్యెను తుదకు రాజు వానికిఁ గఠినశిక్ష విధించెను.

పిదప రామవరములో జరిగిన దౌర్జన్యమును గుఱించి విచారణ సేయుటకును, గొన్ని యవశ్యవిషయములను గుఱించి ప్రసాదరాయనితో మాట్లాడుటకును దండ్రి

సెలవు పడసి యువరాజు బయలుదేరెను. విచారణచేయు టకు రామవరము వెళ్లుచున్నానని ప్రసాదరాయఁడు వార్త నంపియుండుటచేఁ గుమార మహీపతి రామవరము నందే నిలిచిపోయెను. యుక్తసమయమునఁ ప్రసాదరా యఁడును, యువరాజును విచారణఁ బ్రారంభించిరి. తోలు దొత్తి [illegible] [illegible] గుంపు పేర్చఁబడిన పాడు దొడ్డినిఁ బరీక్షించిరి. అది యింతయుఁ జూచునప్పటికి వారికిఁ గొందఱు పల్లెటూరి పెంకెను రామవరమునందే యున్నా రని సందేహము గలిగెను. తోడనే వారు మున్సబుతో నాలోచించి సందిగ్ధస్థలములను శోధించిరి. జనావాసము లగు గృహములలో వారికేమియు నాచూకీ తెలియ లేదు; కాని గతరాత్రి నుండుపెట్టిన రహస్య పురుషులు శయనించిన గుడిశెలో మాత్రము ఒకటిరెండు జాబులు దొరకెను. అందొక జాబులో మీఁదిక రామవరమును గన్నిళ్లతోఁ గూడ విడిచి మాలోఁ జేరుకొనుఁడు. అక్కడి రహస్యములను గ్రహించుచు, నెప్పటివార్తలప్పుడు మన మెచ్చుటనున్నను బేగీరావుటపామీఁద నందించునట్లు సుగ్రీవునకును, అంగదునకును నాయాజ్ఞగాఁ దెలు పుఁడు” అని యుండెను. ఆ జాబెవరి పేర వ్రాయఁబడి నదో తెలిసికొందమన్న దానిమీఁద విలాసముకాన్పింప దయ్యెను. రెండవ జాబున నిట్లుండెను. “సంగతులు బోధ

లైనవి. మీ జాగ్రత్తకు సంతోషము. కనుగొనగియుం డుఁడు. జాంబవంతుఁడు నేటి రాత్రి మీకుఁ జేరఁగోనును. వాఁడువచ్చిన మీకు సర్వసాహాయ్యము. నిస్సంశయముగ వాఁడు చెప్పఁగలఁడు. లంకాదహనవార్తకై యెదురు చూచుచున్నాము" దీనిమీఁదఁగూడ విలాసము లేదు. లోపలి పేరులు సాంకేతికములై యుండెను. ఏమియు బోధపడలేదు.

జాబుల వరుసనుబట్టి తుదకు నారిరువురును బస్తాఁపై యున్న యోధుఁడే జాంబవంతుఁడై యుండునని యూహించుకొనిరి. వాఁడు రామవర గ్రామవాసియే యనిగూడ నిశ్చయించుకొనిరి. ఈయూహతో వాఁడెవఁడో చూచిరమ్మని ప్రసాదరాయఁడు మున్సబున కాజ్ఞాపించెను. తోడనే యాతఁడు గుఱ్ఱముమీఁదఁ బోయివచ్చి "వాఁడీ యూర నివసించు నొక యూఁడిగ వాఁడు. వానికిహాలోకమున నా యనువా రొకరును లేరు. వాఁడు భుజంగరాయనికిఁ గుడిభుజము. వెనుక వీని సాయముననే భుజంగరాయఁడు చెంగయ్యశెట్టి యింటికి మేళమునకువచ్చిన రంగసానికి నిశీథమున మానభంగము చేసె" నని చెప్పెను. వాఁ డిట్టివాఁడని తెలిసిన పిమ్మట వాని ప్రాణస్నేహితుల యిండ్లనుగూడ వారు పరిశోధించిరి గాని యేమియు నాచూకీ తెలియలేదు.

తరువాతఁ బ్రసాదరాయఁడును, యువరాజును సకల విషయములను గుఱించి చాలఁదడ వేమేమో ముచ్చటించుకొనిరి. గ్రామదేవత చావడినిఁ గాపాడుటలో సజాగ్రత్తను జూపిన భటులను విచారణ సేయుటకై యువరాజు అంగరక్షకులతోడను గ్రామాధికారితోడను కూడ రాజధానిమార్గమును బట్టెను. అతనిని సాగనంపుటకై ప్రసాదరాయఁడుకూడ బయలుదేఱెను. ఆమాటయు సీమాటయుఁ జెప్పుకొనుచు వారు అఱకోసు దూరము పోవునప్పటి కొక చిన్ని రాయివచ్చి గుఱ్ఱములముందుఁ బడెను. తీసిచూడఁగా దానికొక చీటి కట్టఁబడియుండెను. అందు "నీవలన నేమియుఁ గాదు. తిరిగిపొమ్ము" అని వ్రాయఁబడి యుండెను. ఇదిచూచి విస్మితుఁడై "ఏఁబది మంది రౌతులను, భీమారెడ్డిని, కుమారస్వామినిఁ గొని రమ్ము" ని యొక యంగరక్షకునిఁ బిలిచిపంపి ప్రసాదరాయఁడును, యువరాజును రాయివచ్చిన దిక్కున కుఱికిరి; గాని యెంతదూరము వెదకినను వారి కెవరును గాన్పింపలేదు.

14

ఈసమాచారమును విని కుమారస్వామి "దురంతకులింకను నిర్భయులై మనచుట్టును సంచరించుచున్నారా?"

యని యాశ్చర్యపడి, భీమారెడ్డిని, పంబలమంది రాతు
లను వెంటబెట్టుకొని యువరాజునకు సాహాయ్యముఁ
జేయుటకుఁ బంపి, సుమంతకుని బంధించుటకుఁగా నిగళ
వేగముగఁ దెప్పించెను. మఱునాఁటికిఁ బిటుడదిగి పాలిబూరు
మీరాకకు వచ్చునని తలంచి మహేంద్రుఁడు, మహాఘన
శక్తుడు, రాతులను హెచ్చరించిపోయెను. కుమారస్వామి
ప్రసాదరాజునితోఁ గలిసికొనునప్పటి కింకను నాలుగు
గడియలు ప్రొద్దుండెను. రాముపర గ్రామమధ్యమునుండి
పోవుచుఁ గుమారస్వామి యప్పటి సేనాధిపతినిఁ బిలిపించి
"నేఁటిరాత్రి నిగుల జాగరూకతతో" నుండవలెను. లేకున్న
మీప్రాణములు నిలువ" వని చెప్పిపోయెను.

సాయంకాలమైనపిదపఁ గూడ నాచిట్టడవిలోఁ దిరుగ
వలసివచ్చునే మోయని మోడువసుంకుగురు రాతులు
కాగడాలుగొనిపోయిరి. క్రొత్తగా సైనికశిక్షణము
బడయుచున్న యొకబ్రాహ్మణ యువకుఁడు "నేఁడు
భుజంగరాయఁడు దొరకిపోవును. వానిని నాచేతులతోఁ
బెడరెక్కలు విఱిచికట్టెదను." అని జనవనారపగ్గమును
గొనిపోయెను. అదిచూచి కుమారస్వామి నవ్వెను.
భీమారెడ్డి "జాగ్రత్త మంచిదని" మెచ్చుకొనియెను.
భీమారెడ్డి క్రింది సైనికోద్యోగి యొకఁడు "నేఁటితో
భుజంగరాయఁడు దొరికిపోవుననియే నిశ్చయమా?"

యునియెను. "శౌనకమహాశయా, ఎందులకుఁ గాఁగూడదు? నాయదృష్టము మంచిదేని నాఁకు ముందుగ నాకే కాన్పించవచ్చును" అని ప్రసాదరాయఁ డనెను. అది విని రౌతు లెల్లను నవ్విరి.

ప్రసాదరాయఁడును, యువరాజును సంకేతము తీర్చుకొనిరి. నగరపు అంగరక్షకులను వెంటనిడుకొని యువరాజు ఒక ప్రక్కకుఁ బోయెను. నలుగు రైదుగురు రౌతులను వెంటనిడుకొని ప్రసాదరాయఁడు డొంకదెసకుఁబోయెను. ఆశ్వికసంఘమును విరళముగావించి కుమారస్వామియు, భీమార్తియు ముందునకు బయలుదేఱిరి. కాగడాల రౌతులు విడిపోయి అందఱతోఁ దలయొకరు వెళ్లిరి. పగ్గము దెచ్చిన యోధుఁడు అశ్వికులకు ముందుఁ దన గుఱ్ఱమును దుముకింపసాగెను. అది చూచి భీమార్తి "నీవు తెచ్చిన పగ్గమువలన నీవే బద్ధుఁడవు కావచ్చును. భద్ర"మని హెచ్చరించెను. ఆయోధుఁడు "అట్టిది యీ జన్మమున సంభవింపఁబోదు" అని సగర్వముగఁ బలికి గుఱ్ఱమును మఱింత చకచక నడిపింపఁ జొచ్చెను.

అనుచరులతోఁ బ్రసాదరాయఁడు పోయిపోయి యొక చిన్న చెఱువు జేరికొనియెను. ఇటునటుచూచుచుఁ బ్రసాదరాయఁ డచ్చట నిలిచియుండఁగా రౌతులు చెఱువు గట్టంతయుఁ దిరుగసాగిరి. అందొకఁడువచ్చి యొకమూల.

తుప్పలు దట్టముగఁ బెరిగియున్నచోట "అన్నమతిని పాఱవేసిన యాకులు చూచితి"నని పలికెను. పోఁగుచూపఁగా నచ్చట నిరువదిముప్పది యాకులు గాన్పించెను. వాని పరిమాణమునుబట్టి కొన్ని యాకులలో నిరువురేసి భుజించియుందు రని వారు తలంచుకొనిరి. ఇది చెరంగోకుల పనియే యనిగూడ వారు నిశ్చయించుకొనిరి.

అంతలో నిటునటు చూడఁగా వారికి గుఱ్ఱములు నీరుద్రావుటకుఁ జెఱువులో దిగిన జాడలుగూడఁ గాన్పించెను. అప్పుడు ప్రసాదరాయఁడు "హంతకుల ప్రధాన స్థలము మన కెంతో దూరమున లేదు. వాండ్రు పట్టపగలుఁగూడ నింత నిర్భయముగ సంచరించుటఁజూడఁగా వింత తోఁచుచున్నది. సహాజభీరు డగు భుజంగుఁ డీసంకట సమయమున నిజింత ధైర్యము చూపుట వింతగాదు" అనియెను. పిదప వారక్కడనుండి ముందు బయలుదేఱిరి.

కొంతతడవునకు వారొక చిన్న గ్రామమును సమీపించిరి. అక్కడ నొక దరిద్రస్త్రీ వంటకట్టెలు నేరుకొనుచుండెను. అదివీరినిఁ జూచి తనజీర్ణవస్త్రపుఁ గొంగుముడి విప్పుచు "మీరు దండులోనివారా" యని యడిగెను. అవునని ప్రసాదరాయఁడు చెప్పఁగా నది యొక చీటినిఁదీసి "ఒకగడియకు ముందీ దారిని రమారమి నలువదిమంది రౌతులు మిగుల వేగముగఁ బోయిరి. నన్ను

జూచి వారందఱు నాగిరి. వారినిఁజూచి నేను భయపడి తొలఁగిపోవుచుండఁగా వారలోని పెద్ద నన్ను భయపడ వలదని చెప్పి, ఈచీటి వ్రాసియిచ్చి, నాకొక పరిహా బహుమానముచేసి "వెనుకనుండి మాకొత్తులు కొందఱు వచ్చుచున్నారు. నీవిక్కడనే యుండుము. వారికి నీవీ చీటి నిచ్చితివేని వారుగూడ నీకు బహుమానము చేయఁ గలరు" అని చెప్పి పడమటగా వెడలిపోయిరి. మీనిమిత్త మెదురుచూచుచు నేనిక్కడఁ గట్టెలేరుకొనుచున్నా"నని చెప్పి చీటి నిచ్చివేసెను. ప్రసాదరాయఁ డంతయు విని "వాండ్రే దురంతకులు. నేఁటి కింతటితోఁ బని చాలించుకొని విడుదులకుఁ బోవుచున్నారు." అని తలంచి యాస్త్రీకి ముందుగ బహుమానమిచ్చివేసి చీటిఁ జదువుకొనసాగెను. ఇంతలో యువరాజువచ్చి కలిసి కొనిరెను. యువరాజును గొంచెముదూరముగఁ దీసికొని పోయి ప్రసాదరాయఁ డాచీటి నిట్లు చదివెను.

"యువరాజా! మాకు నీమీఁదగాని, మహారాజా వారిమీఁదఁగాని, ప్రభుత్వముమీఁదఁగాని, ప్రకృతమింక కానేదారుగారి కుటుంబముమీఁదఁగాని యెట్టియక్క సును లేదు. రామవరముమీఁదిపగ చాలవరకుఁ దీఱి పోయినది. ఇఁక స్వల్పముగ మాత్రమున్నది. అట్టిచో మీకీ శ్రమయేల? ఏల వృథార క్తనదులను బ్రవహింపఁ

జేసెదరు ? దంభములు చెప్పుట గాదు. మీరు నాగుంపును కనుఁగొనఁజాలరు. మమ్మేమియుఁ జేయఁజాలరు. ఇంతటితో నూరకుండి నిశ్చింతులగుదురో, లేక యింకను ద్వేషము పెంచుదురో యాలోచించుకొనుఁడు. నేటి కింతటితో మేము మాగూండ్లకుఁ బోవుచున్నాము.

ఇట్లు,

భుజంగరాయఁడు.

యువరాజు చాల నాశ్చర్యపడెను. ఇంక నిప్పుడు వెదకిన లాభము లేదనియు, వీనిని వదలిపెట్టిన నింకను ప్రబలకష్టములు సంభవించు ననియు నూహించుకొని వారు స్వస్థలములకు బోవుటకుఁ బయలుదేఱిరి. ఇంతలో కోతులతోఁ గుమారస్వామియు, భీమారెడ్డియు వచ్చి కలిసికొనిరి. అందఱును వెనుదిరిగిరి. యువరాజు రాజధానికిఁ బోయెను.

15

బందిపోటుగాండ్రు తమపైఁ గసిదీర్చుకొన దొడఁగినది మొదలు నేఁటివఱకు రామవరమున ననేకులు తమ స్త్రీలను బిడ్డలను, బరగ్రామముల యందలి బంధువులయిండ్లకుఁ బంపివేసిరి. పెద్దమగదిక్కులేని స్త్రీలు స్వయముగనే వెడలిపోయిరి. కొందఱు మాత్రము ధైర్యవతులగు రమ

ణులు భర్తలు నిర్బంధించినను "ఇప్పుడు మేము సామ్ము వదలి పో"మని ఖండితముగఁ బ్రత్యుత్తరము లిచ్చిరి. ఒకరిద్దఱుస్త్రీలు "మఱల బందిపోటువచ్చినచో మిాతో గలిసిపోరెద" మని శౌర్యమును వెల్లడించిరి; గాని మొత్తముమిాఁద గ్రామమునందలి స్త్రీలలో సగము మంది వెడలిపోయిరి. ప్రయత్నించి చూచినఁగాని పిల్లలు కాన్పింపరైరి. దీపంములుగాఁటికి బాధతగ్గను. నాలికిఁ బాటు వచ్చుబడిగూడఁ దఱిగిపోయెను. బందిపోటు గాండ్రవలన భయము మాత్ర మంతకంతకుఁ బెరిగి పోవుచుండెను. అయినను ఆయూరున జ్యోతిషము చగువు కొని కొంచెము మంచిచెడ్డలు చెప్పఁగలవాఁ డొకఁ డొక్కఁడే యగుటచే గ్రామములో నుండితీరవలసిన నిర్బంధము గలిగెను. తమ యాలోచనముల కిక్కట్లు పర్యవసాన మందని వారెల్లరు ననుక్షణమును వచ్చి "దీని పర్యవసానము వివరింపు" డని యాతని నడుగసాగిరి. ఇది యంతకంత కాతనికి సహింపరానిదై పోయెను.

గ్రామదేవత యుత్సవసందర్భమునసుసరించి ప్రవర్తిల్లిన బందిపోటువలన రామనరమువారు చాల బెదరిపోయిరి; గాని బందిపోటుగాండ్రు ముఖ్యముగా దేనిని నాశనము చేయుటకు దీక్షవహించిరో యాగ్రామదేవత చావడి నిరపాయముగా నుండుటచే వారు అమ్మవారు తమ్ము

రక్షించుననియు, ఆచల్లనితల్లి బందిపోటుగాండ్రను నాశనముచేయుననియు నమ్మి దినదినము నామెకు మహోత్సవములు చేయసాగిరి. తొలినాఁడు రాజభటులవలన సంహారింపఁబడిన బందిపోటుగాండ్రందఱు నమ్మవారికి బలియైపోయిరనియే భావించి వారానందించిరి. అమ్మవారే బందిపోటు ప్రారంభమైన వెంటనే రాజభటులను దోడుకొనివచ్చెనని నమ్మిరి. ఈనమ్మకమువలన వారి కామెపై భక్తి హెచ్చిపోయెను.

కాని యేక్షణమున బందిపోటుగాండ్రవలననే అమ్మవారి చావడి భస్మీభూతమై పోయినదో యాక్షణము నుండి వారి శాంతియుఁ దలక్రిందులయిపోయెను.

ఒకనాఁటి సాయంతనమున రామవరమున సంతోషవార్త లతిజటిలముగఁ బ్రాకిపోవసాగెను. ఒక యువకుఁడువచ్చి యొకవీధిలో "దురంతకుల రహస్యములను దెలిసికొనుటకు రాజుగారు క్రొత్తగా మిక్కిలి తెలివితేటలుగల యొక సరదారుని నియమించిరి. ఆతఁడు రాజధానినుండి వెడలిన నాలుగు గడియలకే వాండ్ర రహస్యమును దెలిసికొని రాజుగారికి విన్నవించెనఁట. నేఁటి నిశీథమున గొప్పరాణువను గూర్చుకొని దురంతకులను గైదుచేయుటకు రాజావారు స్వయముగ బయలుదేఱెదరఁట" అని చెప్పెను. అదివిని యచ్చటివారు మిగుల

నానందించి యూహాప్రపంచమునఁ బడిపోయిరి.

ఇది యిట్లుండగా మఱియొక యువకుఁడువచ్చి వేఱొక వీధిలో "నేఁటితో దురంతకులపని యైపోయినది. వాండ్ర యదృష్టదినములు తీఁగిపోయినవి. వాండ్ర నిశ్వాసపథము రుద్ధమైపోయినది. విజయలక్ష్మి వాండ్రను వంచించివేసినది. తాణేదారుగారికి వాండ్ర యునికియంతయుఁ దెలిసిపోయినది. నేఁటిరాత్రి వాండ్రు మనకై దీలయ్యెదరఁట" యని చెప్పెను. ఇదివిని యచ్చటివారు భావిస్థితి నిరూపణము సంపలి తమ తమ శక్తి నొకరిని మించి యొకరు చూపసాగిరి.

ఇదియు నిట్లుండగా నొక వృద్ధుఁడు మఱియొక వీధిలో "గోదావరి కవ్వల నిన్న రాత్రి దురంతకు లేదో యొక యూరు కొల్లగొట్టసాగిరి. గ్రామవాసులు తిరుగఁబడఁగా నిరువాగుల వారికిని సంకులసమరము పొసంగినది. తుదకు హతులును, పలాయితులును గాక యిరువది ముగ్గు రనుచరులతో భుజంగరాయఁడు దొరకిపోయెనఁట. ఈసంగతిఁ దెలిసికొని తెల్లవారునప్పటికి రాజభటులు పోయి వాండ్ర నుప్పుపాఁతఱ వేయుటకు వాండ్రచేతనే యుప్పు మోయించుకొని వచ్చుచున్నారఁట" యని చెప్పెను. అదివినిన వారెల్లరును "తాతా, చల్లనికబురు చెప్పితి" వని యానందించిరి. ఇది వినుచున్న యొక

వృద్ధాంగన "నాయనలారా! [illegible] ఆపాపాత్ముల నిప్పుడా
తల వేయుదురేని నా [illegible] మెడలోని యీ పుస్తెలను విప్పి
యొక్క బస్తా [illegible] ప్పు కొనియిచ్చెద" ననుచుండెను. అందఱును
రును "[illegible] అవ్వా! నీయౌదార్యమునకు [illegible]"
అని యామెను బ్రశంసించిరి.

ఈకల్పనా ప్రపంచమిట్లు పెరిగిపోవుచుండఁగనే సూర్యాస్తమయమై యంధకార మావరింపసాగెను. కాని చాల వెలుఁగున గుఱ్ఱపురౌతులు కాల్బంటుల జాగ్రత్తను బరిశీలింపఁజొచ్చిరి. వారినిఁజూచి భావి కల్పనలలో మునిగియున్న గ్రామస్థులు "నేఁటి [illegible] పీడరాత్రి మొఱతీఱి పోయిన" దని చెప్పఁ జొచ్చిరి. గ్రామదేవత చావడి భగ్నమైపోయిన నాఁటనుండియు నూరియుండని పెద్ద కాపులు నలుగురైదుగురు "మొన్నటివలెఁ జేయుటకుఁడు కనుగలిగి యుండుఁ" డని రౌతులను హెచ్చరింపసాగిరి.

జామున్నర రాత్రి యయ్యెను. గ్రామవాసులెల్లగు నఱగంట నిద్రించి తెలివి[illegible]పులనడుమ మూఁగుచుండిరి. కాల్బంటుల కావలింతలు మెండయ్యెను. రౌతులు మనస్సులలోఁ బెద్దకాపులపై విసిగికొనుచుండిరి. కాని చాలువేయు చాకలవాండ్రు త్రోల్లింటివలెఁగాక రౌతులు తమతోఁబాటు మేలుకొనియుండుట జూచి మనస్సుల యందు "మనకంటె వీరెక్కువ యేమి" యనుకొను

చుండిరి. ఇట్టి సమయమున నున్నట్లుండగా, మరింతకు లసంఖ్యులైన మఱల నూరు కొల్లగొట్టుటకు క్షణములోనో గడియలోనో వచ్చి విరోధబడనున్నారను భయంకర వార్త క్షణములో నూరంతయు వ్యాపించెను. వెంటనే మున్పబు ఠాణేదారుగారి కీవార్తను దెలియఁబంపి స్వయముగ నూరంతయుఁ దిరుగుచు హెచ్చరికలు సేయసాగెను. అదివిని కొందఱు వృద్ధస్త్రీలు "అపాపాత్ము నీముస్సలంతగా నవమాన పఱుపకున్న మనవుట్టి యింత మునిఁగి యుండకపోవు" నని వగవసాగిరి.

ఒకగడియలో నీసంగతిఁ దెలిసికొని ప్రసాదరాయఁడు కుమారస్వామిని, మహేంద్రుని, భీమారెడ్డిని, రాతులలో ననేకులను వెంట నిడుకొని రామనరము వచ్చి చేరుకొని యెను. ఠాణేదారునిఁ జూచి యచ్చటి రౌతులును గాల్బం టులును జాలఁ జాకచక్యము చూపసాగిరి. రెండుజాము లైనను బందిపోటుజాడలు కాన్పింపవయ్యెను. మూఁడు జాము లయ్యెను. అప్పటికిని యథాప్రకారమునకు లోపము కలుగ దయ్యెను. తెల్లవాఱునంతదనుకనుండి నేఁటి కిఁక రారని నిశ్చయించుకొని ప్రసాదరాయఁ డింటికి మఱలెను. కొంతదూరము వచ్చునప్పటి కొక రౌతెదు రుగవచ్చి "రాధాదేవిగారు కాన్పించుటలేదు. పండు

కొన్ని శయ్యలో గూడ మ్రాయకుపోయి" రని చెప్పెను.
ఈవార్త వినుటతోడనే ప్రసాదరాయని శిరము పై నశని
పాతి మయ్యెను. కుమారస్వామికి సు పేంద్రునకు భీమా
రెడ్డికి శిరముల పై స్వజాఘాతమైన ట్లయ్యెను. గొతు
లండఱును గొల్లున గోలపెట్టిరి. క్షణములో నీవార్త
రామవరమున వ్యాపించెను. ఉత్తర క్షణములో రామచంద్ర
పురముస గోటలోc దెలిసి పోయెను.

16

తూర్పుదిక్కున నరుణకాంతులు విజృంభించునపుడు పంc
జరమునసున్న చిలుక 'అక్కా' తెల్లవాఱుచున్నది. ఇంక
మేలుకొనుమమ్మా' యని రుక్మిణీదేవిని నాల్గుసారులు
పిలిచెను. అదివిని ప్రబోధితయై రుక్మిణి లేచికూరుచుండి
కన్నులునులుముకొనుచు "వదినే! ఇంకను మెలcకువ
రాలేదా!" యని పలికెను; గాని యెవరును బ్రత్యుత్తర
మీయలేదు. వెంటనే రుక్మిణి ప్రక్కకుజూచి రాధయు
నామె శయనించిన మంచమునుగూడ నచ్చట లేకపోవు
టచేc దెల్లవోయి "చెల్లాయీ! వదినె యెక్కడకుc
బోయినదే" యని యడిగెను. "నేనేమియు నెఱుcగను.
నాకిప్పుడే మెలకువవచ్చినది" యని చెప్పి చిలుక వదినే,
వదినే యని బిగ్గఱగాc బిలువసాగెను. వదినె ప్రత్యుత్త

ధము రాలేదు; గాని గదిలో శయనించిన జానకియు శచియు "రాధ నీవద్దనే శయనించెఁగాదఁటే" యని పలుకుచు వెలుపలికివచ్చిరి. పిదప మంచముగూడ నక్కడ లేకపోవుటఁజూచి వారు చాలవింతపడిరి. అంతటను గళవరపడఁజొచ్చిరి. ఈసమయమున శచీదేవి లోపలికిఁబోయి మాధవశర్మగృహిణిని లేపి పిన్నీ అక్కడ కాన్పించుటలేదని కన్నులనీరు నించుచు గద్గదస్వరముతోఁ బలికెను. శోషనే యదరిపడి లేచివచ్చి యేమమ్మా! రాధయెక్కడనున్నదమ్మా? యని యడుగసాగెను. ఆమెను జూచి రుక్మిణి కన్నులనీరు జాలువాఱ అత్తా! వదినె మాయమైనదని యేడువసాగెను. రుక్మిణిని జూచి శచియు నామెనుజూచి జానకియు నేడువసాగిరి. మాధవశర్మ గృహిణి మాత్ర మేడ్చుటలేదు; గాని కన్నుల నీరు గిఱ్ఱునఁ దిరిగిపోయెను. ఆమెహృదయము భయప్రకంపితమై పోవుచుండెను.

ఇట్లొకక్షణము గడచిపోవునప్పటికి బాగుగఁ దెల్లవాఱెను. గ్రామమంతయు మేలుకొనెను. వీరి రోదనములు విని తొలుత వీధిలోనున్న యిరువురు భటులును, పిమ్మట నిరుగుపొరుగు స్త్రీలుపురుషులు, వృద్ధపురుషుఁడొకఁడును వచ్చిరి. అందఱును దెల్లఁబోయిరి. ఆవిన్నదనము పోవకపూర్వమే యేడ్చుచున్న జానకి యొకభటునిఁ జూచి "నీవు పో. రామవరమున నీవార్త చెప్పి తాతే

దాఁగుగాఁ గొని దీసికొని రా" యనిచెప్పెను. భటుఁడు దూస్ఫ్య
శ్వాగమునఁ జెంగున వీధిలోనికి దాఁటి యింటిలోని
గోల వినుచు నక్కడ నిలిచియున్నయాశ్వికునకు సంగతి
యంతయుఁ జెప్పెను. తోడనే యాతఁడు పానుగరవము
దెసకుఁ గుఱ్ఱము నుఱికించి మేఘమాలికవలె నెగిరి
పోయెను. క్షణములో నీసంగతి యూరంతయు వ్యాపించి
పోయెను. మఱుక్షణమున జన ప్రవాహము మాధవ
శర్మయింటిని ముంచివేసెను.

ఇస్తలు ముగ్గురుపురుషులు నేడెనమండుగురు స్త్రీలు
మాత్రమే లోనికిఁ బోయిరి. తక్కినవా రందఱును వీథి
లో నిలిచిపోయిరి. చూచుచుండఁగా వీధిలోని వారికి
గుఱ్ఱపుడెక్కల టకటకధ్వనులు చెవులు గింగురుపోఁ
గొట్టెను. మఱలఁ జూడఁగాఁ బ్రసాదరాయఁడు కుమార
స్వామి మహేంద్రుఁడు భీమారెడ్డియు నశ్వారోహణము
కావించిరి. ఒక రాతువచ్చి జనసంఘమును దొలఁగించి
మార్గముచేసెను. ప్రసాదరాయాదులు లోనికేఁగిరి.
భీమారెడ్డివీధిలో నిలిచి, "అయ్యలారా! ధ్వనిచేయ
వలదు. శాంతముగ నుండుఁడు" అని హెచ్చరించెను.
ఎవరును మాట్లాడలేదు.

ప్రసాద రాయునిఁ జూచుటతోడనే రుక్మిణి కెవ్వునఁ
కేక వేసి "అన్నా! కొంప మునిఁగిపోయిన" దని మీఁదఁ

బడి రోదనము జొచ్చెను. మహేంద్రుడును కుమార
స్వామియు మాటలేక కూలంబడిపోయిరి. శచి, జానకి
నొడిలోంబడి యేడ్చుచుండెను. మాధవశాస్త్రి గృహిణి
ప్రసాదరాయునింజూచి "నాయనా! సర్వనాశన మైపోయి
నది. ఇట్టి సంపదలుండియు నాయనా! లక్ష్మి స్థిరముగాదు
కొలది కాలములో పోవు నిలువదు" అనియెను. ప్రసాదరాయుడు
ధైర్యమును తెచ్చుకొని రుక్మిణిని జూచి వచ్చి "తల్లీ!
ఊరడిల్లుము. నేను క్షణములోం దీసికొని వచ్చెదను.
చిట్టితల్లీ! ఇంత విచారించిన నెట్లమ్మా" యని యూర
డించెను. రుక్మిణి కొంచెమూరడిల్లి "అన్నా! నగిని యీ
జన్మమున మఱలం గాన్పించునా" యనిమఱల నేడ్వ
సాగెను. మఱలం బ్రసాదరాయుండామె నూరడించి జాన
కికిం గూడ ధైర్యము గొలిపెను. అప్పు డామె "అన్నా!
ధైర్యమునహించి యెట్లుండంగలను! దేవీస్వరూపిణి
అంతర్ధానమైపోయినది. ఇంక నూఱట యెట్లు గలుగును."
అనియెను. ఒకవృద్ధుండు ఇట్టి యాపత్సమయములయందే
మనము ధైర్యము తెచ్చుకొనవలెను. తక్కిన సమయము
లయందు దానికదియే ప్రత్యక్షమగు" నని చెప్పియూర
కుండెను. అందఱు నేడ్పుమానిరి. రుక్మిణి జరిగిన
దంతయుం జెప్పెను. అంతయు నైనతరువాతం బంజ
రములోని చిలుక ప్రసాదరాయునిం బిలిచి "ఇదంతయు

నాప్రాణములు మాలికవలనఁ దటస్థించినది. నేను మస్త్రిలి యుండకున్న రాధాదేవి క్షేమముగాఁ బ్రతుకుట కెవఁడు సాహసింపఁగలఁడు!" అన్నట్లు ఏమో గొణిగెను. ప్రసాదరాయనికిఁ జిలుకపై నెంతో కరుణ కలిగెను. వెంటనే యాతఁడు పంజరములోనుండి దానిని బైటకు దీసి మన్నించి "పక్షులకుఁగూడ నామీఁద సంతకసికర మున్నది; గాని యీశ్వరుఁడు మాత్రము పగ సాధించుచున్నాఁ"డని చిన్నబోయి యూరకుండెను.

ఇంతలోఁ దెల్లవాఱక పూర్వమే కాల్యములను దీర్చు కొనుటకుఁ దుల్యానదికిఁ బోయిన వృద్ధుఁడగు రాధ తండ్రి వచ్చెను. ఆతని హృదయము తోడనే బ్రద్దలై పోయెను. ఆతనిం జూచుటతోడనే ప్రసాదరాయని హృదయమున సంకోచము, సంభ్రమము వగపు మిళిత ములై యల్లకల్లోలము చేయసాగెను. అంతటి ధైర్య శాలి కన్నులనుండిగూడ నప్పుడు బాష్పధార వెడలెను. మఱల నందఱును గొల్లుమనిరి. కుమారస్వామి రాధ తండ్రి నూరడింపఁజొచ్చెను.

పిదపఁ బ్రసాదరాయఁ డందఱ నూఱడించి ప్రాంగణ మునకు వచ్చెను. అప్పటికప్పుడే మాధవశర్మ స్నానము చేసి లోనికి వచ్చుచుండెను. అతఁడు ప్రసాదరాయనిఁ జూచి తెల్లవోయెను. ప్రసాదరాయని కన్నులనుండి

మణుల నక్షత్రములవలె రాలిపోయెను. మాధవశర్మగూడ వగచెను. లోపల రోదనధ్వనులు మిన్ను ముట్టుచుండుట వలన మాధవశర్మ లోనికిఁబోయెను. ప్రసాదరాయుఁడుఁ గణమునను న్న బల్లమీఁదఁ గూలఁబడెను. అంతనొక వృద్ధబ్రాహ్మణుఁడు వచ్చి నేఁడు సంభవించిన విపత్తును గుఱించి పరామర్శచేసి లోనికిఁబోయెను.

ఇట్లుండఁగా సకుటుంబముగ మహారాజావారు విచ్చేసిరని కోలాహలము చెలరేఁగెను. వెంటనే కుమారస్వామియు మహేంద్రుఁడును వీధిలోనికరిగిరి. అప్పటికప్పుడే రాజు గుఱ్ఱము దిగెను. యువరాజుగూడ దిగి తల్లికిఁ జేయూఁత నిచ్చుచుండెను. మంత్రి రాజు ప్రక్కనుండెను. "ఇదియేమి ఘోరము కుమారస్వామీ" యని రాజు లోనికి బయలుదేరెను. అందఱును వెంటనంటిరి.

రాజును జూచి ప్రసాదరాయఁడు లేచి నిలిచి శిరము వంచుకొనియెను. తోడనే రాజాతనినిఁ బొదివిపట్టి "ఏమిది! విపత్తుమీఁద విపత్తు! ఎంత ఘోరకలి" యని వగచెను. మంత్రియు, యువరాజును జుట్టుకొని "అన్నా! ఇంతలో నిదియేమి? మనయెడల నిజముగా దైవము ప్రతికూలించియున్నాఁడు. లేకున్న నీ దుండగములు సాగుటయేమి?" యని యూరడించిరి. అప్పుడు రాణివచ్చి "తమ్ముఁడా! ఇఁక ధర్మమునకు విజయము లేదాయేమి?

అగ్నిహోత్రమును జడలంటుటా!" యని యాక్రందించెను. అప్పుడు చూడఁగా ప్రసాదరాయని కన్నులనుండి బాష్పలహరి దొరలుచుండెను. రాజారావు కన్నీరు తుడిచి "బాబూ! [illegible]. [illegible] నే [illegible]" అని సమాశ్వాసించెను. కడమ వాండ్రెల్లరును లోపలికిఁ బోయిరి.

హఠాత్తుగ రాణినిఁ జూచినవెంటనే రుక్మిణి [illegible] యామెపైఁబడి యేడువసాగెను. జానకి గొల్లుమనియెను. శచి [illegible]యెను. మాధవశర్మ గృహిణియుఁ గుమారస్వామి [illegible], "నిక్షేపము చోరాపహృత మైపోయినది. సంతానలక్ష్మి శ్రీమన్నారాయణుని విడిచి పోయినది. పులిబూచి దౌర్భాగ్యపరాకాష్ఠపై పోయిన" దని వగచిరి. రాధ తండ్రి దుఃఖమును వర్ణించుటకే యలవిగాదు.

రాణి కందఱకు నొక్కమాఱుగ నూరడింపవలసిన కష్టము సంభవించెను. స్వయముగ నామెకూడఁ దన విచారమువలననే బాధితయగుచుండెను. అయినను ప్రకృతి ధర్మమేమనఁగా: ఏవ్యక్తి కుటుంబభారమునంతను భరించుచుండునో, లేక యేవ్యక్తి కొనిన నొక కుటుంబము నందలివారెల్లను ప్రాణము లిస్తురో యావ్యక్తి యాకుటుంబమునకు దీపమని దుఃఖము కలిగినను, దక్కినవారివలె దీనాతిదీనముగ వగచుటఁ జూపను.

కారణ మేమనగా తక్కిన వారినందఱ నా వ్యక్తియే యూర
డింపవలయును. ఈ శాశ్వతవలన విచారము హృదయ
మును బ్రద్దలుచేయుచున్నను బాధ్యతాపాలనమునకు
ధైర్యము దానిని బైటకురానీయదు. రాజకుటుంబము
నకును, ప్రసాదరాయని కుటుంబమునకును, ప్రేమ మీఁద
నెక్కిన [illegible] ప్రణయసంబంధము తెలియుచు తేలిపోయి
నను, [illegible] మహాలక్ష్మారణ్యమున ప్రణయసంబంధ
[illegible] నుండెను. [illegible] సఖ్యయులను గూడ సన్నో
స్థము మాకిట్టివారికి లేరనునంతటి సన్నిహితబంధుభావ
మును బాటించుకొనుచుండిరి. ఈరూపమున రాధావ
హారణమైన యిప్పుడా కుటుంబమువారి కందఱకును
ధైర్యము గొలుపవలసిన భారము రాజదంపతులమీఁద
నున్నది. ఈహేతువువలననే రాణి విషాదము మీఁది
కుబుకదయ్యెను. అయినను, జట్టునున్న వారందఱు నేడ్చు
చుండుటవలనఁగలిగిన దిగ్భ్రాంతివలననో, గురుతరదుఃఖ
భారమువలన హృదయము క్రుంగిపోవుటవలననో రాణి
నిశ్చేష్టితమైయుండెను. ఇది గ్రహించి మాధవశర్మయిల్లా
లును, రుక్మిణియత్తగారును, శచీజానకుల నోదార్చిరి. ఈ
సందర్భమువలన రాణికొకింత తెలివిగలిగెను. ఈ తెలివి
తో నామె చాలఁ గష్టముమీఁద రుక్మిణి నోదార్చెను;
గాని యెవ్వరికన్నులనుండియు బాష్పవాహిని ప్రవహింప

కుండలేదు. "మాకన్నతల్లిని మేము బాగుగ నెఱుం
గము. మావదినె కాంపురమునకు వచ్చినపిదప నాశ
నామెయే మాతల్లి యనుకొంటిమి. ఆమెయు మమ్ము
గన్నబిడ్డలనుగంటె నెక్కుడుగాఁ బ్రేమించినది. మా
దౌర్భాగ్యవశమున నామెగూడ మమ్ము విడిచిపోయినది.
ప్రేమైకనిలయయగుమాతల్లి యెట్టియమయాతన ననుభ
వించుచున్నదో, ఆదేవీస్వరూపిణి నెత్తికొనిపోవుట
కాదునంతకులకుఁ జేతులెట్లువచ్చినవో, ఆపతివ్రతాశిరో
మణి శయ్యను దాఁకి యాపాపాత్ము లెట్లు భస్మము
కాకుండనుండిరో, మాయమ్మ మమ్ముఁ దలంచుకొని
యెంత యడలుచున్నదో" యని రుక్మిణి మాఱుల నేడువఁ
దొడఁగెను. జానకిగూడఁ దలఁచికొని తలఁచికొని మాఱుల
రోదనము ప్రారంభించెను. శచియంతకుముందే విలపింప
సాగెను. అప్పుడుమాత్రము రాణి యెట్లో ధైర్యమును
జిక్కఁబట్టుకొని యెల్లరను దగ్గఱకుఁదీసి విచార ముడి
పెను. రాజు రాణితండ్రి ననేకవిధముల నోదార్చెను.

ఊరిలోని స్త్రీపురుషు లందఱును వచ్చిరి. కొంద
ఱూరడింపుమాట లాడిరి. కొందఱు వగచిరి. తొలుత
నూఱడించినవారు పిదపవగచిరి. తొలుత వగచినవారు
పిదపనూఱడించిరి. ఇట్లూరడింపులైనతరువాత రాజు
మున్నగువారు కర్తవ్యనిర్ధారణమునఁ బ్రవృత్తులైరి.

17

ఇంకను సూర్యోదయము కాలేదు. ప్రాగ్దిశాముఖము మాత్ర మరుణతేజస్సంపన్నమై యుండెను. నైష్ఠికులగు బ్రాహ్మణుల యర్ఘ్యప్రదానములవలన సూర్యమార్గము నిష్కంటకమగుచుండెను. జనపదములయందలి కొలఁకు లన్నియు నర్ధోపనిర్భిన్నములగు కమలసహస్రములతో విరాజిల్లుచుండెను. గృహిణు లందఱును గృహసమ్మార్జనమునఁ బ్రవృత్తులై యుండిరి. అందఱు ననిసందులకు మమ్మాక్షేపింపవలదు. సంపన్నుల యజమానురాండ్రకిదియే సుఖనిద్రాసమయము. ఎప్పటికైన ననుగ్రహము గలిగినచో వారికి ముఖ్యముగాఁ జేయవలసిన దొక్క ముఖసమ్మార్జనము మాత్రమే. అదికూడ దాసీలచేఁ జేయించుకొను భోగవతులు కొందఱున్నారఁట; గాని వారి దర్శనభాగ్యము మాకెప్పుడును సమకూడలేదు. ఇట్టి సమయములయందే కొందఱురమణీమణులను వర్ణించి కాళిదాసాదులు ధన్యత బడసినారు.

ఈసమయమున సదురుబాదాయను గ్రామమునఁ బూర్వ మెప్పుడో సంపన్నులై యుండిన వారిచే నిర్మింపఁబడుటచే జమీందారుల దివాణమువలె నెంతో విశాలమైయున్న యొక భవనమున, నొకగదిలో శయ్యపై నొకరమణీమణి మొగము దిగాలువేసికొని కూరుచుండి

చుండెను. ఎదుట విశాలమైనప్రాంగణముండుటవలనను, ప్రక్క విశాలమగు కొట్టిలోనికి గిటికీ యుండుటవలనను, ఆగదిలోఁ బ్రకాశమునకు మాత్రము లోపము లేదు; గాని యామె హృదయమున దుఃఖాంధకారము అగాధముగ నావరించి యుండెను. ఆమె రాధాదేవి.

ఆమె యిట్లన్యమనస్కయై యున్నసమయమున నొక పురుషుఁడు మెల్లఁగవచ్చి యామెకు సాష్టాంగదండ ప్రణామము గావించెను. అతనిరాక యామె యెఱుంగదు; గాని యాతఁడు దండమువలెఁ బదసన్నికటమున భూపతితుఁడై యుండుట హఠాత్తుగఁజూచి తటాలున లేచి యొక ప్రక్కకు దొలఁగినిలిచి సదర్పముగ "నీవెవఁడ"వని యడిగెను. అందుల కాతఁడు మిగుల వినీతభావమున "భుజంగరాయఁడ" నని చెప్పెను. తోడనే యామె ధైర్య మొకింత సడలెను. ముఖమున భయ మొకింత ప్రతిఫలించెను. అదిగ్రహించి భుజంగరాయఁడు చేతులు జోడించుకొని "నీవు నాకు మాతృదేవతవు. నన్ను నీ బిడ్డనిగా భావింపుము. నీయెడల నాకు దుశ్చింత లేదు. నీకు నావలననపాయశంకవలదు" అని చెప్పెను.

"అట్లయిన నన్నేల తెచ్చితివి?"

"మాతా! క్షమింపుము. లోకమంతయు నీసౌజన్యమును, నీపాతివ్రత్యమును గీర్తించి ధన్యమగుచున్నది.

తుల్యానది నీసాన్నిధ్యము వలనఁ బూర్వాధిక ప్రభా సంపన్నమైనది. పతివ్రతల ప్రసంగము వచ్చినపుడీప్రాంతి ప్రజ లెల్లరును నీకుఁ జేతులెత్తి వందనసహస్రము లర్పించుచున్నారు. అట్టి నీకీ కష్టమును గలిగించి నేను క్రూర కర్ముఁడనై పోయితిని. పరలోకమున నాకు గతులు లేకుండబోయినవి. అయినను నేనేమి చేయఁగలను? ఇంత వఱకు నేనొరులకు లొంగియుండలేదు. నాకు విపత్తులు గలిగించినవారి కింతవఱకు సమాధానము చెప్పకుండ నుండలేదు. నీభర్తయనిన నాకెంతో గౌరవము. ఇప్పటికి నెప్పటికిగూడ దానికి లోపములేదు; గాని యామహాత్ముఁడు నాయెడల శత్రుత్వము వహించినాఁడు. వలదని నేననేకవిధములఁ బ్రార్థించితిని; గాని యాతఁడు మానలేదు. నాప్రార్థన యంతయు వ్యర్థమైనది. నేననుకొనిన దంతయుఁ దలక్రిందులైనది. అయినను నాకు విచారము లేదు. నీభర్తతో నాకుఁ బ్రతిస్పర్ధ గలిగినందులకు వగచుచున్నాను. అతని నీప్రయత్నమునుండి మఱలించుటయే నాసంకల్పము. తల్లీ! ఆకారణమువలననే నిన్నుహరించి తెచ్చితిని. ఈపోరాటమున నీకుఁ గూడ బాధ గలిగింప వలసివచ్చినందులకు సిగ్గుపడుచున్నాను."

"నానాథునియెడల నీవంత భక్తుఁడవేని వారిని లోఁ బఱచుకొనుటకు మఱియొక మార్గము కాన్పింపలేదా?

తల్లీ ! యని నన్ను బిలిచితివి. నన్నిక్కడకుఁ దెచ్చుటలోఁ నీకు దుశ్చింత లేకపోవచ్చును; కాని లోకులేమందురు? నేనిఁక లోకమునకు మొగమెట్లు చూపఁగలను?"

"తల్లీ! నీపాతివ్రత్యము నెఱుంగనివారు లేరు. అగ్నికిఁ జెదలంటదని యెవరికి దెలియదు? కేసరికిశునకానుభంగము చేయుట కేమృగమును జాలదని యెవరికిఁ దెలియదు? అంతకు నీపై నపనింద మోపువారున్నచో వారి నాలుక లిసుపయూఁచలతో వాతలు వేయఁబడుఁ గాక. వారి శిరములపై నశనిపాత మగుఁగాక. వారి కంఠములు ప్రచండచంద్రహాసములచే నఱుకఁబడుఁగాక"

రాధాదేవి రామవరమును గొల్లకొట్టదోడఁగిన తన దౌర్జన్యమును నిందింపఁబోవనుండగా నది గ్రహించెనో యనునట్లు భుజంగరాయఁడు చూచుచుండఁగ నే మాయమైపోయెను. అందులకు రాధాదేవి యబ్బురపడుచుండఁగా నలువదియేండ్ల వితంతుస్త్రీయొకతె వచ్చి "లెమ్ము తల్లీ, లెమ్ము; దంతధావనము చేసికొనుటకిన్వాలకురమ్ము" అని చెప్పెను. రాధ యందులకుఁ బ్రత్యుత్తరము చెప్పకయే "అమ్మా! నేనిక్కడ కెట్లువచ్చితి" నని యడిగెను. "జాముర్రాత్రివేళ భుజంగరాయఁడు మంచముతో నిన్ను మోయించుకొని వచ్చి వీధిలోదింపెను. అప్పుడు నేను నిన్నెత్తుకొని లోపలకుఁ దీసికొనివచ్చితిని. మత్తుమందు

వలన నీవప్పు డేమియుఁ దెలిసికొనఁజాలక పోయితివి" అని
పితంతువు ప్రత్యుత్తర మిచ్చెను. మఱునాఁడు పల్లకి యే
రాధబైటకువచ్చి దంతధావనము చేసికొనియెను. జాము
ప్రొద్దెక్కిన తరువాత మంగల నావితంతువు వచ్చి భోజ
నమునకు లెమ్మనియెను; గాని రాధ యందులకుఁ
నిరస్కరించెను.

18

నాఁటి మధ్యాహ్నమే రాధాదేవిని వెదకి తెచ్చుటకు
రాజాజ్ఞచే దొంగలను బట్టుకొనుటలో నతిచతురుఁడగు
నుద్యోగియొకఁ డొక దిక్కునకును, కుమారస్వామి యొక
దిక్కునకును వెడలిపోయిరి. రాధ నిక్కముగ పులిబారు
చేరుకొనునంతవఱకు రాజధానికిఁ బోఁగూడదని రాజ
దంపతులు నిశ్చయించుకొనిరి. రాజకార్యములను జక్కఁ
బెట్టుటకై మంత్రి రాజధానికిఁ బోయెను. రాధాన్వేష
ణము సమిత్తము ప్రసాదరాయఁడు గూడఁ బయన
మయ్యెను; గాని "సహృదయ మిపుడెంత సుస్థిరముగ
నున్నను, నీవిపుడిల్లు గదలుట మంగళకరము గాదు.
ఇందుల కావులించిన ప్రేమలు లెక్కసెట్టు కుమార
స్వామియే చాలు" నని రాజు చెప్పి యాతనిని నిలి

9

వేసెను. రాణియు నిక్కముగ చెప్పుట వలన ప్రసాద రాయఁ
డు ప్రయత్నమును మానుకొనెను.

మార్గమధ్యమునఁ గుమారస్వామికి నొకింత పరిచ
యముగల రెడ్డి యొకఁడు గలిసికొనియెను. ప్రసంగవశ
మున నాతఁడు "నాయనగారి తీర్థమునకు పోతుండగా వెళ్ళఁ
దలఁచి పడవనిమిత్తము నేను ఫలిబూరు వెళ్ళుచుంటిని.
మార్గమధ్యమున ఫలాని చెఱువుగట్టుమీఁద నొకఁడింకొ
కనితో "పొడుగుగాను మనుషు నెసికొని పోయితివి.
మేము నలుగురమే పోయితిమి. సాయముచేయుట కెవ్వ
రును లేకపోయిరి. ఆకాశమువలన నా భుజములు చాల
నొప్పిగానున్నవి. బందిపోటు వ్యవహారము ప్రారంభమైన
తరువాత నా వాటా కేఁబదిమూఁడు రూపాయలువచ్చినవి
మంచిదో చెడ్డదో యేదో యొక పనిచెప్పి యీ మహారాజు
మా కుటుంబమును పోషించుచున్నాఁడు" అని చెప్పుచుం
డెను. ఇంతలో నేను వానిని సమీపించితిని. నన్నుఁ జూచి
వారు ప్రసంగాంతరము ప్రారంభించిరి" అని చెప్పి యీ
పెద్దమనుష్యుఁడు ఫలానా యని గూడఁ జెప్పెను. పిదపఁ
గుమారస్వామి యీ భారము నొరకొనని యీ పరిచితుం
నితో నొకటి రెండు మాటలాడి పంపివేసెను. ఫలానా
యని చెప్పిన మనుష్యుఁడు కుమారస్వామి కొకింత పరి
చితుఁడు. అతఁడు పెద్దలలోఁ జేరినవాఁడని గూడఁ గుమా
రస్వామికిఁ దెలియును.

19

రెండుగడియల ప్రొద్దుండెను. ప్రియసాన్నిధ్యమునుబాసిన బళ్ళిమదిగంగన నవీనశోభ వహించెను. సూర్యకిరణముల వేడి సడలుటచే శీతము విజృంభించుచుండెను. పసులకాపరులు తమ ముతుకగుడ్డలతో నొడలంతయు గప్పుకొని చలివలనఁ బాటలు పాడ జాలక యెట్లో సన్నబంగోలు కొని పోవుచుండిరి. పక్షులు కులాయములు చేరుకొను చుండెను. సకలశకుంతములకు విశ్రాంతినొసంగు నుగు సాయంకాలమున గుడ్లగూబకు స్వేచ్ఛగలిగించుటలో సర్వేశ్వరుని భావమేమో యెవరు చెప్పఁగలరు? ఎల్లరు నిండ్లకుఁ బోవు కాలమున బైటకుఁబోవు గుడ్లగూబ జీవితము భాగ్యబంధురమో, దైవోపహతమో యెవరు నిర్ణయింపఁ గలరు?

ఈసమయమున సోమేశ్వరమున కుత్తరమున నరక్రోసు దూరమున నున్న చెఱువుగట్టుమీఁది రావిచెట్టుక్రింద యోగదండము నానుకొని యోగి యొకఁడు కూర్చుండి యుండెను. అంతలేఁబ్రాయమున నాతని కెంత వైరాగ్యమేలకలిగెనో తెలియదు. పరీక్షించి చూచిన నాతని యోగీశ్వరత్వ మచిరప్రాప్తమని తోఁపకపోదు. నాఁటి మాటికిని ముందునకుఁ జూచుట తక్క నాతఁడు మఱి యొకటి చేయుచున్నట్లు తోఁపదు. ఇట్లుండఁగా నొక

కర్షకుఁడు కుమారునితోడ నొక యావును వెంటఁబెట్టుకొని యూరిదెసకుఁ బోవుచుండెను. అతఁడు చెట్టుక్రిందనున్న యోగినిఁ జూచి కుమారునితో "నిక్కడ నెవరో పెద్దలు సమాధినిష్ఠాగరిష్ఠులై యున్నారు. నేను వారిని సేవించుకొని వచ్చెదను. నా కొఱకు మీరు వేచియుండ నక్కఱలేదు. నేను వచ్చునప్పటికిఁ గొంచెము రాత్రియగును" అని చెప్పి పంపివేసెను. "సాగుచున్న నందఱును పెద్దలే" యని యనుకొనుచు నాతని కుమారుఁడు వెడలిపోయెను. కర్షకునిఁ జూచినవెంటనే యోగి నిమీలితనేత్రుఁ డయ్యెను.

కర్షకుడు యోగిచెంతకు వచ్చి వినయముతో నొక ప్రక్క నిలిచియుండెను. పశ్చిమదిక్కాంత తన ప్రియుని శుద్ధాంతమునకుఁ దోడ్కొనిపోయెను. పిమ్మటఁ గొన్ని నిముసములకు యోగి కన్నులు తెఱచెను. వెంటనే కర్షకుఁడు సాష్టాంగ నమస్కరించెను. యోగి ప్రసన్నుఁడై "మీ పేరు?" అని ప్రశ్నించెను. "నేను సోమేశ్వరమున వసించియున్నాను. కర్షకుఁడను. నాపేరు వీరయ్య" అని యాతఁడు ప్రత్యుత్తర మిచ్చెను. అందుల కానందమును ప్రకటించుచు యోగి "ఆ పేరు విన్నాను. సోమేశ్వరమున నీవంటి పేరే పెద్దలజాబితాలోఁ జేరినది. నీ భక్తిని ప్రత్యక్షముగఁ జూచిన నేఁటిదినము మహానంద

సంధాయకము" అని చెప్పెను. వీరయ్యకా ప్రశ్నము మింగిలి
గెను. ఆతని హృదయ మానందసాగరమున నీదులాడ
సాగెను. వెంటనే యాతఁడు కూరుచుండి యిట్లనియెను.

"ఈమహాత్మునిఁ జూచే పెద్దలలోఁ జేర్చితిరా?
ఇఁక నేనుమిన్నకుండనే. పెద్దలకుఁ బెద్దలగోష్ఠియే ప్రసంగము.
క్షేమ సేసి సెలవీయవలెను"

"పేరులో నేమున్నది! ఊరులును పేరులు నైహిక
జీవితవిడంబనములు. పెద్దలూరుపేరులను లెక్కసేయరు.
లోకమందలి యూళ్ళన్నియు వారివే. పేరులన్నియు
వారివే. అయిన నీపాదుకట్టై యున్నంతకాలము నీసంజ్ఞలు
తప్పవు. మేము జగన్నాధయోగుల ప్రధాన శిష్యులము.
అంతమాత్రముతోఁ దృప్తిఁబొందుఁడు"

"జగన్నాధయోగులు లోకగురువులు. వారిసలస
నుపదేశము పొందవలయునని కోరిక గలదు. ఈభక్తునకు
వారిదర్శనమే యింతవఱకుఁ గాలేదు."

"లోక మంతయు గాఢాంధకారపూరిత మైపోయినది.
పెద్దలందఱును దిక్కులేనివారై పోయినారు."

"ఏమి? వారిప్పు డెచ్చటనున్నారు?"

"అద్వైతబ్రహ్మమున"

"హా! రెండుమాసములక్రిందట వారు కాశీనగరము
నకు విజయముచేసిరనివిన్నాను. మఱల వారనంగితి నేఁటి

వలచినను దెలియలేను. తుదకు నేను నిరాశ్రయుఁడనై పోయితిని.

"విచారము వలదు"

"అప్పనా. ఆ సచ్చిదానందమూర్తికిఁ గొఱఁత విచారమేమి? పెద్దలకు విచారమెక్కడిది? తమ ప్రయాణమెప్పు డెక్కడకు?"

"కాశ్యాంతానికి. అచ్చట నొక బ్రాహ్మణుఁడు రెండు సంవత్సరములనుండి యుపదేశము చేయవలసినదని జగన్నాథయోగుల నాశ్రయించుచున్నాఁడు. తుదకింతకాలమునకు వాని విజయము నా కానేలేదు. యోగులు సిద్ధిపొందుసమయమున నీవిషయమే ప్రస్తావించినారు. నేను చెంతనున్నందులకు వానిభారమును నాపై మోపినారు"

"అయిన నీభక్తుని భారముగూడ వహింపవలెను"

"యోగులు నేనెన్ని పర్యాయములు గోరినను మంత్రసిద్ధి దయచేయరైరి. అవసానసమయమున మఱలఁ బ్రార్థింపఁగా లోకము నుద్ధరింపుమని యాజ్ఞాపించినారు. శరణాగతులను ద్రోసివేసినచో నేను కుంభీపాకనరకమునఁ గూలఁబడిపోదును"

"జగన్నాథ యోగులకు మీయెడలఁగల ప్రేమ మనంతము. వారు మిమ్ము విడిచి యుండఁజాలరు. వారికిఁ బరకాయ ప్రవేశశక్తి కలదని వింటిమి. మీయందు వా

ప్రకాశించితో యున్నారు. కావున దేవరవారే నాకుం గూడ నుపదేశము చేయవలెను."

"సంవత్సరమునకు ముప్పదియొక్కరికి మాత్రమే యుపదేశముచేయు మని గుర్వాజ్ఞ. వారు సిద్ధిపొందిన వారము దినములకు వారణాసీ నగరమున, దశాశ్వమేధ ఘట్టమునందే యిరువది యొక్కరుపదేశము బొందిరి. నాలుగుదినములు క్రిందట నా మనోహరప్రసాదమునం గోటిలింగ క్షేత్రమున నలువుర కుపదేశమైనది. ఇంకను ఐదుగురు ప్రార్థించిరి; కాని రాజధానియందలి బ్రాహ్మణుని నిమిత్తమై మీరికనిం గాన్పింపకుండ నక్కడనుండి బయలుదేఱివచ్చితిమి. ఈయుపదేశముల కారణమున దొంగతనమునకుంగూడం బాల్పడవలసివచ్చినది"

"అయిన నో నాయుద్దేశ్యలో నన్నేకసునాం జేర్చి కొనుఁడు. నాకుపదేశముచేయకుండ మీరిక్కడనుండి కదలినచో గురువు నానగలదు."

అదివిని యోగి మందహాసము గావించి "భక్తుఁడు ముందటి వాళ్లకు బంధము వేయుటలోఁ జాలఁజతురుఁడు" అనియెను.

"చేఁజిక్కిన పెన్నిధి నెవరు వదలుకొందురు? నేఁడే యిప్పుడే యిక్కడనే నాకు మంత్రోపదేశము చేయవలెను"

"బ్రహ్మానందము; గాని మామార్గము మిగులఁగఠిన మైనది. అందఱును దాని ననుసరింపలేరు."

"నేనన్నిటికిని సంసిద్ధుఁడను. అదియేమో సెలవీయవలెను"

"యోగులు బాగుగ అవలె మేము పాదపూజ స్వీకరించుటదు. ఉపదేశము కోరువారికి దొలుత గురుదేవుని యెడల సచ్చిదానంద భావము గలుగవలెను. ఆబాల్యముగఁ జేసిన మంచిచెడ్డ లన్నియు గురుదేవునకు నివేదింపలెను. గురుపాదతీర్థము సేవించినచో వెనుకటి పాపమున్నియు శమించును. మానసిక మపదేశము పొందువారు సంసారమును విడువనక్కఱలేదు. మామూలు మార్గము యందే సంసారమును నిర్వహించుకొనవచ్చును"

"నేనన్నియుఁ జేసెదను" అని వీరయ్య చిన్ననాఁట నుండియుఁ జేసిన పుణ్యపాపముల నన్నిటినిఁ జెప్పివేసెను. "పరులకుఁ దెలిపినచో నాతల మొగ్గిపోవును. మీకుఁ జెప్పక తీరదు" అని యుపోద్ఘాతము ప్రారంభించి యాతఁడు "రెండుమానముల క్రిందట మాయూర కొక కర్షకుఁ డొక స్త్రీని బలవంతము చేసెను. దాని మీఁదఁ జాలసల్లరి యయ్యెను. అల్లరిచేయుటచే దానినిఁ జంపివేయవలయునని యాతఁడు తలంచెను. నూటయేఁబది రూపాయ లిచ్చి యాతఁడు నాసాయము గోరెను. ఇరు

పురమును గలిసి దానిని నిశీథమున నడవికిఁ గొనిపోయి తిని. అంత పగఁబూననేగాని తుదకాతఁడు దానినిఁ జంపలేక పోయెను. జాలముచేసిన సహాయము వచ్చునని నేనే యాపనినిఁ జేసితిని. కొండు దినములక్రిందట రాను వరమును గొల్లగొట్టిన భుజంగరాయఁడుగారి యాజ్ఞ వలనఁ బులిబూరుతాణేదారుగారిభార్యను హరించుకొని పోయిన నలుగురలో నేనొకఁడను. నేను ఇంటిపోటుగాం డ్రలోఁ జేరియున్నాను. ఆమెను గొనిపోయి ఆతఁడు నదులబాదాగ్రామమునలో నుంచెను. నాలుగునాఁడు స్థానము మార్చెదనని చెప్పెను; గాని మార్చెనో లేదో నాకుఁ దెలియలేదు. ఇంతకంటె నే నెఱిఁగిచేసిన పాపములు లేవు" అని చెప్పి యూరకుండెను.

పిదప యశోధానాగమునకు యోగి యాతని కుపదేశము చేసెను. మఱల నాలుగుమాసములకువచ్చి చూచెదననియు నీయుపదేశముల కారణమునఁ గఱిగిపోయిన శేషన్నను గోటిలింగపుణ్యక్షేత్రమున సమాధినిష్ఠుఁడనై పూర్తిచేసి కొందుననియుఁ జెప్పి యోగి వెడలిపోయెను.

20

జాము న్నర రాత్రియయ్యెను. పులిబూరు గ్రామవాసు లెల్లరును నిద్రాముద్రితులైరి. ఊరంతయుఁ జాల గంభీర

ముగ నుండెను. కాలవశమునఁ డప్పుడే [illegible] నించుట
వలన జగమంతయు గాఢాంధకార బంధురమయ్యెను.
ఇంతలో రాత్రియైనను [illegible]లో రాజును, ప్రసాదగా
యుండెను. [illegible] రాజును [illegible] [illegible]
[illegible] [illegible] నొకకోటచుట్టునై పోయిన
[illegible] నేఁడో చర్చించుకొనుచుండిరి. సీధి
యరుగుమీఁద భీమారెడ్డి మందపాడు విన్యాసము
గావించుచుండెను. కచేరీచుట్టును నలుగురు భటులు
సాయుధులై నిలిచియుండిరి. ఇట్లే యూరంతయుఁ
గొందఱు భటులు గస్తు దిరుగుచుండిరి.

రెండుజాములరాత్రి యగునప్పటికి మఱియొక జట్టు
వచ్చి తమకు విశ్రాంతి కలిగించునుగదాయని గ్రామరక్ష
కులుచాల జాగ్రత్తగా గ్రామరక్షణము గావించుచుండిరి.
వీధులన్నియు దీపములవలనఁ జాలఁ బ్రకాశమానములై
యుండెను. ఆసమయమున నొక కర్షకుఁ డూరిలోఁ
బ్రవేశించి యతివేగముగా నడువసాగెను. అంత నొక
భటుఁ డాతని నప్పట నాపి యాఁగవేసెను. తోడనే
మఱి నలుగురైదుగురు భటులువచ్చి చుట్టుకొని "ఇంత
రాత్రివేళ మీ రీయూ రెందులకు వచ్చితిరి? మిమ్ముఁ బోని
చ్చుటకు మాకు సెలవులేదు. మీరు [illegible]కి
దయచేయవలె" నని చెప్పిరి. కర్షకుఁడు నుందవానిని

గావించి "నేను నడచమీఁదఁ గాకినాడ పోవలెనని వచ్చుచున్నాను. నా ప్రయాణమున కేల యాటంకము గలిగించెదరు" అనియెను. భటు లంగీకరింపనైరి. చేయు నదిలేక కర్ణకుఁడు ఠాణాకు బయలుదేఱెను.

భీమారెడ్డి ద్విజుని జూచి మీరెవరని యడిగెను. కర్ణకుఁడు "నేను సెలవిచ్చియున్న స్థానమునకు పోవలెను. అందుకు సావకాశము పని యున్న" దనియెను. భీమారెడ్డి తన ప్రశ్నకు జవాబు రాకపోవుటచేఁ గొంచె మసంతృప్తుఁడయ్యెను. ఇది యంతయు వినుచున్న రాజు ఆగంతుకునిలోనికిఁ గొనిరమ్మని భీమారెడ్డి కాజ్ఞాపించెను. ఈయాజ్ఞ నెఱవేర్పఁబడెను. భీమారెడ్డి మాటల స్వస్థలము నకు నడచెను. కర్ణకుని రాజు గుర్తించెను. అతఁడు రాధను వెదకుటకై పోయిన యుద్యోగి.

అతఁడిట్లు చెప్పెను "ప్రభువులు చిత్తగింపవలయును. నేను పోయినది యొకపని. చేకొనివచ్చినది మఱియొకపని. అందులకు దమరు నాగ్రహపడవలదు. నాపనిమీఁద నేనుండఁగా నొకచో శత్రువులగుంపు కనఁబడెను. వారు ముప్పదిమందికి లోపుగ నుందురు. అందఱకును నా పడిన మంచి గుఱ్ఱములున్నవి. వాని నన్నిటి నొకపాక యందుఁ గట్టివేసి, వారందఱు నొక పాకయందు గాఢనిద్రం దవిలియున్నారు. జాము రాత్రి వేళవఱకు

వారక్కడనుండుగ. పిదప బ్రహ్మకైనఁ దెలియ కుండఁ బోవుదరు. వెంటనే బయలుదేఱినచో వారు మనకుఁ గైదీలు కాఁగలరు. ఇఁకఁగూడ పని [illegible] పనియేగావున నాపనిచేసికొనకయే తిరిగి వచ్చితిని. వారున్నస్థలము రాయవరము, కొల్లు, నదురుగాదా, వెదురుపాకలకు నడుమనున్న విశాలారణ్యము".

ఇదియంతయు విని వారు మిగుల సానందించిరి. తోడనే రాజు భీమారెడ్డిని బిలిచి నూర్గురు రౌతులను, పంబంద్రము కాఁగడామనుష్యులను నిముసములోఁ దయారు చేయవలయు" నని చెప్పెను. క్షణములో భీమారెడ్డి వారిని దీసికొనివచ్చెను. రాజు వారి కందఱకును యువరాజును సేనాధిపతిఁ గావించి, భీమారెడ్డిని దోడుగా నిచ్చి పంపివేసెను. రాజపురుషుఁడు పురోగామియై వారిని దీసికొనిపోయెను.

రెండుజాముల రాత్రి యగునప్పటికి యువరాజు దురంతకులను ముట్టడించెను. తోడనే కాఁగడా లేఁగి దియు నొకమాఱు వెలిఁగింపఁబడెను. ఆ ప్రకాశమువలన వనమంతయుఁ బట్టపగలై పోయెను. వాతావరణము వైలక్షణ్యము వహించెను. తీవ్రములగు సత్తేజఃకిరణములు గాఢసుషుప్తిం దవిలియున్న దురంతకుల కన్నులు కుట్టెను. ఉలికిపడి వారందఱును లేచి కూర్చుండి

మూడుగా నీటెలు, బల్లెము లు, కత్తులు, తుపాకులు దాల్చియున్న యసంఖ్య యోధులు తమ్ము ముట్టడించి యుండుట వారికి దెలియవచ్చెను. రాజభటు లంద అను వదచాపలే ద్యమెంబడిరి. దొడస సగంత కుల గుండెలు బేజారై పోయెను; గాని యంతలో ధైర్యము తెచ్చుకొని వారి నాయకుడు "నూరాసవలాన కత్తులుతీయుడు" అని యాజ్ఞాపించెను. గాని వారాపని జేయక పూర్వమే రాజభటులు వాండ్రను బట్టుకొనిరి. రక్త పాతము లేకయే యప్పటికి దురంతకులు బద్ధులైపోయిరి.

యువరాజు వారి నందఱ నొక్క జనపనారసగ్గము నకు వరుసగా గట్టించెను. భీమారెడ్డి కొందఱుభటులను దీసికొనిపోయి దురంతకుల గుఱ్ఱములను బట్టితెచ్చెను. యుక్తసమయమున వారు పులిబూరు చేరికొనిరి. రాజు నయమున, భయమున, శిక్షణమున ననేకవిధముల పడి గించెను. గాని దురంతకులలో నొక్కడును దమ మూలబలవృత్తాంతమును చెప్పడయ్యెను. రాజు తెల్ల వాఱినపిదప దురంతకులను గొనిపోయి రాజధానిలో గైదుచేయున ట్లాజ్ఞాపించి గుఱ్ఱములను బులిబూరు రాతులకు బహుమానముచేసెను.

21

కొండకడియల ప్రొద్దెక్కెను. వదుపుబాడాయందలి కగ్గ కులలో ననేకులు నాలుగువీధులకు నడుమనున్న గచ్చు

సావడిస్తైఁ గూరుచుండి చుట్టలు గాల్చుకొనుచు నానా
శయముగ లోకాభిరామాయణము ప్రారంభించిరి. కొందరా
సమీపమున నేయరుఁగు మీఁదనో కూర్చుండి సంభా
షణము చేసికొనుచుండిరి. రచ్చసావడిలో నొకవైపు
నగ్రభాగమున నూరిపెద్దకాఁపు కూర్చుండి వారిదెసకును
వీరిదెసకును గన్నులు త్రిప్పుచుఁ దన గౌరవము నతి
జాగ్రత్తతో రక్షించుకొనుచుండెను. ఆతని పెద్దకాఁపుఁ
దనము నెత్తిమీఁదఁ బెద్దపాగావలనను ఒంటిచేతి బొడ్డుగు
ముడుగువలనను, జిల్పాల మొలత్రాడు వలనను పండిన మీస
ముల వలనను దూరమునకుఁగూడ బ్రకాశించుచుం
డెను. అందఱునుగూడఁ బొలములలో సంచరించునప్పటి
యులవాటుచొప్పునఁ గట్టుపంచెలను దొడలమీఁదికి దీసి
కొనియే కూర్చుండియుండిరి. పెద్దకాఁపు పంచె మాత్రము
మోకాళ్లు దిగియుండెను. అందలి సంపన్నుల యెల్లర
యెదుటను గాల్యములను దీర్చికొనుటకుఁ దెచ్చికొనిన
యిత్తడిచెంబు లుండెను. పెద్దకాఁపుకటాక్షము వాంఛించు
కొని యొక చాకలియు, మంగలియు, నెదుటఁ గూర్చుం
చుండి నోళ్లు తెఱచుకొని తలలూఁపుచు లోకాభిరామా
యణము వినుచుండిరి. దూరమున నొక మాదిగవాఁడు
మోఁకాటికఱ్ఱానుకొని పెద్దకాఁపుచూపులు తనదెసకుఁ
బ్రసరింపనపుడు చుట్టకాల్చుకొనుచు నిలిచియుండెను.

నడుమానడుమ వాఁడుగూడ నొకటిరెండు మాట లాడు చుండెను.

ఇట్లుండఁగా నొక భిక్షుకుఁడు వనుదెంచి పెద్దకాఁపు నకు మ్రొక్కి "నేను కొమ్మదాసరిని. సెలవీయవలయు" నని ప్రార్థించెను. అదివిని పెద్దకాఁపు నవ్వుచుండు నని గర్వపడు మంగలి మాధవుఁడు వానినిఁ జురచురఁజూచుచు "పెద్దకాఁపుగారేదియో మాట్లాడుచున్నారు ఇప్పుడు గోలచేయుటకు వీలులే" దని గద్దించి పలికెను; గాని వానిపుణ్యము బాగుగనుండుటవలనఁ బెద్దకాఁపు నోటి లోని చుట్టఁదీసి గుప్పుగుప్పునఁ బొగవిడిచి తలయూఁపుచు "వద్దనకు, వద్దనకు. కొమ్మదాసరి విచిత్రములుచూచి చాలదినములైన" దని దాసరికి సెలవిచ్చెను. అప్పుడు చాకలి యల్లాయి మంగలి మాధవునిఁ బురపురఁజూచుచు "బ్రతిదానికి నడ్డువచ్చెదవు. కాఁపుగారి సరదా నీకేమి తెలియును? కానిమ్ము కొమ్మదాసరీ కానిమ్ము; నీశక్తి యేమో బాగుగాఁ జూపు" మని తాను గూడ సెల విచ్చెను. ఆమాటలు విని యూరకుండుటకు మాధవుఁ డంత చేతఁగానివాఁడు గాఁడు. వెంటనే వాఁడు రూక్షేక్ష ణుఁడై "యెల్లపుడు వారిపాదములాశ్రయించికొనియుండు వాఁడను. కాఁపుగారి సరదా నాకెఱుకా నీకెఱుకా? ఇఁక నోరెత్తకు" మని చివాలున మొగము త్రిప్పుకొనియెను.

యల్లాయగూడ మాధవునంత పౌరుషశాలిగాఁ. వాఁడు మఱింత కోపదృష్టిఁ బఱపుచు "కాఁపుగారి సొదా నా కెఱుకరౌలా నీ కెఱుకరౌలా తెలియుచునే యున్నది చెల్లని మాటలేల చెప్పెద వూరకుండు" మని గొప్ప కార్యము చేసినవానివలె సగర్వముగఁ బెద్దకాఁపు దెసకుఁ జూచెను.

అంతవఱకును మఱల మాట్లాడుటకుఁ గాఁపున కవకాశము చిక్కలేదు. తోడనే యాతఁడు వాండ్ర కలహమును నివారించి నిచ్చెన తీసికొనివచ్చి దాసరి కిమ్మని చాకలి కాజ్ఞాపించెను. పెంకుగర్వముతోఁ జాకలి నిచ్చెన కొఱకు వెడలెను. ఈసందర్భమున నెట్లో వీలుచేసికొని పెద్దమాదిగ "పెద్దకాఁపుగారు బిచ్చగాండ్ర నెప్పుడును బొమ్మన" రని పెద్దకాఁపు గౌరవము నిలిపెను. అప్పుడు పెద్దకాపందఱు దెసకుఁ జూచి "ఔనయ్యా! బిచ్చగాండ్ర నేల పొమ్మనవలెను? తమ్ముఁ బోషింపుఁడని వాండ్రు ఒక్కనినే బాధింపరు [illegible] గింజలకుఁ గొలుగువాండ్రు వాండ్రవలన మనకేమి బాధ కలుగును?" అని తన యౌదార్యము నంతను బ్రకటపఱిచెను. "చిత్తము మహాప్రభూ! ఆశ్రితలోక దేవేంద్రా! ఏలినవారి సంస్థానము వేయేండ్లు వర్ధిల్లవలయు" నని భిక్షుకుఁ డాశీర్వదించెను.

ఇంతలోఁ జాకలి యల్లాయ నిచ్చెన తెచ్చి రాని

చెట్టునకు వేసెను. తోడనే దాసరి, మీఁదియుత్తరీయ మును చెట్టుక్రిందఁ బఱిచి యెగిరిపోకుండునట్లు నాలుగు చెఱఁగులమీఁదను చిన్నిచిన్ని రాళ్ళుంచెను. అప్పుడు పెద్దకాఁపు, ప్రక్కనున్న కర్షకునిచెంత నొక కాని బదులు తీసికొని చాకలిచేత దాసరి యుత్తరీయమున వేయిం చెను. అందుల కెంతో వినయముతో దాసరి పెద్దకాఁపు నకు మ్రొక్కి "చాకలాయన చేయి చల్లనిది. మంగ లాయన చేయి చలిమిడిముద్దగావించు"నని పలుకుచుఁ జెట్టెక్కబోయెను. అదివిని మిగుల రోషముతో మం గలి యటనుండి తొలఁగిపోయెను. "కోపమెందులకు రారా" యని కాఁపు పిలిచెను; గాని వాఁడు "మీరు దగ్గఱనుండియే పరాభవము చేయించుచున్నా"రని రుస రుసలాడుచు వెడలిపోయెను. కొమ్మదాసరి మంగలి కోప మునకు నవ్వుకొనుచుఁ జెట్టెక్కిపోయెను.

ఆ రావిచెట్టు మహోన్నతమగుటచేఁ జివరకొమ్మకుఁ బోవువారికి గ్రామమంతయుఁ జక్కఁగ గాన్పించును. అగుటచే స్త్రీలకు మానభంగము ప్రసంగ మేమైనఁ దటస్థింప వచ్చునని యెన్నో దినములకుఁ బూర్వము దానిమీఁదికి నెవరు నెక్కఁగూడదని పెద్దకాఁపు ముదల చేసెను; గాని కొమ్మదాసరులకుమాత్ర మాముదల యభ్యంతరముగ లేదు. నాఁడు స్త్రీలందఱును జాగ్రత్తగ

నుండవలసినదియే గాని పెద్దకాపు బాధ్యత యేమియు లేదు. అతని యిల్లు ఆసమీపమున లేకపోవుటచే నిట్టి తీర్మానము చేసెనని కొంద రనుకొందురు. అయిన నాతని యెదుట నెవరును మాట్లాడలేరు.

కొమ్మదాసరి చిట్టచివరకుఁ బోయి గొంకిపాలు నలుదెసలు చూచి కంఠము సవరించుకొనియెను. ఆధ్వని నవ్వడినిఁబట్టి రచ్చసావడి మీఁదివా రెల్లరును వాని వర్ణనమును వినుటకాత్రపడసాగిరి. ఈసందర్భమునఁ జాకలి యెల్లాయి పాగా క్రిందఁబడిపోకుండున ట్లొకచేతఁ బట్టుకొని కండ్లు చికిలించి "పాట బాగా పాడవలెను. కాపుగారి కానందము గలుగవలె"నని చెప్పెను. కొమ్మదాసరి యిది వినుపించుకొనకయే వర్ణనము ప్రారంభించెను.

ఒక కాఁపువనిత, క్రొత్తగాఁ గాఁపురమునకు వచ్చిన ముద్దరాలు, అత్తగారింట లేకపోవుటచే మందస్మితాంచితవదనుఁడగు భర్తకు లజ్జామిళితమగు దరహాసముతో దొడ్డి యరుఁగుమీఁద భోజనము పెట్టి కొంచెము చాటున నిలిచి ముసిముసినవ్వులు నవ్వుకొనుచుండెను. కొమ్మదాసరి యామెస్థితి యంతయు వర్ణించి "అక్కా! బిచ్చము వేయు"మని యడిగెను. మఱియొక యింట నొకపడుచు, భర్తకు మంగలి తలయంటుచుండఁగా వేఁడినీళ్లు బిందెలోనికిఁ దోడుచుండెను. దాసరి

మూఁపెనుగూడ వర్ణించెను. మఱియొక యింట నిరువురు తరుణు లొకరిదెస నొకరు కూరుచుండి వింతపడుచు ముచ్చటలాడుకొనుచుండిరి. ఇంక నొకచో నొకస్త్రీ తాను క్రొత్తగఁ జేయించుకొనిన కడియముల నింకొక తెకుఁ జూపుచుండెను. మఱియొక రమణి బిడ్డనికి పాలిచ్చుచు భర్తతో సల్లాపము లాడుచుండెను. ఒకవారకాంత వెడలి పోవుచున్న విటునిఁ జాల మర్యాదచేసి సాగనంపుచుండెను. ఒక జవరాలు భర్తపై రుసరుసలాడుచుండెను. ఇంకొక మదవతి ముసలిమగని జూచి మెటికలు విఱుచుచుండెను. ఒకయంగన మగని తొడపైఁ గూరుచుండి యాతని ముంగురులు సవరించుచుండెను. ఒకశూద్రస్త్రీ చేటలో నెగిరిపడుచున్న చేపలు తరుగుచుండెను. ఒక బ్రాహ్మణస్త్రీ రాయి పగిలిపోవునట్లు బట్ట లుతుకుచుండెను. ఒక కుసుమకోమలి భర్తయొడిలోఁ గూరుచుండి కిసకిస నవ్వుచుండెను. ఒక వృద్ధస్త్రీ కొడుకునకుఁ జెప్పి కోడలినిఁ గొట్టించుచుండెను. ఒక కోడ లత్తగారినిఁ గసరికొట్టుచుండెను. కొమ్మదాసరి వారి నందఱను సంబోధించి బిచ్చము పెట్టుఁడని కేకలువేసెను.

నకుము వాఁడు నలుగెలఁకులఁ జూచి "కడియాల కామమ్మా, పడిపోవుచున్నాను. మురుగుల ముత్తెమ్మా, జారిపోవుచున్నాను. బాజిబందుల పార్వతమ్మా, దొర్లి

పోవుచున్నాను. జంటరవికల సావిత్రమ్మా, ఊఱుకొ
చున్నాను. మేలిముసుఁగుల సీలమ్మా, దుముకు
చున్నాను. చంద్రకంకల నరసమ్మా, యెగురుచున్నాను.
అద్దబాసల దొడ్డమ్మా, ముక్కు చితికినది. చిలుకగజ్జెల
చంద్రమ్మా, కాలువిఱిగినది. ఉంగరాల బంగారమ్మా,
చేతులువిరిగినవి. కొప్పుగొలుసుల అప్పలమ్మా, తల చితి
కినది" యని యీ తీఱునఁ బెద్దదండకము జదివెను.

కొమ్ముదాసరి తొలుత స్త్రీలనువర్ణింపఁదొడఁగినపుడు
రచ్చపావడిమీఁదివారు "వీడందఱి గుట్టును బైటఁబెట్టు
చున్నాఁడు. ఎంత వింత" యని యబ్బురపడి దండకము
ప్రారంభించిన వెంటనే కడుపులుబ్బ నవ్వలేకపోయిరి.
వాని కండ్లఁబడినయిల్లాండ్రలో ననేకలును, వాని గొడవ
వినినవారును, చేటలలో యథాశక్తిగ బియ్యము పోసి
కొని బయలుదేఱి రాఁదొడఁగిరి; గాని పావడిమీఁదఁ
బెద్దలందఱు నుండుటచే సిగ్గుపడి పిల్లవాండ్రచేఁ
బంపఁజొచ్చిరి. కొందఱింటికిఁబోయి తెచ్చియు, దగ్గఱ
వారివద్ద బదులుపుచ్చుకొనియు పావడిమీఁదివా రందఱు
గూడ నొక్కొక్క కానిచొప్పున యెల్లాయచే దాసరి
కండువాలో వేయించిరి. నడుమనడుమ వారు "దాసరి
పుణ్యము వచ్చినది. పదిదినములవఱకును వాఁడీకఁ
గష్టపడ నక్కఱలేదు" అని యనుకొనిరి.

కొమ్మదాసరి వర్ణన మఱలఁ బ్రారంభించెను. ఒక కాంత మగని నడుముచేతఁ గౌఁగిలించుకొని కుడిచేత నాతని మీసాలు దువ్విదువ్వి తటాలున నొక చెంప కాయ యిచ్చి దూరముగఁ దొలఁగిపోయెను. ఒక యువకుఁడు వింతచేయుదము రమ్మని ముగ్ధరాలగు తన భార్యను గౌఁగిటఁ జిక్కఁబట్టి దాసరినిఁ జూడు మని నిర్బంధింపసాగెను; దాసరిసంగతి యంతయుఁ గనిపెట్టుచున్న యామోహనాంగి వాఁడు తన స్థితిని వర్ణించునని సిగ్గుచేఁ బతి యాలింగనమునుండి తప్పించు కొనఁ బ్రయత్నించుచుండెను. ఇది చూచి దాసరి తటాలున నామెను వర్ణించివేసెను. తోడనే భర్త కిలకిల నవ్వసాగెను. ఈకొంటెతనమునకు భర్త కొక లఘుచపేటిక బహుమతిచేసి యామె తొలఁగిపోయెను. రెండుమూఁడు గడియలనుండి యొక్కతీరున నూరివారి నందఱను వర్ణించుచుండుటచే రాధ ముచ్చటపడి కిటికీ లోనుండి దాసరినిఁ జూచెను. దాసరి యామెను గూడ బిచ్చము పెట్టుమనియెను. నూతనముగా ముండితశీర్ష యైన యొక వితంతువు నెత్తిమీఁదిముసుఁగు సవరించు కొని నవరించుకొని దొడ్డితలుపుచాటున నిలిచి తొంగి చూచెను. దాసరి యామెనుగూడ విడిచి పెట్టఁడయ్యెను. ఇరువురు తోడికోడండ్రు రుసరుసలాడుకొనుచు ధాన్యము

దంపుకొనుచుండిరి. "తొలుత నాకు విఘ్నేశ్వరపూజ చేయనిచో మీకలహము పెరిగిపోవు" నని దాసరి యూపుస్తెగున్నవాళ్ళకుఁ బ్రశ్న చెప్పెను. ఇంకను గొంతతడ విన్ని పాటలు పాడిపాడి దాసరి చెట్టుదిగివచ్చి, బియ్యమును డబ్బులు మూటగట్టుకొని, పెద్దనాఁపుచెంత సెలవు పుచ్చుకొని వెడలిపోయెను. సావడిమీఁదివారు "నేఁడు నుంచి వినోదము జరిగిన" దని యూనందించుచు నిండ్లకు నడచి పోయిరి.

22

జాము ప్రొద్దెక్కెను. బ్రాహ్మణుల యిండ్లయందు వంటలు ప్రారంభమయ్యెను. శూద్రులయిండ్ల భోజనములకుఁ బ్రారంభమయ్యెను. వైశ్యస్త్రీ లింకను వంటలమీఁదికి మనస్సును ద్రిప్పనేలేదు. ఊరిలోని పశువు లన్నియు మందలు మందలుగా మేఁతకొఱకుఁ బొలములకుఁ బోవ సాగెను. ఒకటిరెం డిండ్లయం దింకను పాలు పితుకు టయే గాలేదు. ఈసమయమున నదురుబోదాగ్రామమున నొకభిక్షుకుఁడు తన పాటకు శ్రుతిగాఁ దంబుర మీటుకొనుచు నింటింటికిఁ దిరుగుచుండెను.

కొంద ఱిది వేళగాదు పొమ్మనిరి. కొందఱు కసరుకొనిరి. కొందఱు విసుగుకొనిరి. కొందఱు జవాబు చెప్ప

చైరి. కొందఱు ధాన్యమైపోయినవనిరి. బియ్యమువేయుఁ డసిన దండింపవలయుననిరి. కొందఱు "మేము గుట్టుగాఁ బడియున్నాము, బిచ్చమువేయుటకు శక్తియున్న వారము కాము నాయనా" యనిరి. గడుసుఁదనముగల యమ్మలక్కలు కొందఱు చేతితో లేదనిరి. కొందఱు సోమరులు "కష్టపడి కూలిచేసికో రాదా" యని కసరుకొనిరి. కొందఱు వీధితలుపులు బిగించుకొనిరి. "ఈబిచ్చగాండ్రతో వేఁగిపోవుచున్నాముసుమ్మా" యని కొందఱు సణుగుకొనిరి. కొందఱు "తెల్లవారినతరువాతఁ గుంచెడు ధాన్యమైపోయినవి. మాయింటి యజమానుని పాటు కుంచెఁడులో సగమే" యనిగొణుగుకొనిరి. దిక్కులేని యొకముసలమ్మ "నాయనా! నాలుగిండ్లకును బోయి రా. నేను వండి నీకింత పెట్టి నేనింత తినెద" ననియెను. అత్యవసరముగాఁ బొరుగూరు పోవఁదలఁచి కావడిమోయుటకుఁ గూలివాఁడు దొరకక చిక్కుపడుచున్న యొక బాటసారి "కావడి మోసెదవేని మామూలుకంటె రెట్టింపుకూలి యిచ్చెద" ననియెను. దుకాణముమీఁదఁ గూర్చున్న కోమటి నాలుగు సెనఁగ బద్దలిచ్చి పొమ్మనియెను. ఒకబ్రాహ్మణి "నేను మడిగట్టుకొన్నాను. నీకు ముష్టివేయుట కెవరును లే" రనియెను. మఱియొక బ్రాహ్మణి భోజనాలైపోయినవి, పొమ్మనియెను. వేఱొక

బ్రాహ్మణి తన రెండేండ్ల గారాబుకొమార్త చిన్నదోసి టితో బిచ్చమువేయించి "నాతల్లి, నాకూనా, నేఁడెంత పనిచేసితివమ్మా" యని యు దేవనిగ బిడ్డను ముద్దుపెట్టుకొనసాగెను. బిచ్చగాఁడు తుదకు పాటపాడుకొనుచు రాధనిర్బంధింపబడియున్న పెద్దయింటికి వచ్చెను.

ఆయింట నిప్పుడు సోమమ్మయను వితంతు స్త్రీ యొక్కతె మాత్రమే యుండెను. ఆమెబంధువు లంద ఱునుగతించిరి. ఆమె యేకపుత్రుఁడు భట్టాచార్యునంతటి వాఁడుకావలెనని యెవరికిఁ జెప్పకుండఁ గాశీనగరమునకుఁ బాఱిపోయెను. ఈయేకాంతవాసమునకుఁ దోడుగ నామె దరిద్రురాలు. భర్త జూదగాఁడై భూవసతి యంతయు నమ్మివేసెను. మిగిలినది యొక్క దిక్కులేని దివాణమువంటి యిల్లుమాత్రమే. భుజంగరాయని కామె కొంచెము బంధుగురాలు అగుటవలనను; విశేషించి యెట్లయిన భుజంగరాయని నొకయింటివానిఁ జేయవలయునని విశ్వప్రయత్నములు చేయుచున్నదగుటను; ఆతఁడే యామె కన్నము పెట్టుచుండెను. అగుటవలననే యామె భుజంగరాయని యాజ్ఞ చొప్పున రవంతయైన భీతిలేకుండ రాధాదేవినిఁ దనయింట దాఁచెను.

బిచ్చగాఁ డక్కడకువచ్చి యథాప్రకారముగఁ బాటలు పాడసాగెను; గాని సోమమ్మ చాలదూరమున నున్న

వంటయింట, వంట తొందరలో నుండుటవలన బిచ్చగాని పాట లామెకు వినఁబడుటకును, బిచ్చముపెట్టిరో, పెట్టకరో వానిని బొమ్మనుటకును, ఆమె కవకాశము చిక్కదయ్యెను. లోకములో బిచ్చగాండ్రవస్థ నొక గుణము కాన్పించుచున్నది: ఏయింటివారు జవాబు చెప్పకుండుటతో వారికి విసుగుపుట్టించి, ఉన్నదనియో లేదనియో యనిపించుకొనకుండ వాండ్రు కదలిపోరు. ఈ బిచ్చగాఁడుగూడ నట్లే చేయ నిశ్చయించుకొనియె. వానిపాట యీతీరున నుండెను.

గీ త ము

ఒక్కడూఁకున నీ శతయోజనాబ్ధి
దాఁటివచ్చి నిన్నుఁగంటిఁ దల్లి నేను;
వనధి నసురుల తలపూవు బంతులెల్ల
మీఁటి నిన్నేలు రామభూమీవిభుండు. ర

అరసితి వియోగఖేదోపహతిఁ గమలియు
మెఱయు నీమోము నీచెట్టుమీఁద నుండి;
కాంతు వీఁక తెపి భర్తృరక్తప్రవాహ
మగ్నరిపుకామినీముఖమండలములు. ర

ధ్యానగమ్యుని మదినిఁ గ్రోధాగ్ని గాఁగఁ
బ్రజ్వలింపుము సంతాపవహ్ని నీవు;

అమలకీలోచ్చలత్ప్రళయాగ్నిఁ జేసి
తల్లి ! ముట్టింతు వైరికాంతారసీమ. ౧౭

అనుజమాత్రసహాయుఁడై యడవులందుఁ
గ్రుమ్మరఁగ భిక్షుఁ డగుఁ జనుకొనకుమన్న ;
చేరి మాఱాజు సకుటుంబసేవఁ జేయ
వెనకఁ జుచున్నాఁడు నిన్ను దిగ్విజయము తల్లి. ౧౮

ఎఱుఁగఁ జెప్పితి వేదాంతవృత్త మెల్ల
ఆనవా లిచ్చితివి తాళమానికంబు
దీవనలు చేసినావు వర్ధిల్లు మనుచు
నింక సెలవిమ్ము రామభూమిపుఁ జేర ౨౦

అప్పటికి నొకమ్మ రుసరుసలాడుకొనుచువచ్చి తలుపు తెఱచి రూక్షేక్షణయై "నీకింత పొగరా? ఎంతసేపటికిని బలుకకుండుటఁ జూచియైన లోపల నేమిపనిలో నున్నారో యనుకొనవలదా? పో. ఈసమయమున నీకే బ్రాహ్మణుల-—యింట బిచ్చము దొరకు" నని కసనసుకొని తటాలునఁ దలుపుమూసికొని పోయెను. "మంచితల్లివి. ప్రొద్దున లేచి నీ మొగముచూచిన రాఁదలఁచినదికూడ వెనుదిరిగి పోవును" అని పలుకుచుఁ బిచ్చగాఁడు గుమ్మముదిగెను.

బిచ్చగాఁ డీయింటికి వచ్చునప్పటి కొక కర్షకుఁడు భోజనముచేసివచ్చి యెదుటి యింటియరుఁగు మీఁదఁ

గూఁప్పండి, పాట పూర్తిగా వినఁదలఁచి "రాత్రివచ్చి పాడెదవేని ఒక రూపాయి యిచ్చెద" ననియెను. బిచ్చగాఁ డానందముతో నంగీకరించెను. తోడనే కృష్ణుఁడు వానికొక బేడడబ్బులు బహుమానాగా నిచ్చి నీపేరే మడిగెను. తన పేరు స్వామిగాఁడని చెప్పి బిచ్చగాఁడు వెడలిపోయెను.

23

నాఁడు జామున్నర ప్రొద్దెక్కినతరువాతఁ బ్రసాద రాయఁడు ఠాణాకచ్చేరీనుండి భోజనమునకై యింటికిఁ బోయెను. రాజపురుషునకు భోజనమైన పిమ్మట మఱల రాధాన్వేషణమున కరుగుటకై రాజాజ్ఞ యయ్యెను; గాని యతని వలనఁ బ్రయోజనము గలుగునని రాజున కింత మాత్రమును నమ్మకము లేదు.

పిదపఁ గొంతసేపటికి నడురుబాదాలో బిచ్చమెత్తు కొను భిక్షుకుఁడు యథాపూర్వముగఁ బాటలుబాడు కొనుచుఁ గుళ్ళిబూటిఠాణాకచేరిని సమీపించెను. రాజ పురుషులు వానిని వారించిరి; గాని వాండ్రను లెక్క సేయక బిచ్చగాఁడు అరుగెక్కెను. వాని మోటుతనము నకు మిగులఁ గోపించి భీమారెడ్డి క్రిందికి గెంటివేయఁ జూచెను; గాని వానిరోషమునకుఁ దానే వెనుకకుఁ దూలి

పోయెను. తోడనే బిచ్చగాఁడు లోనికిఁ బోయి రాజు యెదుట నిలువఁబడి పాట మొదలుపెట్టెను.

గీ తి కు

అరసివచ్చితి నైదేహి నచ్చిదాఁటి
లంక సల్వంకలందు నిశ్శంకఁ జొచ్చి;
బ్రతుకు ఘటియింతుననుచు నో రామ, నిన్ను
సమ్మనోనియున్న పగ్గిగుండమ్ము నడుమ. ౪

ఘనసతీత్వాంగ స్త్రాంగములవలన
సీత సడయాడుఁ ద్వాగ్గతీజీవయయ్యె;
తీసికొనిరమ్ము ప్రాణప్రతిష్ఠ నేసి
యమునిలెక్కకు రిపువీరు నప్పగించి. ౫

అహితరక్తార్ద్రి నిజచరణాంకణముల
లీలబథమెల్ల రంగవల్లికలు దీర;
నరిగి, రాజర్షి బిడ్డ మాయనుఁగుఁదల్లి.
నైరియిల్లాలి నోదార్ప వాంఛ సేయు. ౧౭

తొలుత రాజు బిచ్చగాని సాహసమునకుఁ గోప పడియెను. పిదప నాశ్చర్యపడెను. పాటవిని సంశయ ముతో లేచినిలచి "కుమారస్వామీ" యనియెను. తోడనే బిచ్చగాఁడు చేతులుజోడించుకొని "చిత్తము మహా

ప్రభూ" యని పలికి మరలఁ బాడఁదొడఁగెను. ఇంతలో యువరాజు వచ్చెను. బిచ్చగాఁడు కుమారసింహపతి దెసఁ జూచుచుఁ బాడసాగెను. యువరాజుగూడ నన్ని భావములకు లోనై తుదకు "కుమారస్వామీ" యని పిలిచెను. బిచ్చగాఁడు మరల "చిత్తము మహాప్రభూ" యని పలికి పాట సాగింపఁజొచ్చెను. ఇదియంతయు విని యంతలో వచ్చుటకు రాణి వచ్చెను. వెంటనే భిక్షుకుఁడు పాటముగించి "తల్లీ! బిచ్చము వేయు" మని జోలి సాచెను. ఇదిచూచి రాణి తెల్లబోయెను. అదిగ్రహించి రాజు రాణి నారసి "దేవీ! గుర్తు తెలియలేదా? మన కుమారస్వామి" యనియెను. రాణి పరమాశ్చర్యచకితయై "కుమారస్వామీ! ఈవేష మేల?" యని ముక్కుమీఁద వ్రేలిడుకొనియెను. అప్పుడు రాజు తడయఁ జాలక కుమారస్వామినిఁ గౌఁగిలించుకొని సంగతి యంతయుఁ జెప్పుమని యడిగెను. ఇదంతయుఁ జూచుచున్న భీమారెడ్డి తటాలున వచ్చి భిక్షుకుని—కుమారస్వామి చేతులు పట్టుకొని "నాసాహసము మన్నింపవలయు" నని వేడుకొనియెను. ఇట్లుపచారములన్నియు ముగిసినపిదపఁ గుమారస్వామి తాను బయలుదేఱినది మొదలుకొని యాక్షణము వఱకును జరిగిన సమస్తవిషయములును—అనఁగా వేదాంతివేషము, వాహకుని

వంచించుట, కొన్నాళ్ళు గోసాయి వేషము, రాధా దేవినిఁ జూచుట, బిచ్చగాని వేషము, రాధకు సంకేతము చేయుచుండుట మున్నగునవి అన్నియుఁ జెప్పెను. అంతట రాజు, ఇంత మాయ యున్నందులకును, ముఖ్యముగా రాధాదేవినిఁ జూచివచ్చినందులకును మానసానందమును గలవాఁడై కుమారస్వామినిఁ గౌఁగిలించుకొని "బాబూ! మా ప్రాణములు నిల్పితి" వని యభినందించెను. యువరాజుగూడ నట్లే చేసెను. రాణి మిగుల నానందించెను. అప్పుడు రాజు కుమారస్వామినిఁ జూచి "యింక నీ వేషమేల? మంగళవేషము ధరింపరాదా?" యనియెను. యువరాజుగూడ నట్లే చెప్పెను; గాని కుమారస్వామి యంజలిబద్ధుఁడై "ప్రభువులు చిత్తగింపవలెను. తానేదారుగారి యింటఁ గొంతము వినోదము చేయుటకు సెలవీయవలెను" అని ప్రార్థించెను. తోడనే రాణి "ఔను కుమారస్వామి కభ్యంతరము చెప్పవలదు. అతఁడు సీతను జూచివచ్చిన మారుతి. మధువనమున వానరులు విచ్చవచ్చినట్లు సంచరింపనిండు" అని చెప్పెను. అందులకుఁ గుమారస్వామి నవ్వుకొనియెను. రాజు బాగుగనున్నదనియెను. యువరాజు "ఈవార్త మనవారికిఁ జెప్పివచ్చెద" నని బయలుదేఱెను. నేనువచ్చెదనని రాజు బయలుదేఱెను. "ఇఁక నేనేనా యీయానంద మనుభవింపనిదాన" నని రాణి

హాడ బయలుదేఱెను. అందఱును జూచి కుమారస్వామి నయముతో "నాప్రార్థనముఁ బాలింపవలెను. నన్ను ఒందుగఁ బోనిండు. తరువాతనైన మీరువచ్చి నారవా ర్యమును బట్టబయలు సేయవల" గని బతిమాలు కొని నెను. అందఱును వల్లెయనిరి. చూచుచుండఁగనే ుమారస్వామి గుమ్మముదిగి మాయమయ్యెను. పిదపఁ ాందఱు పరిచారికలును, భీమారెడ్డియు ముందు నడువ రాజకుటుంబము బయలుదేఱెను.

కుమారస్వామి మాధవశర్మయింటికిఁ బోవునప్పటికి ీధిలో నెవరును లేరు; గాని వీధితలుపులు మాత్రము తెఱువఁబడియుండెను. అప్పుడేదో పనిమీఁద రుక్మిణి ంగణమునకు వచ్చెను. తోడనే కుమారస్వామి తటా ున నంగణము ప్రవేశించి పాటఁ బ్రారంభించెను. వాని ాహసము జూచి రుక్మిణి తొలుత భీతయై, వివర్ణయై, ిదకు ధైర్యము తెచ్చుకొని లోపలకు వచ్చెదవా యుని దుమసాగెను. రుక్మిణి గదిమినకొలఁదిని కుమారస్వామి ాట మఱింత బిగ్గరగా బాడఁదొడఁగెను. రుక్మిణి యద ంపులు విని జానకివచ్చెను. ఆమె యదలింపులుగూడ ని మాధవశర్మ గృహిణి వచ్చెను. ఆముగ్గుర యదలింపు ును విని యప్పుడే భుజించిన ప్రసాదరాయఁడు వచ్చెను. తఁ డంగణమునఁ గాలుపెట్టు నప్పటికి రాజకుటుంబము

వచ్చెను. అంగణమున వీధిలోనుండి రాజకుటుంబము ప్రవే
శించుచుండఁగా లోపలనుండి మహేంద్రాదులు ప్రవే
శించిరి. అందఱును రాజకుటుంబము రాకఁజూచి యాశ్చ
ర్యచకితులైరి. ఇదంతయునిట్లు జరుగుచుండఁగాఁ గుమా
రస్వామి తనపాటను సాగించుచునే యుండెను. అందులకుఁ
గోపపడి ప్రసాదరాయఁడు బిచ్చగాని సవ్వలకు గెంటి
వేయఁ బ్రయత్నించెను; గాని రాజు చేయిపట్టుకొని
యాపి "యింకను గుర్తు తెలియలేదా?" యనియెను.
అందఱు నాశ్చర్యపడిరి. "ఆహా కుమారస్వామి" యని
వెంటనే ప్రసాదరాయఁడు ఆతనినిఁ గౌఁగిలించుకొనియెను.
అంతలో రాణి "కుమారస్వామి రాధాదేవినిఁ జూచి
వచ్చినాఁ" డని పలికెను. అందఱకు నిది యశరీరవాణి
పలుకుగాఁ దోఁచెను. అందఱ భావగతియు క్షణకాలము
రుద్ధంబై పోయెను. ~~అందఱు నేడ్వసాగిరి. ప్రసాదరాయఁ~~
డును, కుమారస్వామియు నంతకుముందే యేడువసాగిరి.
వారికనులనుండి యశ్రులవారి జలజల ప్రవహించుచుండెను.

రాధాదేవి కాన్పించెనను సంతోషవార్త వినవచ్చి
నప్పుడీవిచారమేల? ఇందేమియు నాశ్చర్యము లేదు.
కాన్పించెనను మాట చెప్పఁబడిన వెంటనే రాధ అయిపు
లేకుండఁ బోయెనను మాట హృదయమున మఱల
నాటెను. ఇఁక విచారమున కేమికొదవ? సముద్ర

మంతయు నీదికొనివచ్చి తీరముచేరి కెఱటల సముద్రము
జూచునపుడు విపన్నుని హృదయమున నుప్పొంగువిచార
సాగరమునెదుట నెదుటఁగాన్పించుసాగర మెంతటిది!

అందఱును గొంతతడ వీట్లు వగచిరి. తుదకు రాజు
"ఇట్లు విచారించుచుండుటవలనఁ బ్రయోజనమేమి? ఉన్న
పని యంతయు ముందేయున్నది. జాలము చేసిన సహా
యము రావచ్చును. కుమారస్వామికి ముందు భోజనము
పెట్టుఁ" డని చెప్పెను? గాని "భుజించునంతదనుక నుండు
టకు వీలులేదు. సిలిచియుండఁగా నదురుబాదా వెళ్లి
రాధాదేవి నుద్ధరింపవలె" నని కుమారస్వామి చెప్పెను.
"ఇంకను భటులను సిద్ధము చేయవలసియున్నది. నీభోజన
మగునప్పటి కంతయు సిద్ధమగు" నని రాజిందులకుఁ
బ్రతిషేధము చెప్పెను. ఈసంవత్సరమున సం॥ ఉను
ముచ్చటపడుటచేఁ గుమారస్వామికిఁ దన ప్రయాణ
వృత్తాంతమంతయు సూక్ష్మముగఁ జెప్పక తప్పినదిగాదు.

ఇదియైపోయినతరువాతఁ గుమారస్వామి లోనికి
బయలుదేరెను. ఆతనిని స్నానముచేయించి భుజింపఁ
జేయుటకు జానకీరుక్మిణులు ముందునడచుచు "ఇదేమి
వింతమ్మా? బిచ్చగాఁడు లోనికి వచ్చుచున్నాఁడు" అని
వింత సభినయించిరి. "నూదిదైవచ్చి దబ్బనమై తేలుట
యెఱుఁగరా" యని కుమారస్వామి ప్రత్యుత్తరమిచ్చెను.

రాజాజ్ఞవలన భీమారెడ్డి మార్గము రాతులను, బహుశా బోయీల పల్లెని సిద్ధముచేయించుటకుఁ బోయెను. మాధవశర్మ గృహిణి రాణిని లోపలికిఁ గొనిపోయెను.

వెంకమ్మ వడ్డించుచుండఁగాఁ గుమారస్వామియు జానకీరుక్మిణులు నొకచో మాటుగ భోజనము ప్రారంభించిరి. ఇట్లుండఁగా శచీదేవి వచ్చి "అన్నయ్యా! అక్క కాన్పించెనా" యని యడిగి యావురుమని యేడువసాగెను. జానకీ రుక్మిణులకుఁగూడ మఱలఁ గన్నులనీరు తిరిగెను. "తల్లీ, చూచివచ్చితి"నని చెప్పి కుమారస్వామి గూడ మాటలాడఁజాలక పోయెను.

24

క్షణములో భోజనముచేసి కుమారస్వామి యివ్వలకు వచ్చెను. అంతవేగముగ నాతఁ డెప్పుడును భుజించి యెఱుఁగఁడు. జానకీరుక్మిణులుగూడ సరిగ భోజనము రుచింపలేదు. యోధవేష ముంవహించికొని తాంబూలసేవఁ జేయుచువచ్చిన కుమారస్వామినిజూచి వింతపడి రాజు "కడుపార భోజనమైనదా?" యని యడిగెను. "ఏక్షణమున రాధా దేవి యపహృతయైనదని తెలిసినదో యాక్షణము మొదలు మాకెవ్వరికిని భోజనము రుచింపలేదు. కంటికినిద్ర రాలేదు. అట్టిస్థితిలోనున్న నాకు

కిటికీయూచల వెనుకనున్న రాధ మొగము రావి చెట్టు మీఁదనుండి చూచి నవ్వుడే కడుపునిండిపోయినది. ఇఁక నీపదార్థములు భుజించుట కవకాశమేది" యని కుమార స్వామి ప్రత్యుత్తరము చెప్పెను.

ఇంతలో భీమారెడ్డి సూర్యుడు రాతులను, ఆచార్యుల బోయీలతోడిపల్లకిని గొనివచ్చెను. తోడనే రాజు బోయీలను జూచి "మీకును, రాతులకును సాహా చర్యము తటస్థింపదు. మీరు చేతనైనంత వేగిరముగఁ బోయి నదురుబాడా చెఱువుగట్టుమీఁద నిలు వుఁడు" అని యాజ్ఞాపించిచెప్పెను. రాజట్లు చెప్పఁగను డఁగా రుక్మిణి రాణితో నేమో మాట్లాడెను. తోడనే రాణి "వట్టిపల్లకీ పంపుటగాదు. రాధాదేవినిఁ దీసికొని వచ్చుటకు రుక్మిణి వెళ్ళెదననుచున్నది." యని చెప్పెను. అందుల కెల్లరు నామోదించి బాగుగనున్నదనిరి. రాజు "భర్త కనిపెట్టివచ్చెను భార్య తీసికొనివచ్చును. ఇందు వింతయేమున్న" దని నవ్వుచుఁ బలికెను. రుక్మిణి రాణి భుజముపైఁ దన శిరము వానుకొని "అక్కా! నే నెట్టి వేషమును వేయకయే మావదినెను దీసికొనిరాఁగల" నని చెప్పి యూరకుండెను. అందుల కందఱును "మంచి గడుసుదనమే" యని నవ్విరి. భట్టాచార్యుఁడు స్వర్గా రోహణము గావించినది మొదలుకొని—విశేషించి

రాధాపహరణమైనది మొదలు నవ్వన నెట్టిదో యెఱుఁగని ప్రసాదరాయని ముఖముకూడ నీషత్ప్రసన్నమయ్యెను. అప్పుడు కుమారస్వామి రాణినిఁ జూచి "అమ్మా! విధాత తాను పురుషుఁడయ్యు స్త్రీలకంత చాతుర్యము నేల ఘటించెనో తెలియదు. కార్యసాధనమునఁ బురుషు లనుభవించు శ్రమ యంతయు స్త్రీలనోట వెడలు నొక్క చిన్ని మాటవలన నైపులేకుండఁబోవు" ననియెను. "ఔను బాబూ నీవు నిజమే చెప్పితివోయి" యని రాణి పలుక మఱల నందఱును నవ్విరి. అప్పుడు జానకి కన్నులు త్రిప్పుకొనుచు రాణిఁజూచి "అక్కా! బిచ్చగానికికూడఁ జాతుర్యమును కూర్చినచో విధాత నాఁడే సేవులేకుండఁ బోయియుండు" నని కుమారస్వామి దెసఁజూచి మందహాసము గావించెను. మఱల నందఱును నవ్విరి. కుమారస్వామి పూర్తిగఁ బరాజితుఁడై యేమియు మాటాడఁజాలక పోయెను.

అది గ్రహించి రాణి తటాలున "అవును. ఈప్రస్తావనతోఁ గూర్చుండిన నెట్లు? తల్లీ! నీవుపోయి పల్లకిలోఁ గూరుచుండు" మని వెనుకనున్న రుక్మిణిని ముందునకుఁ దీసెను. తోడనే రుక్మిణి పైటసవరించుకొని గజగమనయై బయలుదేఱెను. కుమారస్వామి ముందుగ వీధిలోనికిఁబోయి రుక్మిణి పల్లకిలోఁగూర్చుండుటకుఁ దగిన

యేర్పాట్లు గావించెను. భీమారెడ్డి పల్లకీలకు వచ్చిన స్త్రీబంద్రాశ్వికులను నియమించెను. రాజాజ్ఞవలన యువరాజును, మహేంద్రుఁడును కోణములోఁ బ్రయాణమై నచ్చిరి. ప్రసాదరాయఁడు కోరకపూర్వమే రాజాతనిం జూచి "బాబూ! నీవు పోవలసిన పనిలేదు. మన మిక్కడనే యుందము. రాధాదేవిని నీవచ్చటజూచుట మంచిదిగా" దని వారించెను. తోడనే పల్లకీ బయలుదేఱెను. వెంటబయలుదేఱిన యాశ్వికులకు మహేంద్రుఁడును, భీమారెడ్డియు నాయకులై ముందు వెనుకల నడువసాగిరి. కుమారస్వామియుఁ గుమార మహీపతియుఁ దక్కిన యాశ్వికులనుగొని ముందుపోయిరి. జానకి, రాణి, శచి మున్నగు స్త్రీలు లోనికిఁబోయిరి. ప్రసాదరాయఁడు సంక్షుభితహృదయుఁడై రాజాజ్ఞనుబడసి శయ్యా నాశ్రయించెను. రాజు మాధవశర్మ వెంటరా, నాణాకుఁ బోయెను. రాధతండ్రి కుమారస్వామి వెంట నశ్వారూఢుఁడై వెడలెను.

ధావనవేగమునఁ గుమారస్వామి యాధిపత్యముక్రింద నడచిన రౌతులు ముందు సముపబౌడా చేరుకొనిరి. ఉన్నట్లుండఁ: మిట్టమధ్యాహ్నము కుమారస్వామియు, యువరాజును గుఱ్ఱపురౌతులను వెంటఁబెట్టుకొనివచ్చుటఁ జూచి రచ్చనావిడిమీఁది కర్షకు లందఱును మిగులవింత

పడిరి. ఆశ్వికులు తమ కెదుటనున్న పెద్దయింటిని ముట్ట
డించుట చూచి వారు తెల్లపోయిరి. వారిలోనొకడు
పోయి గుఱ్ఱుపెట్టి నిద్రించుచున్న పెద్దకాఁపును లేపి యీ
సంగతి యంతయుఁ జెప్పెను. వాఁడు లేచి చూచి
“నేమి కొంప మునిగెనో” యని భయపడుచు నొక
చేతి [illegible] తగిలించుకొని, శిరమునకుఁ బెద్ద
పాగా యలంకరించుకొని. అంగరఖా గొత్తాములు తగి
లించుకొనుచు గుండెలదర, బరుగు పరుగున వచ్చి
వీధిలో నిలిచియున్న యువరాజునకును, కుమారస్వామి
కిని మ్రొక్కెను. అప్పుడు కుమారస్వామి రూక్షేక్షణుఁడై
“నీవు దురంతకుల కాశ్రయమిచ్చి రాజద్రోహము చేయు
చున్నావు. కొలఁదిదినములలో నీవు రాజసభలో విచా
రింపఁబడెద”వని పలికెను. అదివిని గజగజ వణఁకుచుఁ బెద్ద
కాఁపు “నాతలకాయ తీసివేయుఁడు మహాప్రభూ నా తాత
తండ్రులనాటినుండియు భయభక్తులతో నేను దివాణమును
గొలుచుచున్నాను. ఎప్పుడును రాజతిరస్కారముగాని, రాజ
ద్రోహముఁగాని చేసియెఱుఁగను. దురంతకులను బట్టు
కొని యప్పగించి దివాణము వలన మర్యాద పడయ
వలయునని విశ్వప్రయత్నములు చేయుచున్నాను ప్రభూ,
ఈయంటునిందయనుచో మీరన్యథా తలంపవలదు” అని
మనవి చేసికొని కుమారస్వామియొక్కయు, యువరాజు

మొక్కుచుండ బదములు సంటెను. కుమారస్వామి తల యూంచి యూరకుండెను.

అంతకుముందే రాతులు కొందఱు గుఱ్ఱములుదిగి కుమారస్వామి యాజ్ఞచొప్పున నాదివాణపుఁదలుపులు నెన్ని బ్రద్దలుకొట్టసాగిరి. అది చూచి పెద్దకాపు "ఇదం తాయు నేమిప్రభూ, తనవాకరుస కాజ్ఞయిప్పుడు ఏమి చేయుమనెను మనములో బాధ చెంద సాగెను. అందులకు కుమారస్వామి మాటలందలయూచి "మీ సమరుబాదావారియొక్కయు, నీయొక్కయు రాజభక్తిని గన్నులారఁ జూచెద వుండు" మని చెప్పి "తన్నుఁడు. ఇంక నెంతసే" పని రాతులకు మాటల నాజ్ఞాపించెను. పెద్దకాపుగారు చెలు తటతటఁ గొట్టుకొనసాగెను. అతఁడు నేఁటితోఁ దనమ న్యాయ నాశనమైపోయెననియు, నెవరో యేదో ద్రోహముచేసి తనమీదఁ దోర్లించి రనియు నింక దన తల యెగిరిపోవు ననియుఁ దలంచి గడగడ వడఁకసాగెను.

నాలుగైదుసారులు తలుపులు తట్టునప్పటికి లోపల నుండి "ఎవరా కూటపశువులు? వచ్చుచుండఁగనే తలుపులట్లు బ్రద్దలుకొట్టెదరేల?" యను నొక ధ్వని వినవచ్చెను. ఆధ్వనివెంటనే తలుపులు తెఱువఁబడెను. గుమ్మమున కెదురుగా సోమమ్మ నిలిచియుండెను.

తోడనే కుమారస్వామి "పట్టుకొనుఁడు. అలంకిణిని బంధింపుఁ" డని యఱచి శోకాలున గుఱ్ఱము దిగెను. కుమారస్వామిని భటులను జూచిన వెంటనే తెల్లపోయిన సోమమ్మ భటులు పట్టుకొనిన వెంటనే యచేతనైపోయెను. తోడనే కుమారస్వామి లోనికి బయలుదేరెను. యువరాజుగూడ గుఱ్ఱముదిగి వెంట బయలుదేరెను. రాధ తండ్రియు లోనికరిగెను. చెంతనున్న యొక గొల్లునలన సంగతి కొంతవఱకుఁ దెలిసికొని యడిలిపోవుచు వెను వెంటఁ బెద్దకాఁపుగూడ బయలుదేరెను.

అప్పటికప్పుడే మహేంద్రుని రక్షణముక్రింద బయలుదేఱినపల్లకీ వచ్చిచేరుకొనియెను. పల్లకి క్రిందదింపఁబడిన వెంటనే మహేంద్రుని చేతి సవలంబము చేసికొని రుక్మిణి క్రిందికిదిగి లోపలకు బయలుదేరెను. కుమారస్వామి రాధయున్న గదివద్దకుఁ బోవునప్పటికిఁ దలుపులు మూయఁబడియుండెను; గాని తాఁకినవెంటనే వీడిపోయెను. అప్పటికివిచారభరమ్మునఁ గనుపు చుమ్మలు చుట్టుకొని పోవుచుండుటచే గాఢాజీవి ప్రపంచమెఱుఁగక మంచముమీఁద గూరుచుండియుండెను; గాని కుమారస్వామినిఁ జూచినవెంటనే దిగ్గనలేచి గొల్లున నేడ్వఁ జొచ్చెను. కుమారస్వామి యామె నోదార్చి "తల్లీ, నీ కొఱకనేక ప్రయత్నములు చేసితిమి. కొమ్మదాసరినై

నన్ను జెట్టుమీాఁద నుండి చూచితిని. భిక్షుకుఁడనై నీవు లక్షితవైతివని సూచించితిని. ఇప్పుడు నన్ను స్వస్థలమునకు చేర్చుటకు వచ్చితిని" అనియెను. అప్పుడు రాధ కొంచెము విచారము మాని పైటచెఱఁగుతోఁ గన్నులొత్తుకొనుచు "అన్నా! నీవు నాకొఱకు కొమ్మగాసరినై చెట్టెక్కుటయు నెఱుఁగుదును. భిక్షుకుఁడవై పాటలుపాడుటయు నెఱుఁగుదును" అని చెప్పుచుండఁగాఁ బ్రక్కన నిలిచియున్న యువరాజెదుటకు వచ్చి "తల్లీ! ఇఁక విచారింపవలదు. దైవానుగ్రహము వలన నంతయు శుభముగ బరిణమించిన" దని పలికెను. ఇంతలో రాధతండ్రి లోనికివచ్చెను. తోడనే యామె తండ్రిపైఁబడి రోదనము సేయఁ బ్రారంభించెను. పదినిముసములు తండ్రియుఁగూఁతును వగచుటలోఁ గడచిపోయెను. అప్పు డడుగులు తడబడుచుండ మహేంద్రుని చేయూత కొనివచ్చిన రుక్మిణి తటాలున రాధను కౌఁగిలించుకొని "తల్లీ బ్రతికియుంటివా!" యని దుఃఖింపఁజొచ్చెను. రాధకు నోట మాట రాలేదు. ఆమె కూడ నేడ్చుట ప్రారంభించెను.

ఇట్లొక పదినిముసములు గడచిపోయెను. అప్పుడు కుమారస్వామి "తల్లీ, ఇఁక నేడ్చుట యెందులకు? మా యదృష్టమువలన నీవు రక్షితవైతివి. వీధిలోఁ బల్లకి సిద్ధ

ముగా నున్నది. నీమీఁదనే ప్రాణములు పెట్టుకొనియున్న
మాంధాత ప్రసేనాయకుఁడు నిప్పుడారికతీసను నుత్క. అంత
వలన నిస్సు [illegible] చూచుసంతోషమున [illegible] కాళ్ళఁ [illegible] క్షణ మొక
[illegible] యుగ [illegible] లెగ సుఖించుచున్నది. తండ్రీ ! పులిబూచి
[illegible] యెక్కడికిఁ బోయెను? [illegible] గూడ
[illegible] "నన్ను జూచుచుండెను [illegible]
ప్రాణములు [illegible] చెప్పుచున్న" దనియుఁ
జెప్పెను. [illegible] లేదు. [illegible]
తండ్రి [illegible] "అమ్మా ! ఇం కెందు
లకుఁ జూచెదవు. పులిబూచిగాఁ క్షణ మొక మహాయుగ
మునవెనున్నా"డని పలికెను. రాధకుఁ బట్టరాని దుఃఖము
వచ్చెను. [illegible] డనే యామె వెక్కి వెక్కి యేడ్చుచు
"తండ్రీ ! నేను దురంతకులచే నపహృతనై పోయితిని.
[illegible] లన్యగ్రామమునఁ [illegible] రులయింట నసహా
యనై యుంటిని. నాయనా, నిజము చెప్పుము. నాసతీ
త్వము నీటఁ గలుపఁబడినదనియు, నే నుభయకులములఁ
గూను గాళరాత్రి నైతిననియు, నష్టపతివ్రత నై పోయితి
ననియు లోకము చెప్పుకొనుటలేదా ? నేనిఁక పులిబూచి
వచ్చి దేవీస్వరూపిణులగు జననికి, [illegible] నూపిన్నకి
నింకను దక్కిన పులిబూరురసుఖములకును నా మొగ
మెట్లు చూపఁగలను ? అంతకంటె నిప్పుడే నేను ప్రాణ-

[illegible]లను ఏలొరంగుట లగ్గు గాదా?" యని పలికెను. ఈ మాటలెల్లవిని సుశీలవుల పవలె నాడెను. నారందఱును నాకు నేకకంఠముగ "అన్నా, అన్నా, [illegible] వలదు. నీకా విచార మక్కఱలేదు. నీసత్ప్రవర్తనకు [illegible] [illegible]దు. లోకపుగంతయు నిన్ను బూజించుచున్నది. [illegible] తనస్థ [illegible] న్నారు. మాచవారి ప్రశ్నములుగూడ [illegible] భంగము కలిగించవలరని యెల్లగుసు స్వభావమును [illegible] చున్నారు. శత్రువులుగూడ నిట్లే చెప్పుచున్నారు" అని యామె నూరడించిరి. "వదినే, నీ పల్లవ వలదు. నీమాటలు విన్న నా హృదయము బ్రద్దలై పోవుచున్నది. నీవు క్షమిం చకపోవేని మాగృహ మంతయు నాశనమైపోవు" అని చెప్పుచు రుక్మిణి యామె నెం[illegible] విడిచి వెడలెను. అనం తరము విచారార్ణవమును దరింపలేక రాధ యెట్లో రుక్మిణిభుజము నానుకొని పల్లకీలోనికి వచ్చి కూర్చుండెను.

పిదప రుక్మిణి యెక్కెను. రుక్మిణి పల్లకీతలుపులు మూయుచుండగా రాధ కుమారస్వామిని బిలిచి "అన్నా, ఈయింటనున్న సోమస్వామిగారిని బంధించుట మీకనివార్యమని [illegible]చున్నది. అయిన నామె నగౌరవము చేయువలదని ప్రార్థించుచున్నాను. ఆమె నాకుం దల్లివలె సంరక్షణము చేసినది. ఆమెనుగూడం

పల్లకీలో కూర్చుండఁ బెట్టి తీసికొనిరం" అని చెప్పెను. కుమారస్వామి పల్లకి నేర్పాటు చేయింపుమని పెద్దకొడుకును నియమించెను. మఱిపదినిముసములలో రెండవ పల్లకి వచ్చెను. సోమమ్మ నందు కూర్చుండఁజేయించి కుమారస్వామి ప్రయాణము సాగించెను.

25

ఆశ్వికులువచ్చి దిక్కులేని దివాణమును ముట్టడించినప్పుడే యూ కల్లోలమంతయు నడురుబాబా నలుమూలల నాబాలగోపాలముగఁ దెలిసిపోయెను; గాని దానిగుఱించి యెవ్వరును బహిరంగముగఁ జెప్పుకొనుటకు సాహసింపఁ జాలకైరి. ఆశ్వికులు మఱలఁ జెరువుదాటిన వెంటనే యెల్లరకును వాక్స్వాతంత్ర్యము కలిగెను. పిదప, జరిగిన సంగతిని గుఱించి కొందఱు వింతపడిరి. కొందఱు తహతహపడిరి. మఱికొందఱుగజగజలాడిరి. వేఱొకకొందఱులికిపడిరి. ఇంకొకకొందఱు వడవడవడఁకిరి. కొన్ని వీధులలోఁ బురుషులు, కొన్నివీధులలో స్త్రీలు, నడుమ నడుమ యువకులు మొత్తముమీఁద నూహాశక్తిగల వారెల్లరును జరిగిపోయినదానిని గుఱించి ప్రస్తావనలు ప్రారంభించిరి. స్త్రీలలో దీర్ఘములును పురుషులలో నూఁతపదములును అంతకంతకుఁ బెరిగిపోసాగెను. కొంద

అనేక వేలభటులుగల రాజుగారినే యిట్లు గికురించు చున్న భుజంగరాయనిఁ బ్రశంసింపఁజొచ్చిరి. కొందఱంత యూరిలో మూఁడవకంటి వానికిఁ దెలియకుండ నామహా పతివ్రతను దాఁచిన సోమమ్మ చాతుర్యమును గొనియాడఁగడఁగిరి. వెంటనే మఱికొందఱు "మొదటినుఁడియు సోమమ్మ కిట్టి దరిద్రపుగుణములే యున్నవి. కావుననే కాపురమునకు వచ్చినపుడు రాణి యనిపించుకొనిన యామె నేఁడు పెద్దమ్మ యైపోయిన" దని ప్రత్యుత్తర మిచ్చిరి. మఱికొందఱు ముందునకువచ్చి "అవునుగాని; తాసీల్దారుగారి రాణి యువతిగదా? ఇంట మూఁడవ వారెవరును లేరుగదా? ఆమె సోమమ్మ నేల జయింపలేక పోయినది? అథవా; వీథిలోని నలువురకును వినఁబడు నట్లేల కేకలు పెట్టకపోయినది?" అనిరి. ఈప్రశ్న పూర్తి కాకపూర్వమే దత్ప్రత్యుత్తర మైపోయెను "ఆమె మానవతి. ఆమె యేకారణమువలన నట్లు చేయలేదో మనకుఁ దెలియదు; గాని యీమాత్రపు టాలోచన మామెకుఁ దోఁచియుండకపో" దని కొందఱు జవాబు చెప్పిరి. తుదకుఁ గొందఱు "సోమమ్మకుఁ గఠినశిక్ష తప్ప" దనిరి. "అట్లయిన నామెను ఠాణాకుఁ బల్లకీలో నేలకొనిపోయి" రని కొందఱు దానిని బూర్వపక్షము చేసిరి. ఈవివాదము చాలఁ దీవ్రముగఁ బెఱిగిపోయెను.

పిదప వారందఱుఁ బర్యాలోచనలు సమాప్తిఁ జేసి పెద్ద
కాఁపు మీఁదికిఁ బోయెను. ఎట్టకు నాతని సంగతి సాంతము
చక్కాని మొట్టమొదటఁ బకపకసన్ని యుండుటచే నుపో
ద్ఘాతము ముగించిరి. ఒక వృద్ధుఁడు చేతిలోని కఱ్ఱ నాను
కొని నిలిచి "ఈపర్యాయము పెద్దకాఁపునకు శిక్షతప్ప"
దనియెను. అందుకు సహింపఁజాలక మఱియొకవృద్ధుఁడు
ముందునకువచ్చి "అది యెవ్వటికిని సంభవింపదు. ఇందుఁ
బెద్దకాఁపుదోస మేమియులేదు. నిజముగా నిప్పుడు పెద్ద
కాఁపును శిక్షించుటకంటె నన్యాయము వేఱొకటియుండ"
దనియెను. వేఱొక వృద్ధుఁడు తటాలున నందుకొని
"మీరు పెద్దకాఁపును గుఱించిమాత్రమే గోలచేసెదరేల?
నేఁటితో నమరుబాదా నేలమట్టమగును. తనపక్షమున
కింతటి పోరాటము సంభవించుటవలనను, పెద్దకాఁపు అనిన
మాటలవలనను, భుజంగరాయఁడు మనయూరుగూడఁ
గొల్లబెట్టక మానఁడు. మనమును దురంతములలోఁ జిక్కితి
మని సందేహించితిమి. సంతకములుచేయు దుష్కృత్య
ముల కష్టపడుటకును, మనయూరుగూడ రెండుమూఁడు
వందల రాజభటులువచ్చి బగ్గంపాడు చేయకమానరు.
మొత్తముమీఁద నిప్పు డీకర్మము నెఱుఁగనిమనపాపము
పండిన" దని యంగలార్చెను. దీనిమీఁద వాదోపవాద
ములు పెరిగిపోయెను. ఎవరికిఁ దోఁచినట్లు వారుచెప్పిరి.

ఒకరిమాట యొకరికి నచ్చలేదు. అంతయు బహునాయక
ముగా నుండెను. అంతట నేనీసుఖమునకుఁ గొనసాగఁగల
పెద్దకాఁపు గుండెబెదరుటతోఁ బులిబూరుగునకుఁ బోయి
యుండెను. ప్రకృతి వారిలో నెవరు ఘనులై నెవరు రక్షిం
చింతురు ?

26

ఆస్తికులు నదుపుబాధాపడిచిన రెండుగడియలకు మహో
త్సాహపూరితములగు బోయీల హుంకారధ్వనులతోఁ
బులిబూరు ప్రతిధ్వనించెను. గ్రామమునందలి కన్నులు
గలవారెల్లరును వీధులలోనిండిపోయిరి. రక్షితయైవచ్చిన
రాధాదేవినిఁ జూడవలెనని యెల్లరును ముచ్చటపడిరి;
గాని పల్లకీతలుపులు మూయఁబడియుండుటవలన నంద
ఱకు నాశాభంగము గలిగెను. తుదకుఁ బల్లకినిఁజూచి కొం
బ్రాహ్మణులు మొదలుకొని సమస్తవర్ణముల వారును
ఆబాలగోపాలముగ "మాకన్నతల్లి మరల మాయింటికి
వచ్చినది. మాపాలిటి క్షీరసాగరకన్యక మరల మాకు
దర్శనమొసంగినది" యని యానందబాష్పములువిడిచిరి.
అందఱును గూడ వెనుకనున్న రెండవపల్లకీలోనివా
రెవరా? యని యనుకొనిరి; గాని యెవరికిని సందేహ
నివృత్తి గాలేదు.

పల్లకి గుమ్మములో దిగినవెంటనే రుక్మిణి తలుపులు తెఱచి పసిబిడ్డవలెఁ దన యొడిలోఁ దలవంచుకొని పరుండియున్న రాధాదేవిని లేవఁదీసి కూర్చుండఁబెట్టెను. అప్పటికప్పుడే రాణి, జానకి, వేచియున్న స్త్రీలు పల్లకి చెంతకు వచ్చి నిలిచిరి. రాధ కాలు క్రిందఁ బెట్టిన వెంటనే జానకి యామెను కౌఁగిలించుకొనియెను. రాణిగూడఁ గౌఁగిలించుకొనియెను. తక్కినవారు చుట్టును మూఁగి "మా తల్లీ, వచ్చితివా!" యనియును "మా యమ్మా, బ్రతికియుంటివా" యనియుఁ బ్రశ్నించుచు విచారముతో నామెను లోనికిఁ గొనిపోయిరి. అప్పుడు రాధ దీనాననయై "వదినే! ఈదురదృష్టవతికి జీవితేశ్వరుని పదసందర్శన మగునా" యని రాణిని వేడుకొనియెను. వెంటనే రాణి "రా తల్లీ, రా, తమ్ముఁడు నీనిమిత్తము తపస్సు చేయుచున్నాఁడు. వచ్చి యాతని ననుగ్రహింపు" మని చేయిపట్టుకొని లోపలకుఁ దీసికొనిపోయెను. జానకి రుక్మిణి మున్నగువారొకటి రెండడుగులు వెంటనంటిరి; గాని మఱల నంతలో నేకారణమువలననో తటాలున వెనుకకు మఱలిరి.

విచారభరమ్మున వివశుఁడై ప్రసాదరాయఁ డున్న యొఱుఁగక శయ్యమీఁద బోరగిలబరుండియుండెను. అకారణమున నాతనికి రాధాగమనము తెలియలేదు.

అట్టిస్థితిలో నున్న యాతనిం గాంచి రాధ మిగుల దైన్య
ముతో "వదినే! నిద్దురగాఁ బోలును. ప్రాణేశ్వరుఁడు
నాతో నిఁక మాట్లాడునా?" యని రాణితో ననియెను.
రాణి ప్రత్యుత్తరము చెప్పుచుండఁగా ప్రసాదరాయఁడు
ప్రబోధితుఁడై శిరమెత్తి చూచెను. ఆతనికనులలోఁ బొంగి
వచ్చుచున్న బాష్పజలమునకు వెనుక నాత్రము తొణకిస
లాడుచుండెను. అదిగని పట్టి రాణి తటాలున నివ్వలకు
వచ్చెను. నిరవలంబయై రాధ భూమిపై గూలఁబడెను;
గాని యంతలో నామె నాథుని భుజపంజరమునఁ జిక్కు-
కొనియెను. ఆభార్యాభర్త లిరువురు నతిదీనముగ వగవ
సాగిరి. కన్నీటిప్రవాహమున కడ్డులేదయ్యెను. "నాప్రా
ణమా, వచ్చితివా? నేను దౌర్భాగ్యోపహతుఁడను. ఇఁక
నీజన్మమున నీదర్శనము గలుగదని తలంచితిని. ప్రియా,
నిన్ను రక్షింపఁజాలకపోయితిని. నిన్నొరుఁ డపహరించు
కొనిపోఁగా నింకను మేనఁ బ్రాణములు దాల్చియుంటిని.
నన్ను మన్నింతువా? ఈమానహీనుని దరిఁ జేరనిత్తువా?"
యని పలుకుచు నాతఁ డామెను ముద్దులపూలతోఁ బూజిం
చెను. రాధకు విచార మధికమయ్యెను. కొంతవడి కామె
మాట్లాడఁ జాలకపోయెను. కనులుమూఁతపడెను. మరలఁ
జూచునప్పటికిఁ దానుమంచముపైఁ బరుండియుండుటయుఁ,
ప్రసాదరాయఁడు క్రిందనిలిచి తత్తరముతోఁ దన దెసఁ

చూచుచుండుటయు నామె తెలిసికొనెను. కోటిన సోపా
లునఁ గ్రిందికిదిగి భర్తృచరణముల నంటి "నన్ను బర
పురుషుఁ డెత్తుకొనిపోయెను. రెండుదినములు వానినిర్బం
ధనమున నుంటిని. నాస్థితి భగవంతుని కెఱుక. లోకనింద
లకుఁ బాల్పైతిని. ప్రభూ! ఈదాసికి మీహృదయమున
స్థలమున్నదా? మరల నీపరిచారిక యంగీకృత యగునా?
నేను కర్కశహృదయ గాకున్న దుస్సంఘటనలు నన్నిల్లు
దాఁటించినపుడే గతప్రాణనై యుండును. ఇంతటైనను
నాహృదయ మింకను మీపదసేవను గాంక్షించుచున్నది.
ఈదుండగము సహింపఁబడునా?" యని యామె దీనాతి
దీనముగఁ బ్రార్థింపసాగెను. అదిచూడలేక ప్రసాద
రాయఁ డామె నాదరముతో లేవనెత్తి గ్రుచ్చి కౌఁగిలించు
కొని "దేవీ! నీకు మానభంగము చేయఁగలవాఁ డెవఁడు?
నీయెడల ననుమానపడితినేని తక్షణమే నాశిరస్సు వ్రక్క
లై పోవును. నీసతీత్వమే నాజీవనాధారము. నా సర్వస్వ
మును నీకనుఁగొలఁకులఁ దోణాశలాడుచున్నది. ప్రియా!
నాలజ్జను బోఁగొట్టుటకును, నావిచారముసుపుటకును
నీవిట్లనుచున్నావు. నిజము చెప్పుము. నీచెంత నిలుచు
టకైన నాకర్హత గలదా? నీవు నాపాలిటి రాజ్యలక్ష్మివి.
నేను నీకుఁ దగినరాజునుకా?" నని యాతఁ డామెనోదార్చి
ప్రియమార ముద్దిడుకొనియెను. ఇరువురును క్షణకాల

సానందాతిరేకముచే మైమఱచిరి. పిదపఁ బ్రసాదరా యఁడు "చెల్లీ, నిన్ను జూచుటకు నీయందే ప్రాణములు నిలుపుకొనియున్న జానకియు, శచియు, విశేషించి రాణియు వేచియుండును. రమ్మని చేయిపట్టుకొని ఁబువ్వ లకుఁ దోడుకొనివచ్చెను. అంగణమున నెదురుగఁ గుమా రస్వామి నిలిచియుండెను. తోడనే ప్రసాదరాయఁ డాతని నదాటున గౌఁగిలించుకొని "బావా, వేయునాసి వేస ములువేసి పడరాని పాట్లుపడి నాయర్ధాంగలక్ష్మినిఁ గొనివచ్చితివి. నీఋణము నెట్లు తీర్చుకొందు" నని యెలుంగ లార్చెను. కుమారస్వామి యాతనికన్నులు తుడిచి గద్గద కంఠుడై "నేనుచేసిన దేమియు లేదు. మాతల్లిని వెదకి తెచ్చుకొంటి" నని తాను గూడఁ గన్నుల నీరు తెచ్చు కొనియెను. అందఱును గుమారస్వామినిఁ బొగడిరి. పిదప రాధ కుమారస్వామి పదములను బాష్పములతో గడిగెను. ఎల్లరు నామె నూరడించిరి.

శచి యుదేవసిగ రాధ దెసకు దీనదృష్టులు పరుపసా గెను. అది గ్రహించి రాధ చేతులుసాచి "రాతల్లీ, రా. మఱల నిన్ను జూచెద ననుకోలే" దని మఱలఁ గన్నుల నీరు తెచ్చుకొనియెను. తోడనే శచివచ్చి యామెను గౌఁగిలించుకొనియెను. క్షణములో నామె నందఱు నోదార్చిరి. పిదప రాణి మున్నగువా రెల్లరు రాధ

చుట్టును జేరిరి. అప్పుడు రాధ సోమమ్మ తనయెడలం జూపిన సౌజన్యము నంతను జెప్పెను. అందఱు నామె యెడల గౌరవభావము వహించిరి. ఈ ప్రస్తావనవలన రాధ నిరాహారయై యున్నదని యెల్లరకును దెలిసెను. జానకియు పక్కింటి ఆమెయు, బతిమాలి యామెను లోనికిం గొని పోయి మంగళస్నానముగావించి భుజింపంజేసిరి. ఆమెను జూచిపోవుటకు వచ్చిన స్త్రీప్రవాహము కట్టతెగి యంగణమునం బ్రవేశించెను. రాధ తొలుత వారినిం జూచుటకు లజ్జించెను; గాని తుదకుం దప్పినదిగాదు.

27

"హృదయేశ్వరునిచేం బరిగ్రహీతనగుదునా కానా" యను విచారము సమూలముగ నున్మూలితమైపోయెను; గాని యంతమాత్రమున రాధముఖమునం దొల్లిటి తేజ మంకితముకాలేదు. దైన్యము రసంతైన దొలంగిపోకుండ నట్లేయుండెను. అంతకంటెను దీవ్రమగు నూత్న విచారము హృదయమునం బాదుకొనియెను.

సీతామహాదేవి కేవలము మహాలక్ష్మి. శ్రీరామచంద్రుండుగూడం గేవలము శ్రీమన్నారాయణుండు. కళంకము వారిప్రాంతములకే చేరంజాలదు. అయినను అపహృతయై శత్రునింటనుండుటవలన నా సాధ్వీమణి

సతీత్వమును గుఱించి క్షుద్రరజకులలోఁగూడ వాదోప వాదములు పెరిగెను; రాజ కుటుంబములో నెవ్వరికి నాయనుమానమే కలుగలేదు; గాని లోకము నెవ్వరు మూయఁగలరు! రజకునివంటి ప్రాకృత పురుషునకు జానకీ దేవి యెడలఁ దీర్పుకావవలసిన పనయేమియు లేదు. అయినను దుశ్చింతతోఁ దీసికొనిపోయిన రావణుఁడు సీతను బలవంతముచేసి యుండునని వాని సంకుచితచిత్త మున ననుమానముకలుగుటలో వింతలేదు. అట్లే తన్ను గుఱించిగూడ లోకులలో వాదోపవాదములు పెరుగ కుండవని రాధ విషాదము.

దీని నెవరు తీర్పఁగలరు? రాధాదేవివంటి సాధ్వీమణి కిట్టి యనుమానము కలుగుటలో నాశ్చర్యమును, ఈబడ బానల మామె కోమలహృదయమును దహించివేయు టలో సందేహమును లేదు. అయిన నీసందేహోన్మూల నము గావించుటకు నిశ్శంకతో మఱల రాధాదేవిని శిరసావహించిన ప్రసాదరాయునికి మాత్రము శక్తి యెక్కడిది?

మఱునాఁడు రాణి రాధాదేవి ముఖముగాంచి సందే హించి రహస్యముగఁ గొనిపోయి యావిషయమును తఱచితఱచియడిగెను. తుదకు రాధ తనదైన్యకారణమును జెప్పివేసెను. ఇదివిని చాలవగచి రాణి యిట్లు చెప్పెను.

"భుజంగరాయుఁడు నిన్నెప్పుడైనఁ దాఁకినట్లనుమా నము కలదా?"

"నేను సుస్తుమందువలన నొగలు తెలియక యుండిన ప్పటి సంగతియేమో చెప్పఁజాలను. తెలివాలి సోమసిల్లి నన్ను లోనికిఁ గొనిపోవుట వలనను, ఆమె చెప్పిన మాటలవలనను, బిమ్మట భుజంగరాయఁడు నాకు సాష్టాంగ మాచరించి చేసిన ప్రార్థనములవలనను, అతఁడు నన్ను స్పృశించుటకుఁ బ్రసాదనాశకునదైనఁ బ్రయత్నించి నట్లు తోఁచను. నాకుఁ గేవలము లోకాపేక్షనుకొందురో యను ననుమానముదక్క మఱేమియు లేదు."

"గోలా, అది తగునా? నీహృదయమున కేమియు సంశయము లేనప్పుడిఁక క్షుద్రజనులకొఱకు కోమలహృద యమును దావానలము పాలుచేసెదవా?"

"కాదు వదినే, సీతాదేవి యంతటి మానవతికిఁగూడ నీపాట్లు తప్పినవిగావు. నాసంగతిచెప్పుట యెందులకు?"

"లోకములో నేమియు నీప్రస్తావనయే లేదు"

"ఇంటఁగూర్చుండి మన మిట్లనుకొనవచ్చునా?"

"గుప్తచారులు దేశమంతయుఁ దిరిగివచ్చి జనులెల్ల రును నిన్ను దేవీభావమున గౌరవించుచున్నారని చెప్పు చున్నారు"

"వదినే, అంతమాత్రమున నూఱట యెట్లుగలుగును?"

"బేలా, నిష్కారణముగ నీవు బాధపడుచున్నావు. ఒకటి యోచింపుము. సీవిట్లుండిన మా తమ్మునకుఁ బ్రాణము లెట్లునిలుచును ?"

"కాదు. వదినే, వలదు. నాకేమియు ననుమానము లేదు. నా జీవితేశ్వరుని పాద సేవఁజేయుట కెల్లప్పుడును సంసిద్ధనై యున్నాను. వారి మనస్సునకు నావలనఁగష్టము గలిగిన నేను సహింపలేను."

రాణి నజల రాధముఖము చూచెను. ఆమెకు రాధహృదయమునఁ గల యనుమాన మంతయుఁ దీఱి పోయినట్లు తోఁచెను. తోడనే యామె రాధను కౌఁగి లించుకొని "తల్లీ, నీకు విచారమువలదు. అగ్నిహోత్ర మునకుఁ జెదలంటవు. అన్ని విచారములును మఱచి పొమ్ము. మాతమ్మునకు నవశక్తి సంఘటింపుము. దేవీ స్వరూపిణీ, అంతయు నీచేతిలో నున్న" దని బుజ్జగించెను.

28

సూర్యోదయమగుచుండఁగాఁ బ్రసాదరాయఁడు మున్నగు వారు వీధి యరఁగుమీఁదఁ గూర్చుండి యుండిరి. అప్పుడు దోనెనడపువృద్ధుఁడువచ్చి ప్రసాదరాయని కొక జాబు నిచ్చి "రెండుజాముల రాత్రివేళ నొకబాటసారి కాశీ నాడపోవుటకై పడవనిమిత్తము వచ్చితినని చెప్పి నాతోఁ

గూడ దోనెపైఁ బంపు కొనెను. నేను తెల్లవారినపిదప జూడఁగా నాతఁడు కాన్పింపలేదు; గాని దోనెకిజాబు కట్టబడియున్న" దని చెప్పెను. ఇదివిని యెల్లరు నాశ్చర్య పడిరి. ప్రసాదరాయఁడది మరంతకులపని యనితలంచి జాబుచదువుమని భట్టారకున కిచ్చెను.

" ప్రసాదరాయఁడా,

మానవతియగు నీరాణి మణుల నిన్ను జేరుకొనిసందు లకు నే నానందించితిని. నేనామెను హరించుకొనిపోవు టకుఁ గల కారణము లన్నియు నామెకుఁ జెప్పితిని. నదురుబాదాలో నున్న రెండుదినములు నామె పాదపూజ చేసి తరింపవలెనని భావించితిని; గాని బందిపోటుగాం డ్రకు నాయకుఁడని పేరువడిన నన్నుగాంచి యామె భీతిల్లునని యూరకుంటిని. అట్టి సాధ్వీమతల్లి సర్వాంగ లక్ష్మిగాఁబడసిన నీవు ధన్యుఁడవు. ఆ దేవీస్వరూపిణి శుభచింతనమే నీకు మోక్షదాయకము. ఆమె నదురు బాదాలో నున్నపు డన్నము ముట్టలేదు. నిద్ర యెఱుఁ గదు. ఆమె యనుభవించిన ఖేదము దేవుఁడెఱుఁగును. ఇట్లగునని తొలుతనే యెఱుఁగుదును. అయినను నిన్ని ప్రయత్నమునుండి మఱలించుటకై రాధాహరణము కారణముకాఁగలదని యంపులకు సాహసించితిని. మా తల్లి రాధాదేవి దేవయజనసంభవయగు జానకికంటెను

బరిశుద్ధురాలు. లేనిపోని యనుమానములకుఁ బాలుగాక హృదయమున మఱల నామెకు స్థల మొసంగినందులకు నిన్నభినందించుచున్నాను. "

" వీరాధివీరా! మీదంపతుల సౌజన్యము చూచిన పిమ్మట నీతో నింకను బోరవలెనను నుత్సాహము తఱిగి పోయినది. కేవలము నీవుచేయు పనులకుమాత్రమే నేను ప్రతిక్రియలను జేయుచున్నాను. నామేనత్త సోమమ్మను నీవు గౌరవము చేయుచున్నందులకు వందనములు "

" నీయభిప్రాయము ప్రత్యక్షముగఁ దెలియకపోయినను గ్రియలవలన విశదమగుచునే యున్నది. కానిమ్ము. ఇట్లు స్వల్పప్రయత్నములతోఁ గాలము గడిపిన నేమగును? నాలుగైదు దినములలో నీవాదమును ముగింతము. ఈ సంగతి నీకుఁ దెలియుటయే యీలేఖ ప్రయోజనము. "

ఇట్లు
భు జం గ రా యఁ డు

ఇది విని మాధవశర్మాదులు వింతపడిరి. ప్రసాద రాయఁడు తమ్మునిఁ, గుమారస్వామినిఁజూచి " అంతయుఁ దెలిసినదిగదా! మీరు చాల మెలఁకువతో నుండవలెను. సమయ వీరుఁడు మన యెల్లర కంఠములమీఁదను గత్తులఁ నెత్తియున్నాఁడు. ఆయాపదనుండి యెవరు తప్పించుకొనఁ గలరో తెలియదు. మీవిజయము మీచాతుర్యము

నాశ్రయించుకొని యున్నది. సంకుల సమరమునకును, ప్రత్యేకపు యుద్ధమునకును జాలఁజేసియున్నది. ఇఁక మన యోగ్యపఱునది కేవలము బుద్ధిబలము. అన్యచింతలు మానుఁడు. ఇట్టి యుద్ధములో మీరు విజయలక్ష్మిఁ గనిఁ బడయఁగలిగితిరేని వీరలోకము మిమ్ము స్మరించును" అని చెప్పి, బాబును రాజునకుఁ జూపుటకై కుమారస్వామిని వెంటఁబెట్టుకొని తానాకుఁ బోయెను. ఆ రాజు, యువరాజు, ప్రసాదరాయఁడు, కుమారస్వామి, భీమారెడ్డియుఁ గలసి అపాయములేని యుపాయము వెదకసాగిరి.

29

జాము రాత్రి యయ్యెను. రాజును, ప్రసాదరాయఁడును తానాకచ్చేరిలోఁ దీర్ఘాలోచనమున మునిఁగియుండిరి. వీధియరుఁగుపై భీమారెడ్డి యొక భటునితో నేమో ముచ్చటించుచుండెను. ఇట్లుండఁగా వడివడిగ నొక యువకుఁడు చనుదెంచి భీమారెడ్డితో "నేనిప్పుడవశ్యముగ రాజదర్శనము చేయవలయు" నని చెప్పెను. భీమారెడ్డి యాతని నెఱింగినవాఁడగుటచే, దగిన పని యుండక వచ్చునని భావించి, లోనికిఁబోయి వచ్చి సెలవైనదని యాతని నంపివేసెను. ఆతఁడు పులివెందుల నివాసి. చంద్రనారాయణుఁడను నా యువకుఁడు కొంతకాలము భట్టాచార్యునివద్ద రాజనీతి నభ్యసించియుండెను.

చంద్రనాథరాయనికి జూచి ప్రసాదరాయుడు తొలుత వింతపడెను. పిదప నాపరమునకు చేరంబిలిచి, యాసనమునం గూర్చుండ నియమించి యేమో మాటలాడం దొడగెను. అంతలో చంద్రనాథరాయనుండ దండముకొని యిట్లు చెప్పెను. "నేను కాంచనాలోచనమునకు విష్ణుపు గౌరనాయక నాయకుని సన్నిధిని వచ్చెను. నేనీయూరు వదలి పదిదినములైనది. దురంతకుల కృత్యాంతమును వెలిసికొని నేనుకూ సన్నివింపవలెనని మాతమ్ముడు మహేశ్వరుడును నేనును బయలుదేఱిపోయి వారముదినములు క్రిందట దురంతకులమైతిమి. ఇప్పుడు మాయన్నదమ్ముల మిరువురమే భుజంగునికి ముఖ్యసేనాధీశులము. మేము సైనిక వ్యవహార నిమగ్నులమై యుండగా భుజంగరాయుడు మాతల్లి రాధాదేవిని హరించుకొని పోయెను. ఆమె మఱల స్వస్థలముచేరినదని విన్నపిదప మాకుం బ్రాణములు కుదుటంబడినవి. నావెంట నేఁబంద్రాశ్వికుల సంపద లేని నాక్రింది దురంతకులను ముప్పదుంద్రను మీావశము చేయఁగలను."

ఇదివిని ప్రసాదరాయం డాశ్చర్యచకితుం డయ్యెను. రాజు వింతపడెను. అప్పుడు ప్రసాదరాయుడు చంద్రనాథరాయనుని పూర్వచరిత్రను నూతన్మముగఁ జెప్పెను. విద్రోహుల సేనాధిపతి మఱల నిట్లు చెప్పెను. "నేఁటిరాత్రి

రెండుజాములైన తరువాత నేను యేబదిమంది యువ చరులతోడను వచ్చి మీ ప్రాపుబడసితిని. భుజంగరాయఁడు నిశ్చయించెను. అందుకై యాతఁడు తన సంఘమును రెండుభాగములుగా విభజించెను. ముప్పదిమందికి మొనగాఁడనై నేనొక మార్గమున యువులు దేఱితిని. ఇరువదిమందికి మొనగాఁడై మాసామ్రాజ్యపు మహేశ్వరుఁడువచ్చి మమ్ముఁ గలిసికొనును. భుజంగరాయఁడు రెండవజట్టుతో వచ్చును. నా దండిపుడు పులిబూరునకు అర క్రోసుదూరమున ఉత్తరమునకును, రామవరమునకును నడుమనున్న అరణ్యములో సుత్తిచెట్టుమీఁద నున్నది. ఇక్కడ మీ జాగ్రత్తను పరీక్షించివచ్చెదనని నేను వచ్చితిని."

"నీపాఁజులోనివా రందఱును గాల్బంటులా" యని ప్రతాపరాయఁ డడిగెను.

"ఔను. నాకొఱకు గుఱ్ఱము లేదు. మా స్వామిని యాధిపత్యము క్రిందివచ్చు సమస్తమాత్రి మాళ్వక సంఘము."

"భుజంగరాయఁ డేమార్గమున వచ్చును?"

"అత్తమూరికిఁ బడమటగానున్న రాజమార్గమున వచ్చును."

"మీ ప్రధానస్థాన మేది?"

"గోదావరీతీరమున, జిన్నపాడకు దక్షిణముగానున్న గవిన్ గూడెము."

"గవిలో వాండ్రెందఱును మాటుకట్టులో గలరా?"

"కొలుత జేరిరి; గాని వాండ్రలో జాలమంది రాను వరమును గొల్లకొట్టినప్పుడు గాయపడిరి. వాండ్రింకను చేతికిరాన లేదు."

అప్పుడు రాజులేచి నిలిచి "ఇంక నాలోచనవలదు. ఏబండ్రాశ్వికులు, ఇరువండ్రు చాకలవాండ్రుగల సేనతో మహేంద్రుడును, భీమారెడ్డియు జంద్రనారాయణుని మూకను భస్మముచేయుటకు బోవలెను. మఱియేబండ్రు కాల్బంటులు, ముప్పదుండ్రు చాకలవాండ్రుగల సేనతో బోయి నీవును నేను భుజంగుని మార్గము నరికట్టుదము. కుమారస్వామియు యువరాజును దక్కిన మూగ్గురు రౌతులతో బులిబూరు కాపాడుచుందురు. ఒకవేళ భుజంగుడు వేఱొక మార్గమునవచ్చి పులిబూరు ముట్టడింపవచ్చును. అట్లయిన యువరాజును గుమారస్వామియు దమ ప్రభావమును జూపెద" రని పలికి భీమారెడ్డి కంతయుదెలిపెను. క్షణములో నన్నియేర్పాటులును జరిగెను. భీమారెడ్డియు మహేంద్రుడును జంద్రనారాయణునితో బోయిరి. పిదప రాజు యోధవేషము దాల్చివచ్చి ప్రసాదరాయనిం జూచి "యోధవేష మలవ

అచుకొని కొన్నిదినములలో నైనది. నేను ప్రాణముగా
యని కరుణచే నా చంద్రహాసమునకు రక్తాభిషేకము
గలుగనున్న" దనియెను. ప్రసాదరాయుడు నాతో "నేడు
నాఖడ్గమునకు సంపూర్ణాభిషేక" మని యుప్పొంగెను.

30

గన్యస్థానము పావుకోసుదూరమున నున్నదనగా చంద్ర
నారాయణుఁడు మహేంద్రాదులతోఁ జెప్పవలసిన
వన్నియుఁ జెప్పి ముందు వెడలిపోయెను. అతనిచేతిక్రింది
దురంతికు లెల్లరును మఱ్ఱిచెట్టుమీఁదినుండి [illegible]
కెదురుచూచుచుండిరి. ఇంతలోఁ జంద్రనారాయణుఁడు
మఱ్ఱిక్రిందకుఁబోయి సంకేతానుసారముగఁ గంఠము సవ
రించుకొనియెను. తోడనే యందులకు మఱ్ఱిమీఁదనుండి
ప్రత్యుత్తరము వచ్చెను. క్షణములోఁ జంద్రనారాయ
ణుఁడు చెట్టెక్కి తనస్థానమునఁ జేరుకొనియెను.

ఇరువురు మహమ్మదీయులువచ్చి చంద్రనారాయణుని
చెంతఁ గూరుచుండి వార్తలేమని యడిగిరి. "విశేషము
లేమియు లేవు. నిజముగా నేనీరాజునెదిరించి పోరుచు
న్నందులకు సిగ్గుపడుచున్నాను. మన ప్రతి పక్షులలో
మనయెత్తున కెత్తు వేయఁగలవాఁ డొక్కండును లేఁడు.
కేవలము దైవమును నమ్మియున్నట్లు తోఁచుచున్నది.

రాజువెంట నొక బ్రాహ్మణుఁడును, ఇరువురు క్షత్రియులును, ఒక రెడ్డియుఁ బ్రతిపక్షుల మాయలు తెలిసికొనుటలోఁ జాల నేర్పడినవారు గలరు; గాని వారి తెలివితేటలుగూడ నిప్పుడు మసిబారిపోయినవి. తలంచుకొనిన నవ్వువచ్చుచున్నది. మనము మధ్యాహ్నము మారేడు బావిలో దాఁగియుంటిమిగదా? ఆసంగతి వారికెట్లో తెలిసినది. మనమింక నచ్చటనే యుంటిమనుకొని ముప్పదిమంది భటులతో భీమారెడ్డి బయలుదేఱుచున్నాఁడఁట. ఇప్పటికి నాతఁడు వచ్చుచునేయుండును. అతఁడు తన ఫౌజుతో సీమక్రిందనుండియే పోవునఁట" అని చంద్రనారాయణుఁడు బదులుచెప్పెను. ఇదివిని యువకులిరువురును నవ్విరి. పిదప వారిలో నొకఁ డిట్లు చెప్పెను.

"అట్లయిన నిట్టివారి, మనసమాయుధములను చేకొని కొండలలో దాఁగియుండి వారినేలపరిమార్పఁగూడదు!"

"పులిబోనుల ముట్టడించుటయేగాని వారిని సంహరించుట మనపనిగాదు. వారితోఁ గలియఁబడినచో మనలోఁ గొందఱు కూలక తీఱదు. ఎంతనేపటికి యుద్ధము ముగియునో తెలియదు. ఇట మనుష్యనష్టము సంభవించుటయేగాక, అట మన రెండురాజ్యములకుఁ గలిసికొనుటకుఁ గూడ వీలు చిక్కదు. వాండ్రు వెడలిపోయినచోఁ

బులిబూరు ముట్టడి మనకు సులభసాధ్యము కాడం గాఁగలదు."

రెండవయువనుఁ డీయాలోచనయే బాగున్నదని చెప్పెను. తక్కిన వారందఱకు నీసంగతి చెప్పి చంద్రనారాయణుఁడు, "రాజభటులు మఱ్ఱిక్రిందనుండి పోవునప్పుడు కిక్కురుమన కుండనుండుఁ" డని యాదేశించెను.

చంద్రనారాయణుఁడు తమ్మక్కడ విడిచి పోయెనో యక్కడనే మహేంద్రుఁడు తన సైన్యముతో నొక గడియసేపు నిలిచి బయలుదేఱెను. ప్రతిభటునకు కుడి చేత ముళ్ళందగిరిబల్లెము, నెడమచేతఁ బెద్ద వెదురుకఱ్ఱ, మూఁపున మూఁడేసి చిన్ని గడ్డికట్టలు, అవలగ్నబంధ మున దీర్ఘకరవాలము, మొలలోఁ గైజారు నుండెను. కొందఱకు బల్లెములకు బదులు తుపాకు లుండెను. మహేంద్రునకును, భీమారెడ్డికిని, మొలలోఁ గటారి, యవలగ్నబంధమునఁ బ్రచండచంద్రహాసము, కుడిచేతఁ దుపాకియు నుండెను. కాగడాల చాకళ్ళవద్దఁ గూడ నొకటిరెండు గడ్డికట్టలు, ఒక్కొక్క బల్లెము నుండెను.

రాజభటు లందఱును చెట్టు క్రిందికి వచ్చుట మీఁద నున్న విద్రోహు లెల్లరును జూచిరి. ఒకయువనుఁడు చంద్రనారాయణుని వీఁపుగోకెను. చాకలవాండ్రు క్షణ ములోఁ గాగడాలన్నియు వెలిగించివేసిరి. అంతకుఁ

బూర్వమే కొమ్మచాటున నక్కుచున్న ట్లభినయించి చంద్రనారాయణుఁడు దబాలునఁ గ్రిందికురికెను. కాగడాలకాంతి యాప్రదేశమును బట్టపగలు గావించివేసెను. తోడనే చంద్రనారాయణుఁడు ముందు వీనిని జాగ్రత్త సేయుఁడని తుప్పలలోనున్న విద్రోహుల తుపాకులు బల్లెములు మున్నగు నాయుధములనుఁ జూపెను. ఇది యంతయుఁ జూచుచున్న చెట్టుమీఁది దురంతకుల మీఁదిప్రాణము మీఁదనె కెగిరిపోయెను.

ధూమాగ్రములగు కాగడాలన్నియు విద్రోహుల కొకచోఁజేరిన ధూమకేతువులవలె భయంకరములై యుండెను. గుబురుకొనియున్న హరితపత్రముల యావరణములను దాఁటి స్వేచ్ఛగాఁ బోవఁజాలక చుట్టలుచుట్టలుగా వెడలుచున్న ధూమరాశి విద్రోహుల కుక్కిరిబిక్కిరి గొలుపుచుండెను. ఇంతలో మొలలోఁ గైజారునకుఁ దోడుగ ఖడ్గమును, జేతఁదుపాకినిఁ దాల్చివచ్చి చంద్రనారాయణుఁడు రాజభటులను జూచి "యింకఁ జూడవలె"నని యఱచెను. తోడనే రాజభటులు గడ్డికట్టలను వెదుళ్ళకొనలకుఁ దగిలించి నిప్పుముట్టింపఁబూనిరి. ఈలోపుననె చంద్రనారాయణుఁడు మీఁదికిఁ జూచి చెట్టుమీఁదఁ దనచెంతఁ గూర్చుండిన

యొక్క మహమ్మదీయుని "పడబోయి పననపండూ" యని తుపాకి కాల్చెను. కనుమూసి తెరచునంతలో యవనుఁడు భూమిపైఁబడి నిలువిలఁ దన్నుకొనసాగెను. రెండవయవనుఁడు మీఁదికొమ్మకుఁ బాఱిపోయెను.

ఆ వ్యతికవ్వాడే రాజభటులు గుళ్లకట్టలు సారగించి "హూష్షు హూష్షని ఔసరించుచు విద్రోహులమీఁదికి విసరసాగిరి. ఈమంటలవలన నుత్తరయాకులు కొన్ని మాఁడిపోసాగెను. కొందఱు యవనుల బిరుసుగడ్డములు మాఁడిపోయెను. కొందఱ కాళ్ళు కాలిపోయెను. కొందఱిదుస్తులంటుకొని యొడలంతయు బొబ్బలు లేచెను. ఈ బాధలు పడఁజాలక కొందఱు అప్రయత్నముగఁ గ్రిందికిఁ బడిపోసాగిరి. ఆఁడనే వారి శిరములు భూమిపై దొర్లుచుండెను. కొందఱు మంటల కందకుండ నా కొమ్మమీఁదనుండి యీకొమ్మకు, నీకొమ్మమీఁదనుండి యాకొమ్మకును దుముకసాగిరి. ఈ చంక్రమణమువలన వటవృక్షము ఝంఝామారుత విక్షేపముచేనవలె గజగజ వడఁకపోసాగెను. ఏడెనమండ్రు విద్రోహులందకుండఁ జిట్టచివరకుఁబోయిరి; గాని రాజభటుల తుపాకిగుండ్లు వారిని విడువలేదు. విద్రోహు లందఱును నాశనమై పోయిరి. ఈతీరున విద్రోహులను నూపుమాపి మహేంద్రాదులు వెనుకకు మఱలిరి.

31

రెండుజాములరాత్రి యయ్యెను. జగమంతయు గాఢాంధకారపరివ్యాప్తమై చాల గంభీరముగ నుండెను. వాయువశమున నటునటుఁ జెదరియున్న మేఘశకలములు నక్షత్రకాంతినిఁగూడ మందగించుచుండెను.

ఈసమయమున అర్తమూరుగ్రామమునకుఁ బడమటి రాజమార్గమునఁ గొందఱాశ్వికు లతిగంభీరముగబయలుదేఱి వచ్చుచుండిరి. గుఱ్ఱపుడెక్కల తాఁకుడువలన బృథివి టకటకధ్వనుల నీనుచుండెను; గాని గుఱ్ఱములు మెల్లగనే వచ్చుచుండెను. ఇరుకెలంకుల గుబురుకొనియున్న మఱ్ఱిచెట్లచే రాజమార్గము గుహావలె భయంకరమై యున్నచోటికి రౌతులు వచ్చునప్పటికిఁ జెవులు గింగురుపోవున ట్లీలయొకటి వినవచ్చెను. తోడనే ముందరుగుచున్న రౌతు హరహరాయని గుఱ్ఱమును గశాఘాతము గావించి ముందున కుఱికి, తటాలున వెనుదిరిగి కత్తి దూసెను. అంతకుఁ బూర్వమే "హుషార్" అను ప్రోత్సాహవాక్యములు వినవచ్చెను. వెంటనే ప్రక్కలనున్న తుప్పలనుండి కొందఱు ముందునకు దూఁకి గుఱ్ఱముల మోఁకాళ్ళు విఱుగఁగొట్టిరి. గుఱ్ఱములన్నియు గీపెట్టుచు మోఁకారించెను. పతనవేగమును దప్పించుకొనుట రౌతులకుఁ జాలఁ బ్రయాసమయ్యెను.

అంతలో ముప్పదికాగడా లొక్కమారుగ నాస్థలమును పట్టపగలుచేసివేసెను. ఇరుతెగలవారు నొకరి నొకరు బాగుగ జూచుకొనిరి. రౌతులకు—భుజంగరాయనితోఁ గలిసి పులిబూసువచ్చుచున్న హంతకులకు విన్నఁబాటొదవెను; గాని వారు వెంటనే కత్తులుదూసిరి. అంతకుఁ బూర్వమే కత్తిదూసియున్న మొదటిరౌతాతఁడు—చంద్రనారాయణునితమ్ముఁడగు మహేశ్వరుఁడు గుఱ్ఱము దిగి దురంతకులపైఁ బడెను. రాజును బ్రసాద రాయఁడును గూడఁ దూఁకిరి; గాని ప్రసాదరాయఁడు భుజంగునిమీఁది కుఱుకుటఁజూచి రొంక యనునుఁ దట్టు పడెను. అయిన నంతకుఁ బూర్వమే భుజంగుని వక్షఃస్థలము నందలి కవోష్ణరక్తమునఁ బ్రసాదరాయని ముకుందగిరి బల్లెము పదార్పణము గావించెను.

పోరు ఘోరమయ్యెను. ఈకల్లోలమును జూచిగుఱ్ఱము లెట్లో తప్పించుకొనిపోయెను. చాకలవాండ్రదతిచను తొక్కరముగఁ దనపైఁబడఁబోవు నాశస్త్రఘాతములను దప్పించుకొనుచు రాజపక్షమున కనుకూలముగ సంచరింప సాగిరి. రాజును, తానేదారుఁడునుగూడ నొక్కమాఱుగ నొఱలనుండి ఖడ్గములు దూసిరి. కాగడాలకాంతిలో నారెండు ఖడ్గములును జిగచకల నీనుచు శత్రువీరులకుఁ గన్నులు పోఁగొట్టుచుండెను. యోధులకెల్లరకును ఖడ్గ

ములును, బల్లెములునే సాధనములయ్యెను. ఈసంకెల సమరమునం దుపాకులు తీయుటకు నవకాశము లేకపోయెను.

రాజును, ఠాణేదారుఁడును గూడ ననేకవిధములఁ బ్రయత్నించిరి; గాని భుజంగరాయఁడుమాత్రము వారి కందఁడయ్యెను. ద్రోహియగుటనో, మఱియేకారణమువలననో యాతఁడు మహేశ్వరునితోఁ జోరఁజొచ్చెను. యువనులు చాల స్ఫురద్దలతోఁ బోరసాగిరి. రాజసాన్నిధ్యము వలన రాజభటుల తెగువయు, ధైర్యము నంతకుమించి పోయెను. ఇట్లు కొంతతడవు జరుగునప్పటికి విద్రోహుల సంఖ్య క్షీణించెను. రాజభటులు వాండ్రనందఱను బంధించివేసిరి. మఱియొకక్షణములో మహేశ్వరుఁడు భుజంగరాయనిఁగూడ బద్ధునిఁ గావించివేసెను.

ఈసంగతి రాజపక్షమువారి కందఱకును తెలిసిపోయెను. తోడనే "మహారాజావారికి జయము, ఠాణేదారువారికి జయ"మని యానందధ్వాన ముప్పతిల్లెను. మహేశ్వరుఁడు భుజంగరాయని కాలుచేతులుకట్టి కాళ్ళచెంతఁ బడవైచినపుడు రాజునకుఁ గలిగిన విజయానందము నెవరు వర్ణింపఁగలరు? అయినను గరుణించి విడుచుటకు రాజు ద్రోణభట్టారకుని వంటివాఁడు గాఁడు. ఇది యట్టి ప్రసంగము గూడఁ గాదు. రాజు చేతులుజోడించుకొని

యెదుట నిలిచియున్న మహేశ్వరునిఁ జేరఁబిలిచి వీఁపు తట్టుచు "మహేశ్వరా, నీచే భుజంగరావు బద్ధుఁడగుట నిజమే గాను. నీ సాహసము మాకుఁజాల మెప్పుగలిగించినది. రామచంద్రపుర సంస్థానము నల్లకల్లోలము చేయుచున్న పిచ్చియేనుఁగను వశంగదీసిన నీ బాహుబలము సంస్తవ నీయ" మని బుజ్జగించెను. పిదప రాజు ప్రసాదరాయనిఁ బిలిచెను; గాని యాతఁడెక్కడ?

రాజు నలుదిక్కులనుజూచి మఱలమఱలఁ బిలిచెను. అప్పటికిని ప్రత్యుత్తరము రాకపోవుటవలన రాజునకు నపాయశంక గలిగెను. మహేశ్వరుఁడుగూడఁ జాల భయపడెను. రాజభటు లన్వేషణము ప్రారంభించిరి. మహేశ్వరుఁడు వెదకివెదకి యొకయవనుని కళేబరమునుండి ప్రవహించు రక్తపుఁగాల్వలోఁ దడియుచుఁ బడిపోయియున్న ప్రసాదరాయనిఁ జూచెను. తోడనే యాతఁడంతయుఁ దలక్రిందులై పోయెనని యఱచి కూలఁబడిపోయెను. రాజుగుండె గుబాలు మనియెను. గడగడఁ వడఁకుచున్న కాళ్లతో నాతఁ డెట్లో నడచిపోయి ప్రసాదరాయనిచెంతఁ గూలఁబడెను; ప్రసాదరాయని విశాలవక్షమునఁ గాను విఱిగిపోయిన బల్లెపుటలుఁగు లోఁతుగఁ గ్రుచ్చుకొని చాల బాధించుచుండెను.

ఈస్థితినిజూచిన వెంటనే రాజునకు నిరాశ గలిగెను.

మహేశ్వరుఁడు తెల్లబోయి చూడసాగెను. రాజభటులు శోధనము ప్రారంభించిరి. బద్ధులైయున్న శత్రుభటులొకటి రెండుసారులు ఆనందముతోఁ గేకలువేసిరి. వెంటనే రాజభటులు వాండ్రను బండ్లూడునట్లు చెప్పుదెబ్బలుఁగొట్టి విడిచిరి. ప్రసాదరాయునికిఁ దటస్థించిన యవస్థఁ దెలిసికొని భుజంగరాయఁడుమాత్రము చాల వగవసాగెను.

ఒకింతతడవునకుఁ గొంచెము శక్తి తెచ్చుకొని ప్రసాదరాయఁడు రాజుతో నిట్లు చెప్పెను. "నేనిట్లయితి నని మీరు విచారింపవలదు. హంతకులు నాయకునితోఁ గూడఁ బట్టువడినందులకు సంతోషము. విద్రోహులను నాశనముచేయు ప్రయత్నమునఁ బ్రాణాపాయము సంభవించుట నాకు మిగుల గౌరవకారణము. మహారాజా! ఏలినవారి సేవకకుటుంబము నెడలఁ జూపిన యాదరము త్రికాలములందు ససమానము. ఏలినవారిని జిరకాలము కొలుచుట కవకాశములేకపోయెనను విచారము తక్క నాకన్యవిచారములేదు. నాయంతమిఁకగడియలోనున్నది. నాయంత్యసమయమున మాతల్లి రాణిని, నా ప్రాణమిత్రుఁడు యువరాజును, కుమారస్వామిని, మహేంద్రుని, జానకీరుక్మిణులను, శచీరాధలను, మేనత్తమేనమామలను మమ్ము కన్నబిడ్డలవలెఁ బెంచిన వంటలక్క వెంకమ్మ పిన్నిని, నాకుడిభుజమగు భీమారెడ్డిని, జగ్గయ్యను ఒక్క మాఱు చూపిన నాకదియే పదివేలు"

ఈమాటలు వినుటతోడనే రాజుగుండెలు నీరై పో యెను. తోడనే రామాతనికంట నొక్కసారిగా బాష్ప లహరి యవ్యాహతముగఁ బ్రవహింపసాగెను. ప్రసాద రాయఁ డూరడించినపిదప రాజు గ్రామమునకుఁ బోయి పాలకీగొనిరమ్మని మహేశ్వరున కాజ్ఞాపించెను.

32

మహేంద్రుఁడు, భీమారెడ్డి, చంద్రనారాయణుఁడు కాల్బంటులను వెంటనిడుకొని వచ్చి దుఃఖసాగరమునఁ గూలిపోయిరి. మఱి కొంతసేపటికి యువరాజును, కుమార స్వామియుఁగూడ వచ్చి యాయనంత విచారసాగరము నందే పడిపోయిరి. ఈస్థితి యంతయుఁజూచి యెచ్చటి భటు లచ్చటనే కూలఁబడి విచారింపసాగిరి.

ఇట్లొక పదినిముసములు జరుగునప్పటికి మహేశ్వ రుఁడు పల్లకితోఁగూడ వచ్చెను.

రాజు, యువరాజు, కుమారస్వామియుఁ బ్రసాదరా యని నతిజాగ్రత్తతోఁ బల్లకియందుఁ బరుండఁబెట్టిరి. బోయీలకుఁ దెలుపవలసిన వన్నియు ముగిసిన పిదప నెల్లరును బయలుదేఱిరి. అందఱును గాలినడకనే రాఁ దొడఁగిరి. భీమారెడ్డి బన్ధులను జాగ్రత్తగాఁ జూచుటకు నియమింపఁబడెను. కాగడాల ప్రకాశము దారిపొడుగున

గాఢాంధకారమును జీల్చి చెండాడు చుండెను; గాని
దుఃఖాంధకారమును బాపు ప్రకాశ మిప్పు డెక్కడ
నున్నది?

ఇందఱు నడచివచ్చుచున్నను జీవ చిటికుమనినను
వినఁబడు నంతటి నిశ్శబ్దముగా నుండెను. అప్పుడు సమీ
పమునందే యున్న భీమాగౌడ్కుఁ భుజంగరాయఁ డిట్లు
చెప్పెను. "నేనెప్పుడు నిట్లగునని తలఁపలేదు. ప్రసాదరా
యఁడు నాపైఁ బ్రబలవైరము వహించినను ఈవ్యవహా
రము ప్రారంభించిన పిదప నేను చనిపోయినను సరియే
గాని ప్రసాదరాయఁడు నిరపాయుఁడై నూఱేండ్లు జీవించి
దేశవిఖ్యాతినిఁ బడయవలెనని కోరుచుండువాఁడను.
భట్టాచార్యులవారి హత్యను గుఱించి యెట్లో నామన
స్సును సమాధానపెట్టుకొనుటకైనను కారణములున్నవి;
గాని ప్రసాదరాయుని వధనుగుఱించి కల్పించుకొనుటకుఁ
గూడ హేతువులులేవు. నేను చేసిన పాపముకంటె రామ
చంద్రపురసంస్థానము చేసిన పుణ్యము గొప్పదైనచోఁ
బ్రసాదరాయఁ డీ యపాయకర స్థితినుండి విముక్తుఁడు
కావచ్చును."

అంతటను గాంభీర్యము విరాజమానముగ చుండుట
వలన నిది యెల్లరకును వినవచ్చెను. "అంతయుఁ జక్క
గించితిగా" యని ప్రసాదరాయఁడు రాజు నడిగెను.

వింటినని రాజు ప్రత్యుత్తర మిచ్చిన తరువాత నాతఁ డిట్లు చెప్పెను. "ప్రభువులు సూక్ష్మజ్ఞులు. సరి. వారికి విన్నవింపవలసిన దేమియు లేదు. నావిషయమున భుజంగ రావుని ప్రాణభయము నిష్కారణమని నమ్ముటకు నా కెట్టి యభ్యంతరమును లేదు. అయినను ఆతఁడు చేసిన ప్రయత్నము మిగుల నింద్యమైనది. ఆతనికి మా గ్రామవాసులవలనఁ దీవ్రావమానము కలుగుట నిజమే; గాని యందులకుఁ దగిన ప్రతిక్రియ కొల్లగొట్టుటగాదు. పైసన్నయమువలన మాటలతోఁ బోవు వ్యవహారము రక్తపాతమైనఁ గాని శాంతించినదిగాదు. ఏలినవారు భుజంగునిఁ దగినట్లు శిక్షింపకున్నచో నియమస్థితి కపాయము సంభవించును. ఇట్లే మఱికొందఱుగూడ నేవో కొన్ని కారణములను బురస్కరించుకొని యుక్తమార్గమును విడిచి క్రూరకృత్యములను జేయుటకు సాహసింపకుండుటకుఁ గూడ భుజంగుని శిక్షింపవలసియున్నది. అది దేవరకే విశదము."

ఇదియంతయు విని రాజు "బాబూ, అంతయు నెఱుఁగుదును. నీవు మాట్లాడవలదు" అనియెను. మఱల గాంభీర్యము విరాజమానమయ్యెను.

33

చంద్రనారాయణుఁడు వచ్చి తలుపు తెఱువుఁ డనునంత దనుక మాధవశర్మకు స్తిమితములేదు. గుమ్మము దాటు

కుండ స్త్రీలను నిలుపవలసిన భారము తొలఁగినంతటనే రగుల్కొనుచున్న విచారాగ్ని యుబ్బెత్తుగ నెగసి, ప్రసాదరాయనిఁ జూచినతోడనే యాతని హృదయమును దహింపివేయసాగెను. "బాబూ! నీకప్పుడే నూరేండ్లు నిండిపోయినవా" యను నొక్కమాటయు నెట్లో వెలువడిన తరువాత నాతని కంఠస్వరము పూర్తిగ స్తంభించి పోయెను. అంతలో మహేంద్రుఁడు వచ్చి కౌఁగిలించు కొనియెను; గాని యిద్దఱునుగూడ మాట్లాడఁజాలక పోయిరి. ఇరువురనేత్రముల నుండియు బాష్పలహరి యవ్యాహతముగఁ బ్రవహింపసాగెను.

చంద్రనారాయణుఁడును మహేశ్వరుఁడును లోనికి బోయి యొకపట్టెమంచముఁ గొనివచ్చి యంగణమునఁ బఱచిరి. తోడనే కుమారస్వామియు మహేంద్రుఁడును బ్రసాద రాయనిఁ గొనివచ్చి దానిపైఁ బరుండపెట్టిరి. తనస్థితి జూచుకొని ప్రసాదరాయఁ డప్పుడుమాత్ర మనుస్సరని నిట్టూర్పువిడిచెను. ఇంతలో రూపొందిన శోకదేవతలవలె రాణి, రాధ మున్నగు స్త్రీలందఱు నంగణము ప్రవేశించి ప్రసాదరాయని చుట్టును మూఁగిరి. రాధ ప్రసాదరాయని చేతులుపట్టుకొని "జీవితేశ్వరా, అవతారము చాలించెదవా!" యని గోడ్చెను. రుక్మిణి "అన్నా, మమ్ము విడిచిపోయెదవా" యని యేడువసాగెను. జానకి "అన్నా

మాకిక దిక్కెవ్వ" రని విలపింపఁజొచ్చెను. శచి యెల్లగ కంఠెను ఘోరముగ నాక్రోశింపఁదొడఁగెను. మాధవ శర్మ గృహిణి, కుమారస్వామి తల్లిగూడ వగచెను. వెంకమ్మ "చిట్టితండ్రీ, వాసుదేవుని కన్నులకు నీవే గుఱి యైతివా" యని రోదనము చేయసాగెను.

పదినిముసములవఱకును ప్రసాదరాయనికి స్పృహ రాకుండుట కవకాశమే చిక్కదయ్యెను. అప్పుడెట్లో తెలివి తెచ్చికొని యాతఁడు రాధను జూచి "దేవీ, నీవింతభీరురాలవని యెన్నఁడును దలంపనై" వనియెను. జానకిని, రుక్మిణినిఁజూచి "మీరింతగా వగచెదరా? మీరింతకంటె నెక్కుడు విచారించినను నన్ను బ్రతికింపఁగలరా? మున ముందర మేడ్చియు నాయనగారిని బ్రతికింపగలిగితిమా?" యనియెను. రాణి నారసి "అమ్మా, నీకుఁగూడ నజ్ఞానమా? నీవీ పసిపాపల నూరడింపవలదా" యనియెను. శచీదేవినిఁ దక్కినవారినిఁగూడ నిట్లే యాశ్వాసించెను. అప్పుడు ప్రసాదరాయఁడు రాజును, రాణినిఁజూచి యిట్లనియెను. "నేను కేవలము దురదృష్టవంతుఁడను. చిరకాలము మీసేవఁజేసికొనుటకుఁ బెట్టిపెట్టనైతిని. సర్వమును నాకీ యిరువదియైదేండ్ల ప్రాయమునందే తీఱిపోయినది. మీరిఁక నన్ను మఱచిపోవలెను. మానిమిత్తము మీరనుభవించిన శ్రమలకును, మాయెడల మీరుచూపిన

ప్రేమునకును మితిలేదు. ఈక్షుద్రసేవకునియెడలఁ దాము చూపిన యాదరము నారసి లోకమంతయు నాశ్చర్యపడి పోవుచున్నది. అతిపరిచయమువలన మేము మీగౌరవమును దెలిసికొనఁజాలక అపచారములుచేసితిమి. ఇదియంతయు సహించుకొనన మీయాత్మౌన్నతినిఁ గొలువ నెవ్వరితరము? సాల గ్రామమును గాళ్లతోఁ ద్రొక్కిన తరువాత నీక మన్నింప నెంతప్రార్థించినను లాభమేమి? అయినను ఇప్పుడు నాకు శేషప్రార్థన మేమనఁగా? మీరిఁక మావలననైన సకలాపరాధములను మఱచిపోవలెను. కన్నులు తెఱువని పసిబిడ్డని, మామహేంద్రుని మీపాద కమలములచెంత నిడుచున్నాను. అంతకంటెను లోకమెఱుఁగని పసిపాపలు, నాకూర్మిచెల్లెండ్రగు జానకీ రుక్మిణులుగూడ మీపాదములు నాశ్రయించుకొనియున్నారు. నన్నుగురించి యనేకశ్రమ లనుభవించిన క్షమాశాలి బుద్ధిబాహుబలముల సాటిలేని మేటి, నాకూరిమిబావ కుమారస్వామి మీపాదసేవకుఁడు. మీకంటె మాకుటుంబమునకు వేఱు దిక్కులేదు. ఈ యవసానకాలమున నీదీనుఁడు మిమ్మొక వరము ప్రార్థించుచున్నాఁడు. అది క్రొత్తదిగాదు. మేమిదివఱకే దాని ననుభవించుచున్నాము. అయినను మఱలమఱలఁ గోరుటవిపన్నుల లక్షణము. నేనిప్పు డభయమును వేఁడుచున్నాను.

మాకుటుంబ మంతయు మీపూర్ణ రక్షణమును గోరు
చున్నది. మీయంగీకారము నాచెవులంబడిన నాకింతియే
చాలును" రాజదంపతులు శోకాతిరేకమ్మునం గొంత
తడవు మాట్లాడంజాలక తుదకిట్లనిరి. "అంతయుం గాల
క్రిందుమై పోయినది. మీకుటుంబము మాసంస్థానమును
గాపాడినది. అట్టిచో మేము మీకుటుంబమును రక్షించె
దమని చెప్పుటకు నోరాడకున్నది. అయినను నీవు మిగి
మోటపెట్టుటవలన నీకభయమిచ్చుచున్నాము. బాబూ!
మీకుటుంబమును గుఱించి నీ కేమియుం జింతవలదు"
ఇట్లు చెప్పునప్పు డాదంపతులు చాల విచారించిరి.

పిమ్మటం బ్రసాదరాయని చూడ్కులుయువరాజుపైం
బ్రసరించెను. ప్రసాదరాయఁడు కుమారమహీపతి చేతులు
పట్టుకొని యిట్లనియెను. "ప్రభుకుమారా, నాయెడల
నీవు రాజకుమారభావమును మఱచిపోతివి. మీతల్లిదం
డ్రులకంటె నన్నెక్కుడు ప్రేమించితివి. మన మిరువుర
మును గేవల మొక్కతల్లికడుపునం బుట్టిన యన్నదమ్ము
లవలె మసలితిమి. ఈచనవువలన నీవు రాజకుమారుఁడ
వను మాటయే నేను మఱచి పోయితిని. ధీమణీ, నీవు
నన్నుం జూచి "నీవునాకు సాచివ్యముచేయ నంగీకరింపవేని
నేను సింహాసనమే యెక్క" నని పలికితివి. ఇంక నాయెడల
నీకుం గల యనురాగమునకును, దయకును, మైత్రికినిం

భారమెక్కుడిది? నాకంతకంటె గౌరవ మేమిగలదు?
మిత్రుఁడా, యింక నన్ను మఱచిపొమ్ము. ప్రసాదరాయుఁ
డనువాఁడు పుట్టనే లేడని యనుకొనుము. ఇఁక నీహృద
యమును మహేంద్రునిదెసకుఁ ద్రిప్పి నీయనురాగలహరి
నాతనిమీఁదికి మఱలింపుము. నిన్ను సేవించుటకు మహేం
ద్రుఁడు సర్వసిద్ధుఁడు. కుమారస్వామిని మఱపవలదు.
అతఁడు సానలుదీరిన జాతిరత్నము. నీవాతనిని జాగ్ర
త్తగా నుపయోగింపుము. రామచంద్రపురసంస్థానభార
మును మాకుటుంబరక్షణభారము నీభుజస్కంధములపై
నొక్కుమాఱుగఁ బడును. రాజపుత్రా! నీవు సార్వభౌ
ముఁడవై వెలయుదువుగాక."

యువరాజునకు దుఃఖమువచ్చెను. "మిత్రమా, నిన్ను
విడిచి నేనుండఁజాలను. నిన్నుజూచుకొని నేను చేసిన
భావికల్పన లన్నియుఁ గేవలము మరుమరీచికలై పోయి
నవి. నీయనుగ్రహమున్న నేను రామచంద్రపురసంస్థాన
మును విలాసముగఁ బాలింపఁగలననియు, సార్వభౌముఁ
డనగుట క్షణమనియుఁ దలంచితిని; గాని యిట్లగునని
యూహించుట కెన్నఁడు నవకాశమే కాలేదు." అని
చెప్పి యాతఁడు మఱియొకమాఱు దుఃఖించెను.

అపుడు ప్రసాదరాయని చూడ్కులుమాధవశర్మపై
బ్రసరించెను. తోడనే కన్నుల నీరు గిఱ్ఱునదిరుగ మాధవ

శర్మ దగ్గరకు వచ్చి కూర్చుండెను. ఆతని వదనముల నంటి ప్రసాదరాయఁ డిట్లు చెప్పెను. "మామా! నీకేమి చెప్పగలను? ఇందు నీకుఁ గానివారెవరు? అందఱును బసిపాపలు. అన్నియుఁదినుటర్హ్మెన నెఱుఁగరు. మాయమ్మ మమ్ము నీయొడిలోఁ గూర్చుండఁబెట్టి పోయినది. నీవు మాకేమియు లోటు చేసి యెఱుఁగవు. "కడుపునఁబుట్టిన బిడ్డలులేని కొఱఁత మీవలనఁ దీఱిన" దని మమ్ముఁ జూచి యనేకపర్యాయములంటివిగదా? మేమజ్ఞానులము. మిమ్మనేకవిధములఁ గష్టపెట్టితిమి. అన్నియు సహించితివి. ఇఁక ముందుఁగూడ నీపసిపాపల నిట్లే పెంపవలసిన దని నిన్నుఁ బ్రార్థింపవలసిన పనియేలేదు" ప్రసాదరాయఁడు మేనత్తకుఁగూడ నిట్లే చెప్పెను. "నాయనా. జరుగవలసినదేమియు నిలిచిపోదు. మీతల్లియు నేను నొక్కకడుపున నెప్పుడు పుట్టితిమో యప్పుడే నేను మీకల్యాణమును గోరవలసినవాఁడనైతిని. మీయభ్యుదయమునుజూచి నే నుప్పొంగిపోయితిని; గాని యిట్లగు నని కలనైనఁ దలంపలేదుతండ్రీ" యని మాధవశర్మ ప్రత్యుత్తరమిచ్చెను. ఆతని గృహిణిగూడ యుక్తరీతిని సమాధానము చెప్పెను. ఆదంపతు లిరువురునుగూడ దుఃఖోద్రేకమువలన నీమాటలు చెప్పలేక చెప్పలేక చెప్పిరి.

పిమ్మటఁ బ్రసాదరాయఁడు కుమారస్వామినిఁజూచెను. విచారసాగర ముత్తరంగిత మగుటవలనఁ గుమారస్వామి లేవలేక కన్నీరువిడువసాగెను. అదిచూచి ప్రసాదరాయఁడు "బావా, నేఁటితో మనకు శాశ్వతవియోగము గలుగుచున్నది. మఱల నొకరినొకరు గాన్పించుటయసంభవము. ఈయవసానసమయమున నొక్కమాఱు కౌఁగిలించుకొందువేని నేను నిర్విచారుఁడ నయ్యెద" నని చెప్పెను. అప్పు డెట్లో శక్తి తెచ్చుకొని "బావా, మంత్రోపదేశమునకు మాఱుగ నప్పగింతలుచేయుటకుఁబిల్చుచున్నావా?" యని కన్నులనీరుగ్రక్కుచు వచ్చి కుమారస్వామి, చెంగటఁ గూర్చుండెను. ఇరువురు నొక్కమాఱు కౌఁగిలించుకొనిరి. ప్రసాదరాయఁ డిట్లుచెప్పెను. "బావా, నీవు నాకు బెట్టనికోటవై కుడిభుజమవై నాజీవితరథమును నడిపితివి. యుక్తరీతులఁ జేఁదోడు వాఁదోడుగా నిల్చి రాజసభయందును విశేషసన్మానము గలిగించితివి. ఇఁకఁ గన్నులకైనఁ గాన్పింపదనుకొన్న నాయర్ధాంగలక్ష్మిని దెచ్చియిచ్చితివి. నాకొఱకింక ననేకకష్టములనుభవించితివి. పురుషసింహా! నీఋణము నెట్లుతీర్చికొందును? నీవు చిన్నవాఁడవు. ఆశీర్వచనయోగ్యుఁడవు. సుఖముగా వర్ధిల్లుమని దీవించుటకంటె నేనేమి చేయఁగలను? ప్రేమైకనిలయా! నాచెల్లెలు రుక్మిణి యేమియు నెఱుఁగని గోల. ఒకచెంపఁ

గొట్టిన నీవు నొక చెంపఁగొట్టిన బాలును దొరలు సుకు
మార. కేవలము ముద్దరాలు. నీమహామహిమ తెలిసి
కొనఁజాలదు; మాయామర్మము తెలియఁగని మృదు
హృదయ. గాని నీకంటె నన్యము లేదని నమ్మియున్న
అమాయకురాలు. ఆమెవలన నేమైన నపరాధము గలిగిన
క్షమింపవా? తలిదండ్రులులేని యాపసిబిడ్డను మనసిచ్చి
కాపాడవా? ఆమె చిన్నప్పటినుండియు నాయొడిలోఁ
పెరిగినది. దిక్కులేని ఆగోలకు నీకంటె దిక్కెవరుగలరు?
మఱియుఁ దమ్ముఁడు మహేంద్రుఁడు అంతకంటె నసహా
యుఁడు. కేవలము దుందుడుకు పిల్లవాఁడు. వానినిఁ బెంచి
యొకయింటివానినిఁ జేయవలసిన భారము నీమీఁదఁగూడ
మోపుచున్నాను. జానకి కేవలము నిరాధారురాలు.
మహేంద్రుఁడును రుక్మిణియునే యామెకుఁ బ్రాణము.
వారికిఁ గష్టములు గలిగిన నామె మనఁజాలదు. అంతయు
నీచేతఁగూడ నున్నది భట్టాభాగ్య మాని యిల్లు పడిపో
లేదని లోకమునకుఁ దెలియునట్లు చేయవలసినపని నీవంతు
సుమా." ఇదివిని కుమారస్వామికొంతతడవు నిరుత్తరుఁడై
"పురుషసింహా, ఈమాట లేల చెప్పెదవు? ప్రళయసాగ
రము జగత్తంతయు ముంచివేసినపిదప నీకుఁ జేయవలసిన
దేమిగలదు? నీ యపాంగవీక్షణమువలననే మాహృదయ
యంత్రములు నడుచుచున్నవి. నీవులేకున్న నిఁక మాకు

బ్రతుకెక్కడిది? నిన్ను ముంచివేసిన ప్రళయసాగరము మమ్ముల విడుచునా?" యని దుఃఖించెను.

పిమ్మటఁ బ్రసాదరాయఁడు మహేంద్రునిఁ జూచెను. వెంటనే మహేంద్రుఁ డేడ్చుచుఁ జెంతకువచ్చి కూర్చుండి "అన్నా! ఇఁక నాకప్పగింతలు చేయుట తరువాయి యున్నదా? నీపలుకులు నిశితభల్లములై నా హృదయమును భేదించుచున్నవి. అన్నియు వింటిని. ఎల్లవిషయముల నన్ను రక్షింపవలసినవాఁడవు నీవు నామీఁద సకల భారమును మోపుచున్నావా? ఎదుటికి రాకుండ నెట్లో నీ వెనుకనిలిచి కాలము గడుపవలయు ననుకొంటిని. అట్టి నన్ను ముందున కీడ్చుచున్నావా?" యని పలికెను. ప్రసాదరాయఁ డాతనిశిరము మూర్కొని "తండ్రీ, విచారమువలనఁ బ్రయోజనము లేదు. మనవంశమున నింతవఱకు నప్రయోజకుఁడు పొడసూపలేదు. నాయనగారు సర్వతోముఖ ప్రజ్ఞాధురంధరులగుటచే నాకీర్తికి భంగము రాకుండఁ గాపాడినారు. నామీఁదఁ బడవలసిన యాభారమంతయు నొక్కమాఱుగ నీపైఁబడినది. నీవు తొందరపడకుమా తండ్రీ! అన్నివిధములను నాయనగారి యంశ నీయందు సంపూర్ణముగనంకితమైయున్నది. నీసామర్థ్యమునెడల నాకేమియుసందేహములేదు. తండ్రిగారికాలమునఁ గంటె నీకాలమున మనవంశమునకుఁ గీర్తి పెంపందును.

అన్నియు నీకుఁ దెలియును. ఎప్పుడెప్పుడు నీకుఁ గార్యాలోచనము తోఁపకుండునో యప్పుడప్పుడెల్ల నాయనగారి పాదపద్మములను స్మరించుకొనుచుండుము. తోడనే నీకు నవశక్తి యొదవుచుండును. మహారాజావారిని భక్తితోఁ గొలువుము. కుమారస్వామి సాక్షాత్తుగఁ దారకాసురభంజకుఁడగు కుమారస్వామియని తెలిసికొనుము. ఆతని యనుగ్రహముగూడ నాశింపుము. ఆపదలయందధైర్యమునలదు. నేఁడుచేయవలసినకార్యము రేపటివఱకును నిలుపఁబోకుము. మనస్సునకెక్కని పనినిఁ జేతికి రానీయకుము. అట్లయిన నీసంసారసాగరమున నీవు దరి జేరఁగల"వని చెప్పెను. మహేంద్రుఁడీమాటలన్నియుఁ జాల విచారముతోడను జాలశ్రద్ధతోడను విని అన్నపదముల నంటెను.

పిదపఁ బ్రసాదరాయఁడు జానకినిఁజూచెను. హఠాత్తుగ నామెహృదయమునవిచారసముద్రముపొంగిపొరలి యుక్కిబిక్కిరిచేసివేసెను. ఆమె 'తండ్రీ,నావంతువచ్చినదా!' యని మాఱువలుకఁజాలకపోయెను. "తల్లీ, సెలవిమ్ము. నిన్నుజూచిన నాహృదయము వ్రక్కలై పోవుచున్నది. చెల్లెలవేగాని తల్లివలె రక్షించితివి. నన్ను దండ్రివలెఁ జూచితివి. వదినెను దల్లియని పూజించితివి. అమ్మా, నీవంటి రమణీమణి యిఁకఁ బ్రపంచమునఁ గాన్పింపదు. ఇఁకనేమి

చేయఁగలము? నన్ను మఱచిపొమ్ము. మహేంద్రుఁడు బాలుఁడు, శచి యేమియు నెఱుఁగని బేల. రుక్మిణికి సంగతి చెప్పనక్కఱలేదు. నీవిఁక వారినిరక్షింపుము. వారికి నీవే పెద్దదిక్కు" అని చెప్పి ప్రసాదరాయఁడు రుక్మిణి దెసఁ జూడ్కులు సారించెను. శోకాతిరేకమున్న మాట రాక జానకి నిశ్చేష్టయయ్యెను.

ప్రసాదరాయఁడు తనదెసఁ జూచినంతనే రుక్మిణి హృదయము సహస్రధా విదారితంబై పోయెను. తోడనే యామె యన్నగారిచేతులు పట్టుకొని "అన్నా, వరుస బెట్టి యప్పగింతలు చేయుచున్నావా!" యని వగనసాగెను. ప్రసాదరాయఁ డిట్లు చెప్పెను. "చిట్టితల్లీ! వగచినఁ బ్రయోజనము లేదు. నిన్నుజూచిన నాగుండె నీరయిపోవు చున్నది. ఏమియు నెఱుఁగవు. ముక్కుపచ్చలారని పసి పావవు. నాచేతులలోఁ బెరిగితివి. సంపూర్ణముగ నీసౌభాగ్యమును నేను చూచుటకు నోచిపుట్టనైతిని. ఏమిచేయఁ గలము? చెల్లాయీ, ఇఁక మీకు లోపములు కలుగవు. పెద్దల యాన మీఱకుము. నీభర్త చాల గొప్పవాఁడు. నీకనుకూలుఁడు. అతనిని సేవించుకో. జానకినిఁ గన్న తల్లిగా భావింపుము. మహేంద్రుని యభ్యుదయమును గోరుకొనుము. శచి చిన్నపిల్ల. ఆమెను ప్రేమింపుము. మనకు మేనత్తమేనమామలు తల్లిదండ్రులు. వారి హృద

యములకు వెట్ట గలిగింపకుము. భట్టాచార్యులవారి వంశ మర్యాద నీయందును, జానకియందును మూర్తీభవించి యున్నది. దానిని గాపాడుము. నీయత్తగారు కష్టసుఖము లెఱిఁగిన సాధ్వి. సీతవంటి నామెకుఁ బ్రేమాస్పదము లేదు. ఆమెను బూజింపుము. మహారాణి మిమ్ము మఱచిపోదు. ఆమె దేవీస్వరూపిణి. ఆమెనుగూడ సేవింపుము" అదివిని రుక్మిణిగూడ శోకావేగమ్మున మాట్లాడఁజాలకపోయెను.

తరువాతఁ బ్రసాదరాయనిచూపులు శచీదేవిపైఁ బ్రసరించెను. తోడనే యాముద్దుబాల "నాకుఁగూడ నప్పగింతలు చేయవలెనా వదినే" యని రాణినిఁ గౌఁగిలించుకొని యేడువసాగెను. జానకియు, రాణియు నామె నోదార్చిరి. ప్రసాదరాయఁ డిట్లు చెప్పెను. "తల్లీ! నీ వొక్కతవే యిప్పుడు మావంశమున కాధారమవై యున్నావు. మహేంద్రుని బ్రతుకంతయు నీయఱచేత నున్నది. జానకి నిన్ను గన్నబిడ్డవలె రక్షించును. రుక్మిణినిఁ గడుపునఁగన్న బిడ్డయని భావించుకొనుము. రాణినిఁ బ్రసన్నురాలినిఁ జేసికొనుము. సకలైశ్వర్యములతో నీవు నూఱేండ్లు వర్ధిల్లుము" ఇదివిని శచి యదే పనిగ నేడువసాగెను. మఱల నోదార్చుట చాలఁ గష్టమయ్యెను.

34

"ప్రసాదరాయఁ డంతయును జెప్పును; గాని రాధకే మియుఁ జెప్పఁడేల? ఆమె మాటయే యెత్తఁడేల?" ఈ సందేహము కొంత రాణికిఁ గలిగెను. పిదప జానకికిఁ గూడఁ దోఁచెను. పిదప నందఱకును గలిగెను. రాధ మాత్రము నిశ్చలయై భర్త చెప్పుచున్న దంతయు వినుచుండెను. ఈవిషయమునఁ బ్రసాదరాయని భావమేమో, రాధ యదెంతవఱకును గ్రహించెనో యెవరు చెప్పఁ గలరు? ప్రసాదరాయఁడే గంభీరుఁడనుకొనిన రాధ యంత కంటెను గంభీరహృదయ. ఆగభీరహృదయములలో నేమి కల్పనలు ప్రవర్తిల్లుచున్నవో?

శచీదేవిని గీవించుట యైనతరువాతఁ బ్రసాదరాయఁడు రాధకేదో చెప్పునని యందఱును దలంచిరి; గాని దీనికి వ్యతిరేకము జరిగెను. ప్రసాదరాయఁడు కుమారస్వామి తల్లిని, వెంకమ్మను బిలిచి వారికిఁగూడ నప్పగింతలు పెట్టెను. పిదప భీమారెడ్డినిఁ బిలిచెను. ప్రసాదరాయని పలుకు లన్నియు వినుచు, విచారభరమ్మున మాటుమాటలాడఁజాలక గోడకుఁ జేరఁబడినిలిచి యున్న భీమారెడ్డి ప్రసాదరాయని యెదుటికివచ్చి చేతులు జోడించుకొని, కన్నుల నీరు గ్రక్కుచు "ప్రభూ!

ఈసేవకుని యెడలఁ గలప్రేమకుఁ గృతజ్ఞుఁడను; గాని
మీపలుకులు ములుకులై హృదయభేదనము గావించు
చున్నవి. ఈయధీరున కేమి చెప్పఁదలఁచితిరి? ఈయశ
క్తుని వలన నేమి నిర్వహింపఁబడునని యూహించితిరి?
వెంటరమ్మని సెలవిండు. బ్రతుకుఁదెరువు నుపదేశింప
వలదు" అని ప్రార్థించెను. ప్రసాదరాయుని కంగోటితోఁ
దృష్టి గలుగలేదు. దగ్గఱకు వచ్చి కూర్చుండుమని
చెప్పెను. అప్పుడు భీమారెడ్డి యింకను జేరవచ్చి మోఁకా
రించెను. ఎన్ని విధములఁ జెప్పినను గూర్చుండక పోవుటఁ
జూచి ప్రసాదరాయఁ డాతని చేతులు పట్టుకొని యిట్లు
చెప్పెను. "నీవిపుడు చావఁగోరుటవలనఁ బ్రయోజనము
లేదు. రామచంద్రపుర రాజ్యలక్ష్మి యింకను నీ సేవను
గోరుచున్నది. నీభావికాలము చాల నున్నతమైనది. నీ
శక్తి నీ వెఱుఁగవు. పులిబూరు తానా నీబాహుబలమును
నమ్ముకొని యున్నది. నీయనంత సామర్థ్యమువలననే పులి
బూరు గుట్టపుదండు వైరిగర్వనిర్భేదకమై వెలయఁగలిగి
నది. నీవలన మీకులమున కెంత వన్నెగలిగినదో నీకేమి
తెలియును? సాంగ్రామిక వ్యాపారములలో భట్టాచా
ర్యులవారి హృదయమునఁ బ్రథమస్థాన మాక్రమించిన
నీవు వీరలోకమున కెంతటి గౌరవము తెచ్చితివో రామ
చంద్రపుర సంస్థానమునఁ దెలియని దెవ్వరికి? భట్టాచా

ర్యులవారి పదాంకములను విడువఁజాలక మహారాజావారి సాన్నిధ్యమునుగూడ నుపేక్షించిన నీగురుభక్తికిఁ బార మెక్కడిది? వీరమణీ! నీ వియోగమును నేను భరింపఁ జాలను. అయినను జేయునదిలేదు. ఈవిః శ్రుతినిమిత్తమవశ్యము. నీవు సర్వసేనాధిపత్యమును నిర్వహించుచుండఁగాఁ జూడ వలయునని యెంతో ముచ్చటపడితిని. నేను బ్రతికియుంటి నేని చూచియుందును; గాని యావిషయమును గుఱించి యిప్పు డేమనుకొనిన నేమి ప్రయోజనము? ఇఁక నివ్వటి నావిశేష ప్రార్థన మేమనఁగా? మహేంద్రుఁ డున్నాఁడు. ఆ గురుపుత్రునియం దనురాగ ముంపుము. ఏమియునెఱుఁ గని యాబాలుని నీవుపెట్టనికోటవై రక్షించెదవేని భట్టా చార్యులవారి కదియే గుఱుతర గురుదక్షిణ. అదియే నీకు శ్రేయస్కరము. ప్రభువులకు నీయెడలఁ బరమానుగ్ర హము గలదు. నీరాజభక్తి లోకమునకుఁ దెలియనిది గాదు. పులిబూరికి వీరభూమి యను బిరుదమును నిలువ వలసిన భారము నీభుజస్కంధముపై గలదు. అన్నియుఁ దెలిసిన నీకింతకంటె వేఱుగఁ జెప్పవలసిన దేమున్నది?”

ఇదివిని భీమారెడ్డి నగచుచు నిట్లుచెప్పెను. “ఇఁక నేనేమి చెప్పఁగలను? ఏమి చేయఁగలను? భట్టాచార్యుల వారిమరణమువలన నేనఱసచ్చియుంటిని. ఇప్పుడు మీరు నన్ను వాగ్బాణములచే మఱింత నొప్పించుట తగునా?

మీవలననైన మంచి యంతయు నాపై నారోపించుట యేటి ధర్మము? మిమ్ముఁజూచి నేను భట్టాచార్యులవా రని మఱచిపోయితిని; గాని యిప్పుడు గంభీరాంధకార కూపమునఁ గూలఁబడిపోయితిని. మీయనుగ్రహమువలన నాకుఁ గలుగుననుకొన్న భవిష్యత్సౌభాగ్యము కలలోని ముచ్చటయైపోవునని యెన్నఁడు నూహింపలేదు."

ఇదియైన తరువాతఁ బ్రసాదరాయఁడు రాధాదేవి ప్రస్తావన చేయునని యెల్లరునూహించిరి; గాని యాతఁడు జగ్గయ్యను జేరఁబిలిచెను. వారెల్ల సంశయమును దెల్లవోయిరి. జగ్గయ్య వగచుచు నెదుటకువచ్చి "ప్రభూ, ఇప్పుడు నా వంతువచ్చినదా? ఇట్టి కష్టసమయమున నీక్షుద్రసేవకు నైన మఱచిపోఁగూడదా? భల్లప్రహారమువలన గురుతర బాధ ననుభవించునప్పుడు గూడ నీదీనునకు నీహృదయ మునఁ జోటిచ్చుటవలన నేను సంతోషింపవలసినదే. అయినను నాకు విచారము కన్నులు గప్పివేయుచున్నది. మహారాజా, నిన్ను నాభుజములపై నెక్కించుకొని యాడించితిని. నాచేతులలోఁ బెంచితిని. నిన్ను చక్రవర్తి బిడ్డగా భావించితిని. నీయభ్యుదయమునుజూచి యానంద సాగరమున మునింగిపోవుచుంటిని. తండ్రీ! తుదకా యానందసాగరమును దుఃఖసాగరముగా మార్చివేసితివా? ఆసౌఖ్యమంతయుఁ గష్టముగాఁ దేల్చివేసితివా? నన్ను

జీవచ్ఛవము గావించివేసి స్వర్గమునకుఁ బోవుచుంటివా!
బాబూ! నాయేక పుత్రుని వియోగమునఁ గూడ నింత
దుఃఖ మెఱుఁగను. నాకడుపు చెఱువై పోవుచున్నది.
నీమాటలు నేను వినఁజాలను. ప్రభూ! మన్నించి నన్ను
మాఱచిపో" యని ప్రార్థించెను; నాఁడు ప్రసాదరాయఁడు
జగ్గిరెడ్డి చెంతను జేరఁబిలిచి యొకచేతు వీఁపుపై దట్టి
యిట్లు చెప్పెను. "జగ్గారెడ్డీ! భట్టాచార్యుల వారికి నీవు
నమ్మినబంటవై యుంటివి. నేను చిన్నతనము మొదలుకొని
నిన్న మొన్నటి వఱకును నీపై నెక్కి త్రొక్కితిని. నీకు
సౌఖ్యమున కవకాశము లేకుండఁ జేసితిని. అయినను
నీవు మనసులోఁ గూడ నామీఁద కోపమెఱుఁగవు.
త్రొక్కిన కొలఁది నానందించితివి. నాకొఱకు నీయేక
పుత్రుని గుఱించిన దుఃఖమునుగూడ మఱచిపోయితివి;
గాని నేను నీఋణము దీర్చుకొనఁ జాలకపోయితిని.
నిన్నెంతో సుఖపెట్టవలయునని యెన్నిమాఱులో తలం
చితిని. అయినను వ్యాపార బాహుళ్యమువలన నా యోచ
నలు విస్మృతములై పోయినవి. ఇఁక నాశయే లేకుండఁ
బోయినది. జగ్గారెడ్డీ! ఒక్కమాట చెప్పుము. నావలన
సంభవించిన కష్టములన్నియు మఱచిపోయెదవా? నాకృత
ఘ్నతను దలఁచుకొనుట మానివేసెదవా? నన్ను
మఱచి పోయెదవా?" "ప్రభూ! అట్లు చెప్పవల" దని.

జగ్గయ్య ఘోరాతిఘోరముగఁ విలపించెను. ప్రసాద
రాయఁడు మహేంద్రుని మఱలఁ బిలిచి యిట్లనియెను.
"తమ్ముఁడా! జగ్గయ్యను మఱచిపోకుము. మనవారితని చేతఁ
బెరిగితిమి. తొలుత మనచేత వింటినిఁ బట్టించినవాఁ
డతఁడు. నీచేతఁ దొలుతఁ దుపాకి ప్రేయించినవాఁ
డతఁడు. నాకును నీకు నాతనియెడలఁ గల యనురాగ
మంతయు నీవే చూపవలెను సుమా."

ఇఁకఁ బ్రసాదరాయని చూపులు రాధ దేవ మఱలు
నని మఱల నెల్లరును దలఁచిరి; గాని యిప్పుడు గూడ
నందులకు వ్యతిరేకమే జరిగెను. అతఁడు చంద్రనారాయ
ణుని మహేశ్వరునిఁ జేరఁబిలిచెను. సభల నెల్లరును
నిర్విణ్ణులైరి. అవశములై యున్న వారి హృదయములు
మాత్రము ప్రసాదరాయని యౌచిత్యమును గీర్తిం
చెను. విచారమువలన స్తబ్ధులై చంద్రనారాయణుఁడును
మహేశ్వరుఁడును జెంతకువచ్చి కూర్చుండిరి. ప్రసాద
రాయఁడు వారి చేతులుపట్టుకొని యిట్లు చెప్పెను.

"మనము సహాధ్యాయులము. భట్టాచార్యులవారు
మిమ్ము నాతో సమానముగఁ బ్రేమించిరి. మీకందులకు
మించిన గురుభక్తి గలదు. మీ పాండిత్యమును సర్వతో
ముఖము. గురువధగావించిన పాతకినిఁ బట్టుకొనిన మహా
గౌరవము కేవలము మీది. మీ సాహాయ్యము లేకున్న

నింత సులభముగా దురంతకులు పట్టువడుట కలలోని వార్త. రాజసభలో మీకు మహోన్నతసమ్మానము జరుగనున్నది. మీయభ్యుదయము దైవోద్దిష్టము. మీకుఁ గలుగనున్న గౌరవమును గనులారఁ జూచుటకు నా కదృష్టము లేనందులకుఁ జాల వగచుచున్నాను. నాకిట్టియవస్థ తటస్థించినందులకు మీ రెంతమాత్రమును వగవవలదు. మీమిత్రుఁడు మహేంద్రుఁడు గలఁడు. విపత్తులయందును, సంపత్తులయందును మీరాతనికి సమభాగులై యుందురేని భట్టాచార్యులవారి యాత్మ చాల సంతోషించును. మీకంతటను విజయము గలుఁగుఁగాత. మీరు మహారాజావారి సేవకులమను మాట యెల్లప్పుడును స్మరించుకొనుచుందురేని మీయభ్యుదయమునకు దేవతలుఁ గూడ విఘాతము గలిగింపజాలరు." పిదపఁ బ్రసాదరాయఁడు మహేశ్వరునితోఁ బ్రత్యేకముగ నిట్లుచెప్పెను. "సుకవీ, నీకవితాధార మహోత్కృష్టము. భట్టాచార్యులవారిమీఁదను, రాజావారిమీఁదను నీవుచెప్పినపద్యములు పీయూషతరంగితములు. నీకవిత్వముకంటె నా కాప్యాయకరమగు వస్తువులేదు; గావున నెప్పుడైన నీకుఁ దీఱుపాటు గలిగిన యెడలను నాయెడలఁ దయ యున్న యెడలను నన్ను దలఁచి యొక్కపద్యము గానముచేసెదవేని నాయాత్మ యానందించును"

అయ్యన్నదమ్ములు మఱలనగచి "మేము కేవలము దైవోపహతులము. లేకున్న భట్టాచార్యుల వారును మీరును నొక్కమాఱుగ రామచంద్రపురసంస్థానమను వంశ కారకూపమునఁ ద్రోసివేయుట తటస్థింపను. ఇఁక మాకుం దిక్కెవ్వరు? పరమానందముతో మమ్ముఁ దట్టుచు "సెబాసు మిత్రులారా!" యని మీరు మెచ్చుకొనుట కవకాశము లేనప్పుడు మాకుఁ జరుగబోవు సహవాసము పూర్ణానందకారణ మెట్లు కాఁగలదు? మా శ్రమకు మీరానందించిన జాలు ననుకొంటిమి. మేము దేనిని ముఖ్యముగాఁ గోరుకొంటిమో యది సంపూర్తిగలభించు టకే వీలులేనప్పుడిఁక మాకుఁ బ్రశంసయేల?" యని చెప్పిరి. మహేశ్వరుఁడు ప్రత్యేకముగ నిట్లు చెప్పెను. "రసికప్రభూ, నాకవిత్వమునకు జీవముపోసి, బైటకుఁ దెచ్చి, దానికి విలువగలిగించినవారు మీరు. నేను ప్రారంభించిన గ్రంథము పూర్తిగాక పూర్వమే మీరు స్వర్గమునకుఁబోవుట నాదురదృష్టమునకంటె వేఱేమున్నది." ఇట్లు చెప్పునపుడు మహేశ్వరుని కవితాధార యనర్గళమనుట కుదాహరణముగ నాతని కన్నులనుండి బాష్పధార యవ్యాహతముగ దొరలెను.

35

తాణిమున్నగు వారి హృదయములు మఱల నాలోచనాధీనములు కాకపూర్వమే ప్రసాదరాయఁడు రాధదేనఁ

జూచి "దేవీ, నీవేమందు" నని యడిగెను. ఇంతవఱకును
మిగుల గంభీరయైయున్న రాధ ముఖమండల మీమాట
వినిన తోడనే ప్రసన్నమయ్యెను. రాధ నిశ్చలయై ప్రసాద
రాయనిం జూచుచు "జీవితేశ్వరా, ఒకప్పుడు నీవు నన్ను
'నాకుం దగినభార్య' వని ప్రశంసించితివి. నేను నిన్ను
విడిచి భూలోకమునందే యుండిన నీకుం దగినదాస నగు
దునా?" యని పలికెను. "దేవీ, అట్లెన్నటికినిం గాదు.
నీవు నాకు యథార్థముగ దగినరాణివే యగుదువు. సం
దేహము లేదు. నీకుం దెలియని దేమున్న" దని యతి
ప్రేమతోం బ్రసాదరాయండు రాధచేతులు పట్టుకొని పలి
కెను. రాధ హర్షాశ్రుగద్గదయై మాట్లాడంజాలక పోయెను.

ఇదంతయు వినుచున్నవా రందఱును నిర్విణ్ణులైరి.
రాణిమాత్రము శీఘ్రముగం బ్రబోధితయై "ఇదియేమి
తలంపు తమ్ముడా! ఇంక రాధనుగూడ మాకుం గాన్పింప
కుండం జేయందలంచితివా? మాపై నంతనిర్దయ యేల
కలుగవలెను తండ్రీ! ఏమితల్లీ, నీకీబుద్ధి యేల పుట్టెను?
విచారసాగరమున మునింగిపోయియున్న మాకుం బ్రపం
చమే లేకుండం జేసెదవా?" యనియెను. తోడనే జానకి
"వదినే, మమ్ము విడిచిపోయెదవా?" యని రోదనము
ప్రారంభించెను. ఆమె వెనుక రుక్మిణియు, నంతకుంబూ
ర్వమే శచియుంగూడ నేడ్వందొడంగిరి. వృద్ధాంగనలుగుం

డెలు బాదుకొనసాగిరి. రాణిగూడఁ గన్నీరు విడువఁ జొచ్చెను. మహేంద్రుఁ డశనిపాతముచేతవలె నిశ్చేష్టుఁ డయ్యెను. కుమారస్వామియుఁ, గుమారమహీపతియు “ఇదియేమి ఘోరము పితాధిపతా” యని తెల్లవోయిరి. “ఏమి బాబూ, ఇట్లు తలంచితి” వని రాజాశ్చర్య చకితుఁ డయ్యెను. మాధవశర్మ తెల్లవోయెను. తక్కినవా రందఱును హాహాకారములు ప్రారంభించిరి.

ఎంతోకష్టముమీఁద మఱల నిశ్శబ్దత నెలకొనిన పిదప రాధయందఱితో నిట్లనియెను. “మీకు నాపైఁ గలఁ ప్రేమాదరము లపారములనియు, నావియోగమును మీరు సహింపఁజాలరనియు నేనెఱుఁగుదును; గాని నే నిఁక భూమిపైనుండిన నేమి సుఖమో తలంపుఁడు. చోరాపహరణకారణమున నాపతిమరణానంతరము నా కైహికజీవితము విషపూరితమై పోవును. నేనిప్పుడు నాపతితో సహగమనము చేసితినేని ఒకటి రెండు సంవత్సరములలో నాపేరీలోకమున విలుప్తమైపోవును. లేకున్న లోకసామాన్యధర్మము ననుసరించి నేనింకను నలువదియేండ్లో యేఁబదియేండ్లో లోకుల వాదోపవాదములకుఁ బాలుగావలసివచ్చును. ఆస్థితి యెంత దుస్సహమో యోచింపుఁడు. మీరందఱును నాసుఖమును గోరుటలో ననుమానము లేదు; గావున నే నాసుఖకారణమును నాభర్త

తోఁడి సమాగమునమునకు మీరాక్షేపణలు సేయఁగూ డదు. నేనిపుడే సగము చచ్చియున్నాను. నావిభుఁడు పాంచభౌతిక దేహమును విడిచినతరువాత నాప్రాణములను మీరెట్లును నిలుపఁజాలరు. అంతమాత్రమునకు మీరిపు డేల నిషేధములు చెప్పెదరు?"

జానకీరుక్మిణుల కింతటితోఁ దృప్తిగలుగలేదు. వారే డుపు మానలేదు. శచి యీమాటలనే వినలేదు. అప్పుడు రాణి "తమ్ముఁడా! నీవైన రాధ నీప్రయత్నమునుండి మఱలింపరాదా?" యనియెను; గాని తోఁడసేయాతఁడు "అక్కా! రాధసలుకుఁ యం దసంబద్ధమేమున్నది? సర్వము తెలిసిన నీవుగూడ రాధ కడ్డుచెప్పెదవా?" యనియెను. రాణి యింక మాట్లాడఁ జాలక పోయెను. రాధ మఱల మఱల జానకీ రుక్మిణులు సంగీకరింపఁజేయుటకుఁ బ్రయ త్నించెను. తుద కామె "మీరింత పట్టు పట్టెదరా? నాపై నింత నిర్దయ జూపెదరా? భట్టాచార్యులవారి పుత్రికలై యుండి ధైర్యమును విడిచి యిూరింతవాపోయె దరా?" యని యనేకవిధములఁ జెప్పెను. జానకీరుక్మిణులు రాధ యీనిశ్చయమునుండి యెట్లును మఱలదని నిశ్చ యించుకొనిరి. రాణిగూడ నట్లే చెప్పెను. చేయునదిలేక తుద కందఱు సంగీకరించిరి; గాని యొక్కరిమనస్సును స్వాధీనమున లేదు. రాధకు మాత్రము విచారముడిగెను.

అప్పటికి రెండుగడియల రాత్రియుండెను. ప్రసాద రాయునికి సంభవించిన యదృష్టముదెలిసి యూరివారందఱును వచ్చి వీధిలో నిలిచిపోయిరి. భీమారెడ్డి లోనికివచ్చి "ఊరివారందఱును వచ్చియున్నారు. తాణేదారుగారిని జూచుట కనుజ్ఞ వేడుచున్నా" రని రాజుతోఁ జెప్పెను. ప్రసాదరాయఁడు తొలుత నూరిపెద్దలను బనుగురను రప్పింపుమని చెప్పెను. భీమారెడ్డి యట్లేచేసెను. పెద్దలు వచ్చి ప్రసాదరాయనిఁ జూచి చాల వగచిరి. ప్రసాద రాయఁడు వారికిఁగూడ నప్పగింతలు చేసెను. కొంత తడవు విచారించి తరువాత వారినిఁ బ్రక్కకొసరిల్లుఁ డని చెప్పి ప్రసాదరాయఁడు తక్కినవారిని రానిమ్మని రెడ్డి కానతిచ్చెను.

మహాప్రసాదమని వీధిలోనికిఁ బోఁ బోవుచున్న భీమారెడ్డితో రాజు "అంగణము చాలనిరుకుగ నున్నది. వచ్చినవారి సంఖ్య యనంతమైయున్నది. తాణేదారుగారి బాధగూడ దుస్సహమైయున్నది. ఇన్ని కారణములవలన వచ్చినవా రిక్కడ నిలుచుట కవకాశము లేదు. వచ్చె డువారు వచ్చుచుండఁగా వచ్చినవారు పోవుచుండవలె" నని చెప్పెను. భీమారెడ్డి యూరివారి కట్లే చెప్పెను. గ్రామవాసులు నట్లే చేసిరి. వారందఱు బ్రసాదరాయనిఁ జూచి మ్రొక్కువారే. అందఱు నేడ్చువారే. ఊరివారి

బాష్పధారవలన మార్గము వర్షము కురిసినట్లయిపో యెను. నారు లోనికి రాఁదొడగినది మొదలుకొని యెల్ల పను వెడలిపోవు నంతదనుకఁ బ్రసాదరాయఁ డంజలిబంధ మును విప్పలేదు.

పిదప నాఁతఁడు తమ్ముని బిలిచి "అంతకంతకు బాధ దుస్సహమగుచున్నది. ఎట్లో సహించుకొని యుండుట వలనఁ బ్రయోజనము లేదు. కావున నీభల్లపుటలుఁగును దీసివేయు" మని చెప్పెను. అందఱును గొల్లుమనిరి. ఇఁక నుంచుటవలన లాభములేదని రాజుగూడఁ జెప్పిన తరు వాత మహేంద్రుఁడు ప్రసాదరాయని చెంతఁ జేరి విలపిం చుచు "అన్నా! పూర్వజన్మమున నేనేదో గురుతర పాపము చేసియుంటిని. కావుననే నాకీప్రాప్తి. నీతలక్రింద నిప్పు పెట్టఁదలఁచియున్నాను గదా! ఇఁక నీప్రాణములు తీయుట నాకెంతపని?" యని బల్లెముమీఁదఁ జేయివే సెను. జానకీరుక్మిణులయొక్కయు, శచీదేవియొక్కయు, రోదనధ్వనులు మిన్నుముట్టసాగెను వృద్ధాంగనలు చూడ లేక ప్రక్కకుఁ దొలఁగిపోయిరి. రాణికన్నులనుండి యశ్రు లహరి ప్రవహింపసాగెను. రాజు కుమారస్వామియును నిశ్చేష్టులైరి. ఊరిపెద్దలు రామరామా యని కన్నులు మూసికొనిరి. కానిరాధమాత్రము నిశ్చలయై నాథుని రెండుచేతులను బట్టికొని రెప్పవేయకుండ నాతనిం జూడ

సాగెను ప్రసాదరాయఁడుగూడ నట్లేచేసెను. ఆదంప
తుల నాళ్లుచేతులు నేకమయ్యెను. కాళ్లుకన్నులు నేక
మయ్యెను. ఉభయుల తనులతలయందును విద్యుచ్ఛక్తిపోని
కూలంకషముగ ప్రవహింపఁజొచ్చెను. ఈరూపమున వారి
హృదయములుగూడ నేకమయ్యెను. ఇప్పుడు ప్రసాదరా
యునకిఁ బ్రత్యేకవ్యక్తిత్వము లేదు. అట్లే రాధాదేవికిఁ
గూడ లేదు. ప్రసాదరాయఁడే రాధ. రాధయే ప్రసాద
రాయఁడు. ధర్మానుప్రాణితమగు ననంతప్రేమవలన నైక్య
మైపోయిన యాదంపతుల చైతన్య మిప్పుడు విశుద్ధపరం
జ్యోతిలో విలీనమైపోయెను.

ఈస్థితి భారతీయదంపతులకు సంకల్పమాత్రమున
సిద్ధించును. నేఁడు విదేశములన్నియు విజ్ఞాననిధులమని
విఱ్ఱవీగుచున్నవి. సాగరకన్య లాయింటి పరిచారికలని
గర్వించుచున్నవి; అయినను ప్రేమ, ధర్మము, దయ,
దాక్షిణ్యము, ఆత్మత్యాగము వీనికి నేఁటికిఁ గూడ భారత
దేశమే నివాసము; కాని యీవిశాలదేశముమీఁద
దారిద్ర్యమేఘమాలికయు, భారతీయుల హృదయాకా
శముమీఁద నవిశ్వాసమేఘపంక్తియు నావరించియున్నవి.

మహేంద్రునకుఁ గూడఁ జైతన్యములేదు; గానియాతఁ
డెట్లో బల్లెమును బెఱికివేసెను. ప్రసాదరాయని కన్నులు
మూఁతలుపడిపోయెను. రాధకన్నులుగూడ మూఁతలు

పడెను. ఊర్ధ్వముఖుడైయున్న ప్రసాదరాయని శిరము ప్రక్కకుఁ బడిపోయెను. క్రొంజాలు మెఱుపుతీవవలె రాధాదేవి తనులతగూడఁ భూతలమునఁ బడిపోయెను. ప్రసాదరాయని వక్షఃపీఠమునుండి కవోష్ణరక్తధార యాకస్మికముగ నెగసి రాధాదేవి కళేబరము సిక్తము చేసెను. తోడనే యంతటను రోదనధ్వనులు మిన్నుముట్టెను. రాణియు, మాధవశర్మగృహిణియు రాధను లేవఁదీసి కూర్చుండఁబెట్టిరి; గాని యామెకుఁ బ్రపంచజ్ఞానము లేదు. ఆమె కనుదమ్ములు కొంచెము వికసించెను; గాని వానికి నిజశక్తి లేదు. అంతటను గాఢాంధకార మావరించెను.

36

గృహోద్యానవనమున సాయంకాలము రాధాదేవితో నిష్టాలాపంబులం బ్రొద్దుపుచ్చుటకై ప్రసాదరాయఁడు ప్రత్యేకముగ నిర్మించుకొనిన లతానికుంజమునకుఁ బ్రక్కఁ జితినిర్మించుటకు రాజాజ్ఞయయ్యెను. అరుణోదయమునకుఁ బూర్వమే మంచిగంధపుఁ జెక్కలతో విశాలమగు చితి నిర్మింపఁబడియెను. ఇది యైనవెంటనే కుమారస్వామియు యువరాజును బోయి దానిపైఁ గుసుమసహస్రములతోఁ బ్రసాదరాయని కళేబరము నుంచుటకు శయ్యనమర్చి సుగంధతైలమును జిలుకరించిరి. మహేశ్వరుడు జగ్గయ్యను

కుమారవీరయ్యను వెంటబెట్టుకొనిపోయి శ్మశానమార్గమున వీధిగుమ్మము మొదలు చితిపఱుపను బుష్పములను బఱపించెను. చంద్రనారాయణుఁడు కోటయందలి పూవులన్నియుఁ గోయించి గంపలలో నింపియుంచెను. అట రాజు ప్రసాదరాయని కళేబరమును సాగించుటకుఁ దగు ప్రయత్నములు చేయుచుండెను.

సూర్యోదయ మయ్యెను. మహోత్సవము ప్రారంభ మయ్యెను. మంగళవాద్యములవలనఁ బులిబూర రంతోయుఁ బోరుకలంగెను. చంద్రనారాయణుఁడు, మహేశ్వరుఁడు, కుమారస్వామి, మఱియొక బ్రాహ్మణుఁడు శవ వాహకులైరి. మహేంద్రుఁ డగ్నిహోత్రమును బట్టుకొని ముందు నడచుచుండెను. పూలమాలికలతో నిండిపోయి యున్న శవముపై నూరి స్త్రీపురుషులందరును పూలవాన కురిపించిరి. రెండుగడియల ప్రొద్దెక్కునప్పటికి శవము చితిచెంతకుఁ గొనిరాఁబడెను.

చితిచుట్టును, మార్గమున కిరుకెలంకుల నొకదెస స్త్రీలును, మఱియొకదెస బురుషులును వచ్చి క్షణములో మూఁగిపోయిరి. సూర్యకిరణ ప్రసారమునకు గృహ మడ్డు వచ్చుటచే మార్గమునందును, జితిమీఁదను జల్లఁబడిన ప్రఫుల్లకుసుమములు విలక్షణతేజస్సుతోఁ బ్రకాశించు చుండెను. ప్రజలెల్లరును హాహాకారము చేయుచుండఁ

ప్రసాదరాయని కళేబరమును చితిపై నునిచి యథాశా
స్త్రముగ మహేంద్రుఁ డగ్నిసంస్కారము గావించెను.

అంతవఱకును బిక్కమొగముతో నున్న రాజు "వీర
సఖీ! పోయితివా!" యని కుమిలికుమిలి దుఃఖింపఁ
జొచ్చెను. సూర్యఘనళగ్నయుత్తరీయమును ముఖముపై
గప్పుకొని శోకింపఁగడఁగెను. కుమారస్వామి, యువరాజు
మహేంద్రుఁడు మున్నగువారి విచారమును వివరింపవల
సిన పనిలేదు. గ్రామవాసుల విషాదమును వర్ణింపఁజాలము.

అగ్నిహోత్రము చితి నల్వంకల నలముకొనెను.
రాధాదేవి వచ్చుచున్నదని కోలాహలము ప్రబలెను.
తోడనే చంద్రనారాయణుఁడును, మహేశ్వరుఁడును,
పోయి పూలగంపలు తెచ్చి పుష్పములు స్త్రీపురుషుల
కెల్లరకును బంచియిచ్చిరి. ఇంతలో రాధాదేవి దృక్పథ
మునఁబడెను. వెంటనే సాగరఘోషమును మించిన
యా జనఘోషము హఠాత్తుగఁ జల్లఁబడెను.

రాధాదేవి, కుసుమకోమలములగు పాదములను
పూలపై నతిమృదువుగ విన్యస్తముగావించుచు నంజలి
బద్ధయై యతి గంభీరముగ వచ్చుచుండెను. ఆమె కంఠ
మున వివిధకుసుమమాలికలు వెలయుచుండెను. తళతళ
మెఱయు బనారసుచీరనుండియు, భ్రమరరాశిం బురడించు
వినీల కేశజాలమునుండియు సుకుమారసౌరభము గుబా

ళించుచుండెను. రాధ స్వర్ణముక్తాళికను (బంగారుము క్తాళికను బలి నసువర్తించుచుండుటచే దివ్యతేజస్సామె భౌతికశరీరమునఁ గూడ నిండి త్రొలఁగాడుచుండెను. దానినిఁజూచి యెల్లరును ముగ్ధు లగుచుండిరి. రాణి, జానకి, రుక్మిణి, శచి, మాధవశర్మ గృహిణి, ఊరియుంగలి మఱికొందఱు రమణీమణులు నానావిచిత్రరమణీయముగాఁ బూలవాన గురియుచు వెనువెంట వచ్చుచుండిరి. అది చూచి మార్గమున కిరుప్రక్కల నున్నవారుగూడఁ బుష్ప ప్రవర్షణము ప్రారంభించిరి; గాని రాధ కీసంగతి యేమియుఁ దెలియదు.

అచ్చటనున్న యెల్లరకన్నులును రాధాదేవిమీఁదనే నల్లకలువ పూవులను జిమ్ముచుండెను. ఆపతివ్రతాశిరో మణినిఁ జూచి రాజప్రభృతులు అంజలిబద్ధులై హృదయ ములయం దామె మహిమను కీర్తింపఁజొచ్చిరి. నడుమ నడుమఁ గొందఱు పరిచారికలు రాధపైఁ బన్నీరు చల్లు చుండిరి. మఱికొందఱు అత్తరువులు చిలుకుచుండిరి. రాధ యివియు నెఱుఁగదు. ఆమె నడచుచునేయుండెను. ఆమె నడచుచుండఁగనే యిన్నియు జరిగిపోవుచుండెను. పుష్పప్రవర్షణము ముగిసినపిదప నందఱును రాధాదేవికి వందనము లర్పించిరి. అప్పటి కప్పుడే యామె చితిని సమీపించెను.

వెంటనే సకలజనుల హృదయములును దామరాకు మీఁది నీటిబిందువులవలెఁ గంపించిపోవనాగెను. అందఱ మూర్ఛలును జెదరిపోవుచుండెను. అంతకంతకు విజృంభించు చున్న వీతిహోత్రుఁడు స్వాగతమిచ్చి రాధాదేవినిఁ జేర బిలువసాగెను. అందఱును దిగ్భ్రాంతులై చూడలేక కన్నులు మూసికొనిరి; కాని వారు మరుక్షణమునందే కన్నులు విప్పిచూచిరి. అప్పటికిప్పుడే రాధాదేవి చితి నధిరోహించెను. అందఱును కాఫధరించిన పూలదండలు కమిలి పోవునంతవఱకును జూచిరి. ఆమె కోమల దేహ మంతకుఁ బూర్వమే కమలిపోయెను.

37

స్త్రీలెల్లరును రాధాదేవి గుణగణములను గీర్తించు కొనుచు నిండ్లకుఁ బోయిరి. సమయజ్ఞయగు రాణి "ఇది భుజంగరాయనికి శిక్ష విధించు సమయము. ఇఁక మన మిచ్చట నుండరాదు పోద" మని జానకి రుక్మిణి మున్నగు వారిని వెంటఁబెట్టుకొని మాధవశర్మ యింటికిఁబోయెను. పురుషులెల్లరును వీథిలోనికిఁ బోయి నిలిచి యనేకవాదో పవాదములు ప్రారంభించిరి. అప్పుడే జరిగిపోయిన సమా చార మంతయు విని వచ్చి రామవరపురహితులు చాల వగచి లోనికిఁబోయి మిన్నంటిమండుచున్న చితిఁ జూచి

వెనుకకు మఱలిరి. అవకాశమైనప్పుడు వారు రాజదర్శనము చేసి ప్రసాదరాయని గుఱించి చాల విచారమును వెలిబుచ్చిరి.

రాజాజ్ఞవలన గ్రామవాసులందఱును మధ్యాహ్నమునకు భట్టాచార్యుని పెరటిలో నిండిపోయిరి. భుజంగరాయునికి విధింపవలసిన శిక్షను నిశ్చయించుకొనిరి వారు, కుమారస్వామి, మహేంద్రుఁడు, మాధవశర్మ, చంద్రనారాయణుఁడు మున్నగువారు వచ్చిరి. వారు అరఁగెక్కినతోడనే జనసంఘమునుండి యొకఁ డుపక్రమించెను. "మహాప్రభూ, భుజంగుని నిలువఁబెట్టి చిత్రవధఁ జేయవలె" నని యఱచెను. మఱియొకఁడు "ఏనుఁగుకాళ్ళక్రిందఁబెట్టి త్రొక్కించవలె" ననియెను. ఇంకొకఁడు "తలగొరిగించి గాడిదమీఁద నూరేగించి రాళ్లుకట్టి తుల్యానదిలో విడువవలె" ననియెను. వేఱొకఁడు "గడ్డిమోపులోఁ జుట్టఁబెట్టి నిప్పు ముట్టింపవలె" ననెను. మఱియొకఁడు "కాళ్లకుఁ ద్రాళ్లుగట్టి వ్రేలాడఁగీసి క్రింద నగ్నిగుండము తయారుచేయవలయు" ననియెను. కొండొకఁడు "నూనెగుడ్డలు చుట్టి నిప్పు ముట్టించి, మీఁద నూనె చల్లవలె" ననియెను. రామవరగ్రామవాసియుఁ భుజంగుని దౌర్జన్యమునకు మొదటఁ బాల్పడినవాఁడు నగు నొక ముసలిరైతు "ఒడలినిండ గాయములుచేసి మిరపకాయలపొడి యంటింపవలె" నని

యెను. ఇంకొందరహితు "ఆస్సైని మీఁదికి వృశ్చికములను విడువవలె" నని యెను. రాజధానికిఁ బోవుచున్న యువ రాజుముందు విగ్రోహులు చీటికట్టిన రాయి విసరిపోయి నప్పుడు వాండ్రను పట్టుకొనుటకుఁ బులిబూరునుండి బయలుదేఱిన రౌతులతో భుజంగుని బంధించుటకు జనస మారిసన్న... తెచ్చిన యువకుఁడు దూరమునుండి యెలుఁ గెత్తి "చాలుసు మహాప్రభూ. ఉప్పుపాతర వేయవలె" నని యఱచెను.

ఈకోలాహల మంతయు వినుచున్న రాజా వెంటనే చంద్రనారాయణుని జూచి కన్ను గీటెను. అప్పుడు చంద్రనారాయణుఁడు చేయెత్తి కలకలము నడచి "తొం దరపడవలదు, మహారాజావారు మన భుజంగరాయనికి ఆనువహోత్సవము నే, యీక్షణమందే నెఱవేర్పనున్నా" రని చెప్పెను. అంతట నానందధ్వానములు మిన్ను ముట్టెను.

రాజాజ్ఞవలన భట్టాచార్యుని గృహోద్యానవనము నందే దక్షిణమున సేవకులు ఉప్పుపాతర వేయుటకుఁ దగిన గోతిని క్షణములోఁ దయారుచేసిరి. ఊరియందలి పెద్దకోమటి యుప్పుబస్తాలను బండిమీఁద వేయించుకొని వచ్చెను. రాజాజ్ఞ కాకపూర్వమే జనసంఘమునందలి దృఢకాయులు కొందఱు ఆ బస్తాలను గోతిదగ్గఱకుఁ

జేర్చిరి. మహేశ్వరుఁడును, భీమారెడ్డియుఁ బోయి భుజంగ
రాయనిం గొనిపించిరి. అతని జూచి జనసంఘము సింగా
దండకమును ప్రారంభించెను. క్షణములో జనులందఱును
రంగస్థలమునఁ జేరికొనిరి. మహేశ్వరుఁడు బంధనములను
విప్పి భుజంగరాయని గోతిచెంత రాజున కెదురుగ నిల్పె
నెను. భుజంగరాయఁడు రాజుతో నిట్లు చెప్పెను.

"ప్రభూ, ఏలినవారు నాకిప్పుడు విధించిన శిక్షనుగుఱించి
నేనేమియు విచారించుటలేదు. ప్రసాదరాయని కేమియు
నపాయము వాటిల్లియుండినచో నేనీగోతిలో నిశ్చింతతో
దిగియుండుదును. నా కపజయము కలిగినందులకు విచారిం
చుట లేదు. ప్రసాదరాయఁడును దేవరవారునునామీఁద
దీర్ఘ ద్వేషము వహించినతరువాత మాయూరివారికెదురుగ
నవమానముచేసి పిదప నేనోడిపోవుటయే మంచిదని
తలంచితిని. ఆరెండును నెఱవేఱినవి; గాని తుదకుఁ బిట్ట
పిడుగువలెఁ బ్రసాదరాయనికి సర్వనాశము సంభవించినది.
ఆవీరాధివీరుఁడు స్వర్గారోహణము గావించినపిదప మా
యూరివారిమీఁది పగఁ దీర్చుకొనుటకు నేను చేసిన
ప్రయత్న మక్రమమని తెలిసికొనఁగలిగితిని. ధర్మమూర్తు
లగు నేలినవారియెదుట విన్నవించుకొనినచో నాకు జరిగిన
యవమానమునకుఁ దగిన ప్రతీకారమే జరిగియుండును;
గాని యిప్పుడేమనుకొన్నను లాభము లేదు. మీరాదు
విధించిన శిక్ష ననుభవించుటకు సంసిద్ధుఁడనై యున్నాను"

ఇవివిని యెల్లరు నాగని తీవ్రచిత్తతను నిందించిరి. "నీప్రయత్న మక్రమమని తెలిసికొనఁగలిగితివి; గాన సంతోషము. నీవు తుదకెంత పరితాపపడినను ఆసరితాను హృదయపూర్వకమే యైనను, నియమస్థితికొఱకు నిన్ను శిక్షింపక తీఱు" నని రాజు చెప్పెను. "మీరు నిర్ణయించిన శిక్షకు నేను వెనుదీయుటలే" దని భుజంగరాయఁడు దయాలుని గోతిలో నుఱికెను. రాజభటులు క్షణములో నాగని నుప్పు పాతరలో సమాధిచేసిరి.

ప్రసాదరాయఁడు చనిపోయిన తరువాతఁ బదునైదు దినములకుఁ బులిబూరు వచ్చి రాజు, ప్రముఖుల నందఱను కాణాకుఁ బిలిపించి "భట్టాచార్యులవారి గృహోద్యానమున శవసంస్కారములు జరుగుటవలన గ్రామవాసులిచ్చట వసించుటకు సంకోచించుచున్నట్లు తెలియవచ్చినది. నిజముగఁ బులిబూరు శ్మశానవాటిక యైపోయినది; గావున నీసందేహము సహేతుకము. ఈసందియము మాకు భట్టాచార్యులవా రగ్నిసంస్కారము చేయఁబడినపుడే గలిగినది; గావుననే మేము తరువాయి తీర్చి వేసి యీసందేహమును బలపఱిచితిమి. ఇక్కడకుఁ దూర్పునఁ బావుకోసుదూరమున మంచి నీయూరు కట్టించుటకు మేము మొదటనే యేర్పఱచుకొంటిమి. ఎల్లవారికి నక్కడఁ గావలసిన స్థలమిచ్చెదము. అక్కడ

నూరు తరాలైన తరువాత నిప్పటి గ్రామము దానికి శ్మశానవాటిక యగు" నని చెప్పెను. అందఱు నంగీకరించిరి. నాల్గుమాసములకే క్రొత్తగ్రామము తయారయ్యెను.

తొలుత, విష్ణుకుండినవంశజుఁడు, ఏకాదశాశ్వమేధావభృథస్నానశోభితుఁడు, విక్రమాశ్రయుని పౌత్రుఁడు, గోవిందవర్మకుఁ బుత్రుఁడు నగు మాధవవర్మ, ప్రాంగీ దేశమును జయించునిచ్ఛతో గోదావరిని దాఁటునపుఁ గమ్మక రాష్ట్రవాసి, గౌతమ గోత్రపవిత్రుఁడు, దామశర్మ పుత్రుఁడునగు శివశర్మకు ఫాల్గునశుద్ధపూర్ణిమా సోమగ్రహణకాలమున సర్వదోషపరిహారముగాఁ దుల్యాతీర విరాజమానమగు పులిబూరు గ్రామము నగ్రహారముగా దానముచేసెను; గాని యీదానము నిలిచినది గాదు. దాతవిజయము సుస్థిరము గాదయ్యెను. పిఠాపురము రాజధానిగా వేంగి కళింగదేశములు నేలిన యాంధ్ర చాళుక్యవంశజుఁడగు కుబ్జవిష్ణువర్ధన మహారాజునకు జయసింహవల్లభుఁడు కుమారుఁడు. ఈతఁడు క్రీస్తుశకము ౬33 మొదలు ౬౬౩ వఱకును బరిపాలనము చేసెను. ఈప్రదేశ మంతయు నీతని స్వాధీన మయ్యెను. అయిన నీతఁడు బ్రాహ్మణాగ్రహారములను హరింపలేదు. విజయము బడసిన వెంటనే యీతఁడు దామశర్మ పౌత్రుఁడు,

స్వపితురధికరణ గుణగణాధివాసుఁడగు శివశర్మకుఁ బుత్రుఁడు, తైత్తిరికసబ్రహ్మచారి, వేదద్వయాలంకృత శరీరుఁడు, స్వకర్మానుష్ఠానపరుఁడు, పూర్వాగ్రహారికుఁడునగు సుబ్రశర్మకు మజిల బులిబూరు గ్రామము సగ్రహారముగా దానముచేసెను.

(పులిబూరు తామ్రశాసనములు)

ఈపులిబూరే నేఁడు 'పాలమూరు' అని వ్యవహరింపఁబడుచున్నది. పులిబూరుండిన స్థలము పాలమూరి కిప్పుడు శ్మశానవాటిక.

సమాప్తము

సరస్వతీ పవర్ ప్రెస్, రాజమహేంద్రవరము 7728/1968

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి రచనలు

చిన్న కథలు

4వ సంపుటం	(నాయుడు కథలు)	...	1-4-0
5వ సంపుటం	(వడ్లగింజలు)	...	1-4-0
6వ సంపుటం	(మామూలు కథలు)	...	1-4-0
7వ సంపుటం	(మార్గదర్శి)	...	1-4-0
8వ సంపుటం	(శ్యామలా కాశీ యాత్రా, గ్వాలియరు)		1-4-0
తల్లిప్రాణం	(పెద్ద చిన్నకథ)	...	0-4-0

(కథలు ఏ సంపుటానికా సంపుటంలో పూర్తి అయిపోతుంటాయి)

1, 2, 3, సంపుటాలు రెండో కూర్పు అచ్చులో వున్నాయి

నవలలు

1 విషభుజంగమం	(ఇదే కృష్ణా నాటిక)	...	2-8-0
2 రక్షాబంధనం	(రెండో కూర్పు అచ్చు)	...	
3 ఆత్మబలి	(సైకలాజికల్ నవల)	...	3-8-0
4 మల్లికార్జునరావు	(విద్వాన్, శ్రీ అప్పన్నశాస్త్రి గారిది)		1-4-0

నాటకాలు

1 నిగళబంధనం	(గొప్ప నాటకం)	...	1-8-0
2 రాజరాజు	(సొంతం ధనగుణి కథ)	...	1-0-0

చరిత్రలు

1 చంద్రగుప్తచక్రవర్తి	...	1-0-0

అచ్చులో

1 ప్రేమపాశం (నాటకం)

2 రూపికలు (కళంపోటు, టీపార్టీ వగైరాలు)

3 అనుభవాలూ, జ్ఞాపకాలూను 1, 2 రెండు సంపుటాలు

కలాభివర్ధనీ పరిషత్తు
ఇన్నీసుపేట — రాజమండ్రి